వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

VEEKSHANAM, TELUGU MONTHLY

సంపుటి : 19 సంచిక : 10 హైదరాబాద్ 239 అక్టోబర్ 2021 పేజీలు : 68 రు. 25

- ప్రైవేటీకరణకు కొత్త పేరు మానెటైజేషన్
- తెలంగాణలో వరిపంట సమస్యలు
- మూడు వందల రోజుల రైతు ఆందోళన
- కులాధారిత జనగణన చారిత్రక అవసరం
- హర్ష్ మందర్, రానా అయ్యూబ్‌లపై దాడి
- చేదు నిజాలు చెప్పిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి
- ఆఫ్ఘనిస్తాన్ - అమెరికా అనంతర పరిణామాలు

తంతి తపాలా నాయకుడు, ప్రజల మనిషి, మార్క్సిస్టు మేధావి కా. పి.వి. కామేశ్వరరావు, ఎస్‌పిఎం, గుంటూరు బజారు పోస్టు ఆఫీస్ 2020 సెప్టెంబర్ 9న కొవిడ్-19తో చనిపోయారు.

ఆ కామ్రేడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తంతి తపాల కార్మికుల, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలిని గుర్తుచేసుకుంటూ ఆ కామ్రేడ్‌కు ఎర్రని దండాలు చెపుతూ తనకు ఇష్టమైన వీక్షణం పత్రికకు రు. 51,000 విరాళంగా ప్రకటిస్తున్నాం.

– పి. పోలేశ్వరరావు

రిటైర్డ్ ఎపిఎం, తెనాలి, ఫోన్ : 9492664530



వీక్షణం ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ వీక్షణంను నిలబెట్టుకోవాలనే తపనతో ఆర్థిక సహాయం అందించిన ఖుర్షిద్, నల్లగొండ – రు. 5,000 చిక్కుడు ప్రభాకర్, హైదరాబాద్ – రు. 5,000 ఎసెన్స్ లర్నింగ్ సొల్యూషన్స్, హైదరాబాద్ – రు. 10,000 ఎం. అరుణ్‌కుమార్, హైదరాబాద్ – రు. 2,000 సి. రామ్మోహన్, హైదరాబాద్ – రు. 2,000 పి. సరళకుమారి, హైదరాబాద్ – రు. 10,000 ఎ. కృష్ణారావు, ఢిల్లీ – రు. 5,000 మెరుగు రాజయ్య, గోదావరిఖని – రు. 1,000 గొట్టిపర్తి లక్ష్మీనర్సయ్య, గోనెపల్లి, సిద్దిపేట – రు. 1,000 జి.కె.ఎస్. రాజు, హైదరాబాద్ – రు. 5,000 ఎస్.పి. మోహన్‌రావు, విజయవాడ – రు. 5,000 ఎమెస్కో బుక్స్, హైదరాబాద్ – రు. 25,000 బి. రవీందర్ – రు. 1,000 మల్లంపల్లి సాంబ – రు. 1,000 ముత్తయ్య – రు. 2,000 స్ఫూర్తి – రు. 2,000 అనిల్ – రు. 10,000 శ్రీధర్‌రెడ్డి – రు. 2,000 వేణు – రు. 3,000 రోహిత్ రక్షిత్ – రు. 2,000 శ్రవణ్ కుమార్ రెడ్డి – రు. 25,000 స్రవంతి – రు. 20,000 ఆది – రు. 20,000 టెక్స్ట్‌బుక్ మిత్రులు – రు. 15,000 సంఘర్షణ్ పిల్లారెడ్డి, మహబూబ్‌నగర్ – రు. 2,000 బిక్కుమల్ల క్రిష్ణయ్య, మహబూబ్‌నగర్ – రు. 1,000 ఎం. భాస్కర్‌రావు, నాగర్‌కర్నూల్ – రు. 5,000

మిత్రులకు కృతజ్ఞతలు – సం.

ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ చేసే మిత్రులు వీక్షణం ఆఫీసుకు తమ వివరాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్‌లో బ్యాంకులు పేరు, వివరాలు ఇవ్వడం లేదు. కేవలం అంకెలు మాత్రమే వస్తున్నాయి.

239 ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాస పత్రిక

అక్టోబర్ 2021
సంపుటి : 19
సంచిక : 10

‘వీక్షణం’ పేరిట రచనలు, ఎం.ఓలు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం VEEKSHANAM

మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫోన్ : 7330795849
Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : నవ్య ప్రింటర్స్
అంబర్‌పేట్, హైదరాబాద్.

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 25	రు. 25
సంవత్సరం	రు. 300	రు. 250
మూడు సంవత్సరాలు	రు. 900	రు. 650
ఐదు సంవత్సరాలు	రు. 1500	రు. 1100
పది సంవత్సరాలు	రు. 3000	రు. 2000

ఆన్‌లైన్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా డబ్బులు పంపేవారు బ్యాంక్ స్లిప్‌లపై **'VEEKSHANAM'** అని రాసి తమ పేరు కూడా రాయాలి. వీక్షణం అకౌంట్ నెంబర్ – **013911011002175** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ పేరు మీద వేయాలి. ఇతర బ్యాంకులలో వేసేవారు **UBIN0801399** నెంబర్‌తో పాటు తమ పేరు కూడా రాసి వేయాలి.

(సవరణ : గత సెప్టెంబర్ సంచికలో చిమ్మె. జాన్ బర్నబాస్ రాసిన 'ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై పెరిగిన హత్యాకాండ' వ్యాసంలో 'సెక్షన్ –151సిఆర్‌పిసికి బదులు 15/ సిఆర్‌పిసి అని పొరపాటుగా అచ్చయింది. పొరపాటుకు చింతిస్తున్నాం. –సం)

'**వీ**క్షణంలో వీక్షణం ఆర్థిక ఇబ్బందికి సంబంధించిన విజ్ఞప్తిని చూసి చలించి నా బాధ్యతగా చిన్న ఆర్థిక సహాయాన్ని చేశాను. ఆ ఆర్థిక సహాయం ఎందుకంటే నేను పత్రికను గత పది సంవత్సరాలుగా చదివి దాని నుండి ఎంతో నేర్చుకున్నాను కాబట్టి, ఇలాంటి పత్రిక నాలుగు కాలాలు నిలబడాలని కోరుకుంటూ కరోనా కాలంలో ఒకటి రెండు సంచికలు తప్ప మిగతా సంచికలు క్రమంగా తెచ్చి పత్రికను నిలబెట్టిన వీక్షణం బృందానికి కృతజ్ఞతలు.

– గొట్టిపర్తి లక్ష్మీనర్సయ్య, గోనెపల్లి,
సిద్ది పేట

వీక్షణంలో ప్రతి నెలా వచ్చే వ్యాసాలు ఆయా కాలంలో జరుగుతున్న పరిణామాల గురించి చాలా వివరంగా ఉంటున్నాయి. సెప్టెంబర్ సంచికలో వచ్చిన అన్ని రచనలు చదవదగినవిగా ఉన్నాయి. ఎపి – తెలంగాణ మధ్య జరుగుతున్న కృష్ణా జలాల వివాదం గురించి గత సంచికలో వివరమైన వ్యాసాలు రాలేవు. కాని సెప్టెంబర్ సంచికలో రెండు వ్యాసాలు ప్రచురించారు. కృష్ణా నదీ జలాల పునఃపంపిణీ గురించి, కృష్ణా నదీ జలాల వివాదాల గురించి, కృష్ణా నదిపై నిర్మించిన అనేక ప్రాజెక్టుల గురించి, అసలు కృష్ణా నదీ చరిత్ర గురించి చాలా లోతైన విశ్లేషణలతో రాఘవాచారి గారు, పబ్బతి వెంకటేశ్వర్లు గారు తమ వ్యాసాలలో చాలా చక్కగా వివరించారు. అలాగే కృష్ణా నదీ జలాల వివాదాలను న్యాయబద్ధంగా పరిష్కరించకుండా పాలకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య వివాదాన్ని మరింత తీవ్రం చేయడం, తమ ఓట్ల రాజకీయాల కోసం రైతులకు అన్యాయం చేయడం విచారకరం. ప్రతి నెలా ఎన్నో కొత్త విషయాలను మెరుగైన వ్యాసాల రూపంలో తెస్తున్నందుకు వీక్షణం కలెక్టివ్ వారికి కృతజ్ఞతలు. ఇలాంటి పత్రిక ఎప్పటికీ నిరంతరంగా వెలువడాలని కోరుకుంటూ నా వంతు సహాయమే కాకుండా, నాతోటి మిత్రులను చందాదారులుగా చేర్పించి, నాకు తెలిసిన వారి సహాయం తీసుకొని ఎంతో కొంత విరాళాల రూపంలో సేకరించి ప్రతినెలా అందేలా చూస్తాను.

– కృష్ణహరి
మహబూబ్‌నగర్

ప్రతినెలా క్రమం తప్పకుండా వీక్షణం పత్రిక అందుతున్నది. ఒక్కోసారి పోస్టల్ సమస్య వల్ల అందని సందర్భంలో పత్రిక రాలేదని తెలిపితే మళ్లీ పంపించడం జరుగుతున్నది. అందుకు వీక్షణం వారికి కృతజ్ఞతలు. సెప్టెంబర్ వీక్షణంలో వచ్చిన రచనలు ఒక్క ఎపి, తెలంగాణకు మాత్రమే పరిమితం కాకుండా దేశంలో, ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాల గురించి వివరంగా ఉన్నాయి. తెలంగాణలో పోడు భూముల సమస్యపై, కృష్ణా నదీ జలాల పంపిణీ సమస్యపై, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులపై ఈ సంచికలో చాలా లోతైన వ్యాసాలు ప్రచురించారు. దేశంలో ఎక్కడో ఒక చోట మహిళలపై అత్యాచారాలు, అనగారిన ప్రజలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి విషయాలను వీక్షణంలో ఎప్పటికప్పుడు తీసుకొస్తున్నందుకు ధన్యవాదాలు. ఇంకా అనేక మెరుగైన వ్యాసాలు ప్రచురించాలని కోరుకుంటున్నాను.

– మాధవ్ కుమార్
జహీరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన దళిత బంధు పథకం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం చెప్పిన విధంగా దళితుల అభ్యున్నతి కోసమే ఈ పథకం తీసుకొచ్చామని చెబుతున్నా వాస్తవం ఆ దిశగా అడుగులు పడుతున్నాయా అనేది అనుమానమే. తెలంగాణలో దాదాపు 15 శాతంకి పైగా ఉన్న దళితుల జీవితాలు ప్రభుత్వం అందించే 10 లక్షలతో మారిపోతాయా అనేది ఆలోచించాల్సిన విషయం. ఆర్థిక సహాయం చేస్తే అంత మారిపోవడానికి ఇదేమి మాయా మశ్చీంద్రం కాదు కదా. తెలంగాణ ప్రభుత్వం గత 71/2ఏండ్లుగా పరిపాలన చేస్తున్నప్పటికీ దళిత అభ్యున్నతి ఇప్పుడే గుర్తు రావడమేమిటో అర్థం కాని విషయం. ఒక వేళ నిజంగా దళితుల మీద అంత శ్రద్ధ ఉంటే 3 ఎకరాల భూమి హామీ ఏమీ అయ్యింది.

దళిత అభ్యున్నతే మీ ధ్యేయం అయితే ఎక్కడికక్కడ దళిత పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి వాటిని ప్రభుత్వ ఆధీనంలో నడిపించి వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించండి. ఉపాధి హామీలో భాగంగా నీటి వసతిలేని దళితుల పంట పొలాలకు నీటి కుంటల సౌలభ్యం కలిగించి వారి పంట ఉత్పాదకత పెరుగుదలకు తోడ్పాటు ఇవ్వండి. అలాగె దళితులు ఈ మధ్యన ఉపాధి హామీలో చేపల చెరువులు తీయించుకోవడానికి సిద్ధమౌతున్నారు దానివల్ల వారి ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు ఒక స్థిరమైన ఆదాయం సమకూరుతుంది నేను పంచాయితీ కార్యదర్శిగా పనిచేసే అక్కపల్లిగూడంలో 29 దళిత కుటుంబాలు ఉన్నాయి వారితో మాట్లాడి నీటి వసతి ఉన్నవాళ్లకు చేపల చెరువులు తవ్వించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. నీటి వసతి లేనివారికి నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా నీటి కుంటలు తీయడానికి వాళ్లను ఒప్పించి వాళ్ల అభ్యున్నతికి నావంతుగా సహాయం చేస్తున్నాను. అది చాలా సంతృప్తిని ఇస్తున్నది. ఇక్కడ ఇంకో విషయం కూడా ప్రస్తావించాలి. అక్కపల్లిగూడెం వ్యవసాయ ఆధారిత గ్రామం పత్తి ఎక్కువ మొత్తంలో పండుతుంది కాబట్టి పత్తి నుండి దారం తీసే పరిశ్రమ అక్కడ ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు కలిగి వారు అభివృద్ధిలోకి వచ్చే అవకాశం ఉంది ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. దళిత బంధు సర్వేలో భాగంగా 30 లక్షల నిధుల అంచనాతో సిసి రోడ్, డ్రైనేజీల ఏర్పాటు చేయుటకు ప్రపోజల్ పంపడం జరిగింది, మీరు హామీ ఇచ్చిన విధంగా 3 ఎకరాల భూమి స్థానంలో ఎక్కువ మొత్తంలో దళిత రెసిడెన్షియల్ పాఠశాలలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసి వాళ్లకు నిర్దిష్టమైన విద్య నేర్పించి వాళ్లను విజ్ఞాన

(మిగతాది 66వ పేజీలో...)

కోవిడ్ వల్ల పత్రికలలో సాధారణ వార్తలు రావడం లేదు గనుక అసహజ మరణాల సూచి సమగ్రంగా తయారు చేయడం సాధ్యం కావడం లేదు. కొద్దికాలంగా అసహజ మరణాల సూచి వేయలేకపోతున్నందుకు చింతిస్తున్నాం. సం.

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ – సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం – సి.ఎచ్. గిరిజ; మెదక్ – ముత్తన్నగారి రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ – మహమ్మద్ ఇక్బాల్; వరంగల్ – ఓరగంటి ఎల్లయ్య

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ – కె. నాగేశ్వరాచారి; చిత్తూరు – పలమనేరు బాలాజి; కడప – కొండ్రాయుడు; కర్నూలు – జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి – కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం – ఆర్. శ్రీలత; విశాఖపట్నం – పి.వి. రమణ

ప్రతిపక్షాల ఉత్సాహం మంచిదే, కాని కొన్ని ప్రశ్నలు

ఈ సంపాదకీయం రాస్తున్న సమయానికి దేశవ్యాప్తంగా భారత్ బంద్ ఉత్సాహం పెల్లుబుకుతున్నది. మీరిది చదివే సమయానికి దాని ప్రభావం, తక్షణ పర్యవసానాలు కూడ మీ దృష్టికి వస్తాయి. మూడు రైతు వ్యతిరేక చట్టాలను, విద్యుత్ బిల్లును, కార్మిక చట్టాలను, సిఎఎ–ఎన్ఆర్సిలను, యుఎపిఎ వంటి ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, మొత్తంగా ఎన్డిఎ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ భారత్ బంద్ జరుగుతున్నది. ఢిల్లీ సరిహద్దులలో సాగుతున్న రైతు ఆందోళనకు 300 రోజులు నిండిన సందర్భంగా 40 రైతు సంఘాల సమాఖ్య సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు భారత్ బంద్‌కు ప్రాతిపదిక. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో సహా 19 పార్లమెంటరీ రాజకీయ పార్టీలు, రాష్ట్రాల స్థాయిలో మరెన్నో ప్రాంతీయ పార్టీలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి. తెలుగు రాష్ట్రాల అధికారపార్టీలు, తెలంగాణ రాష్ట్ర సమితి, వైఎస్ఆర్‌సిపి మాత్రమే ఎన్డిఎలో భాగస్వాములు కాకపోయినా ఈ ప్రజా నిరసనకు దూరంగా ఉండడం ప్రత్యేకంగా గమనించవలసిన విషయం. దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక సంఘాలు, బ్యాంకు, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, పార్లమెంటరీయేతర పార్టీలు కూడ ఈ మహానిరసనలో పాలు పంచుకుంటున్నాయి. ఎన్డిఎ–భాజపా పాలన పట్ల గత ఏడు సంవత్సరాలలో ఇటువంటి నిరసన ఎన్నోసార్లు పెల్లుబికినప్పటికీ, ఈ నిరసనకు ప్రత్యేకత ఉంది. రానున్న సార్వత్రిక ఎన్నికలకు రెండు సంవత్సరాలకు కొద్ది నెలలు మాత్రమే వ్యవధి ఉండడం, అసలు సార్వత్రిక ఎన్నికలు ముందుకు జరిగి మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తుండడం వల్ల, ఈ నిరసనలో పార్లమెంటరీ ప్రతిపక్షాల ఉత్సాహానికి ఎన్నికల కోణం కూడ ఉంది. ఆ ఎన్నికల రాజకీయాల స్వార్థ కోణాన్ని కాసేపు పక్కనపెట్టి, సంఘ్ పరివార్ పాలనా విధానాల పట్ల ఇంత పెద్ద ఎత్తున, ఇంత విశాలంగా రేకెత్తుతున్న మహా ఐక్య సంఘటన ఇవాళ్టి చారిత్రక అవసరం గనుక తప్పనిసరిగా దాన్ని ఆహ్వానించవలసిందే.

సంఘ్ పరివార్ భావజాలమూ, ఆచరణా, పని పద్ధతులూ అన్నీ అమానుషమైనవి, మానవ వ్యతిరేకమైనవి, విష విద్వేషాన్నీ, దుర్మార్గమైన అంతరాలనూ పెంచి పోషించేవి. ఒకవైపు కాలం చెల్లిన,కుళ్లిపోయిన భూస్వామ్య విలువలను పెంచిపోషిస్తూ, మరొకవైపు సామ్రాజ్యవాద, బహుళ జాతి సంస్థల ప్రయోజనాలకు అడుగులకు మడుగులొత్తే పచ్చి అవకాశవాద,కుహనా సాంస్కృతిక జాతీయవాదం సంఘ్ పరివార్ పాటించే ఏకైక రాజకీయార్థిక సామాజిక దృక్పథం. అందువల్ల అది తప్పనిసరిగా ప్రజా కంటక విధానాలనే ప్రకటిస్తుంది, అమలు చేస్తుంది. ఇప్పుడు రైతుల ఉద్యమం, భారత్ బంద్ వ్యతిరేకిస్తున్న అన్ని విధానాలూ సంఘ్ పరివార్ భావజాలానికి చాల సహజమైనవి. అందువల్ల సంఘ్ పరివార్ ను వ్యతిరేకించేవారందరూ ఆ విధానాలను వ్యతిరేకించవలసిందే. ఆవిధానాలను వ్యతిరేకించే వారందరూ సంఘ్ పరివార్‌ను వ్యతిరేకించవలసిందే. ఆ రకంగా బహుళత్వ స్ఫూర్తితో విశాల ఐక్య సంఘటన రూపొందకతప్పని చారిత్రక సన్నివేశంలోకి దేశం ప్రవేశించింది.

అయితే, ఈ చారిత్రక అవసరాన్ని సంపూర్ణంగా గుర్తిస్తూనే, ఆ అవసరాన్ని తీర్చడానికి ఏర్పడుతున్న ఐక్యతను స్వాగతిస్తూనే అడగవలసిన ప్రశ్నలు కొన్ని ఉన్నాయి. ఆ ప్రశ్నలు ఎన్నికల కోణం, స్వార్థపూరిత అవకాశవాదం, ఎత్తుగడల సమస్య వంటి వాటికి సంబంధించినవి కూడ కాదు. అసలు ఇప్పుడు తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పుకుంటున్న విధానాల పట్ల వీరి వ్యతిరేకత ఎంత? అధికారంలో ఉన్నప్పుడు ఈ విధానాలనే అమలు చేయకుండా ఉన్న పార్లమెంటరీ రాజకీయ పార్టీ ఒక్కటైనా ఉందా? సంయుక్త కిసాన్ మోర్చా, సెప్టెంబర్ 27 నాటి భారత్ బంద్ లేవనెత్తుతున్న ప్రశ్నలు ప్రపంచీకరణ విధానాలకు, హిందుత్వ పాలనకు, భిన్న స్వరాలను అణగదొక్కే దుర్మార్గ చట్టాలకు వ్యతిరేకమైనవి. బంద్‌లో పాల్గొంటున్న, బంద్‌కు మద్దతు ఇస్తున్న పార్లమెంటరీ రాజకీయ పక్షాలకు ఈ మూడు అంశాల మీద నిర్దిష్టంగా ఉన్న వైఖరి ఏమిటి? ఈ మూడు అంశాల పట్ల వాళ్లు ఇవాళ ప్రదర్శిస్తున్న వ్యతిరేకత ఎప్పటి నుంచి ఉన్నది? ఎప్పటివరకు ఉంటుంది? మాటల్లో కనబడే వ్యతిరేకత చేతల్లో ఉంటుందా?

ఇవాళ్టి రైతు వ్యతిరేక చట్టాలకూ కార్మిక వ్యతిరేక చట్టాలకూ కావలసిన పునాదిని దేశంలో ప్రవేశపెట్టినదే కాంగ్రెస్ పార్టీ. దాని నాయకత్వంలో 2004 నుంచి 2014 దాకా అధికారంలో ఉండిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ కూటమిలో పందొమ్మిది పార్లమెంటరీ పార్టీలున్నాయి. దాన్ని ఓడించి గత ఏడు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ కూటమిలో ఇరవై ఆరు పార్టీలున్నాయి. 1990ల మధ్యలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పాలించిన యునైటెడ్ ఫ్రంట్‌లో పదమూడు పార్టీలున్నాయి. ఇవి కాక ఆయా కాలాల్లో ఏ కూటమిలో చేరకుండానే బైటి నుంచి మద్దతు ఇచ్చిన పార్టీలున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో పాత్ర లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న పార్టీలున్నాయి. మొత్తం మీద గత మూడు దశాబ్దాల పాలనలో కనీసం నలభై రాజకీయ పక్షాలకు భాగస్వామ్యం ఉంది. వీటిలో ఏ ఒక్కటైనా ప్రపంచీకరణ విధానాలను, కార్పొరేట్ అనుకూల విధానాలను నిజంగా వ్యతిరేకించాయా? తాము అధికారంలో ఉన్న చోట్ల, ఉన్న సమయంలో అమలు చేయకుండా ఉన్నాయా? అవి ఇవాళ ప్రకటిస్తున్న కార్పొరేట్ విధానాల వ్యతిరేకతలో చిత్తశుద్ధి ఎంత? అలాగే తమ విధానం హిందుత్వ అని బహిరంగంగా ప్రకటించుకుంటున్న పక్షాలు రెండు మూడే కావచ్చు గాని, మిగిలిన పక్షాలు ఆయా సందర్భాలలో ఎన్నికల రాజకీయాల కోసం మత విద్వేషాలను వాడుకోలేదా? వాటికి ఇవాళ సంఘ్ పరివార్‌ను వ్యతిరేకించే నైతిక అధికారం ఉందా? ఇక అన్ని పార్టీల చరిత్రా అణచివేత చట్టాలను వాడుకున్న చరిత్రే. అప్పటికి అపకీర్తి పాలైన పోటాను రద్దు చేస్తానని ఎన్నికల వాగ్దానం చేసిన కాంగ్రెస్, 2004లో గెలిచిన తర్వాత పోటాను కొనసాగించని మాట నిజమే గాని, అంతకన్న అక్రమమైన యుఎపిఎను తెచ్చినది కాంగ్రెస్–యుఎపిఎ ప్రభుత్వమే. పార్లమెంటరీ పార్టీల ఈ ద్వంద్వ స్వభావాన్ని నిలదీయకుండా, పార్లమెంటేతర పార్టీల, ప్రజాసంస్థల, ప్రజల చొరవ పెరగకుండా ఏ పురోగతీ సాధ్యం కాదు. వీ

సంపాదకీయ వ్యాఖ్య - తెలంగాణ

అగ్గిపెట్టెల బంగారి పురుగేనా, బంగారి తెలంగాణంటె?

వారెవ్వా, తెలంగాణ పేరు మస్తు పొదుగైతాందట గద. సంబురమనుకో. అన్నిట్ల అవ్వల్ దర్జ ముంగట నిలబడేది మనమే అంటె తాగుట్ల, తన్నుట్ల, గదేందో మత్తు మందులు మింగుట్ల మనమే అందర్ని కొట్టి పారేస్తానమట గద. బాగున్నది కత. తాగుడు మంచిదా కాదా అని ఫైస్ జేస్తలేను. మారె, ఆ పీకులాట ఎన్నటికి తెగదు. గండ్లకు బోలేం, పోతె రాలేం. తెలంగాణోల్లకు తాగుడు అల్వాటే అని మనమీద బద్నాం ఉండనే ఉండె. కని ఇప్పటి ముచ్చట ఏరే. తెలంగాణ ఒచ్చిన కాడ్నించి ఆబ్కారి వసూల్లు ఏడాదికేడాదికి ఎక్కువ గావాల్నని దొరలు సక్తు జేస్తనే ఉండిరి. గిప్పుడు ఊరికి ఒక దుక్నం ఉంటే ఏడాది తిరిగేవరకు రెండు దుక్నాలు గావాలె, గిప్పుడు నూరు మంది తాగెటోల్లుంటే వచ్చే ఏడాదికి ఇన్నూరు గావాలె. గిప్పుడు వంద సీసాలు అమ్మితె, మల్ల జూసెటాల్లకు రెండు వందల సీసాలు అమ్మాలె అని దొరవారే హుకుం జేస్తాండట గద. తాగెటోడు గడ్తడు తాల్ల పన్ను అని మనసొంటి తాగనోల్లం ఊకె ఊకుంటె బాగుంటదా? తాగెటోని ఇంట్ల పీనుగెల్ల, వాడు దాగితె పెండ్లం పిల్లలను అరిగోస బెడ్తడు. ఆందానిల పావుల తాగెటోడు గిప్పుడు అర్ద తాగబట్టె. ఇగ తిండికెట్ల ఎల్లాలె, పొల్లగాండ్ల సదువుకెట్ల ఎల్లాలె? పోనీ, తాగినోడు మల్సుకోని ఇంట్ల బండకపాయె. బజాట్లకొచ్చి లొల్లి జెయ్యబట్టె. ఇగ తాగుడు సరిపోనట్టు గదేందో పొడి అమ్ముతాంద్రట గద. పెద్ద పెద్ద ఆసాములు, సీన్మలోల్లు, పడుసు పోరగాండ్లు గుడ దానికి అల్వాటు పడ్డరట. అండ్ల గుడ మన పేరు మోగిపోతాందట. అది అర్గీజ్ పీల్వొద్దు అని సర్కారు ఒగదిక్కు పాబంది బెట్టిందట, ఇంగొగదిక్కు ఆ పొడి యాపారం జేశెటోల్ల ఎన్క శిన్నదొరే ఉన్నడట. నిజమో అవద్దమో నాకేం దెలిశి కాలవడ్తది గని పోరగాండ్లు జెప్పుకోవట్టిరి. ఇగ గవన్ని అట్లుండంగ, ఎవన్ని జూశినా శేతిల ఫోనేనాయె. దాంట్ల బూతు సీన్మలు గుడ వస్తయట గద. ఒగదిక్కు తాగి, ఇంకోదిక్కు ఆ గత్తర పొడి దిని, ఇగ పోన్ల బూతు సీన్మలు జూత్తాంటె పడుసు పోరగాండ్లు ఊకుంటరా? పడుసోల్లేంది, మీసాలు రానోల్లకు గుడ గవన్ని అల్వాటు గాబట్టె. ఇగ మనిషి మనిషి చేతులుంటడా, మత్తు చేతుల, బూతు చేతుల ఉంటడు గని. గందుకె శిన్న పొల్ల లేదు, ముసల్ది లేదు, ఆడిపిల్ల గనబడితె జాలు మొగోడు తోడేలైతాండు. అందుట్ల గుడ మనమే, తెలంగాణే ఎత్తుపీట మీద కూసున్నదట గద. దేశంల ఎన్ని కొట్లాటలైతానయి, ఎన్ని ఖూనీలైతానయి, ఎంతమంది ఆడిపిల్లల మీద అన్యాలాలైతానయి అని ఇసాబు జేసి పోలీసోల్లు ఏడాదేడాదికి లెక్కలు జెప్తరట గద. గా లెక్కల్ల గుడ మనమే గెలిశినమట. అబ్బ బంగారు తెలంగాణంటె ఏందో అనుకుంటి. కండ్లు సల్లబడ్తానయి. తాగుట్ల బంగారం, ఎకరాల్లల్ల గొని గజాల్లల్ల అమ్ముట్ల బంగారం. మందిని ముంచుట్ల బంగారం. పాబంది బెట్టిన పొడి మింగుట్ల బంగారం. బూతు సీన్మలు జూసుట్ల బంగారం. ఆడిపిల్లలను ఏడ్పిచ్చుట్ల, సంపుట్ల బంగారం. ఇగ వశపడ్తలేదు బంగారి తెలంగాణ. శిన్నప్పుడు బంగారి పురుగును పట్టుకొని రెక్కలు గట్టేసి, అగ్గిపెట్టెల బెట్టి, అది దినుటానికి బంతాకు ఏసి, అబ్బ బంగారం దొరికింది అని ఆడుకుంటుంటిమి. గిప్పుడు తెలంగాణ అగ్గిపెట్టెల బంగారి పురుగైపోయినట్టున్నది. వీ

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్


సినిమా టికెట్ల అమ్మకాల్లోకి ప్రభుత్వం!!

ఓడరేవులనూ, ఉక్కు కర్మాగారం వంటి కీలక పరిశ్రమలనూ, స్థిరాస్తులనూ అమ్ముతూ తన ఆర్థిక, సామాజిక బాధ్యతలను వదులుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న ప్రభుత్వం సినిమా టికెట్ల అమ్మకం వంటి తనకు పెద్దగా అవసరం లేని రంగంలోకి ప్రవేశించడం ఆశ్చర్యాలలోకెల్లా ఆశ్చర్యం. ప్రభుత్వ రంగ సంస్థలను తగ్గించాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను అమ్మివేయాలనీ, మొత్తంగా నాలుగైదు కీలక రంగాలలో తప్ప మిగిలిన చోట్ల ప్రభుత్వం ఉండడం అనవసరమనీ ఒక భావజాలం అటు కేంద్ర ప్రభుత్వంలోనూ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంలోనూ వ్యాపిస్తున్నప్పుడు ఈ చర్య సందేహాలకు దారి తీస్తుంది. ఆగస్ట్ 31న తయారై, వారం రోజులు ఆలస్యంగా బైటపెట్టిన జి.ఓ. ప్రకారం ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిల్మ్, టెలివిజన్, థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రూపొందించే ఒక వెబ్ పోర్టల్ ద్వారా ప్రభుత్వమే రాష్ట్రంలోని సినిమా థియేటర్లన్నిటి టికెట్లు అమ్ముతుంది. ప్రస్తుతం పెద్ద నగరాల్లో, మల్టిప్లెక్స్ లలో, పెద్ద థియేటర్లలో టికెట్లు మాత్రమే కొన్ని ప్రైవేట్ ఆన్ లైన్ వెబ్ సైట్ల ద్వారా అమ్మకం అవుతున్నాయి. ఇక నుంచి రాష్ట్రంలోని దాదాపు ఆరు వందల సినిమా హాళ్లన్నిటి టికెట్లు ప్రభుత్వ వెబ్ సైట్ మీద లభిస్తాయి. సినిమా హాళ్ల దగ్గర జరిగే అమ్మకాలకూ, ప్రైవేట్ ఆన్ లైన్ సైట్ల అమ్మకాలకూ, ప్రభుత్వ వెబ్ సైట్ అమ్మకాలకూ సమన్వయం ఎలా కుదిరిస్తారో తెలియదు. పన్ను ఎగవేతను అడ్డుకోవడానికే ఈ చర్య అని ఒక అధికారిక వ్యాఖ్య వినబడింది గాని, మొత్తం టికెట్ల అమ్మకాలలో ప్రభుత్వ వెబ్ సైట్ మీద జరిగే అమ్మకాలు స్వల్ప శాతం మాత్రమే ఉండే అవకాశం ఉన్నప్పుడు, మిగిలిన అమ్మకాల మీద నియంత్రణ లేనప్పుడు ఈ విధానం పన్ను ఎగవేతను అడ్డుకోజాలదు. నిజానికి సినిమా ప్రదర్శన కన్న ఎక్కువగా సినిమా నిర్మాణంలో పన్ను ఎగవేత జరుగుతున్నది. పెద్ద నటుల, దర్శకుల, సాంకేతిక నిపుణుల పారితోషికాల దగ్గరి నుంచి, సినిమా నిర్మాతల ఆదాయాల దాకా ఏ ఒక్క పద్దూ వాస్తవికంగా నమోదు కావడం లేదు. సినిమా ప్రదర్శన అనే ఒకానొక చిన్న కోణం మీద ప్రభుత్వ నిఘా ప్రసరించినంత మాత్రాన అసలు సమస్య తీరదు. సినిమా వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నది గనుక, వేల కోట్ల రూపాయలు సమకూరుతున్నాయి గనుక ఆ నిధుల మీద అజమాయిషీ కోసం ప్రభుత్వం ఈ చర్యకు దిగిందని ఒక అనుమానం వినిపిస్తున్నది గాని, ప్రభుత్వ గుత్తాధిపత్యం ఏర్పడితే తప్ప అది సాధ్యం కాదు. సాలీనా వెయ్యి కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నదని ఒక అంచనా. కాని అది చాల తగ్గించి చెప్పిన అంకె. అది వాస్తవమే అనుకున్నా ప్రభుత్వ సైట్ మీద అమ్మకాలు వంద కోట్ల రూపాయలు కూడ ఉండకపోవచ్చు. ఆ చిన్న మొత్తం కోసం ఇటువంటి నిర్ణయం తీసుకోనక్కరలేదు. అసలు రాష్ట్రంలోని సినిమాహాళ్లన్నీ లీజ్ రూపంలో మూడు నాలుగు కుటుంబాల చేతుల్లోనే ఉన్నాయని, ఇక్కడ విపరీతమైన నల్లధనం పోగవుతున్నదని, ఈ చర్య దాన్ని అరికట్టడానికి ఉద్దేశించినది కావచ్చునని ఒక వాదన వినిపిస్తున్నది. అది వాస్తవమే అయినప్పటికీ, ఈ చర్య ద్వారా సాధించగలిగినదేమీ ఉండదు. ఈ విధాన విధివిధానాలు తయారు చేయడానికి ఒక కమిటీని నియమించారు. ఆ విధివిధానాలు వెలువడితేనే పూర్తి స్పష్టత వస్తుంది. అప్పటివరకూ, అసలు ఇటువంటి విధానం ఎందుకు అనే దగ్గరి నుంచి దీనివల్ల ఏమి సాధించగలరు అనే వరకు అనేక అనుమానాలకు మాత్రం ఆస్కారం ఉంది. వీ

శ్రీలంకలో తీవ్ర ఆహార, ఆర్థిక సంక్షోభం

– ఎ. నర్సింహారెడ్డి

కరోనా కారణంగా శ్రీలంక ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారింది. దీంతో 2.2 కోట్ల జనాభా ఉన్న దేశం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవడంతో ప్రజలు తినడానికి తిండిలేక ఆకలితో అలమటిస్తున్నారు. నిత్యావసర సరుకుల కోసం తంటాలు పడుతున్నారు. పాలపొడి, పంచదార, వంటనూనెలు కొనేందుకు జనాలు షాపుల ముందు గంటల తరబడి వేచి చూస్తున్నారు. ఈ తరుణంలో పబ్లిక్ సెక్యూరిటీ ఆర్డినెన్స్ కింద శ్రీలంక అధ్యక్షుడు గోటబయ రాజపక్స ఫుడ్ ఎమర్జెన్సీని ప్రకటించారు. వ్యాపారులు నిత్యావసరాలను నిల్వ చేస్తే సీజ్ చేసి, వారిని అరెస్ట్ చేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే దిగుమతి పన్ను, కస్టమ్స్‌ను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం, పంచదార సహా నిత్యావసరాల సరుకులను విక్రయించాలని ఆదేశించారు. దీన్ని పర్యవేక్షించేందుకు మేజర్ జనరల్‌ను నియమించారు. సంక్షోభానికి కారణాలేమిటంటే, శ్రీలంకలో విదేశీ మారక నిల్వలు తీవ్రంగా పడిపోయాయి. ప్రైవేటు బ్యాంకుల వద్ద కూడా విదేశీ మారక నిల్వలు అడుగంటాయి. దీంతో ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడం కష్టంగా మారింది. దేశంలోని ఆహార నిల్వలు పడిపోయాయి. దేశం తీవ్ర ఆహార సంక్షోభంలో కూరుకుపోయింది. మరోవైపు బాండ్ల విక్రయంలోనూ సెంట్రల్ బ్యాంకు విఫలమవుతోంది. జూలై 2021 చివరి నాటికి శ్రీలంక విదేశీ మారక ద్రవ్య నిల్వలు 2.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. నవంబర్ 2019న 7.5 బిలియన్ డాలర్లు ఉండగా అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చాయి. భారీ వాణిజ్య లోటు కొన్ని సంవత్సరాలుగా శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తోంది. సంక్షోభం నుంచి బయటపడడానికి, విదేశీ మారక ద్రవ్యాల నిల్వలను కాపాడుకునేందుకు సుగంధ ద్రవ్యాలు, వెనెటియన్ బ్లైండ్స్, స్ట్రాబెర్రీలు, వెనిగర్, వైట్‌వైప్స్, పంచదార లాంటి అనేక వస్తువులను దిగుమతి చేసుకోవడం నిషేధించింది. దిగుమతులు దారుణంగా పడిపోవడం 1970ల తర్వాత ఇప్పుడు మరోసారి జరిగింది. శ్రీలంక విదేశీ రుణభారం 4 బిలియన్ డాలర్లుగా పెరిగి పోవడం, విదేశీ మారక నిల్వలు పడిపోవడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఇంకా 1.5 బిలియన్ డాలర్ల విదేశీ మారకం రుణాలను చెల్లించాల్సి ఉంది. ఇది మరింత భారంగా మారనుంది. అలాగే డాలర్‌తో పోలిస్తే శ్రీలంక రూపాయి విలువ దాదాపు 20 శాతానికి పడిపోయింది. ప్రభుత్వం తీసుకున్న కొన్ని అనుచిత, అసందర్భ నిర్ణయాలు ఆ దేశానికి పెను ముప్పును తెచ్చి పెట్టాయి. దీంతో కష్టాలు అధికమయ్యాయి. ఈ ఆర్థిక సంక్షోభం తొలగించేందుకు శ్రీలంక సెంట్రల్ బ్యాంకు గత 18 నెలలుగా ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు 800 బిలియన్ రూపాయల కరెన్సీని ముద్రించింది. అయితే డిమాండుకు తగిన సరఫరా లేకపోవడంతో తీవ్ర ద్రవ్యోల్బణానికి దారితీసింది. ఇది కరెన్సీ విలువను తగ్గించడంతో పాటు దిగుమతులను మరింత ప్రియం చేసింది. ప్రస్తుతం శ్రీలంక అధ్యక్షుడు గొటబయ రాజపక్స అగ్రసోదరుడు మహీందా రాజపక్స ప్రధానిగా ఉన్నారు. ఇతర సోదరులు కూడా కీలక పదవుల్లో ఉన్నారు. కుటుంబ పాలనతో పాటు చైనా వైపు మొగ్గుచూపడం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వంటి విమర్శలను వారు పట్టించుకోవడం లేదు. తాజాగా దేశాన్ని ఆకలి మంటల్లోకి నెట్టివేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. వీ



చందన్ మిత్రా మృతి

సీనియర్ పాత్రికేయుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు చందన్ మిత్రా(65) ఇకలేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సెప్టెంబర్ 2న ఢిల్లీలోని తన నివాసంలో మృతిచెందారు. సుదీర్ఘ జర్నలిస్టు జీవితంలో ఆయన ది పయనీర్, హిందుస్థాన్ టైమ్స్, స్టేట్స్‌మన్, టైమ్స్ ఆఫ్ ఇండియా తదితర పత్రికల సంపాదకుడిగా పనిచేశారు.

దాసరి శిరీష మృతి

రచయిత్రి, ఆలంబన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు దాసరి శిరీష(70) మరణించారు. కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆమె సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని తన స్వగృహంలో కన్నుమూశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షుడు దాసరి నాగభూషణరావు, ప్రజానాట్య మండలి తొలితరం కళాకారిణి నంబూరి పరిపూర్ణల కూతురైన శిరీష. 20 ఏళ్ల క్రితం బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆలంబన సహాయ, సలహా కేంద్రాన్ని ఏర్పరిచారు. చదువుకు దూరమైన నిరుపేద, వీధి బాలలకు ఉచితంగా ప్రాథమిక విద్యను అందించారు. కొద్ది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆమె రచించిన కథలు 'మనోవీధి', 'దూరతీరాలు', 'కొత్త స్వరాలు' తదితర సంపుటాలు వెలువడ్డాయి. 'వేదిక' పేరుతో వారంతంలో సాహిత్య చర్చలనూ నిర్వహించేవారు.

జీతన్ మరాండీ మృతి

జార్ఖండ్ ఆదివాసి, విప్లవ కళాకారుడు జీతన్ మరాండీ అనారోగ్యంతో మరణించారు. ఒక అబద్ధపు కేసులో ఇరికించబడి, 2011 జూన్‌లో ఉరిశిక్షకు గురై, దేశవ్యాప్తంగానూ, తెలుగు సమాజంలోనూ ఆయన పేరు, విప్లవ సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన కృషి విస్తృతంగా చర్చకు వచ్చాయి. ఉరిశిక్షను పై కోర్టు కొట్టివేసినప్పటికీ మూడు నాలుగు సంవత్సరాల పైనే ఆయన జైలు జీవితం గడిపారు. విడుదలై వచ్చాక రాజకీయ ఖైదీల విడుదల కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు.

మనోరమ మహాపాత్ర మృతి

ప్రముఖ సాహితీవేత్త 'సమాజ' దినపత్రిక మాజీ సంపాదకురాలు మనోరమ మహాపాత్ర (87) సెప్టెంబర్ 18న మృతిచెందారు. అనారోగ్యంతో ఆమె కటక్‌లోని ఎస్‌సిబి మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతూ ఛాతినొప్పితో మరణించారు.

రాజారాం మృతి

అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి రాజారాం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో సెప్టెంబర్ 25న మృతిచెందారు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో డయాలసిస్ చేయించుకుంటూ తీవ్ర అనారోగ్యంతో మృతిచెందారు. కరీంనగర్ జిల్లాకు చెందిన వారు. జీవితకాలం అంబేద్కర్ ఆశయాల వెలుగులో దళితుల పక్షాన చివరివరకు పోరాడారు. దళిత సమస్యలపై పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. తెలంగాణలో జరిగిన అన్ని ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వం ప్రజా సంఘాల నాయకుల్ని అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండిస్తూ నిర్బంధ వ్యతిరేక పోరాటాల్లో భాగమయ్యారు.

కమలా భాసిన్ మృతి

ప్రముఖ మహిళా హక్కుల ఉద్యమ కార్యకర్త, రచయిత్రి కమలా భాసిన్ (75) మరణించారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతు సెప్టెంబర్ 25న న్యూఢిల్లీలో మరణించారు. పితృస్వామ్య వ్యవస్థ నుంచి స్వేచ్ఛను కోరుతూ ఆమె పిలుపునిచ్చిన 'ఆజాదీ' ఫెమినిస్టు నినాదం దేశ వ్యాప్తంగా వాడుకలోకి వచ్చింది. భారత్, దక్షిణాసియా దేశాల్లో మూడు దశాబ్దాలుగా లింగ వివక్ష, అభివృద్ధి, శాంతి, మానవ హక్కులు వంటి సమస్యలపై పోరాడారు. 'సేవా మందిర్' పేరుతో ఎన్‌జిఓను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలు చేశారు. ఆమె స్త్రీవాదం, మహిళల సమస్యలపై పలు పుస్తకాలు రాశారు.

ప్రైవేటైజేషన్ మరో రూపమే మానెటైజేషన్

ప్రభుత్వ సంపదను మానెటైజేషన్ పేరుతో బడా వ్యాపార సంస్థలకు తాకట్టు పెట్టే మోసపూరితమైన ప్రయత్నాన్ని అడ్డుకోకపోతే పౌరుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదముందని అంటున్నారు **డా. ఎ. పున్నయ్య**

దశాబ్దాలుగా ఈ దేశ ప్రజలు తమ రక్త మాంసాలు పెట్టుబడిగా పెట్టి సృష్టించుకున్న జాతిసంపద క్రమంగా కార్పొరేట్లకు తాకట్టు పడబోతోంది. జాతి ప్రయోజనాల కొరకు సృష్టించిన ఆస్తులను, మౌలిక సదుపాయాలను, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల ఒత్తిడితో బడా పెట్టుబడిదారులకు చట్టబద్ధంగా దోచి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ నగదీకరణ ప్రణాళిక (నేషనల్ మానెటైజేషన్ పైపులైన్) పేరుతో శరవేగంగా ముందుకు వెళుతోంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా ప్రజలచేత ప్రభుత్వం ఏర్పాటవుతుంది. కావున ప్రజా ప్రయోజనాలను కాపాడుటకు పాలకులు పని చేయాలి. భారత రాజ్యాంగాన్ని అనుసరించి పాలకులు జాతి సంపదను, వనరులను కాపాడి సేవలను అర్హులకు పారదర్శకంగా బదిలీ చేయాలి కాని అమ్మరాదు. దానికి పూర్తి భిన్నంగా మానెటైజేషన్ పేరుతో యావత్ జాతి ఆస్తులను అమ్మకం లేదా తాకట్టు పెట్టడమంటే స్థూలంగా భారతదేశాన్ని నిట్టనిలువుగా నడిబజార్లో నగ్నంగా వేలం వేయడమే. భారతీయ వనరులను ఈ విధంగా బడా పెట్టుబడిదారులకు, బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పడంలో అనేక అనుమానాలు, భయాలు తలెత్తుతున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు మన వనరులను అద్దెకు తీసుకుని దేశ ఆంతరంగిక వ్యవహారంలో పెత్తనం సాధిస్తే మన దేశ భద్రతకు శతాబ్దాల క్రితం నాటి ఈస్టు ఇండియా కంపెనీ వంటి తీవ్ర ముప్పు వాటిల్లవచ్చు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో విచక్షణారహితంగా 'మేక్ ఇన్ ఇండియా' నుంచి 'మార్కెటింగ్ ఆఫ్ ఇండియా'కు పరుగులు తీయడం ప్రగతి నిరోధమే కాదు అనైతిక చర్య కూడా అవుతుంది. భవిష్యత్‌లో ఈ ప్రక్రియ మొత్తం కూడా పారదర్శకతలోపంతో పాటు జాతిని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే అతి పెద్ద కుంభకోణంగా మారనుంది.

దేశ ఆర్థికవ్యవస్థను తిరోగమనం వైపు మలుపు తిప్పే ఈ సరికొత్త ఆర్థిక విధానం పై ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను తీసుకోలేదు. అధికారపార్టీల ఎంపిలతో సహా చాలా మందికి ఈ పథకం లోతులు తెలియదు. ప్రజాస్వామ్య విధానాలను తుంగలోతొక్కి కనీసం పార్లమెంట్‌లోనైనా చర్చించకుండా అత్యంత రహస్యంగా అమలుకు పూనుకోవడం నిరంకుశ పాలనకు పరాకాష్టగా అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా దేశ భవిష్యత్ ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రతిపక్షాలు, మీడియా, పౌరసమాజం ప్రశ్నించాల్సిన పాలసీ ఇది. కేవలం ప్రణాళిక సంఘం స్థానంలో కొనసాగుతున్న నీతి ఆయోగ్ సమర్థింపు తప్ప వేరే ఎవరినీ సంప్రదించలేదు. ఇందులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 38(1) ప్రకారం సాంఘిక, ఆర్థిక సమానత్వ అవకాశాలు లేకపోగా దేశ సార్వభౌమాధికారానికి వ్యతిరేకం. ఇదే తరహాలో 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు కూడా భారత ఆర్థికాభివృద్ధికి కాకుండా ధనిక దేశాల ప్రయోజనాలకు అనుగుణ్యమైన సిఫార్సులే చేసాయి. ఈ మానెటైజేషన్ బ్లూ ప్రింట్లో కూడా సామాన్య జనం హితం కాకుండా బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలే కన్పిస్తున్నాయి. ఈ పథకంలో చిన్న చిన్న కంపెనీలు తమ ఉనికిని కోల్పోతాయి. దేశ మౌలిక వనరులను కొన్ని కంపెనీలకు, కొందరు వ్యక్తులకు మాత్రమే అద్దెకిస్తే, జాతి సంపద కొందరి గుప్పిట్లోకి వెళ్లడంతో ఆశ్రిత పెట్టుబడిదారులకు మాత్రమే లబ్ధి చేకూరి ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరుగుతాయి. ప్రజోపయోగకరమైన వనరులపై పెత్తనాన్ని అసమర్థ ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే సామాన్య ప్రజలు అనివార్యంగా నష్టపోయే ప్రమాదం కూడా లేకపోలేదు.

మానెటైజేషన్ భావన:

దేశంలో ఇప్పటికే ప్రభుత్వ మద్దతుతో వచ్చే లాభాలన్నీ చట్టబద్ధంగా నేరుగా కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఇక ప్రభుత్వ రంగంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ పరిశ్రమలను కూడా మానెటైజేషన్ పేరుతో ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడం శోచనీయం. మానెటైజేషన్ అంటే ప్రయివేటైజేషన్ వంటిది కాదంటూ చాలా గట్టిగా ప్రభుత్వ పెద్దలు వాదిస్తున్నారు. ప్రయివేటైజేషన్ అంటే పూర్తిగా అమ్ముకోవడం, పెట్టుబడులు ఉపసంహరించడం, సంస్థపైన పూర్తి ఆధిపత్యం వదులుకోవడం. కాని సాంకేతికంగా మానెటైజేషన్‌లో అమ్మివేయడం కాదనేది కేవలం మాటల గారడీ మాత్రమే. ప్రాథమికంగా మానెటైజేషన్ ప్రక్రియలో ప్రభుత్వ ఆస్తులపైనా, మౌలిక వనరులపైన వ్యాపారులకో, సంస్థలకో 50 నుంచి 100 సంవత్సరాలు నిర్వహణాధిపత్యం ఇవ్వడమే ప్రైవేటైజేషన్ కన్నా ప్రమాదకరం. ఆ కాలం గడిచాక ఆ ఆస్తులు ఉపయోగిత విలువ కోల్పోయి తిరిగి ప్రభుత్వం స్వాధీనంలోకి వచ్చినా విలువ తగ్గించి మళ్లీ వాటిని ఆ పాత నిర్వాహకులకో లేదా కొత్త వారికో అప్పజెప్పడం జరుగుతుంది. దీనిని బట్టి మానెటైజేషన్ అంటే ఒకేసారి మొత్తంగా అమ్మడం కాకుండా అంచెలంచెలుగా అమ్మడం అని అర్థం అవుతుంది. ఎలా అమ్మినా మొత్తానికి ఇది ప్రభుత్వ ఆస్తుల అమ్మక పథకమే. మౌలిక వనరుల సంపద సృష్టించడానికి, ఇప్పుడున్న జాతీయ మౌలిక వనరులపై అదుపును, యాజమాన్యాన్ని, లాభాలు చేసుకునే అధికారాన్ని ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థల పరం చేయడమే మానెటైజేషన్ ప్రధాన ఉద్దేశంగా కన్పిస్తుంది.

ద్రవ్యలోటు–మానెటైజేషన్:

బడ్జెట్ నిర్వహణలో ప్రభుత్వ వ్యయం నిమిత్తం ప్రజలకు చెందిన ఉమ్మడి ఆస్తులను మానెటైజేషన్ చేయడమనేది ద్రవ్యలోటును పెంచడమే అవుతుంది. ప్రభుత్వ నిర్వహణ ఖర్చు కోసం ద్రవ్యలోటును పెంచేటప్పుడు ఆ ఖర్చు నిమిత్తం ప్రైవేటు రంగం నుండి తీసుకునే సొమ్ముకు ప్రభుత్వం సెక్యూరిటీల రూపంలో హామీ ఇస్తుంది. ఆ హామీకి గ్యారంటీ ప్రభుత్వ ఆస్తులే. అదే మానెటైజేషన్ అయితే ప్రభుత్వ ఆస్తులనే నేరుగా ప్రైవేటు రంగానికి అప్పజెప్పి అందుకు బదులుగా సొమ్ము తీసుకుని ఖర్చు చేస్తుంది. ఏదో ఒక రూపంలో ప్రభుత్వ ఆస్తులని ప్రైవేటు రంగం చేతుల్లో పెడుతుంది. అయితే ఈ రెండు పద్ధతుల పర్యవసానాలు పరిశీలిస్తే చాలా తేడా ఉంటుంది. స్థూలంగా ప్రభుత్వాలు ద్రవ్యలోటును పెంచి ఖర్చు చేయడం వలన దేశ ప్రజల వినియోగం పెరుగుతుంది. కానీ మానెటైజేషన్ జరిగినప్పుడు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగం లీజుకు తీసుకుంటుంది. ఆ ఆస్తుల మీద లాభాలు సంపాదించడం కోసం వినియోగ చార్జీలు పెంచుతుంది. కార్మికుల వేతనాల నిమిత్తం అయ్యే ఖర్చును తగ్గిస్తుంది. దీని ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో కార్మికుల వేతనాల వాటా తగ్గిపోతుంది, ప్రైవేటు యజమానుల లాభాల వాటా పెరుగుతుంది. మార్కెట్‌లో సరుకుల వినియోగం దీనివలన తగ్గుతుంది. కార్మికుల ఆదాయాలు తగ్గితే కొనుగోలుశక్తి తగ్గుతుంది. ఇంకోవైపు మానెటైజేషన్ వలన యజమానుల లాభాలు పెరిగినప్పటికీ, దానికి తగ్గట్టు వారి వినియోగం మాత్రం పెరగదు. అంటే మానెటైజేషన్ ఫలితంగా మొత్తం మీద వినిమయం తగ్గుతుంది. అదే ద్రవ్యలోటు పెంచితే ఆ సొమ్ము ప్రైవేటు రంగం నుంచి వస్తుంది గనుక వేతనాల మీద దాని ప్రభావం ఉండదు. అదే విధంగా అదనపు ఖర్చు కోసం సంపద పన్నును గాని లాభాలపై పన్నును గాని పెంచినా దానివలన కూడా మార్కెట్‌లో వినిమయం మీద ప్రతికూల ప్రభావం పడదు. అందుచేత మానెటైజేషన్ అనే ప్రక్రియ తీవ్ర స్థాయిలో నిరుద్యోగం ఉన్నప్పుడు, ఉత్పత్తి స్థాపక సామర్థ్యం వినియోగంలో చాలా వెనకబడి ఉన్నప్పుడు చేపట్టకూడని విధానం.

మానెటైజేషన్ ప్రణాళిక–నిజ స్వరూపం:

భారత దేశంలో ఆస్తుల మానెటైజేషన్ ప్రణాళిక గురించి ప్రభుత్వం గొప్పగా మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాన్ని విక్రయించాలనే తమ దోపిడీ ప్రణాళికను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరంతో ముగిసే నాలుగేండ్ల కాలంలో దాదాపు రు. 6 లక్షల కోట్ల మేరకు ముందస్తు లేదా దశలవారీ చెల్లింపులకు ప్రతిగా దేశంలోని 26,700 కిమీ రహదారులు, 400 రైల్వే స్టేషన్లు, 90 రైళ్లు, 1,400 కిమీ రైలు మార్గం, 265 గూడ్స్ షెడ్లు, 15 రైల్వే స్టేడియాలు, 28,608 సర్క్యూట్ కిమీ విద్యుత్ సరఫరా లైన్లు, 2,86,000 కిమీ భారత్ నెట్ ఫైబర్, 14917 బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ టవర్లు, ఆరు జిగా వాట్ల విద్యుదుత్పత్తి రంగం, 8,154 కిమీ సహజ వాయువు పైప్ లైన్లు, 3,930 కిమీ పెట్రోలియం ఉత్పత్తుల పైప్ లైన్లు, ఫుడ్ కార్పొరేషన్‌కు, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన 210 గోడౌన్లు, 160 గనులు, 25 విమానాశ్రయాలు, తొమ్మిది ఓడరేవులకు చెందిన 31 ప్రాజెక్టులు, రెండు జాతీయ క్రీడా స్టేడియాలు, రెండు ప్రాంతీయ కేంద్రాలు, ఢిల్లీలో ఇళ్ల స్థలాలు, దేశవ్యాప్తంగా హోటళ్లు మొదలైనవన్నీ బడా ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించి వచ్చిన సంపదతో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు పంచి రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలన్నది ఆ ప్రణాళిక నిజస్వరూపం.

ఈ ప్రక్రియలో ఐదేండ్లలో ప్రాజెక్టుల్లో రు.111 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టబడతాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఆ ఆస్తులను ద్రవీకరణ చేస్తే వచ్చే మొత్తం కేవలం కేవలం ఐదు శాతం మాత్రమే. కేవలం రు.6 లక్షల కోట్లు ఇందులో లాభాలుగా నేడు రు. 3.50 లక్షల కోట్లు వస్తున్నాయి. రాబోయే ఐదేండ్లలో మౌలిక సదుపాయాల రంగంలో పెట్టే ప్రతిపాదిత పెట్టుబడుల్లో కేవలం ఈ ఐదు శాతాన్ని పొందేందుకు గాను దశాబ్దాలుగా ప్రజా ధనంతో సృష్టించిన ఈ సంపదను బడా వ్యాపార సంస్థలకు అప్పగించడాన్ని ప్రభుత్వం అద్భుతంగా సమర్థించుకుంటోంది. ఇది, ఒక పథకంలా కనిపించినప్పటికీ ఇది భారీ కుంభకోణం తప్ప మరొకటి కాదు.

సామాన్యులపై మానెటైజేషన్ ప్రభావం:

మానెటైజేషన్‌లో పెట్టుబడి పెట్టిన కాంట్రాక్టర్ ఆ డబ్బుకొన్ని రెట్లు మళ్లీ జనం నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసుకుంటాడు. చాల సహజంగా రెట్టింపు లాభాలు పొందడానికి ప్రయత్నిస్తాడు. అంటే నాలుగేళ్లలో ఎన్‌డిఏ ప్రభుత్వం మన జనం నెత్తిన సుమారుగా 12 లక్షల కోట్ల రూపాయల అదనపు ధరల భారం మోపబోతున్నదనేది చేదునిజం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు కట్టబెడితే రోడ్లమీద, రేవుల్లో, ఎయిర్ పోర్టుల్లో, పవర్ గ్రిడ్‌లో గ్యాస్ పైపుల విషయంలో పెరిగే ధరలకు సామాన్యులు బలికావలసిందే. ముందు కాంట్రాక్టులు సాధించి, తరువాత బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకుని, లాభాలకోసం జనాన్ని పెంచిన ధరలతో పీడించడమనే దారుణాలు ఈ అందమైన నగదీకరణ వెనుక ఉండే పచ్చినిజాలు. ఈ దారుణాలు ఆపడానికి, జనాన్ని ఆదుకోవడానికి ఏదైనా చట్టబద్ధమైన వ్యవస్థను తయారుచేసారా అంటే అదీ లేదు. చట్టం లేదు, విధానం లేదు, ప్రజా ప్రయోజనాలను రక్షించే నియమాలు లేవు. అంతే కాదు, ప్రభుత్వ వనరులపైన ఆరు లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడమంటే అంత డబ్బు ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు తగ్గినట్టే నన్న విషయాన్ని పాలకులు అర్థం చేసుకోవాలి.

మానెటైజేషన్‌తో మౌలిక సదుపాయాల కల్పన భ్రమే:

ప్రభుత్వ పెద్దల మాటల్లో మానెటైజేషన్ ద్వారా పొందిన మొత్తాన్ని నూతన మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగిస్తామని ఇదేమీ ప్రయివేటీకరణ కాదని వాదిస్తున్నారు. కేవలం, మౌలిక సదుపాయాల రంగంలో ఇప్పటికే ఉన్న, పని చేస్తున్న ప్రభుత్వ రంగ ప్రాజెక్టుల నుంచి వచ్చే ఆదాయపు హక్కులను తాత్కాలికంగా ప్రైవేటు పెట్టుబడిదారులకు నిర్దిష్ట కాల వ్యవధికి బదలాయించడమేనని చెబుతున్నారు. యాజమాన్య హక్కులు ప్రభుత్వం దగ్గరే ఉంటాయని, కానీ వినియోగ హక్కులు, ఆదాయాలు మాత్రం నిర్దిష్ట ఫీజు చెల్లింపులపై పెట్టుబడిదారులకు వెళతాయని పేర్కొంటున్నారు. ఇక్కడ తీవ్రంగా పరిశీలించాల్సిన నాలుగు

అంశాలున్నాయి. మొదటిది ప్రభుత్వ అధీనంలో నిరుపయోగంగా పడివున్న ఆస్తుల విలువను బయటకు తీయడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశం అంటున్నారు. అయితే ఒకప్పుడు డబ్బు ఆర్జించిన ఈ ఆస్తులు తిరిగి ప్రభుత్వానికి చేరినప్పుడు వాటిని మరిన్ని దఫాలుగా మానెటైజేషన్‌కు మార్కెట్‌కు పంపుతారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆస్తులకు యజమానిగా భావించినప్పటికీ భవిష్యత్లో ఈ ఆస్తులనెన్నడూ ప్రభుత్వం నిర్వహించి సేవలను అందించదు. ఆ ఆస్తులకు ఊహించిన విలువను నగదుగా మార్చుకోవడం మాత్రమే చేయగలదు. కావున గత అనుభవాన్ని ఒక సూచనగా తీసుకుంటే పెట్టుబడిదారులను కూడా పెద్దగా ఆకర్షించిన సందర్భాలు లేవు.

ఇక రెండవది మౌలిక సదుపాయాల రంగంలోని ఆస్తులను నిర్వహించే సమయంలో సేవలందించినందుకు గాను వచ్చే ఆదాయ మొత్తాలు తాము పెట్టిన పెట్టుబడులను తిరిగి భర్తీ చేసుకునేలా ప్రైవేటు రంగానికి ఉండాలి. ఇక్కడ ప్రభుత్వమే యజమాని అయినప్పటికీ, ధరల నిర్ణాయక విధానం వాణిజ్యపరంగానే ఉండాల్సి ఉంటుంది. వచ్చే లాభాలు ఆకర్షణీయంగానూ ఉండాలి. నిజానికి నికర ఆదాయాన్ని అందించగలిగే రంగాల్లో ప్రైవేటు రంగం అంచనాలకు తగినట్లుగా ఆదాయాలు ఉండకపోవచ్చు. అందువల్ల వినియోగ దారులపై యూజర్ చార్జీల రూపంలో అధికభారాన్ని కార్పొరేట్లు విధిస్తాయి. ఇక మూడవది తగినంతగా లాభాలు ఆర్జించడానికి వీలుగా ఖర్చును తగ్గించే స్వేచ్ఛ కావాలని ప్రైవేటు రంగం డిమాండ్ చేస్తుంది. అలా వ్యయం తగ్గించే వాటిల్లో కార్మిక ఖర్చులు ఉంటాయి. అంటే వారి వేతనాల్లో కోతలు వంటివి ఉంటాయి. లేదా కార్మికులను తొలగించడం ఉంటుంది. ఒక్కోసారి రెండూ ఉంటాయి. సంఘటిత లేబర్ మార్కెట్లకు ఒక ప్రామాణికతను ఇవ్వడంలో ప్రభుత్వ రంగం పోషించిన పాత్ర దెబ్బతినే అవకాశం లేకపోలేదు. చివరగా, ఆస్తులను నిర్వహించే ప్రైవేటు మేనేజర్లు ఆమోదయోగ్యమైన నాణ్యతతో ఉండే సేవలను అందించేలా ప్రభుత్వం ఎలా హామీ కల్పిస్తుందో స్పష్టమైన వివరణ ఈ పథకంలో లేదు. ప్రభుత్వ సంపదను ఎంపిక చేసిన బడా వ్యాపార సంస్థలకు తాకట్టు పెట్టే మోసపూరితమైన ఈ పథకం, కొత్త ఆస్తుల కల్పనకు ఏ విధంగానూ దోహదపడదు.

మానెటైజేషన్– బ్రౌన్ ఫీల్డ్, గ్రీన్ ఫీల్డ్ భావన కాదు:

జాతీయ నగదీకరణ ప్రణాళిక (పైప్ లైన్)ను ప్రకటించినప్పుడి నుంచి రాబోయే నాలుగేళ్లలో 6 లక్షల (5.96 లక్షల) కోట్ల రూపాయలను ప్రభుత్వం ఈ నగదీకరణ ద్వారా సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఈ సొమ్మును కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడులకు అంటే మౌలిక వనరుల నిర్మాణానికి అని చెబుతున్నారు. దీన్నిఅందంగా అసెట్ రీసైకిలింగ్ అని కూడా అంటున్నారు. నిజానికి ఇదివరకే వ్యవస్థాపితమైన మౌలిక వనరులను బదిలీ చేసి కొత్త వనరులను సృష్టించడాన్ని ఇంగ్లీషులో బ్రౌ ఫీల్డ్ పెట్టుబడులు అంటారు. సొంతంగా పెట్టుబడులు పెట్టి కొత్తగా వనరులు నిర్మించడాన్ని గ్రీన్ ఫీల్డ్ అంటారు.కాని దశాబ్దాలుగా ఈ దేశ ప్రజల రక్తమాంసాలతో నిర్మాణమైన సంస్థలను, ఆస్తులను ఒక పథకం ప్రకారం కార్పొరేట్ల కు అమ్ముకొని తినే ఈ తాజా అమ్మకాల పథకం ఏ ఫీల్డ్ పెట్టుబడి అంటారో ఇంకా తెలియదు. కానీ ఈ మానెటైజేషన్ క్రమమంతా బడా వ్యాపారవేత్తల కార్యకలాపాలు విస్తరించుకునే పథకం తప్ప మరొకటి కాదు.

మానెటైజేషన్‌లో రిజర్వేషన్లు కనుమరుగు:

సామ్యవాద దేశాలు మొదలుకొని సామ్రాజ్యవాద దేశాల లక్ష్యం కూడా విద్యను, వైద్యాన్నిపూర్తిగా ప్రభుత్వ ఆదీనంలోనే కొనసాగించడమే. భారత రాజ్యాంగం ప్రకారం పాఠశాల విద్య నుండి విశ్వవిద్యాలయల వరకు ప్రభుత్వ ఆదీనంలో ఉండాలి. కానీ ఈ ఏడున్నర దశాబ్దాలలో విద్యను, వైద్యాన్ని అధికభాగం కార్పోరీటీక రించింది. ప్రభుత్వ విద్యాలయాల్లో సెల్ఫ్ ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ కోర్సుల పేరుతో వైద్య విద్యతో పాటుగా, ఉన్నత విద్యను సహితం ప్రైవేటీకరించింది. ఫలితంగా విద్యారంగంలో బడుగులకు, దళితులకు రిజర్వేషన్స్ ముగుస్తున్నాయి. ఇప్పటికే ప్రవేటీకరణ ప్రభావంతో హేతుబద్దీకరణ పేరుతో ఉద్యోగాలను తీసివేయడం జరుగుతుంది. ఇక మానెటైజేషన్‌లో ప్రభుత్వరంగ సంస్థలలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు కల్పించిన రిజర్వేషన్ల విషయమై ఎటువంటి స్పష్టత లేదు. ప్రభుత్వరంగ సంస్థలలో ఎన్ఎంపిపై ముసాయిదా పత్రం లేదు. సంబంధిత వ్యక్తులతో ముఖ్యంగా ఉద్యోగులు, కార్మిక సంఘాలను సంప్రదించడం జరగనేలేదు. ఈ విషయంలో పార్లమెంట్‌లో చర్చలు జరపలేదు. ఇకముందుకూడా చర్చలు జరిగేందుకు ఆస్కారం లేదు. ఎన్ఎంపికి సంబంధించిన విధానాన్ని రహస్యంగా రూపొందించి ఆకస్మికంగా ప్రకటించారు. ఎన్ఎంపిని ప్రశంసించేలా మీడియాను ప్రభుత్వమూ, ప్రైవేట్ పరిశ్రమల అధిపతులూ ముందుగానే తగురీతిలో ప్రోద్బలించారు. ఇక మహాముగింపు అమ్మకాలకు సంసిద్ధమవ్వండి. అలాగే గుత్తాధిత్యాలను స్వాగతించేందుకూ సిద్ధంగా ఉండమని ప్రజలకు సంకేతాలను పంపింది.

పలు దేశాలలో విఫలమైన మానెటైజేషన్:

ప్రపంచంలో అనేక దేశాలలో జాతీయ ఆస్తులను, మౌలిక వనరులను అద్దెకిచ్చే ప్రయత్నాలు విఫలమైనాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వంలో కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే అసెట్ మానెటైజేషన్ పథకంలో భాగంగా 2013లో సిడ్నీలో కెంబ్లా రేవును, బోటానీ రేవును అద్దెకిచ్చింది. ఈ రెండు ప్రాంతాల్లో ధరలు భారీగా పెరగడంతో వినియోగదారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో మార్కెట్లలో వచ్చిన సంక్షోభం ఫలితంగా నిరుద్యోగం పెరిగింది. స్థూలంగా అక్కడ అసెట్ మానెటైజేషన్ ప్రయోగం ఫలించలేదు. మిగిలిన రాష్ట్రాలు తమ సార్వభౌమాధికారాన్ని వినియోగించి ఈ 'సంస్కరణ' మాకొద్దని తిప్పికొట్టినాయి. న్యూ సౌత్ వేల్స్‌లో కూడా అసెట్ మానిటైజేషన్‌తో అనేక సమస్యలు వచ్చాయి. ఎలక్ట్రిసిటీ లైన్లు స్తంభాలు ప్రయివేటీకరించారు. వేలంలో ఎక్కువ రేటుకు కంట్రాక్టు సంపాదించిన వారు అధిక లాభాల కొరకే చూస్తారు. దాని ఫలితం కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. సింగపూర్లో సబర్బన్ రైళ్లను సిగ్నలింగ్ వ్యవస్థను ప్రయివేట్ ఆపరేటర్లకు ఇచ్చారు. వారు డబ్బులేకనో, అనుభవంలేకనో సరిగ్గా పెట్టుబడులు పెట్టలేక, నడపలేకపోవడం వల్ల చాలా సమస్యలు వచ్చాయి. మనం కూడా కరెంటు స్తంభాలు ప్రయివేటీకరించిన తరువాత ఇక్కడ మామూలు జనం గతి

తెలంగాణాలో వరి ధాన్యం ఉత్పత్తి, మార్కెటింగ్

తెలంగాణలో సాగునీటి సౌకర్యం మెరుగయిందనే కారణంతో వరి ఉత్పత్తి పెరిగినందు వల్ల తలెత్తిన సమస్యలను వివరిస్తున్నారు **కన్నెగంటి రవి, శేరుపల్లి రాజేష్**

తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం ఉత్పత్తిలో కీలక దశకు చేరుకుంది. 2013-2014 నుండి 2020-2021 సంవత్సరాల మధ్య వరి ధాన్యం ఉత్పత్తిలో గణనీయమైన మార్పులు వచ్చాయి. విస్తీర్ణంలోనూ, సగటు దిగుబడులలోనూ, మొత్తం ఉత్పత్తిలోనూ (ప్రభుత్వ అంచనాల ప్రకారం) విపరీతమైన పెరుగుదల నమోదు అవుతూ ఉంది. ఏ మాత్రం సాగు నీరు అందుబాటులో ఉన్నా బోర్లు, బావులు, చెరువులు, కాలవల క్రింద, రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఇప్పుడు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్న ఉత్పత్తి పద్ధతుల వల్ల, కిలో బియ్యం ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు అవసరం కాబట్టి, బోర్లు, బావులు, ఎత్తి పోతల పథకాల విద్యుత్ వినియోగం పెరిగిపోతూ వరి సాగు ఉత్పత్తి ఖర్చులు ప్రతి సంవత్సరం పెరిగిపోయి రైతులకు నికర మిగులు తగ్గుతున్నది.

సంవత్సరంలో రెండు సీజన్లలో వరి మాత్రమే సాగు చేయడం వల్ల వరి సాగు చేస్తున్న భూములు రాను రాను సారం కోల్పోతూ, సగటు దిగుబడులు పడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా- అకాల వర్షాలు, భారీ వర్షాలు, వరదల కారణంగా- వరి పండిస్తున్న రైతులు నష్ట పోతూనే ఉన్నారు. పంటల బీమా పథకాలు అరకొరగా అమలు కావడం, బీమా మార్గదర్శకాలలో మార్పుల వల్ల, వరి రైతులకు పరిహారం కూడా అందడం లేదు. వరి సాగులో కౌలు రైతుల సంఖ్య పెరగడమే కాక, కౌలు ధరలు కూడా పెరిగిపోతున్నాయి. రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలకు మించి ధాన్యం ఉత్పత్తి పెరగడం వల్ల, ప్రతి సంవత్సరం మార్కెట్ కూడా సమస్య అవుతున్నది. ప్రభుత్వం సేకరించిన సందర్భంలో తప్ప రైతులకు ఎంఎస్‌పి అందడం లేదు.

మరో విషయం, పంటల సాగు విషయాలలో ప్రభుత్వం ప్రకటించే గణాంకాలలో వాస్తవికత లేకపోవడం, స్థిరత్వం లేకపోవడం ఒక పెద్ద సమస్య. రాష్ట్రంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ సంస్థ సాధారణంగా అన్ని రంగాలకు సంబంధించి గణాంకాలను సేకరించి, క్రోడీకరించి ప్రభుత్వానికి అందించే సంస్థ. అలాగే ప్రజల ముందు ఉంచే సంస్థ. కానీ ఈ సంస్థ అందించే వ్యవసాయ రంగ గణాంకాలకు, వ్యవసాయ శాఖ నేరుగా తన వ్యవసాయ ప్రణాళికలు, వీక్లీ రిపోర్ట్స్ ద్వారా అందించే గణాంకాలకు పొంతన ఉండదు. పైగా ప్రభుత్వ ప్రణాళికా విభాగం ప్రతి సంవత్సరం అందించే సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్‌లో ప్రస్తావించే గణాంకాలు వేరుగా ఉంటాయి. రాష్ట్రంలో ఏదైనా అంశంపై విశ్లేషించి, ఒక అంచనాకు రావడానికి ఈ గణాంకాలు తప్ప మరో ఆధారం లేదు. అందుకే వీటిపై ఆధారపడవలసిందే. ఈ నేపథ్యంలో వరి సేద్యం చుట్టూ ఉన్న అంశాలను ఒక ధగ్గర క్రోడీకరించడం ద్వారా, సమస్యలను సులభంగా అర్థం చేసుకోగలం.

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న వరి విస్తీర్ణం

2013 ఖరీఫ్‌లో తెలంగాణ రాష్ట్రం పరిధిలో వరి విస్తీర్ణం 23 లక్షల ఎకరాలు. రబీలో 12,37,000 ఎకరాలు.మొత్తం రెండు సీజన్లు కలిపి వరి విస్తీర్ణం 35,37,000 ఎకరాలు

ఏమిటో ఊహించుకోవచ్చు. గతంలో ఇష్టం వచ్చినట్టు కరెంటు రేట్లు పెంచితే భరించలేక ఉద్యమాలు చేసి ప్రాణాలు కోల్పోయిన చరిత్ర, ప్రభుత్వాలను మార్చిన చైతన్యం మనది.

కోవిడ్-19 పాలక వర్గాలకు బాగా ఉపయోగపడింది. అనేక ప్రజా వ్యతిరేక చట్టాలను ఎలాంటి చర్చలు లేకుండా ఆమోదించింది. భౌతిక దూరం ముసుగులో ప్రజా ఉద్యమాలను అణిచివేసింది. ఇక మనందరి మూతులకు మాస్క్ కట్టి నోళ్లు మూసి ఇద్దరు ముగ్గురు కార్పొరేట్ సంపన్నులకు దేశ సంపదను కట్టబెట్టే దుర్మార్గాన్ని హాయిగా అమలు చేసుకుంటుంది. డిమానెటైజేషన్‌తో ప్రతి సామాన్యుడి బతుకు అల్లకల్లోలం కావడం చూశాం. ఇప్పుడు మానెటైజేషన్‌తో జాతి సంపద కుదువపెట్టే కార్యక్రమం ఈ ఏడాదినుంచే అమలు కాబోతున్నది. ఇంతవరకూ రాజ్యాంగం కల్పించిన ఒక హక్కుగా కొంత మేరకు ప్రభుత్వ ఆస్తుల ద్వారా సేవలను పొందగలుగుతున్నాం. మానెటైజేషన్ అనంతరం అత్యధిక ప్రజానీకం ప్రభుత్వ సేవలను పొందలేని స్థితికి నెట్టబడడం అనేది ఆ ప్రజల ప్రజాస్వామిక హక్కును హరించడమే అవుతుంది. అందుచేత మానెటైజేషన్ అంటే కేవలం ఆదాయాల మధ్య అసమానతలను మరింత పెంచే చర్య మాత్రమే కాదు. పౌరుల పౌరహక్కులను క్రమంగా కాలరాస్తూ పోవడమే. ఈ విధంగా ప్రభుత్వం పౌరులందరికీ ఉన్న సమాన ప్రజాస్వామ్య హక్కుల స్థానంలో పూర్తి వివక్షతతో కూడిన మానెటైజేషన్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. 'సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్' అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కొంతమంది అస్మదీయులనే ప్రోత్సహించి, ఆశ్రిత పెట్టుబడిదారులను అందలం ఎక్కించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంది. దేశమంటే పాలకవర్గమే కాదు వారిని ఓట్ల ద్వారా గద్దెనెక్కించే ప్రజలు మాత్రమే. కాబట్టి ఇప్పటికైనా ప్రజలందరు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిరంకుశ చర్యలను నిరసించి, మన జాతీయాస్తులను కొల్లగొట్టడాన్ని ప్రతిఘటించాల్సిన అవసరముంది.

(రచయిత అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ విశ్వవిద్యాలయం) వీ

(2016-17 వ్యవసాయ ప్రణాళిక ప్రకారం)

2020 ఖరీఫ్‌లో వరి విస్తీర్ణం 53,33,477 ఎకరాలు. రబీలో వరి విస్తీర్ణం 52,78,636 ఎకరాలు.మొత్తం రెండు సీజన్లు కలిపి 1,06,12,113ఎకరాలు. (రాష్ట్ర వ్యవసాయ శాఖ వీక్లీ రిపోర్ట్స్ ప్రకారం)

అంటే రాష్ట్రం ఏర్పడక ముందు ఖరీఫ్‌లో 23 లక్షల ఎకరాలు ఉన్న వరి విస్తీర్ణం 2020 ఖరీఫ్ నాటికి 53,33,477 ఎకరాలకు (రెట్టింపు కంటే ఎక్కువ) పెరిగింది. రాష్ట్రం ఏర్పడక ముందు రబీలో 12,37,000 ఎకరాలు ఉన్న విస్తీర్ణం. 2020-2021 రబీ నాటికి 52,78,636 ఎకరాలకు పెరిగింది (సుమారు 450 శాతం)

పెరుగుతున్న వరి విస్తీర్ణంపై ఆలోచించాల్సిన ప్రశ్నలు:

ఈ పెరుగుదల సుస్థిరమైనదేనా ? ఇంత విస్తీర్ణంలో వరి సాగు చేస్తే ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని సేకరించగలుగుతుందా? ఒక వేళ ప్రభుత్వం సేకరించకపోతే రైతులకు కనీస మద్దతు ధరలు ఇచ్చి వ్యాపారులు కొంటారా ? ఒక వేళ రైతులకు కనీస మద్దతు ధరలు అందకపోతే, వారికి వరి సేద్యం గిట్టుబాటు అవుతుందా? రోజు రోజుకూ పెరుగుతున్న ఖర్చులు, రైతుకు నికర మిగులు లేకుండా చేస్తున్న దశలో వరి రైతులు తమ కుటుంబాలను ఎలా పోషించుకుంటారు? తమ అప్పులను ఎలా తీర్చుకుంటారు?

రెండు సీజన్లలోనూ వరి సేద్యం వల్ల సాగు నీటిపై ఒత్తిడి పెరగదా? అన్ని నీళ్లు ఉచితంగా రైతులకు ఎప్పటికీ లభిస్తాయా? భూ గర్భ జలాలు అడుగంటి పోవా? విపరీతమైనలోతు నుండి భూగర్భ జలాలను తోడడం వల్ల హాని కర లవణాలు బయటకు వచ్చి భూమిపై పేరుకుపోయి భూ సారం తగ్గిపోదా? ఇప్పుడు చేస్తున్న పద్ధతిలోనే వరి సేద్యం చేస్తే భూములు పిండి పిండి అయిపోయి, గట్టిగా మారిపోవా? రానున్న కాలంలో వాన నీటిని పీల్చి దాచుకునే లక్షణాన్ని ఈ భూములు కోల్పోవా?

ఒక వేళ నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి అయి, నీళ్లు సరఫరా చేశాక, ఎత్తిపోతల పథకాల విద్యుత్ బిల్లులు రైతులు చెల్లించవలసి వస్తే రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అవుతుందా? ఒక వేళ ప్రభుత్వమే చెల్లించాల్సి వస్తే, ఏ ప్రభుత్వం అయినా బడ్జెట్‌లో అన్ని నిధులు కేటాయించగలదా?

వరి సేద్యం పెరిగి, నీళ్ల వాడకం పెరిగి, నీళ్ల కోసం విద్యుత్ వాడకం పెరిగి, ప్రాజెక్టులు, పంట పొలాలలో గ్రీన్ హౌస్ వాయువులు పెరిగితే అవి వాతావరణ విధ్వంసాన్ని మరింత పెంచవా?

వరి ధాన్యం సగటు దిగుబడులు(ఉత్పాదకత): వ్యవసాయ శాఖ ప్రణాళిక

2014 ఖరీఫ్‌లో ఎకరానికి వరి ధాన్యం సగటు దిగుబడి 1241 కిలోలు. రబీలో ఎకరానికి సగటు దిగుబడి 1365.60 కిలోలు.

2020 ఖరీఫ్‌లో ఎకరానికి సగటు దిగుబడి అంచనా 2900 కిలోలు. రబీలో సగటు దిగుబడి అంచనా ఎకరానికి 3400 కిలోలు.

అంటే గత ఆరేళ్లలో సగటు దిగుబడులు గణనీయంగా, ఒక్కోసారి 100 శాతం పెరిగినట్లు ప్రభుత్వం చెబుతున్నది. ఈ సగటు దిగుబడులకు అనుగుణంగా మొత్తం ఉత్పత్తి పెరగాలి. ఆ ఉత్పత్తి మొత్తం మార్కెట్‌లో, వినియోగంలో ఎక్కడోచోట కనపడాలి.

విచిత్రం ఏమిటంటే వ్యవసాయ ప్రణాళిక ప్రకారం 2020 ఖరీఫ్‌లో ఎకరానికి 2900 కిలోల దిగుబడి, రబీలో 3400 కిలోల దిగుబడి అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం సిఏసిపి సంస్థకు పంపిన సగటు దిగుబడి అంచనా కేవలం ఎకరానికి 2040 కిలోలు మాత్రమే.

సిఏసిపి స్వయంగా వేసిన అంచనా దిగుబడి కూడా ఎకరానికి 2049 కిలోలు మాత్రమే. నీళ్లు అందిస్తున్నాం కనుక, 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం కనుక, రైతు బంధు ఇస్తున్నాం కనుక వాస్తవ దిగుబడులకు మించి ప్రభుత్వం ఎక్కువ చెప్పుకుంటున్నట్లు కనపడుతున్నది.

నిజానికి దిగుబడులు ఎప్పుడు పెరుగుతాయి ? నాణ్యమైన విత్తనాలు, బలమైన భూములు, సాగు నీరు అందుబాటు, సరైన వాతావరణ పరిస్థితులు ఉంటే ఒక మేరకు పంట సగటు దిగుబడులు పెరుగుతాయి. పైగా భూములు తమ భౌతిక స్వభావాన్నికోల్పోకుండా ఉండడానికి పంట మార్పిడి తప్పకుండా జరగాలి. కానీ రాష్ట్రంలో అలా జరగడం లేదు. ఏ మాత్రం నీటి వనరులున్నా రైతులు వరి సాగు చేస్తున్నారు.

ఒక వేళ సగటు దిగుబడులు పెరుగుతున్నాయి అనుకున్నా, వాటితో పాటు, ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకున్నప్పుడు వరి సేద్యం గిట్టుబాటు కావాలంటే అనేక ఇతర అంశాలు కూడా రైతులకు అనుకూలంగా మారాల్సిన అవసరం ఉంది. లేనట్లయితే కేవలం సాగు నీరు అందిస్తే చాలు, పంటల సగటు దిగుబడులు పెరిగి రైతుల కష్టాలు అన్నీ తీరిపోతాయని ప్రచారం చేసే ప్రమాదం ఉంది.

రాష్ట్రంలో పెరుగుతున్న వరి ధాన్యం ఉత్పత్తి ఏమవుతోంది?

2014 ఖరీఫ్‌లో వరి ధాన్యం ఉత్పత్తి 28,55,000 టన్నులు. రబీలో 16,90,000 టన్నులు.మొత్తం 2014-2015లో వరి ధాన్యం ఉత్పత్తి 45,45,000 టన్నులు.

2020 ఖరీఫ్‌లో 1,21,10,000 టన్నుల ఉత్పత్తిని అంచనా వేశారు. రబీలో 1,33,58,000 టన్నుల ఉత్పత్తిని అంచనా వేశారు. వాస్తవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసిన ఖరీఫ్ విస్తీర్ణం 41,76,000 ఎకరాలు, రబీ విస్తీర్ణం 39,29,000 ఎకరాలు సాగు అవుతుంది అనే అంచనా తో వేసినది. కానీ వ్యవసాయ శాఖ వీక్లీ రిపోర్ట్స్ ప్రకారం ఖరీఫ్‌లో 53,33,477 ఎకరాలు వరి సాగు అయ్యింది. రబీలో 52,78,636 ఎకరాలు సాగు అయ్యింది. ఈ సాగు విస్తీర్ణం ప్రకారం అంచనా వేస్తే (ఖరీఫ్ విస్తీర్ణం 53,33,477 ఎకరాలు x సగటు దిగుబడి ఎకరానికి 2.9 టన్నుల చొప్పున లెక్క వేస్తే ఖరీఫ్‌లో 1,54,67,083 టన్నులు, రబీలో (52,78,636 ఎకరాలు x ఎకరానికి సగటు దిగుబడి 3.4 టన్నులు చొప్పున లెక్క వేస్తే) 1,79,47,362టన్నులు రావాల్సి ఉంటుంది. అంటే మొత్తం 2020-2021 సంవత్సరంలో 3,34,14, 446 టన్నులు రావాల్సి ఉంటుంది.

ఈ మొత్తంలో ధాన్యం కొంత స్వంత వినియోగానికి, లేదా స్వయంగా మార్కెట్ చేయడానికి రైతు కుటుంబాల దగ్గర ఉండాలి.కానీ ప్రస్తుత పరిస్థితులలో మెజారిటీ రైతులు పంట కోత ముగియగానే

ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి అమ్ముకుంటున్నారు. అవసరమైనప్పుడు రేషన్ బియ్యం, లేదా మార్కెట్‌లో బియ్యం కొనుక్కుని వాడుకుం టున్నారు.

ఎపిఎంసి చట్టం ప్రకారం ధాన్యం మార్కెట్ కు వచ్చినప్పుడు, వాటిని కొన్న ప్రతి సంస్థ (ప్రభుత్వ, ప్రైవేట్) స్థానిక మార్కెట్ కమిటీకి మరుసటి నెల 10 వ తేదీలోపు లెక్క అప్పగించాల్సి ఉంటుంది. ఏ రైతుల దగ్గర, ఎంత ధాన్యం, ఏ ధరకు కొన్నారు అన్న వివరాలను అందించాల్సి ఉంటుంది. ధాన్యం విలువ మొత్తానికి 1 శాతం చొప్పున మార్కెట్ కమిటీకి సెస్ చెల్లించాల్సి ఉంటుంది (ఒక వేళ ప్రభుత్వం సెస్ చెల్లింపును మినహాయిస్తే తప్ప) సాధారణంగా ప్రభుత్వం, ధాన్యం కొనుగోళ్లపై సెస్ మినహాయిస్తూ ఉంటుంది.

నిజంగా మార్కెట్‌కు ఎంత ధాన్యం వచ్చింది?

ధాన్యం అమ్మకాలు, కొనుగోళ్లు మూడు రూపాలలో జరుగుతుంటాయి. ఒకటి దేశ ఆహార భద్రతా వ్యవస్థ కోసం ఎఫ్‌సిఐ, రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ద్వారా చేసే సేకరణ బృందాలు, పిఎసిసిఎస్, ఎఫ్‌పిఓ సంస్థలు ఈ సేకరణలో భాగం పంచుకుంటాయి). రెండవది ప్రైవేట్ వ్యాపారులు నేరుగా రైతుల నుండి చేసే సేకరణ, మూడవది, రైతులు, రైతు సహకార సంఘాలు, తాము పండించిన ధాన్యాన్ని, తమ సభ్యులు పండించిన ధాన్యాన్ని మర పట్టించి నేరుగా బియ్యం రూపంలో వినియోగ దారులకు అమ్ముకునేది. రైతు కుటుంబాలు స్వయంగా తమ కోసం వినియోగించుకునేది. (సాధారణంగా రైతు కుటుంబాలు పండించిన ధాన్యంలో 40 శాతం ఉంచుకుని, మిగిలిన 60 శాతం మార్కెట్‌కు తరలిస్తారని ఒక అంచనా. కానీ ఇటీవలి కాలంలో ధాన్యం రైతులు 99 శాతం వరి ధాన్యం హార్వెస్టర్లతో కోయించి, నేరుగా మార్కెట్‌కు తరలిస్తున్నారు అన్నది కనపడుతున్న వాస్తవం).

ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం జూన్ 1 నుండి మే 31 వరకూ మార్కెట్ సంవత్సరంగా భావించి మార్కెటింగ్ శాఖ వెబ్ సైట్ మీద ఎంత ధాన్యం నమోదు అయింది చూస్తే పరిస్థితి ఒక మేరకు అర్థం అవుతుంది. అలాగే ఎఫ్‌సిఐ నేరుగా ప్రతి సంవత్సరం ఎంత ధాన్యం కొనుగోలు చేస్తున్నది అన్నది కూడా చూడాలి.

రైతు వినియోగానికి పోను, మిగిలిన ధాన్యం అమ్మకానికి మార్కెట్ కు రావాలి. లేదా ప్రభుత్వం అతి అంచనాలు వేసినట్లుగా ఇంత ధాన్యం అసలు ఉత్పత్తి అయి ఉండదు. లేదా, పండినా చాలా ధాన్యం ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగి రైతు చేతికి వచ్చి ఉండదు. లేదా వ్యాపారులు ధాన్యం కొని కూడా ప్రభుత్వానికి లెక్క చూపించి ఉండరు. ఈ విషయంలో ఏమి జరిగిందో ప్రభుత్వమే చెప్పాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా 2019-2020, 2020-2021 సంవత్సరాల ధాన్యం వివరాలు పరిశీలిస్తే చాలా ధాన్యానికి లెక్క తేలడం లేదు. ప్రభుత్వమే అందుకు వివరణ ఇవ్వాలి.

నిజానికి తెలంగాణ రాష్ట్రానికి ఎంత వరి ధాన్యం అవసరం?

ఏ పంట అయినా రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలు, పశువుల ఆహార అవసరాలు, స్థానిక పరిశ్రమల ముడి సరుకుల అవసరాలు ప్రాతిపదికగా సాగు కావాలి. పైగా రాష్ట్రంలో అంతకు మించి సాగు భూములు అందుబాటులో ఉంటే, ఇతర రాష్ట్రాల, ఇతర దేశాల అవసరాల కోసం కూడా ముందస్తు ఒప్పందాలతో పండించవచ్చు. కానీ మన రైతులకు కనీస మద్దతు ధరలు అందేలా ఆ ఒప్పందాలు ఉండాలి. పంటల ప్రణాళిక నిర్ణయం తీసుకునేటప్పుడు, రాష్ట్ర పర్యావరణం పై దాని ప్రభావం, అదనపు ఉత్పత్తి ఖర్చులు, నిల్వ సదుపాయాలు, మార్కెటింగ్ సదుపాయాలు లాంటివి తప్పకుండా పరిగణనలో పెట్టుకోవాలి. కేవలం మార్కెట్ దొరకకపోతుందా అన్న అంచనాతో పంటలను సాగు చేస్తే రైతులు తీవ్ర ఇబ్బందులను పడాల్సి వస్తుంది. ఇప్పుడు తెలంగాణ పత్తి, వరి లాంటి పంటల విషయంలో అదే సమస్యను ఎదుర్కుంటున్నది.

తెలంగాణ రాష్ట్ర జనాభా 3,80,00,000 గా భావిస్తే ఈ మొత్తం జనాభాకు ఆహార అవసరాలకు ఎంత బియ్యం అవసరం అవుతాయి అన్నది ముందుగా లెక్క వేసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాలకు అనుగుణంగా కొంత బఫర్ స్టాక్ కోసం ఉత్పత్తిని కూడా దృష్టిలో ఉంచుకోవచ్చు. ఐసిఎంఆర్ సిఫారసుల ప్రకారం ఒక మనిషికి రోజుకు కావలసిన తృణ ధాన్యాలు 400 గ్రాములు. అంటే మనిషికి నెలకు 12 కిలోలు అవసరం. కానీ కేవలం బియ్యమే తినడం అనారోగ్యం కనుక, గోధుమల తో పాటు, జొన్నలు, కొర్రలు, సామలు, రాగులు కూడా ఆహార భద్రతా బాస్కెట్‌లోకి తీసుకు రాగలిగితే వరి ధాన్యం ఉత్పత్తిపై ఒత్తిడి తగ్గుతుంది. మిగిలిన పంటలను పండించుకోవడానికి భూములు మిగులుతాయి. ప్రజలకు పౌష్టిక ఆహారం లభించి ఆరోగ్యాలు మెరుగవుతాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో మనిషికి 6 కిలోల చొప్పున రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. 2,79,29,680 మందికి 2020-2021 సంవత్సరంలో మొత్తం 28,62,959 టన్నుల బియ్యం సరఫరా చేశారు. రేషన్ కార్డులకు బయట ఉన్న ప్రజలు రాష్ట్రంలో మరో కోటి మంది ఉంటారు. వారి కోసం మరో 10 లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతాయి అనుకుందాం. మొత్తంగా సంవత్సరానికి సుమారు 40,00,000 టన్నుల బియ్యం అవసరం. వీటికి అవసరమైన ధాన్యం సుమారుగా 60,00,000 టన్నులు. అరవై లక్షల టన్నుల ధాన్యం పండించడానికి ఎకరానికి రెండు టన్నుల చొప్పున సంవత్సరానికి 30,00,000 ఎకరాలు సరిపోతాయి. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో సంవత్సరానికి 3 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం అని ప్రభుత్వమే ప్రకటించింది. వీటిని ఏమి చేసుకుంటాం?

ఎఫ్‌సిఐ సంస్థ ఇతర రాష్ట్రాల అవసరాల కోసం మరో 50,00,000 టన్నుల ధాన్యం సేకరిస్తుంది అనుకున్నా, వాటిని ఉత్పత్తి చేయడానికి, మరో 25 లక్షల ఎకరాలు సరిపోతాయి. అంటే మొత్తంగా రెండు సీజన్లు కలిపి 50 నుండి 60 లక్షల ఎకరాలలో వరి సాగు చేయవచ్చు. ఎఫ్‌సిఐ బియ్యం మన రాష్ట్రానికి కూడా సరఫరా చేస్తుంది కనుక, నిజానికి మళ్లీ సాగు భూముల కేటాయింపు ఆ మేరకు తగ్గించుకోవచ్చు. ఇప్పటిలా కోటి ఎకరాల వరి సేద్యం అనర్థ దాయకం. గొప్పగా చెప్పుకోవడానికి పనికి వస్తుందేమో కానీ, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, పర్యావరణ పరంగా వరి విస్తీర్ణం పెరుగుతూ పోవడం అసలు మంచిది కాదు.

శాస్త్రీయత లేని కనీస మద్దతు ధరల నిర్ణయం:

సాగు నీరు అందుబాటులో ఉన్నప్పుడు సాధారణంగా తెలంగాణ రైతులు వరి, పత్తి పంటలనే సాగు చేస్తున్నారు. మిగిలిన పంటలతో పోల్చి నప్పుడు సగటు దిగుబడులు ఎక్కువ ఉండడం, మార్కెట్ వ్యవస్థ ఏర్పడి ఉండడం, ప్రభుత్వం కూడా సేకరణలో ఉండడం వల్ల రైతులు ఈ రెండు పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ నిజంగా ఈ పంటల సాగులో రైతు కుటుంబానికి నికర ఆదాయం ఎంత ఉంటున్నది?

85 శాతం సన్న, చిన్నకారు రైతు కుటుంబాలు అయినప్పుడు (5 ఎకరాలలోపు) వరి సేద్యం మొత్తం ఆదాయంలో ఖర్చులు పోను రైతులకు నికర మిగులు ఎంత ఉంటున్నది చూడాలంటే కేంద్ర వ్యవసాయ శాఖకు అనుబంధంగా పని చేసే వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చుల, ధరల నిర్ణాయక కమీషన్ 2021-2022 సంవత్సరానికి గాను 2021 జూన్ మొదటి వారంలో విడుదల చేసిన రిపోర్ట్‌ను పరిశీలిస్తే స్పష్టత వస్తుంది.

దేశ వ్యాపితంగా వివిధ రాష్ట్రాలలో 2017-2018, 2018-2019, 2019-2020 సంవత్సరాలలో పంటల ఉత్పత్తి ఖర్చులను లెక్క వేసే సిఏసిపి, ఆ గణాంకాల ఆధారంగా ఒక హెక్టారుకు మూడు సంవత్సరాల సగటు ఖర్చులను అంచనా వేస్తుంది. హెక్టారుకు సగటు దిగుబడులను కూడా అంచనా వేస్తుంది. వాటి ఆధారంగా కనీస మద్దతు ధరలను నిర్ణయించడానికి ఒక సూత్రాన్ని పాటిస్తుంది. రైతు నేరుగా చెల్లించే ఖర్చుల (ఏ2) కు, కుటుంబ సభ్యుల శ్రమ (ఫామిలి లేబర్) కొంత విలువను జోడించి పంట సాగు ఖర్చును నిర్ణయిస్తుంది. దానికి కొంత మొత్తాన్ని కలిపి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) సిఫారసు చేస్తుంది. దానిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కనీస మద్దతు ధరలను ప్రకటిస్తుంది.

జాతీయ రైతు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ లోతైన అధ్యయనం తర్వాత ఇచ్చిన సిఫారసులలో పంటలకు మద్దతు ధర నిర్ణయించేందుకు ఒక సూత్రాన్ని ప్రతిపాదించారు. దీనిని సి2+50 శాతం అంటారు. అంటే సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు (ఏ 2లో మినహాయించిన ఖర్చులను, విలువలను కూడా కలిపి) దానికి 50 శాతం అదనంగా జోడించి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని ఆయన సూచన. ఈ సిఫారసు ప్రకారమే మద్దతు ధరలను చెల్లిస్తామని 2014లో బిజెపి తన ఎన్నికల మానిఫెస్టోలో హామీ ఇచ్చింది. అప్పటివరకూ ఈ సిఫారసు ప్రకారం రైతులకు మద్దతు ధరలు చెల్లించనందుకు కాంగ్రెస్ పార్టీని విమర్శించింది కూడా. కానీ ఎన్నికలై పోయాక ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా ఈ సిఫారసును అమలు చేయకుండా పాత పద్ధతిలోనే (ఏ2+ఎఫ్ఎల్+కొంత శాతం లాభం) కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తూ వస్తున్నది.

రైతులు, రైతు సంఘాలు ప్రభుత్వాల ఈ వైఖరిని సంవత్సరాలుగా తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు, 50 శాతం కలిపి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించి, ఆ ధరలు అందరికీ లభించేలా చూడాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా, మరీ ముఖ్యంగా గత 6 నెలలుగా ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న రైతు ఉద్యమం మూడు చట్టాల రద్దుతో పాటు, దీనినే ప్రధాన డిమాండ్ గా నినదిస్తున్నది. ఈ సిఫారసు అమలు కాకపోవడం వల్ల రైతులు ప్రతి సంవత్సరం ఎన్ని వేల కోట్లు నష్ట పోతున్నారో కూడా రైతు ఉద్యమం ప్రభుత్వం ముందు, సమాజం ముందు ఉంచింది.

కానీ ఈ విమర్శలను, రైతుల ఆందోళనలను ఏ మాత్రం పట్టించుకోకుండా, 2021-2022 సంవత్సరానికి కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలను చూస్తే, ఈ ప్రభుత్వాలకు రైతుల పట్ల, వారి జీవితాల పట్ల ఎంత నిర్లక్ష్యం ఉందో స్పష్టమవుతుంది. కార్పొరేట్ కంపెనీలకు, రైతులను బలి చేయడానికే, ఎంఎస్‌పి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తున్నది. తాను సేకరించే కొన్ని పంటలకు మాత్రమే ఎంఎస్‌పి అందిస్తూ, మిగిలిన పంటలను అనివార్యంగా రైతులు తక్కువ ధరలకే అమ్ముకునేలా ప్రభుత్వం చేస్తున్నది.

వరి పంట ఉత్పత్తి ఖర్చు - ప్రకటించిన ఎంఎస్‌పి రైతుకు నష్టం

సిఏసిపి నివేదికలో వరి పంట సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి 2) జాతీయ సగటు క్వింటాలుకు 1839 రూపాయలుగా ప్రకటించారు. వరి పంట సాగు ఖర్చు (ఏ 2) 1078 రూపాయలుగా, కుటుంబ సభ్యుల శ్రమ విలువ క్వింటాలుకు 241 రూపాయలుగా, మొత్తం (ఏ 2+ఎఫ్ఎల్) 1319 రూపాయలుగా నిర్ణయించారు. దీనికి మరో 641 రూపాయలు లాభం కలిపి ఏ- గ్రేడ్ వరి ధాన్యానికి ఎంఎస్‌పి 1960 రూపాయలుగా నిర్ణయించారు. సాధారణ వరి ధాన్యానికి 1940 రూపాయలుగా నిర్ణయించారు. వాస్తవానికి అన్ని పంటలకు ఏ 2+ఎఫ్ఎల్ పై 50 శాతం కలుపుతున్నామని కేంద్రం చెప్పుకుంటున్నప్పటికీ, వరి ధాన్యానికి అంత కూడా కలపలేదు. మరో 18 రూపాయలు తక్కువే కలిపారు.

వరి సేద్యానికి తెలంగాణలో సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి 2) క్వింటాలుకు 2738 రూపాయలు అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ సిఏసిపి కోసం నివేదిక పంపింది. సిఏసిపి నివేదిక ప్రకారం తెలంగాణలో సమగ్ర ఉత్పత్తి ఖర్చు1698.50 రూపాయలు. ఏ 2 : క్వింటాలుకు 987 రూపాయలుగా, ఏ 2+ఎఫ్ఎల్ : క్వింటాలుకు 1178 రూపాయలుగా ప్రకటించింది. అంటే జాతీయ సగటు కంటే తెలంగాణలో చాలా తక్కువ ఖర్చు సిఏసిపి చూపిస్తున్నదని అర్థం.

సిఏసిపి సంస్థ తెలంగాణలో ఎకరానికి 2049.20 కిలోల సగటు ధాన్యం దిగుబడి వస్తుందని ప్రకటించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా ఎకరానికి 2040 కిలోలు.

సిఏసిపి ప్రకటించిన కనీస మద్దతు ధరల ప్రకారం ఒక ఎకరం వరి రైతుకు నికరంగా ఎంత మిగులుతుంది? సిఏసిపి అంచనా ప్రకారం సాగు ఖర్చు (ఏ2+ఎఫ్ఎల్) 1319 రూపాయలు.ప్రకటించిన కనీస మద్దతు ధర 1960 రూపాయలు. నికర మిగులు క్వింటాలుకు 641 రూపాయలు. అంటే ఎకరానికి 12,820 రూపాయలు. అదే సిఏసిపి ప్రకటించిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి 2 ప్రకారం లెక్క వేస్తే (1960-1698) క్వింటాలుకు మిగిలేది 262 రూపాయలు. అంటే

ఎకరానికి 20 క్వింటాల్లు పండితే నికరంగా మిగిలేది 5240 రూపాయలు. అంటే 5 నెలల పంట కాలానికి ఒక ఎకరం రైతుకు మిగిలే నికర ఆదాయం ఇదన్నమాట. అంటే నెలకు 1000 రూపాయలు. ఈ వెయ్యి రూపాయల కోసం వరి రైతు ఎంత కష్టపడి పంట పండించాలి? ఎంత కష్టపడి మార్కెట్ చేసుకోవాలి? అర్థం అవుతుందా ప్రభుత్వానికీ, సమాజానికీ? ఒక వేళ రైతు కనీస మద్దతు ధరకు కాకుండా, తక్కువ ధరకే వ్యాపారులకు అమ్ముకుంటే, మొత్తంగా మిగిలేది నష్టమే.

కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలను ప్రకటిస్తే క్వింటాలుకు 2547 రూపాయలు కనీస మద్దతు ధరగా ప్రకటించి ఉండాల్సింది. కానీ అలా ప్రకటించకుండా క్వింటాలుకు 1960 రూపాయలుగా ప్రకటించింది. దాని వల్ల ప్రతి క్వింటాలు పై రైతుకు 587 రూపాయల నష్టం వాటిల్లు తున్నది. అంటే ఎకరానికి సగటున 20 క్వింటాళ్ల లెక్కన చూసినా ఎకరానికి రైతుకు 11,740 రూపాయలు నష్టం వస్తుంది. ఈ లెక్క ప్రకారం సన్నకారు రైతులు (2.5 ఎకరాలు) 29,350 రూపాయలు నష్ట పోతున్నారు. చిన్న కారు రైతులు (5 ఎకరాలు) 58,700 రూపాయలు నష్ట పోతున్నారు.

రాష్ట్రంలో రెండు సీజన్లలో రైతులు ఒక కోటి ఎకరాలలో వరి సాగు చేస్తే రైతులు స్వామినాథన్ కమీషన్ ప్రకారం మద్దతు ధరలు అందక నష్ట పోయేది సంవత్సరానికి 11,740 కోట్ల రూపాయలు.

రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి 2) 2738 రూపాయలు గా అంచనా వేసింది. దీని ప్రకారం స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర క్వింటాలుకు 4107 రూపాయలుగా నిర్ణయించాలని కూడా కేంద్రానికి ఉత్తరం రాసింది. అయితే కేంద్రం ఈ లేఖను బుట్ట దాఖలా చేసి తాను అనుకున్న పద్ధతిలోనే కనీస మద్దతు ధరలను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేఖ రాసి చేతులు దులుపుకుని, మౌనంగా ఉంటున్నది. తానే చెబుతున్నట్లుగా ఉత్పత్తి ఖర్చులు ఎక్కువై రైతులు నష్ట పోతున్నారు. ఈ నష్టం కూడా చాలా ఎక్కువ. రాష్ట్ర సమగ్ర ఉత్పత్తి ఖర్చులను, మద్దతు ధరలతో పోల్చినప్పుడు ప్రతి క్వింటాలుపై వరి రైతుకు 778 రూపాయలు నష్టం వస్తుంది. అంటే ఎకరానికి 20 క్వింటాళ్ల లెక్కన చూసినా మొత్తం నష్టం 15,560 రూపాయలు. సన్నకారు రైతు 38,900 రూపాయలు, చిన్నకారు రైతు 77,800 రూపాయలు నికరంగా నష్ట పోతున్నాడు.

ఈ నష్టాన్ని పూడ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది? ఎకరానికి 5000 రైతు బంధు సహాయం అందించినా రాష్ట్ర ప్రభుత్వ అంచనా నష్టంలో (15560-5000) 10,560 నష్టం ఇంకా మిగిలే ఉంటుంది. చివరికి సిఏసిపి అంచనా ప్రకారం నష్టం (11,740-5000) 6740 రూపాయలు ఇంకా మిగిలే ఉంటుంది. పైగా రైతు బంధు సహాయం తప్పకుండా సాగు చేస్తున్న రైతుకే అందుతుందన్న గ్యారంటీ లేదు. అది ఆ భూమి యజమానికి చెందుతుంది తప్ప, ఆ భూమిలో సాగు చేసే కౌలు రైతుకు అందదు. అప్పుడు కౌలు రైతులు కౌలు భారాన్ని పూర్తిగా మోయడమే కాక, ధరల నిర్ణయంలో మోసాల వల్ల ఇంకా ఎక్కువ నష్ట పోతున్నారు.

సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి 2)లో వరి సేద్యానికి సంబంధించి స్వంత భూమికి కౌలు విలువ ఎకరానికి 11,881 రూపాయలు, స్థిర పెట్టుబడి పై వడ్డీ 1641 రూపాయలు, పనిముట్లు, భవనాల విలువ తరుగు 177.40 రూపాయలు, పంటల బీమా పథకం ప్రీమియం 600 రూపాయలు లాంటివి మద్దతు ధరల నిర్ణయం సమయంలో అసలు పరిగణనలో పెట్టుకోవడం లేదు.

పొలం నుండి పంట సేకరణ కేంద్రం లేదా మార్కెట్ యార్డుకు రవాణా ఖర్చులు అసలు కలపడం లేదు. ధాన్యం ఆరబోయడానికి, క్లీనింగ్ యంత్రంలో క్లీన్ చేయడానికి అయ్యే ఖర్చులను కూడా కలపడం లేదు. ఇవన్నీ రైతులు ప్రతి సంవత్సరం అదనంగా ఖర్చు పెడుతూనే ఉన్నారు. ధాన్యం నింపడానికి సంచి ఖరీదు, హమాలీల ఖర్చు, ధాన్యం రోడ్లపై ఆరబోసిన సమయంలో కాపలా కూలీల ఖర్చు కూడా ఉత్పత్తి ఖర్చులలో కలపడం లేదు. పొలంలో బోర్లు వేయడానికి, డ్రిప్ లేదా స్ప్రింక్లర్ బిగించడానికి, నీటి కోసం పైప్ లైన్లు దూరం నుండి వేసుకు రావడానికి, ట్రాక్టర్ కొనుగోలు చేయడానికి రైతులు లక్షల రూపాయలు అప్పు చేస్తుంటారు. కానీ మద్దతు ధరల సమయంలో వీటికి వేసే విలువ శూన్యం. వీటన్నిటికీ కలిపి స్థిర పెట్టుబడిపై వడ్డీ పేరున 1641 రూపాయలు వేస్తారు కానీ వాటిని మద్దతు ధర నిర్ణయ సూత్రంలో(ఏ 2) కలపరు. సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి 2 ప్రకారం) మద్దతు ధరలను ప్రకటిస్తే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదు.

సిఏసిపి సంస్థ ఎంఎస్‌పి ప్రకటించడానికి తీసుకునే జాతీయ సగటు ఖర్చులు కూడా చాలా తక్కువ ఉంటున్నాయి. వీటి కంటే తెలంగాణ రాష్ట్రంలో ఖర్చులు తప్పకుండా ఎక్కువ అవుతున్నాయి. ఉదాహరణకు వరి విత్తన ఖర్చు ఎకరానికి 930 రూపాయలుగా, రసాయన ఎరువుల ఖర్చు 3199, పశువుల ఎరువు ఖర్చు 172, పురుగు, కలుపు విషాల ఖర్చు 1544, సాగు నీటి చార్జీల ఖర్చు 427, యంత్రాల కిరాయి ఖర్చు 4231, స్వంత యంత్రాల ఖర్చు 253 దుక్కిటెద్ల కిరాయి ఖర్చు 112, స్వంత దుక్కిటెద్ల ఖర్చు 254, కూలీల ఖర్చు 8344, చిల్లర ఖర్చులు 53 రూపాయలు గా అంచనా వేశారు. పైగా స్వంత కుటుంబ సభ్యుల శ్రమకు (ఎంత మంది పని చేసినా) ఎకరానికి, 6 నెలల పంట కాలానికి 4179 రూపాయలుగా నిర్ణయించారు. పైగా కౌలు భూమికి కౌలు చెల్లింపు క్రింద ఎకరానికి ఒక సీజన్ కు కేవలం 2590 రూపాయలు వేశారు. నీటి పారుదల సౌకర్యం కలిగిన భూమి ఇంత తక్కువకు కౌలుకు ఎలా దొరుకుతుందో సిఏసిపి కి మాత్రమే తెలియాలి.

పై వివరాలన్నీ పరిశీలిస్తే వరి ధాన్యం పండించే రైతుకు ఎక్కడ నష్టం జరుగుతుందో స్పష్టంగా అర్థం అవుతుంది. రాజ్యాంగం 7వ షెడ్యూల్ ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులధరలు, మార్కెట్లు రాష్ట్ర జాబితాలో ఉన్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నది. కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్రం చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలి. కేంద్రం పై పోరాడే ధైర్యం లేదనుకుంటే, తానుగా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి రాష్ట్ర రైతులందరికీ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల

కులాధారిత జనగణన చారిత్రక అవసరం

***భారతదేశంలోని సామాజిక అంతరాలను గుర్తించి వాటి మార్పుకోసం విధానాలు రూపొందించు కోవడానికి జనగణన అవసరమేనని అంటున్నారు* సతీష్ బైరెడ్డి**

దేశంలో జనగణనకు శతాబ్దినీ న్నరకు పైగానే చరిత్ర ఉన్నది. పన్నుల వసూళ్ల కొరకు బ్రిటిష్ వాళ్లు జనాభా లెక్కల సేకరణను 1865లో మొదలు పెట్టారు. వాళ్ల ప్రయోజనాల కోసమే అయినా కులాల వారి జనగణన పద్ధతిని 1931 వరకు కొనసాగించారు. జనాభా లెక్కల్లో కులాల లెక్కింపు చివరి సారిగా అప్పుడే జరిగింది. దేశంలో వివిధ రకాల సామాజిక శ్రేణుల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాలు, రాజ్యాంగ నిర్మాణానంతరం అమలవుతున్న రిజర్వేషన్లు గత 90 ఏళ్ల నాటి కులాల డేటా ప్రాతిపదికనే అమలవుతున్నవి. దీనికి షెడ్యూల్ కులాలు,తెగల గణన మినహాయింపు. వారికి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు పర్చాలన్న రాజ్యాంగ నియమావళిని అనుసరించి వారి జనగణన జరుగుతున్నది. అయితే బిసి కులాల జనగణన చేయకూడదన్న నిబంధనలు రాజ్యాంగంలో ఏమీ లేవు. దేశంలో 1931 నాటి లెక్కల ఆధారంగానే బిసి కులాలు 52 శాతం పైగా ఉన్నట్టు మండల్ కమిషన్ తేల్చింది.

జనాభా లెక్కలు అంటే యాంత్రికంగా మనుషులను నిలబెట్టి తలలు లెక్కించడం కాదు. ఒక దేశ మొత్తం మానవ వనరుల నిర్ధారణ. దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక చిత్రణ. మానవ వనరులకు వసతులకు మధ్య సమతూకం సాధించడానికి ఉపయుక్తమైన గొప్ప ప్రాతిపదికను జనగణన కార్యం ఏర్పరుస్తుంది. దేశంలో ప్రతి పదేళ్లకు ఓ సారి జరిగే ఈ బృహత్తర కార్యక్రమానికి పాలనా పరమైన సుదీర్ఘ కసరత్తే ఉంటుంది. ఓ సంవత్సరం ముందే ఈ గణనకు సమాయత్తం కావాల్సి ఉన్నప్పటికీ ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కరోనా ఉపద్రవం వల్ల ఈ దఫా జనగణన ఓ సంవత్సరం పైగానే అనివార్యంగా ఆలస్యమైంది. అయితే ఆలస్యమవడమొక్కటే ఈ సారి జనాభా లెక్కల ప్రత్యేకత కాదు. దేశ వ్యాప్తంగా కులాల ఆధారంగా జనగణన చేయాలనే డిమాండు ఊపందుకుంటున్నది. ప్రతి సారి జనాభా లెక్కల్లో భాగంగా దేశ సామాజిక సమూహాల దృశ్యం చిత్రించడం సాధ్యమయ్యే పని అయినప్పటికీ ఆయా కులాల డేటా అన్ని ప్రభుత్వాలు తొక్కి పెడుతున్నాయి. నిజానికి కుల పరమైన గణాంకాలు సేకరించడానికి జనాభా సేకరణ పత్రంలోనే మరికొన్ని అంశాలు అదనంగా చేరిస్తే చాలు. ప్రభుత్వాలకు ఆ పని చేయలేక, వనరులు,యంత్రాంగం లేక కాదు గుట్టలు గుట్టలుగా వచ్చి పడిన ఆ సమాచారాన్ని క్రోడీకరించి ప్రజా క్షేత్రంలో బహిరంగ పర్చడానికే జంకుతున్నది. ఈ జంకుకు కారణాలు ఆ పనిలో ఇమిడి ఉన్న సంక్లిష్టత వల్ల కూడా కాదు! కులాల సమగ్ర దృశ్యానికి దేశ ముఖ చిత్రాన్ని మార్చివేసే శక్తి ఉన్నది.

అనేక ప్రాంతీయ పార్టీలు, సామాజిక సంఘాలు కుల ఆధారిత జనగణనను తీవ్రంగా డిమాండు చేస్తున్నాయి. కులాల వారి జనగణన చేయడానికి బిజెపి 2018లో అంగీకరించింది! 2011 నాటి జనాభా లెక్కల సందర్భంలో ఈ డిమాండును మరింత బలంగా వినిపించింది. కానీ తన ప్రభుత్వమే ఆ పని చేయాల్సి రావడాన్ని ఆహ్వానించ

ప్రకారం కనీస మద్దతు ధరలు అందించే చర్యలు చేపట్టాలి. ఏమీ చేయకుండా, కేవలం 5000 రూపాయలు భూముల యజమానులకు రైతు బంధు ఇచ్చేసి చేతులు దులుపుకుంటే ధాన్యం పండించే రైతులకు జరిగే నష్టానికి అంతే ఉండదు.

ఆర్థిక కోణం నుండి వరి సేద్యం పరిశీలిస్తే రైతులకు జరుగుతున్ననష్టం అర్థం అవుతుంది. కానీ అవసరాలకు మించి రాష్ట్రంలో వరి సాగు చేయడం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం మరెన్నో రెట్లు అధికం. వరి సేద్యానికి నీళ్లు చాలా అవసరం. కిలో బియ్యం పండించడానికి 5000 లీటర్ల నీళ్లు అవసరం అవుతాయి. అలాగే వరి సాగులో రసాయన ఎరువుల, పురుగు విషాల వినియోగం కూడా ఎక్కువే. ఇవి మొత్తం భూసారాన్ని క్షీణింప చేస్తాయి.సూక్ష్మ జీవులను చంపేస్తాయి.

ప్రతి సంవత్సరం దమ్ము చేయడం వల్ల నేలను గట్టిగా చేసేసి వర్షపు నీళ్లను భూగర్భంలో చేరకుండా నిరోధిస్తాయి. పంట మార్పిడి లేకుండా వరి మాత్రమే సాగు చేయడం వల్ల తెగుళ్లు, పురుగుల తాకిడి పెరుగుతుంది. పైగా వరి సేద్యం పేరుతో సాగించే నీటి పారుదల ప్రాజెక్టులు ప్రజలను నిర్వాసితులను చేయడమే కాకుండా, ఆయా ప్రాజెక్టులలో నీళ్లు నిల్వ చేయడం, పొలాలలో నీళ్లు నిలగట్టి పండించడం లాంటి చర్యల వల్ల, మొత్తం రాష్ట్ర వ్యాపితంగా గ్రీన్ హౌస్ వాయువులు పెరుగుతున్నాయి.అవి భూతాపాన్ని పెంచుతు న్నాయి. వాతావరణంలో మార్పులకు కారణం అవుతున్నాయి. అకాల వర్షాలు, భారీ వరదలు లాంటివి వీటి పుణ్యమే.

అందుకే తెలంగాణ వరి సేద్యం విస్తీర్ణం పెంచుకుంటూ పోవడంపై సమగ్ర సమీక్ష జరగాలి. ప్రభుత్వం రబీలో వరి సేద్యాన్ని ప్రోత్సహించడం తక్షణం మానుకోవాలి. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి.

(రచయితలు రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, పరిశోధక విద్యార్థి) వీ

లేకపోతుంది. ససేమిరా అంటున్నది. సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో పాలనా పరమైన చిక్కులు,సంక్లిష్టత ఎక్కువగా ఉంటుందని, కులగణన వివరాలు బయటికి చెప్పడం సున్నితమైన అంశమని చెప్పుకొస్తున్నది. ఈ వాదనలో పాలనా పరమైన అంశాలనే బయటికి చెప్పినా ఇవేవీ అసలు కారణాలు కావని రాజ్యాంగం పట్ల, సామాజిక న్యాయం భావన పట్ల, బిజెపి వైఖరి చూస్తే అర్థమవుతది. అంతకు మించిన తాత్విక, సైద్ధాంతిక ప్రభల కారణాలు ఉన్నాయి. సంఘ్ పరివార్ అఖండ హిందు భారత్ లక్ష్యానికి అనుగుణంగా రాజకీయ యంత్రాంగాన్ని నడుపుతున్న బిజెపి చెపుతున్నవి సాకులు మాత్రమే. కులగణన సామాజిక ఘర్షణను సృష్టిస్తున్నదని, ఒక రాష్ట్రంలో ఒక కులం వాళ్లు మరో రాష్ట్రంలో మరో కుల జాబితాలో ఉన్నారని ఇదంతా సామాజిక గందరగోళానికి దారి తీస్తుందని వాదిస్తున్నది. కుల ఘర్షణలు,వైరుధ్యాలు మరింత పెరిగి "ఐకమత్యం" దెబ్బతింటుందని పరివార్ ద్వారా ప్రచారం చేస్తున్నది.

పై వాదనలను పరిగణలోకి తీసుకునే ముందు మరింతలోతుగా పరిశీలించాల్సిన మౌలికమైన అంశాలు అనేకం ఉన్నాయి. ఈ దేశ రాజ్యాధికార పీఠాల మీద ఇప్పటివరకు కూర్చున్న సామాజిక శక్తులు ఏవి? దేశ వనరులను సొంత ఆస్తులుగా కూడేసుకున్నది ఎవరు? సామాజిక పెత్తనాన్ని అడ్డం పెట్టుకొని అధికారాన్ని సంపాదించింది ఎవరు? సామాజిక పెత్తనం, అధికారం వాటి ఆధారంగా పొందిన జ్ఞానంతో కార్యనిర్వహణా వ్యవస్థను హస్తగతం చేసుకున్నది ఎవరు? ఒక్క ముక్కలో చెప్పాలంటే సమస్తాన్ని శాసిస్తున్నది, సకల రంగాలను గుప్పిట పెట్టుకున్నది ఈ దేశంలో బ్రాహ్మణీయ అగ్రకుల శక్తులే కదా! పరివార్, బిజెపిలు ప్రాతినిధ్యం వహిస్తున్న సనాతన ధర్మం, హిందూ రాజ్య భావన ఆంతర్యం అంతా కూడా ఈ శక్తుల అధికారాన్ని కొనసాగించడమే. కులగణన కులాన్ని మరింత వ్యవస్తీకృతం చేస్తుందని, స్థిర పరుస్తుందని ఏదో కుల నిర్మూలనా ఎజెండాను భుజాన వేసుకున్న స్థాయిలో మాట్లాడుతున్నారు. ఈ దేశ సామాజిక పునాదుల్లో మనువాద జాడ్యం బలంగా వేళ్లూనికొని ఉన్నది. ఆ రోగమే ఇప్పటికి భారతీయ సమాజాన్ని దహించి వేస్తున్నది. అలాంటి రోగాన్ని గుర్తించి పునాదుల్లో నేల మట్టం చేసే పనికి పూనుకోక పోగా రోగాన్ని దాచిపెట్టి కొన్ని శక్తుల కోసం సాకులు చెబుతున్నది.

సామాజిక సత్యాలను దాయాలనడం ఏ ప్రయోజనాలను నెరవేర్చదు. ఈ దేశ బహుళ అస్తిత్వాలను గుర్తించ నిరాకరించి ఇదొక ఏకశిలా సదృశ్యమైన, అఖండమైన సమస్తంగా కొనసాగించే హింసాయుత ప్రయత్నాలను చేస్తున్నవి పరివార్ శక్తులు. బహుశా ఇవాళ్టి ఈ కులగణన పై వ్యతిరేకత కూడా ఇక్కడే కనిపిస్తుంటది. రిజర్వేషన్లను కేవలం పేదరిక నిర్మూలనా పథకంగా కుదించిన ఆధిపత్య శక్తుల కుట్రనే కులగణన పై వ్యతిరేకత. కుల ఆధారిత రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ, ఆర్థిక ప్రాతిపదికన మాత్రమే వాటిని కొనసాగించాలనే అచారిత్రక వాదనను మొండిగా తీసుక రావడం వెనుక చారిత్రక అన్యాయాలను సరిదిద్దే ప్రయత్నాన్ని నీరుగార్చడమే. కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ల పరిధిని 50 శాతం పైగా పెంచాలని డిమాండు ఉధృతమవుతుంది. విద్య, ఉపాధి,రాజకీయ అవకాశాల్లో మరింత ప్రాతినిధ్యం, పట్టు కోసం డిమాండు పెరుగుతుందనే అక్కసు కూడా ఈ వ్యతిరేకత వెనుక ఉన్నది. గత మూడు దశాబ్దాలుగా దేశంలో అమలవుతున్న ఆర్థిక విధానాల వల్ల మరింతగా బలపడిన ఈ "అగ్రవర్ణ" శ్రేణులు నేడు బిజెపి అనుసరిస్తున్న టోకుగా ప్రభుత్వ(ప్రజల) ఆస్తుల అమ్మకం వంటి వాటిని మరింతగా ఆహ్వానిస్తున్నారు. ఈ దేశ బహుజన శ్రమ జీవుల సమస్తం అయిన ఈ సంపద పైన యాజమాన్యం ఎక్కడ చేజారి పోతుందో అన్న భయం కూడా ఈ డిమాండును అడ్డుకుంటున్నది.

2020 వ సంవత్సరంలో ఆక్స్ ఫామ్ సంస్థ అందించిన నివేదిక ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర 74.3 శాతం సంపద, 40 శాతం జనాభా దగ్గర 22.9 శాతం మరో 50 శాతం జనాభాకి కేవలం 2.8 శాతం సంపద మాత్రమే ఉన్నది. పైన పేర్కొన్న పది శాతం జనాభా ఎవరో ఇట్టే అర్థమైపోతుంది. ప్రపంచ అసమానతల డేటా పత్రం "భారతదేశంలో సంపద, అసమానతలు, వర్గం, కులం" 1961నుండి 2012 కాలాన్ని పరిగణలోకి తీసుకుంటే సగటు గృహ ఆదాయం 1,13,222 రూపాయలు. దీనిలో బ్రాహ్మణీయ, ఉన్నత వర్గాల ఆదాయం 48 శాతం, ఇది జాతీయ సగటు కంటే అధికం, బ్రాహ్మణేతర వర్గాలది 45 శాతం అయితే షెడ్యూల్ కులాల,తెగల వాటా 21 శాతం, 34 శాతంగా తేలింది (జాతీయ సగటు కంటే చాలా తక్కువ). ఇక ఓబిసిల ఆదాయం కేవలం 8 శాతం మాత్రమే. సంపద పైన యాజమాన్యం తీసుకుంటే బ్రాహ్మణులది 50 శాతం, రాజపుట్‌లది 31 శాతం, బనియాలది 44 శాతం, కాయస్తుల 57 శాతం సంపదతో ఈ వర్గాలే అత్యంత సంపన్నులుగా ఉన్నారు. బహుజన వర్గాలైన షెడ్యూల్ తెగలకు 5 శాతం, షెడ్యూల్ కులాలకు 10 శాతం, ఇక ఓబిసిల వాటా కేవలం 16 శాతం మాత్రమే. జనాభా పరంగా చూసుకుంటే మొత్తం సంపదలో 7-8 శాతం షెడ్యూల్ కులాలది వారి జనాభా కంటే 11 శాతం తక్కువ. గా లది 5-7 శాతం జనాభా కంటే 1 శాతం తక్కువ. ఓబీసల ది 32 శాతం అంటే అంటే వారి జనాభా కంటే 22 శాతం తక్కువ. ఉన్నత కులాలుగా వ్యవహారంలో ఉన్నవారి ఆదాయం 39 శాతం నుండి 41 శాతం అంటే (2002 నుండి 2012 వరకు) 14 నుండి 18 శాతం పెరిగింది. సంపద అంత ఏ ఏ కులాల మధ్య కేంద్రీకృతమై ఉందొ అర్థం చేసుకోవచ్చు. 2018లో కూడా సావిత్రి పూలే యూనివర్సిటీ, పూణే, జెఎన్‌యు, దళిత్ స్టడీస్ సంస్థ జరిపిన సంపద, యాజమాన్యం, అసమానతలు-సామాజిక పరమైన అధ్యయనంలో ఇలాంటి నిజాలే బయటపడ్డాయి. 41 శాతం ఆదాయం ఉన్నతకులాల చేతుల్లో, 31 శాతం ఒబిసిల వద్ద, 3.7 శాతం షెడ్యూల్ కులాల, 7.6 శాతం షెడ్యూల్ తెగల చేతుల్లో సంపద ఉన్నట్టు తేలింది. ఇంతగా అసమానతలు ఇప్పటికి ప్రబలంగా ఉన్నప్పుడు వాటిని పూరించాల్సిన, సామాజిక వికాసం పెరగాల్సిన సందర్భంలో కూడా సరైన కుల జనాభా గణన జరగకుండా నిర్దిష్ట చర్యలు చేపట్టడం అసాధ్యం. ఓ వైపు ఒబిసిని ప్రధానిని చేశామని గొప్పగా చెప్పుకుంటున్న బిజెపి అదే ఒబిసిల లెక్కలు వద్దంటున్నది. ఒక్క ప్రధాని పదవి కాదు గదా సకల వ్యవస్థల్లో వారికి హక్కుగా చెందాల్సిన ప్రాతినిధ్యం వారి జనగణన లేకుండా సాధ్యం కాదు. నిజానికి చరిత్రలో 1901లోనే 1646 కులాలని తేల్చారు. 1931లో అవే 4,147గా లెక్క

బైడెన్, మానవ హక్కులు సరే, మోడీ సంగతేమిటి?

***నరేంద్ర మోడీ అమెరికా పర్యటన ప్రారంభమవుతున్న రోజున వాషింగ్టన్ పోస్ట్ లో అచ్చయిన వ్యాసంలో, భారతదేశంలో పత్రికాస్వేచ్ఛ మీద, ప్రత్యేకించి తన మీద సాగుతున్న దాడులను వివరిస్తున్నారు* రానా అయ్యూబ్**

సెప్టెంబర్ 7న, హిందూ ఐటి సెల్ అనే పేరు గల అధికారపక్ష సంస్థ ఒకటి ఉత్తరప్రదేశ్ పోలీసుల దగ్గర నా మీద ఒక ఫిర్యాదు దాఖలు చేసింది. నిధులను అక్రమంగా దుర్వినియోగం చేస్తున్నాననీ, పన్నులు ఎగ్గొడుతున్నాననీ నా మీద ఆరోపణలు చేశారు. ఫిర్యాదు అందిన మరుక్షణమే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, నా మీద కేసు కూడ నమోదు చేశారు. జూన్ లో కూడ ఇట్లాగే నేను మరెవరో పంపిన ట్వీట్ సందేశాన్ని ఇతరులతో పంచుకున్నాననే కారణంతో, మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాననే ఆరోపణతో ఒక కేసు నమోదు చేశారు.

హిందూ ఐటి సెల్ చేసిన నిరాధార ఆరోపణలు నా రచనల పాఠకుల దృష్టిలో, నా దేశం దృష్టిలో నన్ను కించపరచడానికి ఉద్దేశించినవి. నిజానికి ఆ ఆరోపణలు కొవిడ్-19 బాధితుల కోసం విరాళాలు సేకరించడంలో నా కృషికి సంబంధించినవి. వాళ్లు అట్లా ఆరోపణ చేశారో లేదో, ఇట్లా దాన్నే ఒక వాస్తవమైన వార్తగా ఎన్నో వార్తా సంస్థలు ప్రచారం చేయడం మొదలుపెట్టాయి. ఆ హిందూ ఐటి సెల్ అనే సంస్థ చాల శక్తిమంతమైనదీ, ప్రభావం చూపగలదీ, స్వయంగా ప్రధానమంత్రీ, ఆయన మంత్రివర్గంలోని దాదాపు అందరూ సోషల్ మీడియా మీద ఆ సంస్థను అనుసరిస్తూ ఉంటారు గనుక, దానికి ప్రచారం దొరకడం సహజమే. జర్నలిస్టుల మీద, అణగారిన సమూహాల ప్రతినిధుల మీద ఎక్కుపెట్టి దాడులు చేయడంలో పేరుపొందిన సంస్థ అది. భిన్నాభిప్రాయాన్ని ఉక్కుపాదంతో అణచివేయడమే దాని ప్రధాన లక్ష్యం. ఆ సంస్థ ఇటీవల పంపిన ఒక ట్వీట్ సందేశం చూడండి: "హిందువులందరూ గుర్తుంచుకోవాలి – కలిసి ఉంటేనే బలం, విడిపోతే పడిపోతాం."

హిందూ ఐటి సెల్ నాకు వ్యతిరేకంగా దాఖలు చేసిన "ప్రాథమిక సమాచార నివేదిక" కన్న ముందే ప్రభుత్వ సంస్థలు నన్ను లెక్కలేనన్ని సార్లు ఇంటరాగేషన్ చేశాయి, నా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశాయి. ఇప్పుడు ఈ ఫిర్యాదు కూడ, ఎటువంటి ఆధారమూ చూపకుండానే, నేను ఒక ఆన్ లైన్ వేదిక ద్వారా సేకరించిన విరాళాల నిధులను ఖర్చు పెట్టలేదని ఆరోపించింది. కాని వాస్తవమేమంటే, కరోనావైరస్ మూడో అల రాబోతున్నదన్న భయాల నేపథ్యంలో ప్రత్యేకంగా ఒక చిన్న పిల్లల వార్డ్ నిర్మించడానికి నేను ఆ నిధులను, 1,30,000 డాలర్ల చెక్కును న్యూఢిల్లీలోని ఒక ఆస్పత్రికి అందజేశాను. ఆ తర్వాత బహుశా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆ ఆస్పత్రి నా చెక్కును వాపస్

గట్టారు. 1953లో కాకా ఖలేల్కర్ కమిషన్ 2 399 కులాలు అని అందులో 837 అత్యంత వెనుకబడిన కులాలని పేర్కొన్నది. మండల్ కమిషన్ 1931 జనగణన ఆధారంగా వెనుకబడిన తరగతులు 52 శాతం అని చెప్పింది. 2011 నాటి జనాభా లెక్కల్లో ఏకంగా 46 లక్షల కులాలు, ఉపకులాలు,గోత్రాలు ఉన్నట్టు తేలింది. దీనిని అధికారికంగా బయటికి వెల్లడించలేదు. 2017 నాటి రోహిణి కమిషన్ 97 శాతం ప్రభుత్వ ఉద్యోగాలను 25 బిసి ఉపకులాలే దక్కించుకున్నాయని చెప్పింది. 2633 బిసి ఉపకులాలు రిజర్వేషన్ల అమలుకు నోచుకోలేదు. కులగణన సామాజిక చీలికను తీసుకురాక పోగా మరిన్ని కులాలకు మరింత న్యాయం జరగడానికి ఉపయోగ పడుతుంది. సుప్రీంకోర్టు కూడా అనేక సందర్భాల్లో కొత్తగా రిజర్వేషన్లు అందివ్వడానికి విశ్వసనీయమైన గణాంకాలు ఉండాలని స్పష్టంగా పేర్కొన్నది. ఆ తీర్పుతో ఇదొక రాజ్యాంగ అనివార్యతగా కూడా భావించవచ్చు.

చట్టపరమైన అడ్డంకులు ఏమీ లేని సందర్భంలో కూడా కులాల ఆధార జనగణనకు తిరస్కరించడం అత్యంత ప్రజా వ్యతిరేక చర్య మాత్రమే. కులమొక సామాజిక వాస్తవం అయినపుడు, కులమే ప్రతి మనిషి స్థానాన్ని నిర్ణయించినపుడు వాటి లెక్కల లోతుల్లోకి పోకుండా ఎలా ఉండగలం? చారిత్రకంగా జరిగిన తీవ్రమైన అన్యాయం, దోపిడీని సరిదిద్దడానికి ఉపయుక్తమయ్యే అనేక సామాజిక పరికరాలు ఉన్నాయి. కుల ఆధారిత జనగణన కూడ అలాంటిదే. ఏ ఏ కులాల స్థితిగతులు ఏమిటో, ఆయా వ్యవస్థల్లో వారి వారి ప్రాతినిధ్యం ఏమిటో రాజ్యాంగం వారికిచ్చిన హక్కులు ఏ మేరకు నెరవేరాయో, ఉల్లంఘించబడ్డాయో తెలుసుకునే హక్కు ఆయా సామాజిక శ్రేణులకు ఉన్నది. కులం లెక్కల్ని నిరాకరిస్తే వారి హక్కుల్ని కాలరాసి రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించినట్టే. కులగణన హిందూ వ్యతిరేక చర్య అని, ప్రత్యేక ఎన్నిక గణం ప్రతిపాదనను బ్రిటిష్ కాలం నుండి వ్యతిరేకిస్తూ వాదించిన హిందూ చాందస శక్తులే ఇవ్వాళ అదే వాదాన్ని వినిపిస్తున్నాయి. ఈ చాందస శక్తులే కాదు ఉదారవాద పెట్టుబడీదారి విధానం కులాన్ని అంతమొందిస్తున్న శక్తుల డొల్ల వాదనలు కూడా పటాపంచలయిపోయినవి. కులగణనకే ఒప్పుకోని శక్తులు సంపూర్ణ సామాజిక న్యాయానికి, సమానత్వాన్ని సాధించే పోరాటాన్ని ఒప్పుకుంటాయా? అసలు యుద్ధం మిగిలే ఉన్నది.

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

చేసింది. నేను ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శల వల్ల ఆ విరాళం తీసుకోలేమని కారణం చెప్పింది. ఆ ఆస్పత్రి తిరిగి ఇచ్చిన డబ్బుతో సహా, మొత్తం నిధులను ఇతర సహాయ కార్యక్రమాల కోసం వినియోగిస్తున్నాం. బదిలీలు జరుగుతున్నాయి. నిజానికి వచ్చిన విరాళాలలో ఎక్కువ భాగం పన్నుల చెల్లింపుకే పోయింది, ఏ అవసరాల కోసం విరాళాలు సేకరించామో అందుకు చాల తక్కువ మిగిలింది. అందిన విరాళాలలో ఒక్క రూపాయి కూడ దుర్వినియోగం జరగలేదు.

అయితే, ఇంతకూ అది అసలు సమస్య కాదు. లేదా, అదే సమస్యనా?

నా గొంతు నొక్కడానికీ, నా మీద అనుమానాలు సృష్టించడానికీ ఎన్నో నెలలుగా సాగుతున్న ప్రచార కార్యక్రమంలో ఈ విరాళాల నిధుల ఆరోపణలు ఒకానొక కొత్త అధ్యాయం మాత్రమే. కరోనా వైరస్ మహా విపత్తు విషయంలో భారత ప్రభుత్వపు దారుణమైన అసమర్థ నిర్వాకం గురించి నేను వార్తలు రాయడం, మాట్లాడం మొదలుపెట్టినప్పటి నుంచీ, నా "అంతర్జాతీయ సంబంధాల" గురించి ప్రశ్నలు వేస్తున్నారు. అంతర్జాతీయ పత్రికలలో రాసినందుకు నేను పొందే పారితోషికాలు చాల ఎక్కువ అనే తప్పుడు ఆరోపణలు చేయడం మొదలుపెట్టారు. అంతర్జాతీయ వేదికల మీద మోడీ ప్రతిష్ట దెబ్బతీయడానికి నేను ప్రయత్నిస్తున్నాననే అరిగిపోయిన ఆరోపణ కొనసాగిస్తున్నారు.

కాని గడిచిన నెల రోజులకు పైగా నేను ఏమీ రాయలేదు, పత్రికలకు వార్తావ్యాసాలు పంపలేదు. నా శక్తి సామర్థ్యాలన్నీ నా మీద వచ్చిన తాజా ఆరోపణలకు జవాబులు చెప్పుకునే యుద్ధంలోనే ఖర్చయిపోతున్నాయి. బహుశా వారి అంతిమ లక్ష్యం అదే కావచ్చు. నన్ను ఇలా రాయలేని పరిస్థితిలోకి నెట్టడమే వారు నాకు విధించదలచిన శిక్ష కావచ్చు.

కాని, నేను కాస్త ప్రతిఘటించడానికి ప్రయత్నించినప్పుడల్లా ఇటువంటి కొత్త దాడి ఏదో మొదలవుతుంది. సెప్టెంబర్ 14న ఒక ట్విట్టర్ ఖాతాలో మా నాన్న మీద ఆయన తాగుబోతు అనీ, వేశ్యల కోసం వెంపరలాడుతున్నారనీ దారుణమైన ఆరోపణలు రాశారు. ఆ ట్వీట్ వెంటనే విపరీతంగా ప్రచారంలోకి వచ్చింది. పాలక పక్ష సమర్థకులందరూ దాన్ని ప్రచారంలో పెట్టారు. ఆ అవమానకరమైన, అసభ్యమైన పోస్ట్ ను ఒక అధికారపార్టీ అధికార ప్రతినిధి స్వయంగా పంపించాడు. నన్ను అవమానించడానికి, అప్రతిష్ట పాలు చేయడానికి సంవత్సరాల తరబడి ప్రయత్నిస్తున్నారు. 2018లో నా మీద అసభ్యమైన లైంగికపరమైన వీడియో ఒకటి తయారుచేసి మోడీ, బిజెపి అభిమానుల పేజీల మీద విపరీతంగా ప్రచారంలో పెట్టారు. ఇప్పుడిక వాళ్లు 75-ఏళ్ల వృద్ధుడి మీద, మా నాన్న మీద పడ్డారు. నాపై అత్యాచారం చేస్తామనీ, చంపివేస్తామనీ వచ్చే బెదిరింపుల సంఖ్య ఇటీవల విపరీతంగా పెరిగిపోయింది. కాని నేను ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు వాటిమీద దర్యాప్తు చేయడం లేదు. దానికి బదులుగా, నన్ను ఇంకా బెదిరించడానికి, భయోత్పాతం సృష్టించడానికి ప్రభుత్వం తన ఏజెంట్లను నియమిస్తున్నది.

అయితే, ఇటువంటి దాడులు ఎదుర్కొంటున్నది నేను ఒక్కదాన్ని మాత్రమే కాదు. గత రెండు నెలల్లోనే మోడీ ప్రభుత్వం న్యూస్ క్లిక్, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్ లతో సహా ప్రభుత్వాన్ని విమర్శించే అనేక ప్రచురణల కార్యాలయాల మీద దాడులు చేసింది. ఈ దాడుల్లో చాల సందర్భాలలో ఆర్థిక, పన్నుల శాఖ అధికారుల దర్యాప్తులు కూడ కలిసి ఉంటున్నాయి. ఉత్తరప్రదేశ్ పోలీసులు వైర్ వార్తా సైట్ కు వ్యతిరేకంగా "తప్పుడు సమాచారం" ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులు నమోదు చేసిన తర్వాత, రెండు నెలల పాటు దాడి చేయవద్దని పోలీసుల ఆదేశిస్తూ సుప్రీం కోర్టు వైర్ నిర్వాహకులకు సెప్టెంబర్ 8న రక్షణ కల్పించింది.

సినిమా నటుడు సోను సూద్ కార్యాలయాల మీద, భారత దేశంలో కొవిడ్ సంక్షోభ సమయంలో అవిశ్రాంతంగా పని చేసిన మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందర్ కార్యాలయాల మీద పోలీసు దాడులు జరిగాయి. దేశంలో మత విద్వేష రాజకీయాలలో చిత్రహింసలకూ, మూక హింసాకాండలకూ బలి అయిన బాధితులకు న్యాయం సాధించేందుకు, ప్రభుత్వ క్రూర విధానాలను ప్రశ్నించేందుకు హర్ష్ మందర్ కార్వాన్ ఎ మొహబ్బత్ (ప్రేమ వాహనం) అనే ఉద్యమం ప్రారంభించారు. ఆయన ఒక ఫెలోషిప్ కోసం జర్మనీకి వెళ్లిన కొద్ది గంటల్లోనే, సెప్టెంబర్ 15న ఆయన కార్యాలయం మీద, ఆయన ప్రారంభించిన నిరాశ్రిత బాలల ఆశ్రయం మీద ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడి చేసి, సోదాలు చేశారు.

అధ్యక్షుడు బైడెన్, ఐక్య రాజ్య సమితి భారత ప్రధాన మంత్రికి ఆతిథ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్న సందర్భంలో నేను ఈ అత్యాచారాలను వారి దృష్టికి తేదలచాను. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ మీద, భిన్నాభిప్రాయ ప్రకటన మీద మోడీ ప్రభుత్వం సాగిస్తున్న దాడుల పట్ల ప్రపంచం చూసీ చూడనట్టు ఉండదలచుకున్నదా?

తమ విదేశాంగ విధానానికి కేంద్ర బిందువు మానవహక్కులే అని బైడెన్ నొక్కి వక్కాణించారు. కాని భారతదేశం విషయంలో, మరెన్నో ఇతర రంగాలలో ఆయన తన చూపు మరోవైపు తిప్పుకుంటున్నారు. నా మాటలకు పర్యవసానాలు ఉంటాయని పూర్తిగా తెలిసే నేనిప్పుడు ఇది రాస్తున్నాను. ఆ పర్యవసానాలు ఏ క్రియాశీలమైన ప్రజాస్వామిక దేశంలోనైనా ఉంటాయని మీరు ఊహించే సవరణల వంటివి కావు.

నేను నా మీద ఆరోపణలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాను. దేశంలోని వార్తా కార్యాలయాలు, విమర్శకులు ఆ పని చేస్తూనే ఉంటారు. విద్వేషాన్ని ప్రచారం చేసేవారిని ఆరాధించే మూకలు జేజేలు కొడుతుండగా, విద్యార్థులు జైళ్లలోకి తోయబడుతూనే ఉంటారు.

ఇప్పుడిక నాకు మిగిలి ఉన్నవి నా సత్యం, నా పేరు, స్వేచ్ఛగా పలకగల నా శక్తి సామర్థ్యాలు మాత్రమే. కనీసం ఈ క్షణానికైతే నాకవి ఉన్నాయి.

(సంఘ్ పరివార్ విద్వేష రాజకీయాలను ఖండించే, ప్రత్యేకించి నరేంద్ర మోడీ, అమిత్ షా ల దుర్మార్గాలను వెల్లడించే గుజరాత్ ఫైల్స్ పుస్తకం ద్వారా, రచనల ద్వారా సుప్రసిద్ధురాలైన జర్నలిస్టు రానా అయ్యూబ్ సెప్టెంబర్ 24న, నరేంద్ర మోడీ అమెరికా పర్యటన కోసం దిగిన రోజున వాషింగ్టన్ పోస్ట్ లో రాసిన వ్యాసం. తెలుగు: ఎన్ వేణుగోపాల్) వీ

చారిత్రాత్మక రైతాంగ ఉద్యమం

***వ్యవసాయరంగ పరిరక్షణకోసం దృఢ సంకల్పంతో రైతాంగం చేస్తున్న చారిత్రాత్మక ఉద్యమం కార్పొరేట్ పక్షపాతులైన పాలకుల స్వభావాన్ని బట్టబయలు చేసిందని అంటున్నారు* ఎ. నర్సింహారెడ్డి**

కేంద్ర ప్రభుత్వం 2017లో మోడల్ వ్యవసాయ చట్టాలను విడుదల చేసింది. ఈ చట్టాలను అనేక రాష్ట్రాలు అమలు చేయలేదని తేలింది. వాటి అమలుపై చర్చించడానికి ఏడుగురు ముఖ్యమంత్రులతో కూడిన కమిటీని 2019 జూలైలో ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం జూన్ 2020 మొదటి వారంలో పార్లమెంట్‌లో పూర్తి స్థాయిలో చర్చించకుండా మూడు వ్యవసాయ ఆర్డినెన్స్‌లు తీసుకొచ్చింది. దీనిలో వ్యవసాయ ఉత్పత్తులు, వాటి అమ్మకం, హోర్డింగ్, వ్యవసాయ మార్కెటింగ్, కాంట్రాక్ట్ వ్యవసాయం వంటి సంస్కరణలు ఉండడం వలన భారత రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రైతులు వ్యవసాయ రంగంలో మోడీ తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని నవంబర్ 26న ఢిల్లీ సరిహద్దులకు వచ్చిన వేలాది మంది రైతులు ఇప్పటికీ అక్కడే ఉన్నారు.

1991 నుండి సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చాక వ్యవసాయ రంగ సంక్షోభం మొదలైంది. ఆ విధానాల అమలు వేగం పెరిగే కొద్ది వ్యవసాయరంగ సంక్షోభం తీవ్రమవుతోంది. గతంలో యుపిఏ ప్రభుత్వం, 2014 తర్వాత మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కీలుబొమ్మలుగా మారి రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోన్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆర్థిక సంస్కరణల ఫలితంగా జరుగుతున్న లక్షలాది మంది రైతుల ఆత్మహత్యలు వ్యవసాయరంగ సంక్షోభం వ్యక్తికరణేనన్నది యథార్థం. మన దేశ రైతుల్లో 70 శాతంగా ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఈ సంక్షోభంతో సమిధలవుతున్నారు. సాగు నుండి నెట్టివేయబడి కూలీలుగా మారుతున్నారు. వారి భూములను ఆక్రమించడానికి కార్పొరేట్లు సిద్ధంగా ఉన్నాయి. రైతుల భూముల ఆక్రమణకు కార్పొరేట్లకు అవకాశం కల్పించడానికే మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చిందన్న మర్మాన్ని గ్రహించిన రైతులు ఆందోళనకు దిగారు.

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలన్న డిమాండుతో 2020 నవంబర్ 26 నుంచి ఢిల్లీ సరిహద్దులో రైతులు నిరసనోద్యమాన్ని మొక్కవోని దీక్షతో కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమంలో ధనిక, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులు, రైతు కూలీలు పాల్గొంటున్నారు. ఈ ఉద్యమంలో అన్ని కులాల, మతాల, ప్రాంతాల రైతులు పాల్గొనడం ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. ఢిల్లీలో రైతుల సంఖ్య అంతకంతకు పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం గానీ, కార్పొరేట్ మీడియా తప్పుడు కథనాలు గానీ, భరించలేని చలిని, ఎండను తట్టుకుని ఉక్కు దీక్షతో పోరాడుతున్నారు. ఉద్యమంలో రైతులు చనిపోతున్నా, ప్రభుత్వంతో 12 సార్లు చర్చలు జరిపినా రైతులు మాత్రం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి తప్ప చట్టంలో సవరణలు చేస్తే ఆమోదించేదిలేదని గంటాపథంగా ప్రకటించారు. మోడీ ప్రభుత్వం మాత్రం వ్యవసాయ చట్టాలను రద్దు చేసే ప్రశ్ననే లేదంటుంది.

2014 మేలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అనిశ్చితి, నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. పార్లమెంట్ వ్యవస్థలు సార్వభౌమత్వాన్ని కోల్పోతున్నాయి. ఫెడరలిజం స్ఫూర్తి మరుగున పడిపోతోంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం కనిపిస్తోంది. వ్యవస్థలు బలహీన పడుతున్నాయి. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ విభజించి పాలించు సిద్ధాంతంతో దూకుడు ప్రదర్శిస్తోంది. మతచిచ్చు రగుల్చుతూ స్వలాభం దిశగా ముందుకు వెళుతోంది. లౌకికవాదానికి, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తోంది. దేశద్రోహ చట్టం దుర్వినియోగం, రైతులపై దేశద్రోహం కేసులు పెట్టింది. భావ ప్రకటన వాక్‌స్వేచ్ఛపై దాడులు, లవ్ జిహాద్ పేరిట శాసనాలు చేసింది. కులం, మతం పేరిట ప్రజలను విభజించాలని చూస్తోంది. శ్రామికులు, కార్మికులు, కర్షకులు, రైతులు, మైనారిటీలు, దళితులు, గిరిజనులకు వ్యతిరేకంగా విధానాలను అమల్లోకి తెస్తోంది.

రైతులను నిరంతరం ఆందోళనల్లో ఉంచి అసంతృప్తిలో ముంచి కేంద్ర పాలకులు ఏమి సాధించదలచుకున్నారో రైతులకు బాగానే అర్థమయింది. ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగం వికాసం నెపంతో తీసుకువచ్చిన చట్టాలు గాని, విద్యుత్ సంస్కరణల బిల్లు గాని వాస్తవానికి ఆ రంగాన్ని మరింత బాగుపరిచి ప్రజలకు చవకగా సునాయాసంగా ఆహారాన్ని అందుబాటులో ఉంచడానికి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి ఏ మాత్రం కాదని రూఢి అయిపోయింది. సాగును కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టి వారికి విశేష లాభాలు సంక్రమించేలా చేయడమే మూడు కొత్త వ్యవసాయ చట్టాల ఉద్దేశమని, విద్యుత్ బిల్లు కూడా తమకు ఉరితాడు వంటిదేనని సకాలంలో గమనించిన రైతులు వాటి పూర్తి ఉపసంహరణను డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో గత నవంబర్ 26 నుంచి విసుగు, విరామం లేకుండా పది మాసాలుగా ఆందోళన సాగిస్తున్నారు. అయినా మోడీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుండా మొండికేస్తున్నది.

'సబ్ కా సాత్' అనే నిస్సారమైన నినాదం వెనక దాగి ఉన్న యథార్థం భారత వ్యవసాయంలో అదానీ-అంబానీ రాజ్‌కు భూమిక సిద్ధం చేయాలని తలపెట్టింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తామే దేశభక్తులమంటూనే వ్యవసాయరంగంలోకి మోన్‌సాంటో, కార్గిల్‌లకు ఎర్రతివాచీ

పరిచేందుకు ఆత్రుత పడుతున్నారు. దీన్ని నివారించే నిమిత్తం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. కాంక్రీటు బారికేడ్లు, ఇనుప ముళ్ల కంచెలు, శక్తివంతమైన నీటి జెట్టీలు, రైతుల ట్రాక్టర్ ట్రాలీలు జాతీయ రాజధాని సమీపానికి చేరుకోకుండా నిరోధించలేక పోయాయి. శీతాకాలపు చలి గాలులు వారి వజ్రసంకల్పం ముందు ఓడిపోయాయి. సింఘు, టిక్రి, ఘాజీపూర్, నోయిడా, షాజహాన్‌పూర్ వద్దకు చేరిన వేలాది మంది అక్కడ కొత్త జీవనరీతిని ఏర్పాటు చేసుకున్నారు. రైతుల వెల్లువ ఒక రకంగా అమెరికాలో వాల్‌స్ట్రీట్ ఆక్రమణ ఉద్యమాన్ని పోలి ఉన్నది. రైతులు కొద్ది రోజుల తర్వాత లేదా ఒక వారం రోజుల తర్వాత తమ గ్రామాలకు తిరిగి వెళతారని ప్రభుత్వం భావించి ఉంటుంది. రైతుల మనోస్థితి అలా లేనేలేదు. కేంద్రంతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధపడ్డారు.

నిజానికి ప్రభుత్వం తెచ్చిన మూడు నూతన వ్యవసాయ చట్టాలు రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రాల పరిధిలోనిది. రాష్ట్రాల పరిధిలోని అంశంలో కేంద్రం చట్టం చేయాలంటే మూడింట రెండువంతుల రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదం తెలుపాల్సి ఉంటుంది. మోడీ ప్రభుత్వం ఫెడరల్ విధానాన్ని తుంగలో తొక్కి నియంతృత్వంతో వ్యవహరించింది. మూడు వ్యవసాయ బిల్లులు పార్లమెంటులో పెట్టినప్పుడు ప్రతిపక్ష పార్టీలు అన్నీ పార్లమెంటు సెలక్ట్ కమిటీకి పంపాలని కోరినా లెక్కచేయకుండా బిల్లులను చర్చ లేకుండానే ఆమోదింప చేసుకుంది. రైతుల శక్తిని తక్కువగా అంచనా వేసి గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో కరోనా ఉన్నందున రైతులు ఉద్యమించరని భావించి బిల్లులను ఆమోదింపచేసుకుంది. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష ప్రారంభించి 2021 సెప్టెంబర్ 26 నాటికి పది నెలలు పూర్తి అయినాయి. కానీ వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలనీ, కనీస మద్దతు ధరకు నికరమైన హామీ ఉండాలన్న రైతుల డిమాండ్లను అంగీకరించడానికి మోడీ సర్కారు ససేమిరా అంటుంది.

మోడీ ప్రభుత్వం గడిచిన పది నెలలుగా రైతాంగ ఉద్యమాన్ని అతినీచంగా కుట్రపూరితంగా చీల్చడానికి చేసిన ప్రయత్నాలు అన్నీ, ఇన్నీ కావు. పోరాడుతున్న రైతులను చీల్చడం దగ్గర నుండి, పోరాటంపై తప్పుడు ప్రచారం చేసే నీచపు ఎత్తుగడల వరకు అన్నింటిని అమలు చేసింది. రైతులను ఢిల్లీ సరిహద్దులకు రానీయకుండా రోడ్లపై గుంతలు తవ్వింది. బారికేడ్లు కట్టింది. లాఠీచార్జీలు, వాటర్ కేనన్ల ప్రయోగాల వంటివి చెప్పనవసరం లేదు. రిపబ్లిక్ డే రోజు జరిగిన ప్రహసనం వీటికి పరాకాష్ట. ఒక్క మాటలో చెప్పాలంటే సామ దాన బేధ దండోపాయాలన్నింటిని కేంద్రం ప్రయోగించింది. అయినా, రైతాంగంలో ఐక్యత ఏమాత్రం చెక్కు చెదర లేదు. స్వయంగా ప్రధాని మోడీ 2017లో చేసిన వాగ్దానం 5 ఏళ్లలో రైతులకు రెట్టింపు ఆదాయం వచ్చేలా చేస్తానన్నాడు. అదీ ఆచరణకు రాలేదు. 15 సంవత్సరాల క్రితం ఆమోదించిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ఇప్పటికీ అమలులోకి తేలేదు. కనీస మద్దతు ధరను నామమాత్రంగా పెంచుతున్నారు.

ప్రధాని మోడీ, ఆయన బృందం రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని వ్యవసాయ మార్కెట్లు (మండీలు), కమీషన్ ఏజెంట్ల కనీస మద్దతు ధరల ధాన్య సేకరణ, పౌర సరఫరాల వ్యవస్థను రద్దు చేసి రైతులను ప్రైవేటు బడా వ్యాపారుల దయా దాక్షిణ్యాలకు వదిలివేసే వ్యూహానికి పదును పెట్టారు. అందుకోసం మూడు కొత్త వ్యవసాయ చట్టాలను ఆదరాబాదరాగా తీసుకు వచ్చారు. దీనితో పరిపూర్ణమైన మండీల వ్యవస్థ మీద ఆధారపడి, కమీషన్ ఏజెంట్లతో పెనవేసుకొని కనీస మద్దతు ధరకు తమ ఉత్పత్తులను అమ్ముకుంటున్న పంజాబ్, హర్యానా రైతులు మిగతా దేశమంతటి వ్యవసాయదారుల కంటే ముందే తీవ్ర ఆందోళన చెంది అప్రమత్తమయ్యారు. ఈ చట్టాలు ఆర్డినెన్స్‌లుగా విరుచుకుపడినప్పటి నుంచే వారు తమ రాష్ట్రాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. రోడ్డు, రైలు రవాణాలను స్తంభింపచేసే కార్యక్రమాలను కూడా విజయవంతంగా నడిపారు. అయినా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం గత నవంబర్‌లో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమాన్ని ప్రారంభించారు. మొత్తం 40 సంఘాలకు చెందిన దేశ రైతాంగం ఈ ఉద్యమానికి వెన్నెముకగా అమరింది. దీనిని అణచివేయడానికి కేంద్ర పాలకులు పన్నిన కుట్రలు, ప్రయోగించిన పాచికల గురించి వివరించి చెప్పనక్కర లేదు.

2021 జనవరి 22 తరువాత అసలు చర్చలే జరగలేదు. జనవరి 26వ తేదీన రైతులు ఢిల్లీలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ప్రశాంతంగా కొనసాగిస్తున్న ఉద్యమాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి కొందరు పనిగట్టుకుని ప్రయత్నించడం వల్లే ఆ రోజు అనుచిత సంఘటనలు జరిగాయి. ఈ అంశంపై ప్రభుత్వం ఇప్పటిదాకా నిజానిజాలు తేల్చనే లేదు. ప్రతి రాష్ట్రానికి చెందిన రైతులు ప్రత్యక్షంగా ఢిల్లీ సరిహద్దుల్లో లేకపోవచ్చు. కానీ అనేక సందర్భాలలో దక్షిణాది రాష్ట్రాల రైతులు కూడా ఢిల్లీ వెళ్లి సంఘీభావం ప్రకటించారు. దేశవ్యాప్తంగా వందలాది కిసాన్ పంచాయత్‌లు నిర్వహించారు. అయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం కామెర్ల రోగిలాగా ఇది కేవలం రాజకీయ దురుద్దేశాలతో జరుగుతున్న ఉద్యమం అని పనిగట్టుకుని ప్రచారం చేస్తోంది. దీన్ని బట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నదెవరో స్పష్టంగా తేలిపోతూనే ఉంది. ఈ చట్టాలు మాకు ఒద్దు మొర్రో అని రైతులు అంటూ ఉంటే వ్యవసాయ సంస్కరణల కోసమే ఈ చట్టాలని ప్రభుత్వం వాదిస్తోంది. విధ్వంసకర చట్టాలకు సంస్కరణ రంగు పూయడంలో బిజెపిని మించిన వారు లేరు.

ఢిల్లీలో రైతు పార్లమెంట్:

దేశ రాజధాని నగరం ఢిల్లీలో మరో పార్లమెంట్ నడిచింది. దానిపేరు కిసాన్ సంసద్. ఢిల్లీలో గత ఏడాది నవంబర్ 26 నుండి కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ చట్టాల రద్దూ కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరిగినప్పుడు పార్లమెంట్‌కు సమీపంలోని జంతర్ మంతర్‌లో రైతులు సమాంతర పార్లమెంట్ నిర్వహించారు. వివాదాస్పద చట్టాల మీద చర్చించారు. ఒకరోజు కేవలం మహిళా రైతులే సమాంతర పార్లమెంట్ నిర్వహించారు. ప్రతిపక్షాలు దీనికి మద్దతు పలికాయి. పోలీసుల భారీ ఆంక్షల మధ్య రెండు వందల మంది రైతులతో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరిగినన్ని రోజులు రైతు పార్లమెంట్ కొనసాగింది. కార్పొరేట్లకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు మారుమోగాయి. కార్పొరేట్లు ఖేతి చోడో అన్న నినాదం అందరిని ఆకర్షించింది. కిసాన్ సంసద్‌లో చర్చించిన అంశాలు, కోరిన డిమాండ్లు, కొత్త వ్యవసాయ చట్టాల రద్దుపై ముక్తకంఠంతో ఎత్తిన గొంతు నుంచి పార్లమెంట్ గోడలు దాటి ప్రభుత్వం చెవిలో పడాలని

సందర్శకులు ఆశించారు. ఈ పార్లమెంట్ సమావేశంలో రైతుల ప్రతినిధులు వ్యవసాయ చట్టాలకు 60 సవరణలు చేశారు.

రక్తమోడిన హర్యానా రైతు:

గత నవంబర్ నుంచి సాగుతున్న రైతు ఉద్యమంలోని సహేతుకతను గుర్తించి ఆ మూడు కొత్త వ్యవసాయ చట్టాలకు సమాధి కట్టి నిజమైన ప్రజా పాలకులుగా నిరూపించుకోడానికి బదులు బిజెపి ఏలికలు అన్నదాతల తలలు పగులగొట్టించి తమ కసిని తీర్చు కుంటున్నారు. ఆగస్టు 28 నాడు హర్యానాలోని కర్నాల్‌లో ఒక రైతు ఉద్యమకారుడిని ఒంటరిని చేసి పలువురు పోలీసులు లాఠీలతో చితకబాదిన దృశ్యం హృదయ విదారకంగా ఉంది. పాలకులు తమకు ఎదురైన ప్రతి నిరసన కంఠాన్నీ పోలీసు బలగాల ప్రయోగంతో అణచివేస్తే సరిపోతుందని భ్రమిస్తున్నారు. కాని అలా చేయడం వల్ల వాస్తవంలో ఆ నిరసనలు గోడకేసిన బంతిలా శక్తివంతంగా పైకి లేచి తమకు భరించరాని తలనొప్పిని తెస్తాయని గమనించాలి.

హర్యానా ప్రభుత్వం అనేకసార్లు రైతుల మీద కక్షపూరిత ధోరణితో వ్యవహరించింది. వచ్చే మున్సిపల్ ఎన్నికల గురించి చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేసిన హర్యానా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడానికి ఆగస్టు 28న రైతులు గుమిగూడారు. ఆ సమావేశానికి వస్తున్న హర్యానా బిజెపి అధ్యక్షుడు ఓ.పి.ధన్‌కర్‌ను బస్తారా టోల్ ప్లాజా దగ్గర ఆపడానికి రైతులు ప్రయత్నించినప్పుడు పోలీసులు జరిపిన లాఠీచార్జీలో రైతుల రక్తం చిందింది. రైతుల మీద పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నిరసించారు. ఇది కిరాతకం అని నినదించారు. నిరసన తెలిపిన రైతుల తలలు పగులగొట్టండి అని పిలుపునిచ్చిన ఐఎఎస్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాల్ జిల్లా కలెక్టర్ ఆయుష్ సిన్హా "వారి తలలు పగులగొట్టండి" అని అరవడం వినిపించిందని అంటున్నారు. ఆందోళన సందర్భంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, గాయపడిన వారికి చికిత్స చేయించాలని గట్టిగా కోరారు. ఆగస్టు 28 నాడు జరిగిన లాఠీచార్జీని చిన్న సంఘటనగా కొట్టిపారేయవచ్చు. కానీ అసలు సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కూడా చేయకపోవడం విడ్డూరంగా ఉంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర తోమార్ రైతులతో పన్నెండు దఫాలు చర్చలు జరిపారు. ఆచరణలో ఈ చర్చల తంతు ప్రహసనంగానే సాగింది. చర్చలు జరిగిన ప్రతిసారీ వివాదాస్పదమైన మూడు చట్టాలను వెనక్కు తీసుకునే అంశం మినహా ఏ సమస్య గురించి అయినా చర్చిస్తామని చెప్పడం ప్రభుత్వం మంకుతనానికి పరాకాష్ట.

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తోన్న రైతులపై హర్యానా ప్రభుత్వం 17 జిల్లాల్లో 136 కేసులు నమోదు చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తెలిపింది. సోనిపట్‌లో 26, అంబాలాలో 15, కురుక్షేత్రలో 14, సిర్సాలో 14 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపింది. 731 మంది రైతులను నిందితుల పేర్లలో చేర్చగా, దాదాపు 38 వేల మందిని గుర్తు తెలియని వారిగా పేర్కొన్నారు. అత్యధికంగా కురుక్షేత్రలో 147 మంది రైతులను నిందితులుగా పేర్కొనగా, అంబాలలో 114 మందిని నిందితులుగా పేర్కొన్నారు. సిర్సాలో నవంబర్ 27న పది వేల మంది గుర్తు తెలియనివారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 136 ఎఫ్ఐఆర్‌ల్లో, రెండు దేశ ద్రోహం కేసులు సిర్సా (జూలై 11), భహదుర్ఘ్ (జనవరి 15)ల్లో నమోదయ్యాయి. మరో 90 మంది వరకు గుర్తు తెలియని వారిపైన కేసు నమోదు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

దిశమారుతున్న రైతాంగ ఉద్యమం:

ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన మొదలై తొమ్మిది నెలలు పూర్తి అయిన సందర్భంగా ఆగస్టు 26, 27లలో రైతులు రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించారు. వచ్చే ఏడాది ఆరంభంలో ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరుగనున్న సందర్భంగా బిజెపిని ఓడించాలని ప్రచారమే చేయాలనుకుంటున్నారు. అయితే మళ్లీ అధికారంలోకి రావడానికి నానా యాతన పడుతున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రైతులకు కొన్ని రాయితీలు ప్రకటించారు. చెరకు ధర పెంచుతామంటున్నారు. విద్యుత్ బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ చేస్తామంటున్నారు. చెరకు రైతులకు ఇవ్వవలసిన బకాయిలను చెల్లించేట్లు చూస్తామంటున్నారు. రైతుల ఆందోళన మొదలైన తరువాత ఒక రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించడం ఇదే మొదటి సారి.

పంజాబ్ శాసనసభకు కూడా వచ్చే ఏడాది ఎన్నికలు జరగాలి. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి కూడా కొన్ని రాయితీలు ప్రకటించారు. రైతు ఉద్యమం సందర్భంగా పంజాబ్‌కు చెందిన 104 మంది మరణించారని, వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని కూడా అమరేంద్ర సింగ్ ప్రకటించారు. ఢిల్లీ సరిహద్దుల్లో నెలల తరబడి నిరసన తెలియజేస్తున్న వారిలో అసలు రైతులే లేరని, వివాదాస్పద వ్యవసాయ చట్టాల విషయంలో ప్రతిపక్షాలు రైతులను పెడదోవ పట్టిస్తున్నాయని ప్రభుత్వం దుష్ప్రచారం కొనసాగిస్తోంది. ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న రైతుల ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమం కాదనీ ప్రధానంగా పంజాబ్, హర్యానా రైతులదేనని, కొద్దిమంది రాజస్థాన్ రైతులు కూడా ఉండవచ్చునని కేంద్ర ప్రభుత్వం టముకు వాయిస్తోంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతుల భాగస్వామ్యాన్ని మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించదు.

ముజఫర్‌నగర్ కిసాన్ మహా పంచాయత్:

సెప్టెంబర్ 5న పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ముజఫర్‌నగర్‌లో బిజెపి కార్పొరేట్ పాలనపై కిసాన్ మజ్దూర్ సంఘాలు సమరశంఖాన్ని పూరించాయి. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసేవరకు పోరు ఆగదని, కేంద్రం మెడలు వంచుతామని రైతాంగం ప్రతిజ్ఞ బూనింది. ఒకే మాట ఒకే బాటగా రైతులు కార్మికులు ముందుకు సాగుతున్నారు. రైతుకార్మిక వ్యతిరేక కొత్త చట్టాలను ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమిస్తామని తెగేసి చెబుతున్నారు. త్వరలో జరగనున్న యుపి అసెంబ్లీ ఎన్నికలు కీలకమైనవిగా భావిస్తున్న రైతులు దేశాన్ని పరిరక్షించాలన్న లక్ష్యంతో మహా పంచాయత్ ఏర్పాటు చేశారు. ముజఫర్ నగర్‌లోని ప్రభుత్వ ఇంటర్ కళాశాల మైదానంలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పంచాయత్‌లో యుపి నుంచే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి రైతులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. దేశం అమ్ముడుపోకుండా అడ్డుకోవాలి. రైతులను దేశాన్ని పరిరక్షించుకోవాలి. వ్యాపారులు, ఉద్యోగులు, యువతను కాపాడుకోవాలి అన్నది కిసాన్ పంచాయత్ నిర్ణయం. కిసాన్ పంచాయత్‌కు హాజరైన ప్రముఖుల్లో మేధాపాట్కర్,

యోగేంద్ర యాదవ్ వంటి వారున్నారు. పలు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు సానుకూలంగా స్పందించాయి.

'పంటకు సరైన ధర లభించకపోతే ఓట్లు దక్కబోవ'ని ఈ కిసాన్ మహా పంచాయత్ బిజెపికి స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో బిజెపికి గుణపాఠం నేర్పాలని పిలుపు ఇచ్చింది. ఈ పోరాటం ఇంతటితో ఆగదని 2024 ఎన్నికల దాకా కొనసాగి తీరుతుందని కూడా ప్రకటించింది. ప్రధాన మీడియా రైతుల ఆందోళనను మొదటి నుంచీ అంతగా పట్టించుకోవడం లేదు. ఒకవేళ పట్టించుకున్నా దుష్ప్రచారం చేయడానికే పరిమితమైంది. ముజఫర్ నగర్ మహా కిసాన్ పంచాయత్ రైతులలో ఆత్మ విశ్వాసం నింపింది. ఈ మహా పంచాయత్‌లో ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడంతో ఆగకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడంలో ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్న అంబానీ, అదానీల మీద కూడా విమర్శలు గుప్పించింది. ఈ ఉద్యమం దానంతట అదే తగ్గుముఖం పడుతుందన్న కేంద్ర ప్రభుత్వ అంచనాలను ముజఫర్ నగర్ కిసాన్ పంచాయత్ పటాపంచలు చేసింది. ఈ మహా పంచాయత్‌కు ప్రధానంగా ఆందోళన చేస్తున్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రైతులు మాత్రమే కాకుండా సుదూర ప్రాంతంలో ఉన్న దక్షిణాదిలోని తమిళనాడు కర్నాటక, తెలంగాణ రైతులు కూడా హాజరయ్యారు. దీంతో ప్రభుత్వ ప్రచారం వీగిపోయింది.

సెప్టెంబర్ 27న భారత్ బంద్:

దేశం కోసం, ప్రజల కోసం, వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 27న భారత్ బంద్ కార్యక్రమానికి అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) పిలుపు నిచ్చింది. మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల సమ్మతిలేకుండా రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చింది. ఈ చట్టాలను, నూతన విద్యుత్ బిల్లు రద్దు చేయాలనీ, వ్యవసాయ పంటలన్నింటికి 2+50 ప్రాతిపదికన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధ హక్కు కల్పించే చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేట్ మార్కెట్‌లో కంపెనీలు కుమ్మక్కయి రైతులను దోచుకుంటున్నాయి. ఇప్పటికే ఉత్పత్తి ఖర్చులు పెరిగి, పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పులపాలై, భూములు కోల్పోయి తమ భూముల్లోనే కూలీలుగా మారాల్సి వస్తుంది. ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మోడీ ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆత్మ నిర్భర్ పథకాలు స్వదేశీ, విదేశీ కంపెనీలకు తోడ్పడుతున్నాయి. ఈ ఉద్యమంలో ఇప్పటివరకు 650 మంది రైతులు మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. పోలీసుల లాఠీచార్జీలో ఇద్దరు రైతులు మరణించారు. మోడీ ప్రభుత్వ హిందుత్వ ఫాసిస్టు దాడులను రైతు ఉద్యమం ఎదుర్కొని నిలబడడం చారిత్రాత్మకం. సెప్టెంబర్ 27 నాటి బంద్‌లో వ్యవసాయ కార్మికులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు పాల్గొని మద్దతు ప్రకటించడం అపూర్వం.

ముగింపు:

మూడు వ్యవసాయ చట్టాల్లోని మోడీ ప్రభుత్వ రహస్య ఎజెండాను అన్నదాతలు గ్రహించగలిగారు. తాము అంతిమంగా కార్పొరేట్ లాభాపేక్షవాదుల దయాదాక్షిణ్యానికి నెట్టివేయబడతామని రైతులు గ్రహించగలిగారు. ఈ చట్టాలు వ్యవసాయార్థిక వ్యవస్థ వెన్ను విరుస్తాయని, దేశ ఆహార భద్రత తీవ్రంగా దెబ్బతింటుందని వారికి తెలుసు. ఈ ఉపద్రవం సంభవించకుండా నిరోధించేందుకు రైతులు పోరాటం చేస్తున్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు నిర్వర్తిస్తున్న దేశభక్తియుత, నిస్వార్థ పాత్రను, వారి పోరాటంలోని చిత్తశుద్ధిని ప్రధానమంత్రి, ఆయన ప్రభుత్వం అర్థం చేసుకోకపోవడం విచారకరం. భారతదేశ వ్యవసాయాన్ని రక్షించడం మినహా మరే ప్రయోజనం కొరకు రైతులు పోరుబాట పట్టలేదని ప్రభుత్వం తెలుసుకోవాలి. ఆందోళన చేస్తున్న రైతుల సంకల్పబలం ఎంత శక్తివంతమైనదంటే, తమకు కాంట్రాక్టు వ్యవసాయం ప్రణాళికలు లేవని రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ప్రకటించాల్సి వచ్చింది. అటువంటప్పుడు మోడీ ప్రభుత్వం ఎవరికొరకు ఆ నల్ల చట్టాలను అమలుకు మంకు పట్టుతో ఉంది?

పది మాసాలుగా ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటం భారతదేశ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఉద్యమం. 'నభూతో నభవిశ్యత్' అనే పద్ధతిలో జరుగుతున్న ఉద్యమం. ఈ ఉద్యమానికి రోజు రోజుకు బలం చేకూరుతుంది. ఈ ఉద్యమం కోటాను కోట్ల రైతులు, రైతు కూలీలు ఒకవైపు, వేళ్ల మీద లెక్కపెట్టే కార్పొరేట్ శక్తుల వైపు నిలబడ్డ ప్రభుత్వం మీద ఎక్కుపెట్టిన ప్రజాస్వామిక ఉద్యమం. మనదేశ రైతుల రక్షణ కోసమే కాదు. ఆహార ధాన్యాల స్వయం సమృద్ధి సాధన కోసం, ప్రజలందరి ఆహార భద్రత కోసం, అందుకే, ఇవాళ రైతాంగ పోరాటాన్ని బలపరచడమంటే సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలకు, కార్పొరేటు దోపిడీకి వ్యతిరేకంగా చేసే పోరాటంగా గుర్తించాలి. రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావం, మద్దతు తెలిపితేనే నరిపోదు. ఈ పోరాటాన్ని మరింత ఐక్యతతో, మరింత సంఘటితంగా, ఉధృతంగా కొనసాగించాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులపై ఉంది.

రైతుల ఉద్యమం కేవలం ఆ వర్గానికే పరిమితం అయిన వ్యవహారం కాదని నిరూపించడానికి ఒక్కో అడుగే ముందుకు పడుతోంది. ఇంతటి విస్తృతమైన ఐక్యతను ఏ రాజకీయ పార్టీ సాధించలేదు. ఇది సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు ప్రతిరూపం. ప్రజాస్వామ్య సంస్కృతిని పెంపొందించే మహోద్యమం. ఇతర వర్గాల సమస్యలు కూడా ముజఫర్ నగర్‌లో వ్యక్తం అయినాయి. రైతులు ప్రదర్శించిన ఐక్యత ప్రతిపక్షాలకు దిక్సూచి కావాలి. రైతుల ఉద్యమాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి మోడీ సర్కారు వేయని ఎత్తుగడ లేదు. సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ పార్లమెంటు వేదిక మీంచి ఉద్యమాలు చేసే వారిని ఆందోళన జీవి, పరాన్న జీవి అని అపహాస్యం చేశారు. ఇది రైతుల ఉద్యమం కాదని, ప్రతిపక్షాలు రైతులను పెడదోవ పట్టిస్తున్నాయని, ఢిల్లీ పొలిమేరల్లో బైఠాయించిన వారు ఖాలిస్థానీలు, పాకిస్తానీలు, తీవ్రవాదులు అని దుమ్మెత్తి పోశారు. దీన్నే మోడీ నిరంకుశ ఫాసిస్టు ధోరణికి పరాకాష్టగా రైతులు అర్థం చేసుకున్నారు. రైతుల ఉద్యమాన్ని ప్రజాందోళనగా మార్చడానికి ప్రతిపక్షాలకు ఇది మహదవకాశం. ఈ ఉద్యమం నుంచి ప్రతిపక్షాలు స్ఫూర్తి పొందాలి. ఇది నూతన రాజకీయ సంస్కృతికి దారి తీయాలి. కదుపు కాలుతున్న ప్రజల సంకల్ప బలం ముందు ప్రభుత్వ దుశ్చర్యలు సాగవని నిరూపించాలి.

(రచయిత ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, రాజనీతిశాస్త్ర విద్యార్థి) వీ

నేరానికి మరో శిక్ష 'ఆత్మహత్య'

***నేర మూలాల ప్రక్షాళన జరగకుండా విచారణ లేని ఆటవిక శిక్షలు మరో నేరానికి దారితీస్తాయి తప్ప నేరాలు అంతం కావని అంటున్నారు* సుప్రీమ్**

వేల మంది నిరుపేదలు పల్లెల నుంచి బతుకు తెరువు కోసం వలస వచ్చి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కాలనీ సింగరేణి కాలనీ. విశ్వనగరంలో ఉన్న ఈ కాలనీ నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు. మున్సిపల్ ఎలక్షన్‌లో గెలవడం కోసం మున్సిపల్, ఐటిశాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు ఈ కాలనీని దత్తత తీసుకొన్నాడు, అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాని ప్రజలకిచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదు. ఆ కాలనీలో 2021 సెప్టెంబర్ 6న ఆరు సంవత్సరాల చిన్నారి చైత్ర అత్యాచారానికి, హత్యకు గురైంది. ఈ హత్య ఇంటి పక్కన ఉన్న రాజు చేశాడు. కారణం చిన్నారి శవం రాజు ఇంట్లో దొరకడం. చిన్నారి శవాన్ని రాజు ఇంట్లో పెట్టి తాళం వేసి పరారు కావడం. కాబట్టి ఈ నేరం రాజే చేశాడని ఆ కాలనీవాసులు, చిన్నారి తల్లిదండ్రులు తన అనుమానాన్ని, గోడును పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ చిన్నారి చైత్రకు జరిగిన ఘటన పాశవికమైనది, అనాగరికమైనది. ముక్తకంఠంగా ఖండిచవలసింది. సమాజానికి హాని చేసి శిక్ష పొందే వారిపట్ల మనకు ఎటువంటి సానుభూతి ఉండవలసిన అవసరం లేదు.

కానీ జరిగిన ఘటనపై విచారించాల్సినది, రుజువు చేయవలసింది, శిక్ష విధించాల్సింది న్యాయస్థానాలు. అనుమానితుని మీద చార్జ్ షీట్ దాఖలు చేయవలసింది ప్రభుత్వం. నిందితుని పట్టుకోవలసింది పోలీసులు. ఇక్కడ రాజు నిందితుడిగా కూడా రుజువు కాలేదు. ఎందుకంటే రాజు మీద ఎలాంటి చార్జిషీట్ దాఖలు కాలేదు కాబట్టి. అలాగే నేరస్తుడిగా కోర్టు ద్వారా నిరూపణ కూడా కాలేదు. మీడియాలో, సోషల్ మీడియాలో దిశకు జరిగిన న్యాయమే చైత్రకు జరగాలని ప్రజల నుంచి డిమాండ్స్ వచ్చాయి. ప్రజల డిమాండ్‌ను పక్కన పెడితే, దిశ హంతకులను ఎన్‌కౌంటర్ చేసినట్లే రాజును ఎన్‌కౌంటర్ చేయాలని పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేయడం ఆశ్చర్యం. రేవంత్‌రెడ్డి డిమాండ్‌ను సవాలుగా తీసుకుని మంత్రి మల్లారెడ్డి ప్రజా ప్రతినిధి అనే విషయాన్ని మార్చిపోయి ఒక అడుగు ముందుకేసి నేరస్తులు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పట్టుకొచ్చి ఎన్‌కౌంటర్ చేస్తామని మీడియా ముందు ప్రజల ఆవేశాన్ని చల్లార్చడానికి హామీ ఇచ్చారు. ఇక ముఖ్యమంత్రి తనయుడు మున్సిపల్, ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు(కెటిఆర్) మొదట తెలంగాణ పోలీసుల సమర్థతను పొగుడుతూ నిందితుడు దొరికిండు. అతనికి ఫాస్టుట్రాక్ కోర్టు కంటే ఫాస్టుగా శిక్ష పడే విధంగా కృషి చేస్తామని తన ట్విట్టర్ ద్వారా బాధితులకు భరోసా ఇస్తూ ట్వీట్ చేశాడు. తర్వాత కెటిఆర్ పోలీసుల సూచన మేరకు తను ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని సరిదిద్దుకొని, నిందితుని కోసం పోలీసులు గాలింపు చేస్తున్నారని మరోసారి ట్వీట్ చేశాడు. ఒక మంత్రికి తప్పుడు సమాచారం అందడం ఉండదు. ఎందుకంటే ప్రభుత్వం బలమైన యంత్రాంగాన్ని కలిగి ఉంటుంది. యంత్రాంగం నిత్యం పర్యావేక్షణలో ఉంటుంది. ఒక సమాచారాన్ని పొందడం పెద్దకష్టం కాదు. ఇప్పుడు ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుని పట్టుకోవడం పెద్ద కష్టం కాదు. దిశ ఎన్‌కౌంటర్ ప్రణాళికలో భాగంగా వెంటనే పోలీసులు రాజును పట్టుకోవడం కోసం ఫొటోలు ప్రచార మాధ్యమాల్లో రిలీజ్ చేశారు. నిందితుని పట్టిస్తే పదిలక్షల రివార్డును కూడ ప్రకటన ప్రకటించారు. ఘటన జరిగిన ఆరు రోజుల తర్వాత నేరానికి శిక్షగా రైలు పట్టాలపై "ఆత్మహత్య" రుజువైంది. విచారణలేని తక్షణ న్యాయం పోలీస్ విధిలో ఆత్మహత్య కూడ భాగం అయింది. ఎలాంటి విచారణలే అక్కరలేని తక్షణ న్యాయం కోరుకోవడం నాగరిక సమాజానికి మంచిది కాదు. పాలకవర్గాలకు ప్రజలను అంతం చేయడానికి మరో ఆయుధం అవుతది. దేశంలో, రాష్ట్రంలో పాలకవర్గాలను ప్రశ్నిస్తే ఏమవుతుందో చూసే కండ్లకు నిజం కనబడుతూనే ఉంది.

ఆరు సంవత్సరాల చిన్నారి చైత్రకు జరిగిన ఘటన అన్యాయం. అమానవీయం. దీనిని ఎవరు సమర్థించడానికి వీలు లేదు. ఒక మనిషిని చంపే అధికారం మరొక మనిషికీ లేదు. ఎందుకంటే మనం సభ్యసమాజంలో, ప్రజాస్వామిక వ్యవస్థలో బతుకుతున్నందుకు. నేడు మనం ఆటవిక సమాజంలో లేనందుకు. రాసుకున్న రాతలకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేసినందుకు. కానీ రాజుకు శిక్ష, రాజ్యాంగానికి, న్యాయ సూత్రాలకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా శిక్ష పడినందుకు ప్రజాస్వామిక వాదులందరూ ఆలోచించాలి. రాజ్యాంగబద్ధంగా చట్టసభలకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, ప్రజల విషయంలో మరింత బాధ్యతగా ఉండవలసింది పోయి రేవంత్‌రెడ్డి చట్టాలను దాటేసి, పిలుపునిస్తున్నారంటే ప్రజా ప్రతినిధులకు చట్టాలపై,చట్ట సభలపై ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే మంత్రి మల్లారెడ్డి మాటలను కూడ అర్థం చేసుకోవచ్చు. బాధ్యత కలిగిన వాళ్లు ఎవరైనా సకల వ్యవస్థలు స్పందించేతట్టు, పని చేసేవిధంగా ఒత్తిడి తేవాలి. కాని ఇలాంటి ప్రకటనలు, పిలుపులు, డిమాండ్‌లు చేయవద్దు. ఇలాంటి ప్రకటనలు చేసే ప్రజాప్రతినిధులకు చట్టాలపై, న్యాయసూత్రాలపై నమ్మకం లేదని అర్థం చేసుకోవాలా లేక కాలరాస్తున్నారని అర్థం చేసుకోవాలా? దేశంలో, రాష్ట్రంలో చట్టాలను, న్యాయసూత్రాలను కాలరాస్తున్నది ఎవరన్నది ప్రశ్నించుకుంటే పాలకులేనని చెప్పవచ్చు.

ఈ ఘటనలో దిశ సంఘటన దృష్టిలో పెట్టుకొని ప్రజలు, యువత, సినీ నటులు వీధుల్లోకి, జాతీయ రహదారుల మీదికి వచ్చి ఎన్‌కౌంటర్ అనే పదాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ చేయరు, జరుగుతది. ఎన్‌కౌంటర్ అనేది ఇరుపక్షాలు అకస్మాత్తుగా తారసపడితే ఆత్మరక్షణలో భాగంగా జరుగుతుంది. దిశ ఎన్‌కౌంటర్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌లో భాగంగా నిదితులను పోలీసులు హత్య చేశారు. ఇప్పుడు

బడుల్లో కోవిడ్ నిబంధనల అమలు - ప్రభుత్వ చర్యలు

***కోవిడ్ నిబంధనలు పాటించి ముందుగానే తెరవాల్సిన పాఠశాలలను ఆలస్యంగా తెరచి, జాగ్రత్తలు పాటించకుండా విద్యా వ్యవస్థను, విద్యార్థుల జీవితాలను మరింత అంధకారంలోకి నెడుతున్నారని అంటున్నారు* బి. రామకృష్ణ**

మార్చి 2020 నుండి కొవిడ్-19 కారణంగా బడులు మూసివేతకు గురయ్యాయి. మధ్యలో కొన్ని సార్లు ఉపాధ్యాయులను బడికి రప్పించడం, రోజు విడిచి రోజు హాజరయ్యేలా చేశారు. డిజిటల్ తరగతులని టీవీలో పాఠాలను ప్రసారం చేశారు. కొన్ని రోజులు ప్రత్యక్ష బోధనను చేపట్టి వెంటనే ఆపేసారు. తిరిగి డిజిటల్ పాఠాలను మొదలుపెట్టారు. ఈ పాఠాల పై ఉపాధ్యాయులచే ఆన్లైన్ లేదా ఫోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టేలా చూశారు. పిల్లలు పూర్తిచేసిన వర్క్ షీట్లను కరెక్షన్ చేయడం లేదా వాటిని వాట్సాప్‌లో పెడితే సరి చేసే పనిని రోజు విడిచి రోజు బడికి వచ్చే టీచర్లు చేపట్టారు. డిజిటల్ తరగతులకు హాజరయ్యే పరిస్థితి చాలా మందికి లేని దుస్థితి ఒకవైపు, హాజరైన వారికి పాఠం అర్థం కాని పరిస్థితి మరో వైపు ఒక సంక్లిష్ట వాతావరణం నెలకొని ఉన్నది. ప్రత్యక్ష తరగతులను నిర్వహించిన సందర్భంలోనే పిల్లల్లో అభ్యాసన స్థాయిలు అనుకున్న రీతిలో లేవు. సాధారణ పరిస్థితుల్లోనే అభ్యసన ఫలితాల సాధనలో సతమతమవుతూ నానా అవస్థలు ఎదురవుతుంటాయి. ఇక ప్రత్యక్ష బోధన లేకుండా ఇళ్లల్లో ఉండి స్వయంగా చదువుకోవడం అనేది సాధ్యం అయ్యే పని కాదు. చదువుకున్న తల్లిదండ్రులు ఉండి పిల్లల్లో ఆసక్తిని కల్పించి నిరంతరం మార్గదర్శనం చేస్తే కొంత మేర ఫలితం ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితి ఎన్ని కుటుంబాలలో ఉంటుంది.

ప్రభుత్వ ప్రైవేటు బడులని తేడా లేకుండా కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడంలో పిల్లలు వెనుకంజలో ఉన్న విషయాన్ని ఎన్నో విద్యా సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. వాటిని అధిగమించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, ఆచరణను తీవ్రతరం చేయవలసిన తక్షణ అవసర సందర్భం డిమాండ్ చేస్తున్నది. వీటి నుండి బయటపడడం ఎలా అనేది ఓ పెద్ద సవాలుగా ఉంది. మరోవైపు పిడుగుపాటులా కొవిడ్-19 వ్యాప్తి పిల్లల చదువులను తీవ్రమైన కుదుపులకు గురిచేసింది. దీంతోఎంతో మంది పిల్లలు చదువులకు దూరం అయ్యారు. అనేక రకాల శారీరక, మానసిక, సామాజిక రుగ్మతలకులోనయ్యారు. బాలకార్మికతకు, గృహ హింసకు గురవుతున్నారు. ఎంతోమంది మధ్యాహ్న భోజన వసతికి దూరమయ్యారు. ఇళ్లల్లోనే పిల్లలు పూర్తి సమయం ఉండడం కుటుంబంలో అనేక సమస్యలకు దారి తీస్తున్నది. డిజిటల్ పాఠాల మాటేమో గాని టివి, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలకు పిల్లలులోనవ్వడం జరుగుతున్నది.

పోలీసులు, రాజకీయ నాయకులు ఎన్‌కౌంటర్ అంటే పట్టుకొని కాల్చేయడం అనే అర్థాన్ని ప్రజల మెదల్లోకి చొప్పిస్తున్నారు. ఇక పోతే రాజు నిందితుడని కాలనీవాళ్లు, చిన్నారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన పోలీసులు, ప్రభుత్వం రాజు మీద ఎందుకు చార్జిషీట్ దాఖలు చేయలేదో పరిశీలిస్తే, నిందితుని మీద చార్జ్ షీట్ దాఖలు అయితే నిందితుని కోర్టులో హాజరు పర్చవల్సివస్తదని, ప్రజల ఆవేశాలను చల్లార్చలేమని, నేరానికి మరో శిక్ష ఆత్మహత్యను సృష్టించారు. ఇక్కడ నేరానికి శిక్ష పడొద్దని కాదు ఉద్దేశం. శిక్ష హత్యగా, ఆత్మహత్యగా ఉండొద్దని. శిక్ష మనం రాసుకున్న రాజ్యాంగబద్ధంగా, న్యాయ సూత్రాల ప్రకారంగా ఉండాలని కోరుకుందాం. నేరానికి శిక్ష, పోలీసుల చేతులతో, ప్రభుత్వం చేతులతో జరగకూడదు. ఎందుకంటే మనం ఆటవిక నాగరిక వ్యవస్థలో లేము. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం కాబట్టి. రాజుది హత్యనా లేక ఆత్మహత్యనా ఒకసారి శవం ఉన్న ప్రదేశాన్ని పరిశీలిస్తే ఆత్మహత్య అని ఎవరు అనుకోరు. ఎందుకంటే గంటకు 100 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలు తాకిడికి శరీరం మూడు నుంచి అంత కంటే ఎక్కువ ముక్కలు అవుతది. ఒక్కోసారి మాంసపు ముద్దలు కూడా మిగలవు. కానీ శవ దృశ్యాలను చూస్తే హత్యనా, ఆత్మహత్యనా ప్రతి ఒక్కరూ నిర్ధారణ చేసుకోవచ్చు. పోలీసులు దిశ నిడితుల శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్టు చేయలేదు. రాజు కుటుంబ సభ్యులకు రాజు శవాన్ని చూపించి, పోస్టుమార్టం చేసి కాల్చివేశారు. ఇప్పుడు సాక్ష్యం చెప్పేశవం దగ్ధం అయ్యింది. సాక్ష్యాన్ని నిరూపించేది బూడిదనే. రాజు కుటుంబ సభ్యులను మీడియా వాళ్లు ఇంటర్వ్యూ చేస్తే ఆరు రోజుల నుండి రాజు ఎక్కడున్నాడో తెలుపని పోలీసులు తెల్లవారుజామున రైలు పట్టాలపై శవంగా చూపించారు. ఇది పోలీసులు చేసిన పనే అని వారు తమ ఆవేదన తెలిపారు. ఇవాళ ప్రజలు ఆవేశాలను చల్లార్చడం కోసంనేటి ప్రభుత్వాలు బాధితులకు పరిహారాలు ప్రకటించి, హత్యలకు పాల్పడుతున్నాయని మనం గమనించవచ్చు. నేరానికి మూలమైన వ్యవస్థ మార్పు కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సింది పోయి, నేరాలకు పాల్పడుతున్నది. ఒక నేరస్తుడు చనిపోతే నేరం పరిష్కారం అయినట్టు కాదు. నేరం సామాజిక నిర్మాణంలో భాగమైంది. నేరానికి మూలం పాలకులు ప్రజలను, వ్యవస్థలను నష్టపరిచే విధానాల్లో ఇమిడి ఉంది. పాలకులు చేసే నేరాల మీద రాని తీవ్ర వ్యతిరేకత, విడివిడిగా జరిగే నేరాల మీద తీవ్రం స్పందనలు ఉంటున్నాయి. ఇలాంటి స్పందనలు అవసరమే.కాని సమాజమే నేర కల్మషంతో పేర్కొని ఉంది.నేరస్తులను చట్టబద్ధంగానో, చట్టాన్ని దాటివేసి శిక్షిస్తేనో లేదా వాళ్లంతట వాళ్లే శిక్షించుకుంటేనో నేరాలు తగ్గవు. నేర మూలాల నుంచి నేర ప్రక్షళన జరగకపోతే ఇలాంటి నేరాలు మళ్లీ మళ్లీ పుడుతూనే ఉంటాయి.

(రచయిత పరిశోధక విద్యార్థి, ఉస్మానియా యూనివర్సిటీ) వీ

గత ఏడాదిన్నర కాలంలో పిల్లలు అంతకు ముందు నేర్చుకున్న విషయాలను మర్చి పోవడమే కాకుండా చదివే, రాసే నైపుణ్యాలలో మరింతగా వెనకబడటం జరిగిందని కొన్ని విద్యా సర్వేలు ప్రకటించాయి. అవి ప్రముఖంగా పత్రికల్లో కూడా ప్రచురించబడ్డాయి. ఈ కాలంలో పిల్లలు బడిలో తమ తోటివారి సహచర్యాలకు, స్నేహాలకు, ఆట, పాట, మాటలకు, పుస్తకాలకు, చదువులకు దూరం అయ్యారు. ఇది ఒక విపత్కర, విషమ పరిస్థితి. ఇది మొత్తం సమాజాన్ని ప్రత్యేకించి అట్టడుగు వర్గాలను తీవ్రంగా ప్రతికూల ప్రభావాలకు గురిచేసింది. వారిని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేసింది. ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలు సక్రమంగా పని చేయగలిగితే ఇలాంటి సంక్షోభాలను అధిగమించడం సులభమే. వలస కూలీల బాధలు, వారి పిల్లల చదువుల అవస్థలు వర్ణనాతీతం. ఓవైపు ఈ దుర్భర ప్రకృతి విపత్తును సొమ్ము చేసుకోవడానికి ప్రైవేటు వైద్య రంగం అవలంభించిన, అవలంభిస్తున్న విధానాలు అమానుషంగా ఉన్నాయి. మనుషుల ప్రాణాలతో వారి ఆరోగ్యాలతో చెలగాటం అనేది పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటంగా పరిణమించింది. ప్రజల ఆరోగ్యాలకు పూర్తిస్థాయిలో సమాజం(ప్రభుత్వం) బాధ్యత పడని దుర్మార్గ వ్యవస్థలో ఉండడం విచారకరమే కాదు ప్రమాదకరం కూడా. అత్యవసరమైన ఆరోగ్యం విషయంలో అలసత్వం ఆవరించినప్పుడు పిల్లల చదువులు ముఖ్యమైనవి ఎలా అవుతాయి. కొన్ని దేశాలలో దీనికి భిన్నమైన పరిస్థితిని గమనించవచ్చు. కాస్తో కూస్తో సోషలిస్టు వాసనలు ఉన్న దేశాలలో ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి, చదువులకు బాధ్యత పడుతున్నాయి. ఈ దేశాలలో బడులు మూసివేయబడ లేదు. యునైటెడ్ కింగ్డమ్, జర్మనీ, ఇటలీ వంటి దేశాలు కరోనా విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటూ కూడా బడులను నడిపిస్తున్నాయి. మూసివేసినా కూడా తక్కువ కాలం మాత్రమే మూసివేశారు. బడులు కరోనాను వ్యాప్తి చేసే ప్రధాన కేంద్రాలు కావని, ప్రత్యేకించి చిన్నపిల్లలు కరోణా ను వ్యాప్తి చేయడం లేదని అంటున్నారు. అక్కడ బార్లు, రెస్టారెంట్లు ఖాళీగా ఉంటున్నాయి కానీ బడులు నడుస్తున్నాయి. ఫ్లోరిడాలో కరోనా కేసులు ఎక్కువగానే ఉన్నప్పటికీ కూడా బడులు తెరిచే ఉన్నాయి. భౌతిక దూరం, కరోనా ప్రోటోకాల్ ను పాటిస్తే కనుక బడి బయటి వాతావరణంలో కంటే కూడా బడుల్లో నే పిల్లలు సురక్షితంగా ఉంటారని కొన్ని పరిశోధనలు తెలుపుతున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, యునెస్కో వంటి సంస్థలు కరోన నేపథ్యంలో మూసివేసే విషయంలో చివరి వరుసలో బడులు ఉండాలని తెరిచే విషయంలో మొదటి వరుసలో బడులు ఉండాలని చెబుతున్నాయి. ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి వ్యాక్సినేషన్ చేయాలని, తరగతి గదిలో గాలి వెలుతురు ధారాళంగా వచ్చేలా చూడాలని, తరగతి గదిలో తక్కువ మంది పిల్లలు ఉండాలని, భౌతిక దూరం పాటించాలని, పిల్లలు, సిబ్బందికి రెగ్యులర్ గా ఆరోగ్య పరీక్షలు చేయాలని చెబుతున్నాయి. ప్రత్యక్ష బోధనకు అనుకూలంగా ఉండేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ బడులను తెరవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. ఏమైతేనేమి గాని బడులు సెప్టెంబరు 1, 2021 నుండి తెరవాలని 24.08.2021 న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తెరిచే క్రమంలో కొవిడ్ నిబంధనలు పాటించడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో స్పష్టమైన వైఫల్యం కనిపిస్తుంది. గతంలో లేని స్థితిగతులతోనే బడులను ప్రారంభించారు. కరోనాను ఎదుర్కోవడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించలేదు. అదే సిబ్బంది, అవే తరగతిగదులు, అంతా ఉన్నది ఉన్నట్లుగానే ఉన్నది. అదనపు సిబ్బంది, అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్వహణ వంటివిగాలికి వదిలి వేయబడ్డాయి.

మొదటి ఒకటి రెండు రోజులు బడులను పారిశుద్ధ్య కార్మికులచే శానిటైజేషన్ చేయించారు. ఆ తరువాత వారి జాడా, పత్తా లేదు. మొక్కుబడిగా ప్రభుత్వ ఉత్తర్వుల్లో మాత్రం కొవిడ్ నిబంధనలను పాటించాలని చెప్పారు. ఎలా పాటిస్తారు/పాటించాలి అనే వివరాలతో కార్యాచరణను వివరించలేదు. హైకోర్టు నిర్దేశించడంతో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్.ఓ.పి)ను 07. 09. 2021న విడుదల చేసింది. అందులో బడులలో భౌతిక దూరం పాటించాలని, తప్పనిసరిగా మాస్క్ లు ధరించాలని, తరుచుగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, సాధ్యమైన చోట శానిటైజర్ ను వాడాలని, ఉమ్మివేయడాన్ని నిషేధించడం, పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, అనారోగ్య స్థితిని వెంట వెంటనే దగ్గర్లోని వైద్య వసతికి నివేదించడం వంటివి చెప్పారు. భౌతిక దూరం పాటించాలి అని చెప్పేవారు పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయితే భౌతిక దూరం పాటించబడే భౌతిక పరిస్థితి బడుల్లో ఉందా అని ఆలోచన చేయకపోవడం, అటువైపుగా కార్యాచరణను తెలపకపోవడం అనేది ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధిని శంకించేలా ఉంటుంది.

అనారోగ్య పరిస్థితుల్లో పిల్లలకు ఉపాధ్యాయులకు మెరుగైన చికిత్స అందించే ప్రభుత్వ వైద్య వ్యవస్థను సమాయాత్తం చేయకపోవడం గమనించవచ్చు. కేవలం దగ్గర్లోని వైద్య వసతికి వెళ్లమనడం అది ప్రైవేటా? ప్రభుత్వ మా?డబ్బులు తీసుకుని లేదా ఉచితంగా అందించేదా అనే స్పష్టత లేకుండా చెబుతారు. ప్రస్తుతం స్కావెంజర్స్ ఏ పాఠశాలలోనూ లేరు. బడుల్లో పరిశుభ్రతకు సంబంధించిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయకుండా చేతులు కడుక్కోవడం, సానిటైజర్స్ వాడడం వంటివి చెబుతారు. బడులలో పిల్లలు ఒకరి నుంచి మరొకరు పెన్నులు, పుస్తకాలు, టిఫిన్ బాక్సులను ఒకరివి మరొకరు ముట్టుకోకూడదు అని అలా వారికి తగిన సూచనలు మార్గదర్శకాలు అందించాలని చెబుతారు. సరే ఇవన్నీ పాటించడం మంచిదే. అయితే కనీసం కనీసం తరగతి గదుల్లో భౌతిక దూరం పాటించేలా ఉన్నాయా వాటి గురించి తగు చర్యలు ఏమిటి అన్నది అసలు ప్రశ్న.

పిల్లలందరినీ బడులకు వచ్చేలా వారి తల్లిదండ్రుల్లో సరైన అవగాహన, నమ్మకం కలిగించే చర్యలు తీసుకోవల్సి ఉన్నది. కొవిడ్ నుండి రక్షణలతో పిల్లలకు తగు అభ్యసన వాతావరణాన్ని కల్పించడం కోసం తరగతి గదిలో ఇరవైకి మించకుండా పిల్లల సంఖ్య ఉండేలా చూడడానికి అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు అమలు చేసే చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవసరమైతే రోజుకు రెండు/మూడు షిఫ్టులలో నడిచేలా బోధనా సిబ్బందిని సమకూర్చి తల్లిదండ్రులకు భరోసానిస్తూ, అట్టడుగు వర్గాల పిల్లలకు చక్కటి చదువులను అందించే చర్యలు తీసుకోకుండా కేవలం మాటవరసకు లేదా పేపర్ మీద ఆదేశాల రూపంలో చెబితే సరిపోదుకదా. బడులు తెరచి ఇరవై రోజులు కావస్తున్నా నేటివరకు దాదాపుగా 30 శాతం నుండి 40 శాతంకు మించిన హాజరు ఉండడం లేదు. అంటే పిల్లల్లో గాని వారి తల్లిదండ్రుల్లో గాని నమ్మకాన్ని, భరోసాను ఇవ్వడంలో వైఫల్యం చెందినట్లే కదా.

ప్రతి పాఠశాలకు అనుబంధంగా ప్రభుత్వ/ప్రైవేటు హాస్పిటల్ను ఏర్పరిచి వాటిలో ఉచిత పరీక్షలు, చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవడం, అదనపు సిబ్బందిని ఏర్పరిచి ఖచ్చితంగా తరగతి గదుల్లో

'అధికార పీఠంతో వాస్తవాలు మాట్లాడదాం'

ప్రజలలో ఏ వర్గానికయినా కొన్ని విశ్వాసాలు ఉంటే వాటిల్లో వాస్తవాన్ని గుర్తించే ప్రయత్నం చేయాలని, అదే ప్రజాస్వామ్య దృక్పథమని అంటున్నారు **జస్టిస్ చంద్రచూడ్**

- అనువాదం: రాజేంద్ర బాబు అర్విణి

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో విలక్షణమైన తీర్పులకు చెప్పుకోదగిన న్యాయమూర్తి డా. జస్టిస్ ధనంజయ వై చంద్రచూడ్. గత నెల జస్టిస్ ఎం సి చాగ్లా స్మారక ఉపన్యాసం వేదికగా భారత న్యాయ వ్యవస్థ గురించి "అధికార పీఠంతో వాస్తవాలు మాట్లాడదాం: పౌరులు– చట్టాలలోని వివిధ అంశాలు" శీర్షికతో ఆయన ఒక విలువైన ప్రసంగం చేశారు. పాఠకుల సౌకర్యార్థం ఆయన ప్రసంగం నుండి కొన్ని ముఖ్యమైన అంశాలను ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం చేశాను. ఇది సంక్షిప్త అనువాదం మాత్రమే. పరికించండి.

జస్టిస్ మొహమ్మదాలీ కరీం చాగ్లా (ఎం సి చాగ్లా) ఇంతవరకు భారత దేశంలో జన్మించిన అతి గొప్ప న్యాయ కోవిదులలో ఒకరు. ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ సభలో మాట్లాడమని నన్ను ఆహ్వానించడం నాకు నిజంగా గర్వ కారణం. జస్టిస్ చాగ్లా చట్టాలు పరిపూర్ణ రూపం తీసుకోవడానికి, దేశంలో పౌర హక్కుల పరిరక్షణ కోసం జరిగిన కార్య కలాపాలను నిక్కచ్చిగా, శక్తివంతంగా ప్రభావితం చేసిన వ్యక్తి. ఆయన న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, న్యాయ శాస్త్ర పరిజ్ఞానం కలిగిన వ్యక్తిగా, దౌత్య నిపుణుడుగా, కాబినెట్ మంత్రిగా వివిధ విభిన్నమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, 1922లో బొంబాయిలో వకీలుగా ప్రాక్టీస్ ప్రారంభించి 19 ఏళ్లు అనుభవం గడించిన తర్వాత మొదట జడ్జిగా, ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా బొంబాయ్ హైకోర్టులోనే సేవలందించారు. సుప్రీం కోర్టు జడ్జిగా పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ, సుప్రీం కోర్టులో జూనియర్ జడ్జిగా కంటే, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానే న్యాయ వ్యవస్థలో ఉపయోగకరమైన కొన్ని మార్పులకు శ్రీకారం చుట్టే వీలుంటుందన్న ఉద్దేశంతో సుప్రీం కోర్టు నుండి వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించారు. జడ్జిగా పదవీ విరమణ పొందిన తర్వాత, అంతర్జాతీయ న్యాయ స్థానంలో తాత్కాలిక న్యాయమూర్తిగా పని చేశారు. ఆ తర్వాత, కేంద్ర ప్రభుత్వంలో

భౌతిక దూరం పాటించేలా, తగు వెంటిలేషన్ అందేలా, మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు, హ్యాండ్ వాష్‌లు, నీటి వసతిని సరిగా అందించడం ద్వారా పిల్లల్లో, వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉన్నది. ఇవేవీ లేకుండా హైకోర్టు జోక్యంతో మార్గదర్శకాల రూపంలో మాట మాత్రంగా సర్క్యులర్లు జారీ చేయడం జరిగింది. ఇటువంటివి కంటితుడుపు చర్యలుగా కూడా ఉండవు ఇక ఖచ్చితమైన ఫలితాలను ఎలా ఇస్తాయి. బార్లు, పబ్‌లు, సినిమా హాల్‌లు మొదలగు వాటికి ఎప్పటినుండో అనుమతులు ఇచ్చేశారు. అయితే విద్యాసంస్థలు మాత్రం ఒకటి సెప్టెంబర్, 2021 వరకు తెరుచుకోలేదు. దీన్ని బట్టి తెలిసి పోతుంది కదా పిల్లల చదువుల ప్రాధాన్యత ఎంత తక్కువగా ఉందోనన్న విషయం. ఈ సందర్భంగా పిల్లల చదువుల పట్ల ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ముఖ్యమంత్రుల చిత్తశుద్ధిని శంకించకుండా ఉండలేని పరిస్థితి కళ్ళ ముందు ఉన్నది. అట్టడుగు వర్గాల పేద, దళిత, ఆదివాసీ ప్రజల విద్య మరింతగా సంక్షోభంలోకి నెట్టి వేయబడింది. ఇప్పటికే ఈ వర్గాలకు సరైన విద్యా సౌకర్యాలు లేవు. బడ్జెట్ కేటాయింపులు విద్య కు ప్రతియేటా తగ్గిస్తూ వస్తున్నారు. నేడు అది ఆరు శాతానికి తగ్గించబడింది. కనీసం కరోనా నేపథ్యంలోనైనా అవి పెంచబడాలి కదా.

ప్రతియేటా ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడుతున్నాయి. వాటిని రెగ్యులర్ గా భర్తీ చేయడం లేదు. చాలావరకు ప్రాథమిక పాఠశాలలు ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులతోనే నడుస్తున్నాయి. నేడు రేషనలైజేషన్ పేరుతో బడులను మూసివేసే లేదా కలిపేస్తూ బడుల సంఖ్యను తగ్గించే పనిలో పడింది ప్రభుత్వం. ఫలితంగా కొన్ని వేల బడులు కనుమరుగవుతాయి. అలా కాకుండా ప్రతి బడిలో పిల్లల సంఖ్యను పెంచే మార్గాల గురించి ఆలోచించాల్సి ఉంది. రేషనలైజేషన్ అర్థం ప్రభుత్వ బడుల్లో పిల్లల నమోదు ని పెంచే కార్యాచరణగా ఉండాలి. అందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రభుత్వ బడులకు అతి సమీపంలోనే అసంఖ్యాకమైన ప్రైవేటు బడులకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి. కొత్తగా ప్రైవేట్ వాటికి అనుమతులు ఇవ్వకూడదు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు బడులను రద్దు చేసి స్వాధీనం చేసుకోవాలి. అదే సందర్భంలో ప్రభుత్వ బడుల్లో ఆకర్షణీయ, గుణాత్మకమైన విద్యా వాతావరణాన్ని అభివృద్ధి చేయాలి. ప్రజాప్రతినిధులు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించేలా తగు చర్యలు తీసుకోవాలి. ఇది కదా రేషనలైజేషన్ అంటే. బడులను అయితే తెరిచారు కానీ కరోనా పరిస్థితులను ఎదుర్కొనే ఆచరణీయమైన కార్యాచరణ ప్రణాళికలు ప్రభుత్వం దగ్గర లేకపోవడం విచారకరం. ప్రభుత్వం విద్యారంగాన్ని అప్రధానమైనదిగా చూడడం ప్రమాదకరం. ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలిపెట్టు వంటిది. ఇప్పుడు ప్రభుత్వ బడుల్లోకి ప్రైవేటు బడుల నుండి పిల్లల సంఖ్య పెరుగుతున్నదని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి. ఈ సందర్భంలో నమోదవుతున్న పిల్లల్లో వారి తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల విశ్వాసాన్ని పెంపొందించేలా గుణాత్మక విద్యను అందించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవలసి ఉన్నది.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

విద్యాశాఖ మంత్రిగా మొదలు, ఆ తదుపరి విదేశీ వ్యవహారాల శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు ఆయన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు, యునైటెడ్ కింగ్‌డమ్‌కు దౌత్య సంబంధమైన భారత రాయబారిగా పనిచేసి ప్రశంసలు పొందారు. ఇంత వైవిధ్య భరితమైన వివిధ రంగాలలో అనుభవం గడించి, అన్ని రంగాలలోను విశేషమైన ప్రతిభ కనపరచిన వారు బహుశా చాలా తక్కువ మంది మన ఎరుకలో ఉంటారు.

ఆయన విధులు నిర్వర్తించిన అన్ని రంగాలలోను, ఆయన జీవిత కాలం మొత్తం మీద చట్ట బద్ధమైన నడవడికతో ప్రజాస్వామ్యం పై అచంచల విశ్వాసం కలిగి ఉండి పౌర హక్కుల రక్షణే ధ్యేయంగా నిరంతరం శ్రమించారు. దక్షిణ ఆఫ్రికాలో భారతీయుల పై వివక్షను తీవ్రంగా ఖండించిన ఎంసి చాగ్లా, భారతదేశంలో అంతర్గత అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు కూడా అంతే తీవ్రంగా వ్యతిరేకించాడు. ఎమర్జెన్సీ కాలం ప్రారంభంలో అఖిల భారత పౌరహక్కుల మహాసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇలా అన్నారు: ''ఆమె (ఇందిరాగాంధీని సూచిస్తూ)నే రాజ్యాంగమని, ఆమె ప్రజాస్వామ్య వాది అని, ఆమె చేసింది రాజ్యాంగ బద్ధంగా ఉందని నటించడం కంటే, స్తోత్రపాఠాలు పలుకుతూ కూచోవడం కంటే రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చెయ్యండనే నేను వాదిస్తాను. ఇది రాజ్యాంగ నియంతృత్వం". ఆయన ఆత్మకథ "రోజెస్ ఇన్ డిసెంబర్"లో ప్రతి వ్యక్తికి ఉండే సొంత వ్యక్తిత్వాన్ని గౌరవించాలని, పరిరక్షించాలని పలు మార్లు ఉద్బోధించారు.

మన దేశంలో రాజ్యాంగ పరమైన ధర్మశాస్త్ర మీమాంస శైశవ దశలో ఉన్నప్పుడు, జస్టిస్ చాగ్లా రాజ్యాంగ నైతికత, రాజ్యాంగ బద్ధత అనే సూత్రాల ఆధారంగానే తన వ్యాఖ్యానాన్ని వినిపిస్తూ ఆ చర్చలో పాల్గొన్నాడు. వ్యక్తి – సంఘంలో ఆయన స్థానం ఏదైనా కానివ్వండి- సమాజం ముఖ్య కేంద్ర స్థానంలో ఉన్నప్పుడే బహుళ వ్యవస్థ మనగలుగుతుందని ఆయన ప్రఘాఢ విశ్వాసం. జస్టిస్ చాగ్లా బొంబాయి హైకోర్టు నుండి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, ప్రముఖ న్యాయవాది నాని పాల్కివాలా మాట్లాడుతూ "చట్టం అన్నా, న్యాయ సూత్రం అన్నా ఆయన దృష్టిలో మృత ప్రాయమైన అధికరణాల, నిర్ణయాలకుప్ప కాదు. ఆయన న్యాయం ప్రకాశించేట్టుగా చర్యలు తీసుకున్నాడు. ఆయన చట్టాన్ని మానవీయమైన నియమంగా తీర్చిదిద్దాడు" అని అన్నారు. అదే విధంగా, నా తండ్రి గారయిన ప్రధాన న్యాయమూర్తి వై వి చంద్రచూడ్ కూడా చాగ్లాను గురించి మాట్లాడుతూ "న్యాయమైనదేది, సముచితమైన దేది అన్న విషయంలో ఆయనకు సహజసిద్ధంగానే గుర్తించే శక్తి ఉండేది. ఉదారమైన ఆయన సామాజిక దృక్పథం వల్ల చట్టం, వ్యక్తిగతమైన స్వాతంత్రం మధ్య న్యాయ ప్రమాణాలను ఆయన నిలిపేవాడు".

జడ్జీలు కొన్ని ముఖ్యమైన రాజకీయ విషయాల గురించి మాట్లాడగూడదు కాని, భారతదేశ సాధారణ పౌరుల వలె ఇతర విషయాల మీద మాట్లాడవచ్చు అని నమ్మిన వ్యక్తి చాగ్లా. కాబట్టి, ఈ సమావేశంలో మాట్లాడడం ఒక గౌరవంగా భావిస్తూ, సుప్రీం కోర్టు జడ్జిగా మాత్రమే కాకుండా, ఒక సాధారణ భారత పౌరునిగా కూడా మాట్లాడతాను.

ఈ రోజు ఈ సమావేశంలో మాట్లాడడానికి నేను ఎన్నుకున్న విషయానికొస్తే, "అధికార పీఠంతో మాట్లాడడం" అంటే ఏమిటో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ప్రాచీన గ్రీకు సాంప్రదాయంలో "ఏమైనా మాట్లాడవచ్చు" అన్న అంశం ఉండేది. అంటే, మాట్లాడే వ్యక్తి తనకంటే బలవంతునితో, అధికారంలో ఉన్న వానితో వాస్తవాలను ఎత్తి చూపుతూ విమర్శనాత్మకంగా మాట్లాడవచ్చు. భారత దేశంలో మహాత్మాగాంధీ సిద్ధాంతం "సత్యాగ్రహం"తో దీనిని పోల్చ వచ్చు. సత్యాగ్రహం అంటే, అధికారంలో ఉన్న వానితో 'సత్యం' అన్న ఆయుధంతో అహింసాయుత ప్రతిఘటనను చేపట్టడం. "అధికార పీఠంతో మాట్లాడడం" అంటే విదేశీ సామ్రాజ్య శక్తితో మాత్రమే కాదు అత్యంత శక్తివంతమైన రాజ్యంతో కూడా. ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, ''సత్యం'' మాట్లాడడమంటె నియంతృత్వానికి ఆయత్తమవుతున్న అధికార పీఠాన్ని ఎదురుదాడితో నివారించడ మన్నమాట.

కాబట్టి, మొదట మనం ప్రజాస్వామ్యానికి "వాస్తవం" ఎందుకు అంత ముఖ్యమైనదో ఆలోచించాలి. ప్రజాస్వామ్యమంటే పిడికెడు మంది నియంతృత్వాన్ని అడ్డుకోవడం కోసం ఏర్పాటైన పరిపాలనా రూపం కదా! యూరప్ "వికాస యుగం" (1685-1815) కాలంలో తత్వవేత్తలు "సత్యం" మీద వారికున్న నియంత్రణ ఆధారంగానే సామాజిక జీవనంలో కాథలిక్ చర్చ్, రాచరికపు ఆధిపత్యాన్ని సవాలు చేశారు. అందుచేత, 'పునరుజ్జీవనం' కేవలం కళా సాహిత్య రంగాలలో విప్లవం మాత్రమే కాదు, మూఢ విశ్వాసాల, ఆధారాలు లేని నమ్మకాల స్థానంలో వివేకానికి, హేతువుతో కూడిన నిజమైన పరిస్థితికి తావిచ్చింది.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు పూర్వగామిగా ఉన్న సనాతన కాలంలోని గణతంత్ర రాజ్యాలు నీతి, పారదర్శకత కట్టుదిట్టంగా ఉండడం కోసం "సత్యం" మీదే ప్రాథమికంగా ఆధారపడ్డాయి. అదే రీతిలో, "వివేకానికి అనువైన స్థలాలు"గా అభివర్ణించబడిన ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో కూడా ''సత్యం'' కే ప్రాముఖ్యత ఉండాలి. ఎందుచేతనంటే, ఏ నిర్ణయమైనా తగిన వాస్తవ కారణాల పైననే ఆధారపడి ఉండాలి, అబద్దాల పై ఆధారపడి తీసుకున్న నిర్ణయం వివేకవంతం కాజాలదు. ప్రజాస్వామ్య వ్యవస్థలలో బాధ్యత కలిగిన అధికారులు "సత్యం"కు నిబద్ధులని, "సత్యం" ఆధారంగానే పనులు చేపడతారని ప్రజల నమ్మకాన్ని పొందగలగాలి. అందుకనే, భారత జాతి ఆదర్శం "సత్యమేవ జయతే" (ఎల్లప్పుడూ సత్యమే వర్ధిల్లాలి)గా నిర్ధారించబడింది.

కంప్యూటర్‌లో వాహకంగా 'షేర్డ్ మెమొరీ' ని ఎలా ఉపయోగిస్తామో ఆ రకంగా "ప్రజల జ్ఞాపకా"నికి వాహకంగా "సత్యం" లేదా "నిజం" ఉపయోగపడుతుంది. ఆ 'జనం జ్ఞాపకాల' మీదనే భవిష్యత్ జాతి పునాదులు తయారు చేసుకోవచ్చు. అందుచేతనే, చాలా దేశాలు నిరంకుశ పాలననుండి స్వాతంత్రం పొందిన తర్వాత లేదా పౌర హక్కుల ఉల్లంఘనా పర్వం నుండి బయటపడ్డ తర్వాత వెంటనే నిజ నిర్ధారణ కోసం కమిషన్‌లు వేస్తాయి. ఈ కమిషన్లు 'నిజాల'ను అధికార పత్రాలలో నమోదు చేస్తాయి, బతికి ఉన్న వాళ్ల బాధ ప్రక్షాళనం కావడం కోసం మాత్రమే కాదు, భవిష్యత్తులో వాటిని నిరాకరించటానికి వీలులేని విధంగా వాటిని, వాటి ఉల్లంఘనలను కూడా భద్ర పరుస్తాయి. ఈ పాత్రను అన్ని వర్గాలనుంచి సమాచారాన్ని నమోదు చేయగలిగే సామర్థ్యం ఉన్న కోర్టులు కూడా చెయ్యగలవు.

ఏది ఏమైనప్పటికీ, ప్రజాస్వామ్యంలో "వాస్తవం" కత్తి లాగా, అదే సమయంలో డాలు లాగా కూడా పని చేస్తుంది. అయితే, తీవ్రంగా

ఆలోచిస్తే, ముఖ్యంగా ఈ సోషల్ మీడియా యుగంలో, వివిధ రకాలైన "నిజాలు" మన ముందు సాక్షాత్కరిస్తున్నాయి. మనం "అబద్ధాల ప్రపంచం"లో జీవిస్తున్నామా అన్న అనుమానం కలుగుతుంది. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యం పునాదులను కదిలించి వేస్తున్నది. కాబట్టి కనీసం సైన్స్, సంఘం మద్దతు ప్రకటించిన ప్రాథమిక సత్యాల పై సమిష్టి నిర్ణయానికి రావడానికి పౌరులు ఏకాభిప్రాయ సాధన కై ప్రయత్నించాలి. ఒక వేళ మనం అనుకోకుండా లేదా ఉద్దేశ పూర్వకంగా సెన్సార్ చేసినా లేదా మన చర్చలను ప్రభుత్వం సెన్సార్ చేసినా మనం ఎవరు ప్రశ్నించని ఒక్క "నిజాన్ని" మాత్రమే గుర్తిస్తాము. అలా కాకుండా, అనేక సమూహాలు ఒక విషయం పై వివిధ కోణాల్లో చర్చిస్తే ఈ "సత్యం"లో తప్పులు సవరించడానికి అవకాశం ఏర్పడుతుంది. పది మంది భావాలు ఒక చోట పోగవుతే, ఒక వ్యక్తి తానొక్కడే ఆలోచించలేని సృజనాత్మక పరిష్కారానికి ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

ఏదయినా చట్టం రూపొందేముందే అభిప్రాయాన్ని తెలపమని ప్రజలను కోరడం చాలా ప్రభావశీలంగా ఉంటుంది. ఉదాహరణకు, కేరళ పోలీసు చట్టం- 2011 ముసాయిదాను ప్రజల అభిప్రాయాల కోసం, సలహాల కోసం పోలీసు వెబ్ సైట్‌లో ఉంచారు. తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టి, దానిని సెలెక్ట్ కమిటీకి పంపించారు. సెలెక్ట్ కమిటీ రాష్ట్రంలో జిల్లాల వారీగా సభలు నిర్వహించింది. దాదాపు 400 నుండి 500 మంది ఈ సభల్లో పాల్గొన్నారు. ఇంతలోతైన సంప్రదింపుల ఫలితంగా ఆ డ్రాఫ్ట్ బిల్లు కు 4 గంటల సుదీర్ఘ చర్చ తరువాత 790 సవరణలు ప్రతిపాదించబడ్డాయి. వాటిల్లో 240 సవరణలు ఆమోదించబడ్డాయి. ఆమోదించబడిన సవరణలు చాల వరకు సంప్రదింపుల్లో పాల్గొన్న ప్రజల నుండి వచ్చినవే. దక్షిణ ఆఫ్రికాలో ఏ నియమమైనా చట్ట రూపం ధరించాలంటే ప్రజలతో సంప్రదింపులు తప్పనిసరి. సంప్రదింపులు లేకుండా ఆమోదించబడ్డ ఏ చట్టమైనా రాజ్యాంగ వ్యతిరేకమైనదే.

"సత్యం", "ప్రజాస్వామ్యం" ఒకదానితో మరొకటి ఎంతగా కలిసి పోయి ఉంటాయో అర్థం చేసుకోవడం పెద్దగా కష్టమేమీ కాదు. ప్రజాస్వామ్యం మనగలగాలంటే ''సత్యం'' శక్తి అండగా ఉండాలి. కాబట్టి, ప్రజాస్వామ్యంలో "అధికార పీఠంతో వాస్తవాలు మాట్లాడడం" ప్రతి పౌరుడికీ ఒక హక్కుగా ఉండాలి. అదే విధంగా ప్రతి పౌరుడు దానిని బాధ్యతగా భావించాలి. అయితే, ఈ హక్కును ఎలా అనుభవించాలో అర్థం చేసుకోవాలంటే మొదలు "సత్యం" అంటే ఏమిటి అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ఈ ప్రశ్న చాలా మందిలో ఆశ్చర్యాన్ని రేకెత్తించవచ్చు. ఎందుచేతనంటే, స్పష్టంగా కనిపించే అబద్ధం ముందు "సత్యం" ను నిర్వచించడం సులభమే! ఉదాహరణ కు నేను కళ్లద్దాలు ధరించాను అని అనడం సత్యం కళ్లద్దాలు ధరించలేదు అని అనడం శుద్ధ అబద్ధం. కాబట్టి, ''సత్యం'' తెలుసుకోవడం పెద్ద కష్టం కాదు, కానీ దానిని గుర్తించడం ముఖ్యమైనది. తన ముందుకు వచ్చిన వ్యాజ్యాలలో వాస్తవాన్ని గుర్తించడమే ఒక జడ్జిగా తాను ఎదుర్కొన్న పెద్ద సవాలు అని జస్టిస్ చాగ్లా పలుమార్లు వ్యాఖ్యానించాడు. ఆయన ఉద్దేశంలో పరస్పర విరుద్ధమైన వాదనలు వివిధ కోణాల నుంచి వకీళ్ల ద్వారా వింటేనే ఒక జడ్జి కి 'సత్యా'న్ని గుర్తించే పని సులువవుతుంది. "సత్యం" కోసం తాను జరిపిన అన్వేషణలో చర్చలు, వాదోపవాదాలు ఎంతో ఉపయోగపడ్డాయని జస్టిస్ చాగ్లా తన అభిప్రాయం వ్యక్తపరిచారు.

కోర్టులలో జరిగే న్యాయపరమైన వ్యవహారాలలో వాస్తవాన్ని గుర్తించడం ఒక సమస్య కావచ్చు, కానీ సమాజంలో చాల సందర్భాలలో ఇది అనిశ్చితంగా ఉంటుంది. ప్లేటో, అరిస్టాటిల్ ప్రతిపాదించిన "కరెస్పాండెన్స్" సిద్ధాంతం ప్రకారం ఒక ప్రతిపాదన 'వాస్తవం'తో సరితూగితే అది సరి అయినది. కానీ చాల సందర్భాలలో ప్రాథమిక వాస్తవాలు కూడా వివాదాస్పద మవుతాయి. ఈ నాటి వరకు కూడా వేడెక్కుతున్న భూమండలం గురించి (గ్లోబల్ వామింగ్), శీతోష్ణస్థితిలో వస్తున్న మార్పుల గురించి వివాదాన్ని రేకెత్తించే ఒక వర్గం సమాజంలో ఉంది. గ్లోబల్ వామింగ్ అనేది లేనే లేదని వారి వాదన. వేడెక్కుతున్న భూమండలం వాస్తవం కాకపోతే, వాతావరణ స్థితి గతుల గురించిన చాల చట్టాలు అర్థ రహితమే అవుతాయి.

ప్రజలలో కొన్ని వర్గాలకు చేటు కలిగించే శాస్త్రీయ నేపథ్యం ఉన్న వాస్తవాలను, వాటితో పాటు నైతిక పరమైన నేపథ్యం ఉన్న వాస్తవాలను కూడా కట్టడి చేసే పనికి రాజ్యం పూనుకోదు. ఉదాహరణకు, వెట్టి చాకిరి (నిర్మూలనా) చట్టం 1976 ఉపోద్ఘాతంలో "ప్రజలలో బలహీన వర్గాలవారిని రాజకీయ, ఆర్థిక దోపిడీ నుండి కాపాడే ఉద్దేశం"తో ఈ చట్టం తెస్తున్నామని ప్రకటించారు. ఈ వ్యాఖ్య ప్రకారం ఈ చట్టం రెండు అంశాలను స్పష్టం చేస్తున్నది: మొదటిది – వెట్టి చాకిరి పద్ధతి ప్రజలను దోపిడీ చేసేందుకు ఉపకరించే విధానం రెండవది: ప్రజల పాలిటి దోపిడీ పద్ధతులు విధానపరంగా తప్పు అని. విలువలతో కూడిన నాణ్యమైన జీవితం గడపడం సాధ్యమవ్వాలన్న ఆదర్శం కలిగిన ఒక ఉదారవాద హక్కుల వేదాంతి ఈ రెండు అంశాలు నిజమైనవనే అంటాడు. మార్కెట్, మార్కెట్‌లో ఒడిదుకులు అధ్యయనం చేసే ఒక ఆర్థిక శాస్త్రవేత్త ఈ రెండింటిని ఒప్పుకోడు. ఈ విధమైన చర్చ మనలను "సత్యం" నకు సంబంధించి 'ఆచరణాత్మక' మైన నిర్వచనం – 'సత్యం' ను 'అభిప్రాయాల' కోణంలో చూసి నిర్ధారించాల్సి ఉంటుంది – అన్న సిద్ధాంతం వైపు దారి తీస్తుంది. స్త్రీ లు చాకచక్యంగా వ్యవహరిస్తారని, వంచన చెయ్యడానికి ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటారు కాబట్టి వారిని ఎప్పుడూ భయంలో ఉంచాలని, వాంఛలు తీర్చే వస్తువులుగానే చూడాలని జీన్ జాక్విన్ రూసో అభిప్రాయం. మాంటెస్క్యు అభిప్రాయంలో నల్ల జాతికి చెందిన ఆఫ్రికన్‌లు క్రూరులు, నాగరికులు, మనుషులకు ఉండే 'మామూలు' లక్షణాలు ఉండవు. రూసో, మాంటేస్కు అభిప్రాయాలను కొన్ని సార్లు సాధారణ ప్రజలు కూడా వ్యక్తపరిచేవారు. అదే అదునుగా అధికార పీఠాలు స్త్రీలను, నల్లజాతి ఆఫ్రికన్లను పౌరులుగా పరిగణించే వారు కాదు. అయితే ఇప్పుడు ఆ భావాలను జాత్యహంకార వ్యాఖ్యలుగా, పురుష అహంకార వ్యాఖ్యలుగా పరిగణిస్తున్నాము. కాబట్టి, "సత్యం", "అభిప్రాయం" సమానం కాదు. అందుకే, అమెరికా రాజకీయ వేత్త డేనియల్ పాట్రిక్ అన్నట్టు "ప్రతి వ్యక్తికి తన సొంత అభిప్రాయాలు కలిగి ఉండే హక్కు ఉంటుంది, కాని, ఎవరికి వారికి సొంత 'నిజాలు' ఉండే అవకాశం లేదు".

భారతదేశంలో మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలకు చెందిన ఇతరులు సాంప్రదాయకంగా అధికారానికి దూరంగా ఉన్నారు కాబట్టి, వారి అభిప్రాయాలు ఎప్పుడూ "వాస్తవాలు"గా పరిగణించబడ లేదు. వీరికి ఓటు హక్కు వచ్చినప్పటికీ వారి అభిప్రాయాలు 'నమ్మశక్యంగా' పరిగణించబడలేదు. బ్రిటిష్ వారి కాలంలో ''రాజు'', ''రాణి'', ప్రభుత్వంలోని పిడికెడు మంది అభిప్రాయాలే ''నిజాలు''గా

పరిగణించబడేవి. బ్రిటిష్ ప్రభుత్వం రద్దు అయినా తర్వాత, దేశంలోని అగ్రవర్ణాల వారి అభిప్రాయాలే ''వాస్తవాలు''గా మారాయి. సమాజంలో అభ్యుదయం గాలులు వీస్తున్న కొద్దీ, పితృస్వామ్య భావజాలం, అగ్రకుల భావాలు నశిస్తున్న కొద్దీ మహిళల, దళితుల, అట్టడుగు వర్గాలకు చందిన ఇతరుల అభిప్రాయాలు కూడా "వాస్తవాలు"గా పరిగణించడం మెల్ల మెల్లగా ప్రారంభమయింది.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ట్రూత్ కమీషన్' (సత్యాన్ని నిర్ధారించే కమీషన్) "నిజం" నాలుగు రకాలుగా ఉంటుందని చెప్పింది. మొదటిది: వాస్తవ పరిస్థితి లేదా న్యాయ సంబంధమైన "నిజం". దీనినే "శాస్త్రీయ"మైన "సత్యం" అని కూడా అనవచ్చు. మిగిలిన మూడింటికి సంబంధించినది విచిత్రమైన వర్గీకరణ. రెండవది: 'వ్యక్తిగత' లేదా కథనంగా చెప్పే వాస్తవం. కథన రూపంలో చెప్పి తాను అనుభవించిన బాధ నుండి కొంత ఉపశమనం పొందడం. మూడవది: సాంఘిక లేదా 'సంభాషణా' నిజం. దీనినే దక్షిణ ఆఫ్రికాలో ఒక న్యాయమూర్తి "పరస్పర సంప్రదింపుల ద్వారా, చర్చ ద్వారా, తర్కం ద్వారా నిరూపించబడిన అనుభవపూర్వకమైన 'సత్యం'అని నిర్వచించాడు. చివరగా నాలుగవది: నయం చేసే లేదా తిరిగి మాములు మనిషి అవడానికి దోహద పడే "సత్యం."

ప్రజాస్వామ్య దేశాలలో "నిజా"న్ని నిర్ధారించడానికి మూడు మార్గాలున్నాయని సోఫియా రోసెన్ఫెల్డ్ అన్నారు. మొదటిది స్పష్టంగా 'ప్రభుత్వం'. ప్రభుత్వం కేంద్రీకృతమైన అధికార వ్యవస్థ. దానికి సమాచారం అందుబాటులో ఉంటుంది. ఆ సమాచారాన్ని బట్టి అది నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే ప్రభుత్వం శాస్త్రీయమైన నిజాలకు తన పరోక్ష అంగీకారం తెలిపినా వాటి ఆధారంగా చాల వరకు నిర్ణయాలు తీసుకోదు. ఉదాహరణకు, వియత్నామ్ యుద్ధంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల పాత్ర ఎలా ఉండిందో 'పెంటగాన్ పేపర్స్' బయటికి వచ్చేదాకా వెలుగు చూడలేదు. ప్రస్తుత కోవిడ్-19 విషయంలో ప్రపంచ వ్యాప్తంగా దేశాలు వ్యాధి సంక్రమణ, మరణాల సంఖ్యను మార్చి చూపుతూ తమ కనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తున్నాయో మన కళ్ళముందే ఉంది.

కాబట్టి, "నిజా"న్ని నిర్ధారించడం కోసం మనం ప్రభుత్వం లేదా రాజ్యం మీద ఆధార పడలేము.

"నిజా"న్ని ధృవీకరించడానికి రెండవ మార్గం విజ్ఞాన ధ్రువీకరణ చేసే శాస్త్రజ్ఞులు, గణాంక వేత్తలు, పరిశోధకులు, ఆర్థిక శాస్త్రవేత్తల లాంటి 'నిపుణు'ల మీద ఆధారపడడం. ఈ 'నిపుణుల'కు రాజకీయ బంధాలు ఏవీ లేకపోవచ్చు కానీ, వారికి ఉండే సైద్ధాంతిక అనుబంధం వల్ల అప్పుడప్పుడు నిర్ణయాలు తారుమారు అయ్యే అవకాశం ఉంది. 'నిపుణుల'ను సంస్థలు తమకు కావలసిన మద్దతు సంపాదించడం కోసం 'నియమించుకోవడం' కూడా కద్దు. నేను ఇంతకు ముందు ప్రస్తావించినట్టుగా అణగారిన వర్గాలు నిర్ధారించే 'నిజాలు' వెలుగు చూడవు, సమాజంలో ఉండే వారి స్థాయి కారణంగా. అణిచివేత విధానంలో భాగంగా వారిని 'నిపుణులు'గా గుర్తించరు. కాబట్టి ఈ 'నిపుణుల' నిర్ధారణలు సహజంగా ఉండే పక్షపాత దృష్టితో కూడినవిగా ఉండవచ్చు.

ఇక మనకు మిగిలింది మూడవ పద్ధతి. అది పౌరులు చర్చ ద్వారా, యుక్తాయుక్త వివేచన ద్వారా 'సత్యం' ను నిర్ధారించడం. సమాంతరంగా, కలగలసి పోయి, వివరణాత్మకంగా బహిరంగ వేదికల మీద 'వాస్తవాన్ని' నిరూపించడం. మనం సమిష్టిగా "సత్యం' ను గురించి విచారించడానికి అనువయిన వాతావణాన్ని కల్పించాలి, ఆ సంస్కృతిని పెంపొందించాలి. మరీ ముఖ్యంగా "సత్యం" వాస్తవాల, అభిప్రాయాల మధ్య దోబూచు లాడుతుంది కాబట్టి. ప్రస్తుతం మన ముందున్న ప్రశ్న, ఈ పాత్రను నిర్వహించే పౌరులు ఎవ్వరు? అన్నది. ఇమ్మానియల్ కెంట్ అభిప్రాయంలో ఈ బాధ్యత విద్యావంతుల భుజాలపై ఉన్నది. వారు రాజ్యానికి, జనాభాలోని ఇతర వర్గాలకు మధ్య మధ్యవర్తిత్వం నడిపే సత్తా గలవారు. నామ్ చామ్స్కీ ప్రసిద్ధిగాంచిన తన వ్యాసం 'మేధావుల బాధ్యత'లో వాస్తవాలు మాట్లాడాల్సిన బాధ్యత, ప్రభుత్వమూ, దాని 'నిపుణులు' చెప్పే అబద్ధాలను బహిర్గతం చేసే విధి మేధావులదే అని అన్నాడు.

ఈ క్రమంలో, ప్రతి వ్యక్తి-పేదవాడు కాని, ధనవంతుడు కాని, స్త్రీగాని, పురుషుడుగాని లేదా మూడవ జాతి చెందిన వారయినాగాని; దళితుడుగాని, బ్రాహ్మణుడు కాని లేదా ఏ కులానికి చెందిన వాడయినాబీ హిదూ, ముస్లిం లేదా క్రిస్టియన్ లేదా ఏ ఇతర మతానికి చెందినవారయినా-వాస్తవాన్ని గుర్తించే సహజ నైపుణ్యం కలిగి వుంటారని, 'సత్యాన్ని' అబద్ధం నుండి వేరు చేసే సామర్థ్యం కలిగి ఉంటారని గుర్తుంచుకోవాలి. "సత్యాన్ని" గుర్తించే ఈ సామర్థ్యము వారికి సాధారణ పరిజ్ఞానం, జీవితానుభవాలు, వారి వ్యక్తిగత ఘర్షణలు, ఇంకా ఇంకా వారి ఎన్నో అనుభవాల ద్వారా వచ్చి ఉంటుందని గ్రహించాలి.

జాన్ స్టువర్ట్ మిల్ "భావాల బజారు" పట్ల ఎక్కువ ఆసక్తి గలిగిన వారు. ఆయన అభిప్రాయంలో "భావాల బజారు"లో తగినంత సమయం ఇస్తే "వాస్తవం" తప్పనిసరిగా "అబద్ధం" మీద ఆధిపత్యం వహిస్తుంది. అయితే "వాస్తవానంతర ప్రపంచం" అని పిలవబడే ఈ కాలంలో స్టువర్ట్ మిల్ అభిప్రాయం ప్రాసంగికతను పరీక్షించి చూడాలి. ఈ వాస్తవానంతర ప్రపంచంలో పౌరులకు "నిజాన్ని" కనుక్కోవడం అత్యంత కష్ట సాధ్యంగా ఉన్నది; ఆందోళన కలిగించే మరొక విషయం ఏమిటంటే "నిజాన్ని" కనుక్కున్నా ఆ తర్వాత దానిని లక్ష్య పెట్టరు. ఈనాడు ''అసత్య వార్తలు'' పెరుగుతూ ఉన్న మాట నిర్వివాదమైన వాస్తవం. దీనికి సజీవ ఉదాహరణ, ఈ మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్ఓ కోవిడ్-19 మహమ్మారిని 'అబద్ధపు సమాచార వెల్లువ"గా అభివర్ణించడమే. పోస్ట్ ట్రూత్ ప్రపంచంలో మరొక అంశం ప్రజలు "నిజం"ను పెద్దగా పట్టించుకోకపోవటం. మనం సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, మతపరంగా విడిపోయిన వ్యవస్థలో బతుకుతున్నామన్న విషయం గమనంలోకి తీసుకోవాలి. ఈ పరిస్థితి ''సత్యం'' వివిధ సమూహాల మధ్య కేంద్రీకరించబడి "మీ వాస్తవము", "మా వాస్తవము" అని వేరు వేరుగా విభజించబడ్డ స్థితి కి దారి తీసింది. ఈ 'వాస్తవాల కేంద్రీకరణ' కు 'విభజన' కు కారణం సామాజిక మాధ్యమాలు కూడా. ఈ సామాజిక మాధ్యమాల కార్పొరేషన్ లను నియంత్రిచాలని చాలామంది అధ్యయన శీలురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నేను న్యాయవ్యవస్థలో పనిచేస్తున్న జడ్జి ని కాబట్టి, ఈ ప్రసంగంలో ఆ అభిప్రాయం పై వ్యాఖ్యానించడం సరికాదు కాని, భారత దేశ పౌరులుగా మనం ఏం చేస్తే సమంజసంగా ఉంటుందో ఆలోచిద్దాం.

మొట్టమొదట మనం చెయ్యాల్సింది ప్రభుత్వ సంస్థలను పటిష్ట

అధికారం వేటలో తెలంగాణ రాజకీయాలు

***తెలంగాణలో అధికారం కోసమే తన్లాడుతున్న పార్టీలు ఏవి గెలిచినా ప్రజల సమస్యల పరిష్కారానికి కాకుండా తమ అధికారాన్ని నిలుపుకుంటూ పెట్టుబడిదారీ వర్గాలకే ఉపయోగపడుతున్నాయని అంటున్నారు* చుంచు శ్రీశైలం**

మార్క్స్, ఏంగిల్స్ చెప్పినట్లుగా 'ఆధునిక రాజ్యంలో ప్రభుత్వం అనేది మొత్తం బూర్జువా వర్గపు సమిష్టి వ్యవహారాలు చక్కబెట్టే కమిటీ మాత్రమే'. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న ఆ కమిటీని మార్చడానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఆ స్థానంలో తమ కమిటీ పాగా వేయాలనే ఆశ తెలంగాణ రాజకీయ పార్టీలలో మొదలైంది.

రాష్ట్ర ఆవిర్భావం తరువాత ఏడేండ్లుగా తెలంగాణ రాజకీయాలు అధికార టిఆర్ఎస్ పార్టీ చుట్టూ తిరుగుతూ వచ్చాయి. రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ రాష్ట్ర విభజన తర్వాత ఫక్తు రాజకీయ పార్టీగా పనిచేస్తుందని కెసిఆర్ ప్రకటించారు. అధికారాన్ని అంటిపెట్టుకోవడం కోసం గత ప్రభుత్వాల కంటే భిన్నంగా ఏదీ ఉండదని, అవసరమైతే అంతకుమించిన అప్రజాస్వామిక వైఖరి అవలంభిస్తామని ఆ ప్రకటన ఉద్దేశమని అనతికాలంలోనే తెలంగాణ పౌర సమాజానికి అర్థమైంది. ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా ఉద్యమ ద్రోహులైన ఎందరినో ఉన్నత రాజకీయ, అధికార పదవుల్లో నియమిస్తూ వచ్చారు. దళిత ముఖ్యమంత్రి హామీ వద్ద మొదలైన ఉల్లంఘనలు అప్రతిహతంగా కొనసాగుతూ వచ్చాయి. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న వాగ్దానం వారిని వంచించింది. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం పేదలు నేటికీ ఎదురుచూస్తూనే ఉన్నారు. మాదిగ నర్సయ్య మనుమడైనా, కెసిఆర్ మనుమడైనా ఒకే బడిలో చదివే విద్యా విధానం అమలు చేస్తామని తద్వారా కుల వివక్ష లేని తెలంగాణ సమాజం రూపుదిద్దుకుంటుందంటూ కోటలు దాటిన మాటలు తెలంగాణ సామాజిక అస్తిత్వానికి బీటలు వార్చాయి. అప్పటికే ఆర్థిక అంతస్తులతో సతమతమవుతున్న విద్యా విధానంలో కుల, మతాల వారీగా ఉన్న గురు'కుల' పాఠశాల వ్యవస్థను బలోపేతం చేసి, అదే తమ విద్యా విధానంగా ప్రకటించి అమలు చేస్తున్నారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్యను ఈ విధానంలోనే అందిస్తామని కుల వివక్షను మరింత వ్యవసీకృతం చేస్తున్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్న తన మాట మార్చి ఉద్యోగాలేమైనా చెట్లకు కాస్తాయా అని వేసిన ఎదురు ప్రశ్న కూడా తెలంగాణ సాధారణ ప్రజానీకానికి ఉన్న భ్రమలను

పరచుకోవడం. రాజకీయ, ఆర్థిక లేదా మరేదయినా ప్రభావాల నుండి దూరంగా ఉండి, పక్షపాతరహితంగా సమాచారం చేరవేసే పత్రికా వ్యవస్థ మనకుందన్న నిర్ధారణ పౌరులముగా మనకు అవసరం. అదే విధంగా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు అసత్యాల నుండి నిజాలను గ్రహించగలిగే విధంగా విద్యార్థులు తర్ఫీదు పొందే వాతావరణాన్ని కల్పించాలి; అధికార పీఠాలలో ఉండే పెద్దలను ప్రశ్నించగలిగే స్వభావాన్నికలిగి ఉండేలా విద్యార్థులను ప్రోత్సహించాలి. విద్యాశాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఎం సి చాగ్లా ఈ లక్ష్యాల సాధన కోసం కృషి చేసిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను. మరీ ముఖ్యంగా పౌరులందరికీ ప్రాథమిక విద్యను అందుబాటులో ఉంచాలి.

రెండవది, బహుళత్వం కలిగిన దేశంగా భారత్‌లో భిన్న మైన అభిప్రాయాలు ఉంటాయన్న వాస్తవాన్ని మనం ఒప్పుకోవడం మాత్రమే కాదు, అది మన ప్రత్యేకత అని సంబరంగా గర్వ పడాలి. అలా అయితేనే అన్ని రకాల అభిప్రాయాలు స్వేచ్ఛగా వికసిస్తాయి. అదే సమయంలో, స్త్రీ పురుష భేదము, కుల, మత, భాష, ఆర్థిక హెూదా లాంటి అడ్డంకులను తొలగించుకోనే ప్రయత్నం చిత్తశుద్ధితో చేయాలి. ఆ రకంగా అందరి వాస్తవ పరిస్థితులను ఏకం చేస్తే, "సత్యం" ను గురించిన అందరి భావనలు ఒకటయ్యే అవకాశం ఉంటుంది.

చివరగా, సత్యాన్వేషణ మన సమాజానికి ప్రధాన ఆకాంక్షగా ఉండాలి. దానికి మనం నిబద్ధులమయి ఉండాలి. నేను ప్రారంభంలోనే ప్రస్తావించినట్టుగా మన జాతి లక్ష్యం "సత్యమేవజయతే". ఆ లక్ష్యాన్ని మన హృదయాలలో భద్ర పరచుకొని, ఆ దిశలో పయనం సాగించడానికి మన స్వభావాన్ని రూపొందించుకోవాలి. ఇది, 'సత్యాన్ని' నిర్ధారించే దిశలో ప్రభుత్వాన్ని, 'నిపుణుల' ను, మనతోటి పౌరులను ప్రశ్నించినప్పుడు, వారితో 'వాస్తవాన్ని' గురించి మాట్లాడినప్పుడే సాధ్యమవుతుంది.

నాకు తెలుసు, భారత దేశంలో నెలకొని ఉన్న ప్రజాస్వామ్య ప్రమాణాల దృష్ట్యా నేను మాట్లాడుతున్నదంతా వొట్టి ఆదర్శ వాదంగా కనిపించవచ్చు. ఈ సందర్భంగా జస్టిస్ చాగ్లా తన ఆత్మకథలో పేర్కొన్న ఒక వాక్యాన్ని ఉదాహరిస్తాను: "ప్రజలలోని ఏ సమూహమయినా ఒక విశ్వాసం కలిగి ఉంటే, ఆ విశ్వాసంలో ఏదో వాస్తవం దాగి ఉంటుంది అన్న భావన ప్రజాస్వామ్య సిద్ధాంతానికి స్వంతం; అది సంఖ్యా పరంగా మైనారిటీకి ఉండే విశ్వాసమే కావచ్చు, కానీ ఆ విశ్వాసాన్ని సంఖ్యా పరంగానే ఉన్న పశు బలంతో బలవంతంగా అణిచివేయడానికి ప్రజాస్వామ్య సిద్ధాంతం ఒప్పుకోవడానికి సిద్ధంగా లేదు."

మన ముందున్న సవాలు కఠిన మైనదన్న వాస్తవాన్ని నేను తోసి పుచ్చను. కష్టాన్ని అధిగమించడానికి నిరంతర ప్రయత్నం జరగాలి. జస్టిస్ చాగ్లా స్మృతిని గౌరవించడం అంటే ప్రతి భారత పౌరుడు అధికార పీఠంతో నిజ పరిస్థితిని గురించి మాట్లాడాలి; సదా 'సత్యాన్ని' వారి దృష్టికి తెస్తూ ఉండాలి; మన ప్రజస్వామ్యాన్ని ఎల్లప్పుడూ మెరుగు పరుస్తూ ఉండాలి. వీ

తొలగించలేకపోయింది. ఎక్కడెక్కడో వదిలేసిన భూములను సమీకరించి తిరిగి దొరలు, భూస్వాములకు చట్టపరంగా కట్టబెట్టడమే కాకుండా ప్రజా ధనాన్ని దోచిపెట్టడానికి తీసుకువచ్చిన ధరణి, రైతుబంధు పథకాలు రైతు వ్యతిరేక పథకాలని గ్రహించలేకపోయారు. అసలు రైతులైన కౌలు రైతులను గుర్తించకుండా, రైతులు కాని కోటీశ్వరులకు మరింత మేలు చేస్తూ వస్తున్నారు. ఏ ఆంధ్రా కాంట్రాక్టర్లను బూచిగా చూపి రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించారో, ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగొట్టారో ఇవాళ్టికి అదే కాంట్రాక్టర్లకు నీటి ప్రాజెక్టులు అప్పగిస్తున్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి లక్షల కోట్ల రూపాయల అంచనాలను పెంచి, వేల కోట్ల రూపాయలు కమిషన్లు పొందుతూ ఎన్నికల అవినీతిని తారాస్థాయికి చేర్చారు. మావోయిస్టు ఎజెండానే తమ పాలనలో అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి ఆచరణలో కనీసం భిన్న రాజకీయ విశ్వాసాలను సహించలేక పోతున్నారు. తెలంగాణలో ధర్నా చౌక్ అవసరమే ఉండని ప్రజా పాలనను అందిస్తామన్న వ్యాఖ్యానానికి భిన్నంగా ఉమ్మడి రాష్ట్రంలోనూ లేని తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తూ వచ్చారు. ప్రశ్నించడాన్ని, నిరసనలను తట్టుకోలేని బూర్జువా మనస్తత్వాన్ని కలిగి ఉండడం వల్ల తెలంగాణలో 'ప్రశ్న' నిషేధానికి గురైంది. లొంగితే ప్రలోభాలకు కాకుంటే వేధింపులకు గురి చేయడం వల్ల కొందరు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాస్తులను కాపాడుకోవడానికి మరికొందరు అధికార పార్టీ పంచన చేరారు. దానివల్ల రాష్ట్రంలో ప్రతిపక్షమేలేని రాజరికపు పాలన సాగుతుంది. ఆ గర్వంతో అధికారాన్ని శాశ్వతం చేసుకునే కుటుంబ పాలన దిశగా కలలు కంటున్నారు. ప్రతీ ఎన్నికల్లో గతానికంటే చాలా ఎక్కువగా అధికార దుర్వినియోగానికి, విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీకి పాల్పడి ఎన్నికల్లో గెలుస్తూ తమకే ప్రజామోదం ఉందని, తమది తిరుగు లేని పార్టీ అని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రతీ ఎన్నిక సందర్భంగా కెసిఆర్ యధాలాపంగా తానే స్వయంగా కుర్చీ వేసుకొని కూర్చుని పరిష్కరిస్తానన్న ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆదివాసి, గిరిజనుల పోడు భూముల సమస్య, నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యలు అందుకు ఉదాహరణలు.

హామీలే తప్ప అమలు చూడని అనుభవంతో ప్రత్యేక రాష్ట్ర పాలనలో తమకు ఒరిగిందేమి లేదని ప్రజలు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారు. ముఖ్యమంత్రి వాగ్దాన భంగాలు అన్ని వర్గాల ప్రజల్లో కొత్త ఆలోచనలను రేకెత్తుస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద జరిగిన నిలువు దోపిడీ రైతాంగానికి రైతుబంధు పట్ల ఉన్న భ్రమలను తొలగించింది. నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు మధ్యతరగతిని క్రుంగదీస్తున్నాయి. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఏండ్ల తరబడి ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తూ నిరుద్యోగ యువత విసిగిపోయింది. 1,91,126 ఉద్యోగ ఖాళీలను 67,779కి తగ్గించడంతో ప్రభుత్వం చేతిలో వారు భంగపాటుకు గురయ్యారు. పోరు భూములుగా మారిన పోడు భూముల్లో ఆదివాసులు కార్యదీక్షులై నిలబడ్డారు. అన్ని వర్గాల్లో ఏడేండ్లుగా క్రమంగా గూడుకట్టుకున్న ప్రభుత్వ వ్యతిరేకతతో, ప్రజాస్వామ్య డొల్లతనాన్ని అర్థం చేసుకుంటున్న 'ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు మరలకుండా చూసే బాధ్యతను రాజకీయ పార్టీలు మూకుమ్మడిగా నిర్వర్తిస్తున్నాయి'. పరిస్థితిని గ్రహించిన రాజకీయ పక్షాలు ఇప్పుడిప్పుడే నిద్ర లేస్తున్న స్థితి తెలంగాణలో మొదలైంది. అధికారం పంచుకుని ప్రజలను దోచడానికి, పీడించడానికి తమ వంతు వస్తుందేమోనన్న ఆశతో పార్టీలు బయలుదేరుతున్నాయి. ఇన్నాళ్లూ ప్రజా సమస్యలను గాలికొదిలి ఇప్పుడు యాత్రలు, సభలు, సమావేశాలతో ప్రజలను ఏమార్చే ప్రయత్నాలలో పోటీ పడుతున్నాయి. వాటితో పాటు ఆరోపణలు, ప్రత్యారోపణలు, దూషణలను ప్రచురించడం, ప్రసారం చేయడం ద్వారా మీడియా ఈ పోటీని మరింత రక్తి కట్టిస్తుంది. అవినీతి, అధికారం, అక్రమాస్తులలో వచ్చిన విబేధాల కారణంగా హుజురాబాద్‌లో వచ్చిన ఉప ఎన్నిక చుట్టూ ప్రస్తుత తెలంగాణ రాజకీయాలు తిరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి ప్రకటించిన దళిత బంధు కేంద్రంగా వ్యూహాలు సాగుతున్నాయి. గతంలో దళితులకు ఇచ్చిన వాగ్దానాల తీరునే ఇది కూడా ఎన్నికల లబ్ధి కోసమే తప్ప అమలుకు నోచుకోదని ప్రజలు అనుమానిస్తున్నారు.

సాధారణ ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు జరగబోయే ఉపఎన్నిక వ్యూహాత్మకంగా కీలకమని మూడు ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఇన్నాళ్లు పి.సి.సి. అధ్యక్షుడి మార్పు, అందుకోసం అంతర్గత పోటీతోనే సరిపెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి కొత్త నాయకుడయ్యాడు. అతని నాయకత్వంలో ఎన్నికల ప్రహసనంతో 'కమిటీ' (ప్రభుత్వం) ఏర్పాటులో తమ అవకాశాన్ని పరీక్షించు కోజూస్తుంది. అందులో భాగంగానే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా పేరుతో ఇంద్రవెల్లిలో మొదలుపెట్టి, రావిర్యాల, గజ్వేల్‌లో సభలు నిర్వహించారు. నిరుద్యోగుల పక్షాన కూడా గర్జిస్తామంటున్నారు. ఇంద్రవెల్లి ఆదివాసుల రక్తతర్పణానికి కారణమైన అదే పార్టీ అదే చోట దళిత గిరిజన బంధువు అనే ముసుగు తగిలించుకునే ప్రయత్నం మొదలుపెట్టింది. గొంతు నులిమి తులసి తీర్థం పోసే విధానాలను కొనసాగిస్తామని చెప్పకనే చెప్పింది. అందువల్ల ఇంద్రవెల్లి నుంచి మోగించిన దండోరా పాలకుల పైనా లేక ప్రజల పైనా అనేది సమాధానం తెలియని ప్రశ్న ఏం కాదు. అదే సభల్లో కేంద్రంలో, రాష్ట్రంలో పార్టీ నష్టపోతుందని తెలిసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. కాబట్టి సోనియా గాంధీని తెలంగాణ తల్లిగా గౌరవించాలని వాదిస్తున్నారు. అప్పుడు మలి దశ తెలంగాణ ఉద్యమంలో జరిగిన విద్యార్థి, యువత బలిదానాలకు కూడా సోనియాగాంధీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. తనను దళిత, గిరిజన, ఆదివాసి బిడ్డగా భావించి ఆశీర్వదించి అధికారాన్ని కట్టబెట్టమని సోనియమ్మ రాజ్యాన్ని సాధించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అభ్యర్థిస్తున్నాడు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనలో దళితులు, గిరిజనులు, ఆదివాసులను ఓటర్లుగా చూడడం తప్ప వారి జీవితాల్లో మార్పు కోసం ఏం చేశారో ఆయా వర్గాలు ప్రశ్నించాలి. ప్రజల రాజ్యం

తప్ప గాంధీ, గాడ్సేల రాజ్యం వద్దని నిలదీయాలి.

హిందూత్వ దేశభక్తి ముసుగులో జాతి సంపదను స్వదేశీ, విదేశీ గుత్త పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న భారతీయ జనతా పార్టీ అవే విధానాలతో తెలంగాణలో అడుగు పెట్టాలని ఉవ్విళ్లూరుతున్నది. అయితే మతోన్మాదం లేదంటే యుద్ధోన్మాదాలు అధికారానికి రాచబాటలన్న వారి వ్యూహాలను తెలంగాణలో అమలుజరిపే ప్రయత్నం తీవ్రంగానే జరుగుతుంది. దక్షిణ భారతదేశంలో విస్తరించాలంటే తెలంగాణలో బోణీ కొట్టాలన్న సంఘ్ పరివార్ వ్యూహం ప్రకారం తెలంగాణలో బిజెపి పావులు కదుపుతోంది.

తెలంగాణకున్న సామాజిక సఖ్యత, ఐక్యతలను విచ్ఛిన్నం చేస్తే తప్ప తమ ఆటలు సాగవని గ్రహించి మతకల్లోలాలు సృష్టించేందుకు ప్రజలను రెచ్చగొడుతున్నారు. అధికారం కోసం ఉత్తరాదిలో ఏర్పాటు చేసుకున్న అయోధ్యకు నమూనాగా తెలంగాణలో భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఎంచుకున్నట్లుగా కనపడుతుంది. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, డి.అరవింద్‌ల రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఆ ప్రయత్నాల్లోనే తలమునకలై ఉన్నారనే అనుమానాలను బలపరుస్తున్నాయి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరు ద్వారా ప్రజలు సాధించుకున్న లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని తిరిగి దొరలకు, భూస్వాములకు అప్పగించడానికి బీజం వేసిన సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతామని ప్రకటించి చరిత్ర వక్రీకరణకు పాల్పడుతున్నారు. మన తాత ముత్తాతలను దుష్టులుగా చిత్రీకరించి వారిని చంపేసి, ఆ చంపిన రోజులను మన చేతే పండుగలు నిర్వహించే సనాతన (అ) ధర్మానికి ఈ ప్రయత్నం ఎంతమాత్రం భిన్నమైనది కాదు. విశ్వాసాల భ్రమల్లో విద్వేషాలను పెంచే తమ ఎజెండాను విస్తరించడానికి యాత్రల పేరుతో దండెత్తుతున్నారు.

దేశంలో ఇప్పటికే జరుగుతున్న అనర్థాల అనుభవంతో ప్రజా సంగ్రామ, జన ఆశీర్వాద యాత్రలు ఎవరి ప్రయోజనాల కోసమో నిలదీయాల్సిన అవసరం ఉంది. వారు చేయదలిచింది 'ప్రజా సంగ్రామమా లేక ప్రజలపై సంగ్రామమా' అన్న ప్రశ్నలకు ఘాజీపూర్, సింఘు రైతు ఉద్యమం సజీవ సమాధానం. దీనిని తెలంగాణ సమాజం మరవరాదు. జన ఆశీర్వాదంతో పొందే (పొందితే) వరాలు ఏ కార్పొరేట్ వర్గాలకు ప్రసాదిస్తారో ప్రశ్నించాల్సి ఉంది. దేశభక్తి పేరుతో దేశ సంపదను విదేశాలకు దోచిపెట్టే విధానాలు ఇంకెన్నాళ్లో నిలదీయాల్సి ఉంది.

తెలంగాణలో రాజన్న రాజ్యం నినాదంతో వై.ఎస్. షర్మిల వై.ఎస్.ఆర్.టి.పి అనే పార్టీని స్థాపించి నిరుద్యోగ యాత్రలు నిర్వహిస్తున్నారు. రాజన్న రాజ్యం అంటే చర్చల పేరుతో పిలిచి బూటకపు ఎన్‌కౌంటర్‌లలో చంపడమా? బంధుప్రీతితో ప్రజాధనాన్ని అక్రమమార్గంలో కట్టబెట్టడమా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతనే షర్మిలకు కనీసం తెలంగాణలో తిరగడానికి ప్రజలు వీసా మంజూరు చేస్తారని స్పష్టం చేయాలి. ఆరోగ్యశ్రీ, ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ పేర్లతో ప్రజాధనాన్ని చట్టబద్ధంగా కార్పొరేట్లకు దోచిపెట్టి, ప్రభుత్వ విద్యను, వైద్యాన్ని మొత్తంగా నాశనం చేసిన రాజ్యం మాకొద్దని ప్రజా వైద్యాన్ని, ప్రభుత్వ విద్యను నెలకొల్పే పాలన కావాలని తేల్చిచెప్పాలి.

దళిత బహుజన వాదంతో ముందుకొస్తున్న రాజకీయాలు నిజంగా వారికి రాజ్యాధికారాన్ని అందిస్తాయంటే ఆహ్వానించదగిందే, మద్దతివ్వవల్సిందే. కానీ కుల పునాదుల్లో, రాజకీయ వ్యవస్థలో సమూల మార్పులు రాకుండా అది సాధ్యం కాదన్న గ్రహింపు కూడా ఉండవల్సిందే. అలా కాకుండా ఉపరితల రాజకీయాలు ఎప్పటికైనా వ్యక్తుల ప్రయోజనాలు నెరవేరుస్తాయే తప్ప ప్రజా ప్రయోజనాలను కాదు. ఆ ఉపరితల రాజకీయాల్లో భాగంగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తెలంగాణలో బహుజన సమాజ్ పార్టీ జెండాను ఎత్తుకున్నారు. గతంలో పోలీస్ ఆఫీసర్‌గా ఆయన చేసిన ప్రజా అణచివేత కార్యక్రమాలు నేడు ఆయన అభిమానులకు గుర్తులేకపోవచ్చు, గుర్తున్నా అది వారికి అవసరం కాకపోవచ్చు. కానీ, తెలంగాణ పౌర సమాజానికి అది ముఖ్య ప్రామాణికం కానున్నది.

అడవిలో రక్త మాంసాలకు రుచి మరిగిన పులి జనంలోకి వస్తే శాఖాహారిగా మారడం జరిగే పనేనా? ఆలోచించుకోవాలి. గురుకులాల కార్యదర్శిగా విద్యార్థులు ఎదుగుదల వెనుక ఉన్న ఉపాధ్యాయుల కృషిని పక్కకు నెట్టడం జరిగింది. అలాగే కొందరు విద్యార్థుల ఎదుగుదలను అందరు విద్యార్థులకు ఆపాదించినట్లే తన చేతిలోకి రాజ్యాధికారం వస్తే దళిత బహుజనులందరి చేతుల్లోకి వచ్చినట్లేనా అనేది తెలంగాణ సమాజాన్ని తొలిచే ప్రశ్న.

జనం మరిచిన పక్షాలుగా మారిన వామపక్షాలు ఎన్నికలు వస్తే పొత్తుల గురించి తప్ప పోటీ గురించి మాట్లాడలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. అధికార పార్టీకి మద్దతిస్తూ అవినీతి రాజకీయాల్లో భాగం పంచుకుంటున్నాయని ప్రజలు భావిస్తున్నారు.

ఎన్నికల దృష్టితో వస్తున్న కొత్త కొత్త వేషాలు, భాషలను ప్రజలు సరిగ్గా అర్థం చేసుకోవాలి. ఒక సమస్యను అధిగమించేందుకు ఇంకొక సమస్యను నెత్తికెత్తుకోవడం ఎన్నటికీ పరిష్కారం కాదని గుర్తుంచుకోవాలి. తమను దోచుకొని, తమపై ఆధిపత్యం చెలాయించే అవకాశాన్ని తమ ఓటు ద్వారానే కల్పించే ఎన్నికల పట్ల జాగ్రత్త వహించాలి.

ఒక పార్టీని అధికారం నుంచి దించి అదే తానులోని ఇంకొక ముక్కకు అందించడం వల్ల ఒరిగే ప్రయోజనం ఏదీ ఉండదని గుర్తించాలి. ముందే చెప్పినట్లుగా ప్రభుత్వం అనే కమిటీలో ఎవరు కూర్చున్నా, కమిటీకి దూరంగా ఉన్న మిగతా బూర్జువా వర్గాల సమిష్టి వ్యవహారాలను చక్కబెట్టుకోవడమే జరిగేది.

ఈ వాస్తవికత పట్ల ప్రజలను చైతన్యం చేసే గురుతర బాధ్యతను మేధావులు, అభ్యుదయ వాదులు స్వీకరించాలి. మేడిపండు ప్రజాస్వామ్యం ఎప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి, వారి జీవితాలను బాగుచేయడానికి పనికిరాదని గ్రహించాలి. ప్రత్యామ్నాయ రాజకీయ మార్గాలు అన్వేషణ దిశగా ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే అసలు సిసలు పరిష్కారం. అదే తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనా మార్గం.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

ప్రపంచీకరణ - విద్యారంగ సంక్షోభం

***కేంద్ర ప్రభుత్వ, ప్రపంచ బ్యాంకుల మెప్పు పొందడానికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలుచేస్తోందని, దీన్ని ప్రజల భాగస్వామ్యంతో అడ్డుకోవాలని అంటున్నారు* షేక్. కరిముల్లా**

'దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది'

– కొఠారి కమిషన్...

ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణు బాంబులు, మందుగుండు సామాగ్రి లాంటివి అవసరం లేదు. నాసిరకం విద్యను అందిస్తే చాలు ఆ దేశం దానంతట అదే పతనం అవుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటిష్ వారు సుసంపన్న భారతీయ చరిత్ర, సంస్కృతిని నాశనం చేయడానికి మెకాలేని నియమించారు. మెకాలే భారతదేశం నలుమూలలా తిరిగి ఈ దేశాన్ని మనం జయించలేమని, భారతీయ సంస్కృతి, మానవీయ సంబంధాలు గొప్పవి అని బ్రిటిష్ పార్లమెంట్‌కు ఉత్తరం రాస్తాడు. నివ్వెర పోయిన బ్రిటిష్ వారు దీర్ఘకాలంలో లక్ష్యాన్ని సాధించాలని మెకాలేకు సర్దిచెపుతారు. సరే అన్న మెకాలే 1834 నుంచి వారికి అనుకూలమైన గుమస్తాలను తయారు చేసే ఇంగ్లిష్ విద్యా విధానాన్ని ప్రవేశపెడతాడు.

స్వాతంత్ర్యానంతరం కూడా మెకాలే విద్యా విధానమే అమలవుతున్నది. ఫలితంగా నేడు భారతదేశం పతనం అంచున నిలబడి ఉంది. బ్రిటిష్ వారి లక్ష్యం నేడు నెరవేరింది. 74 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా భారతీయ చరిత్ర సంస్కృతి భౌగోళిక అంశాలు, అవసరాలకు అనుగుణంగా ఈ దేశం అభివృద్ధి చెందేటట్లు ఒక సమగ్ర ప్రజాతంత్ర విద్యా విధానం రూపొందించి అమలు పరచబడలేదు. దీని ఫలితమే నేటి ఈ దుస్థితి. స్వాతంత్ర్యం సాధించుకున్న 10 సంవత్సరాలకే సార్వత్రిక విద్యను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కాని నేటికీ సార్వత్రిక విద్య ఓ ఎండమావిగానే మిగిలిపోయింది. కారణం పాలకుల బలం ఎప్పుడు ప్రజల అజ్ఞానంలో ఉంటుంది. ఈ విషయం పాలకులకు బాగా తెలుసు. కాబట్టి ప్రజలను జ్ఞానవంతులు కానివ్వరు. మరోవైపు కులం, మతం, మూఢ భక్తిని పెంచుతూ ప్రజలలో అజ్ఞానాన్ని వ్యాపింప జేస్తారు.

ఏ పాలకులైనా ఓటు బ్యాంకు కోసం ఉచిత పథకాలు కొన్ని ఇచ్చి ప్రచారం మాత్రం భారీగా చేసుకుంటారు. కానీ మంచి విద్యను మాత్రం ఇవ్వరు. ఎందుకంటే విద్య జ్ఞానాన్ని పెంచి ప్రశ్నలు జనించి, ఉద్యమాలకు దారితీసి, పాలకుల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది వారికి తెలుసు. అందుకే ప్రస్తుత పాలకులు ప్రజలకు మంచి నాణ్యమైన విద్యను అందించరు. విద్య, వైద్యం, న్యాయం ప్రజలకు ఉచితంగా అందిస్తే చాలు. మరేవీ ఉచితంగా ఇవ్వవలసిన అవసరం లేదంటాడు అంబేద్కర్. నేడు దేశం అభివృద్ధి చెందకపోవడానికి అసలు కారణం ఇదే అని ప్రజలు గుర్తించాలి. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం జాతీయం చేసి ఉచితంగా అందించాలనే డిమాండ్ ప్రజల నుంచి పెద్ద ఎత్తున రావాలి. అసలు తరగతి గదిలో ఏం జరుగుతూ ఉంది. భావి పౌరులు అక్కడ ఏం చేస్తున్నారు? అనేవి సమాజానికి చాలా ముఖ్యమైన ప్రశ్నలు. నేనైతే ప్రస్తుత మన సమాజం ఈ ప్రశ్నల గురించి పెద్దగా ఆలోచిస్తున్నట్లు కనబడడం లేదు అంటాను. దీని ఫలితంగా భావి పౌరులు, ఈ సమాజం పెద్ద మూల్యాన్నే చెల్లిస్తున్నది. ఎంతో నష్టం జరుగుతూ ఉంది.

1991 నుంచి దేశంలో అమలువుతున్న నూతన ఆర్థిక విధానాలు ముఖ్యమైన, అత్యంత మానవీయ అవసరాలైన విద్య, వైద్య రంగాలను అంగడి సరుకును చేసి వ్యాపారంగా మార్చివేశాయి. అప్పటి నుండి విద్యా రంగం సంక్షోభంలో చిక్కుకుంది. పాలకుల విధానాలు ఈ సంక్షోభాన్ని మరింత పెంచుతున్నాయి. మానవజాతి తను ఎన్నో ఏళ్లుగా అనుభవ సారంలో నుంచి సాధించుకున్న విజ్ఞానం, సంస్కృతి, నాగరిక ఫలాల వారసత్వాన్ని భావితరాలకు విద్య రూపంలో అందించాల్సి ఉంటుంది. ఈ పరిజ్ఞానంను నిర్దిష్ట ధరకు అమ్మడం అంటే ఆ వ్యవస్థ పతనం అయిందని అర్థం. విద్యను కొనలేని బడుగు బలహీన వర్గాల పిల్లలే దీనికి బలిపశువులవుతున్నారు. మౌలికమైన ఈ విద్యారంగ సంక్షోభ పరిష్కారం గురించి పాలకులెక్కడ మాట్లాడరు. సిలబస్ మార్పు, పుస్తకాల మార్పు, విద్యా విధానాల మార్పు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రజలకు మంచి నాణ్యమైన విద్యను అందించడం లేదు. ఫలితంగా అందరికీ విద్య ఓ మిథ్యగానే నేటికీ మిగిలిపోయింది.

1980 నుండి దేశం ప్రపంచ బ్యాంకు కబంధ హస్తాలలోకి వెళ్లిపోయింది. ప్రపంచ బ్యాంకు నుండి దేశంతో పాటు రాష్ట్రాలు కూడా అప్పులు తెచ్చుకుంటున్నాయి. అప్పటి నుండి ప్రపంచ బ్యాంకు కనుసన్నలలో విధానాలు రూపుదిద్దుకొంటున్నాయి. డిపిఇపి మొదలు నేటి వరకు అమలైన విద్యారంగ పథకాలన్నీ ప్రపంచ బ్యాంకు అధికారులు రూపొందించినవే. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో దేశం, రాష్ట్రాలలో కొన్ని అనుత్పాదక పథకాలు అమలవుతున్నాయి. ప్రపంచ బ్యాంకు అప్పు ఇచ్చేటప్పుడు కొన్ని షరతులు పెడుతుంది. మన జీవితాల్ని తన గుప్పిట్లో పెట్టుకుంటుంది.

మొత్తం భారతదేశ ఆర్థిక వ్యవస్థను తన కంట్రోల్‌లో పెట్టుకుంటుంది. ప్రపంచ బ్యాంకుకు కావలసింది మన మార్కెట్ వ్యవస్థ మీద కంట్రోల్. స్వాతంత్ర్యానంతరం ప్రజలు కష్టపడి నిర్మించుకున్న రోడ్లు, రైల్వేలు, బ్యాంకులు, విమానయానం,

కమ్యూనికేషన్స్, ఎల్ఐసి, విశ్వ విద్యాలయాలు, విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమలు అన్నీ ప్రైవేట్ పరం చేయమంటుంది. ఇవాళ బరితెగించి మరీ మోడీ ప్రభుత్వం ఈ పనిచేస్తుంది. దీని ప్రభావం ప్రజల మీద చాలా ప్రమాదకరంగా ఉంటుంది. మానవీయ విలువలు పూర్తిగా నశించి, మానవ సంబంధాలు వ్యాపార సంబంధాలుగా మారిపోతాయి. ఇది నేడు రుజువైన వాస్తవం.

తాజాగా ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లో అభ్యాసన పరివర్తన సహాయ పథకం (ఎస్ఎఎల్‌టి) మొదలైందని, ఇది ప్రపంచ బ్యాంకు ప్రత్యేక ప్రాజెక్టు అని, ఈ పథకానికి రు. 1,860 కోట్లు బ్యాంకు అందిస్తున్నదని, ఈ ప్రాజెక్టుతో ఆంధ్రాలో విద్యా వ్యవస్థ రూపురేఖలు మారిపోతాయని ఆంధ్రా విద్యాశాఖా మాత్యులు గొప్పగా మీడియాతో చెప్పారు. అలాగే జగన్ ప్రభుత్వం ఇస్తున్న అమ్మ ఒడి, చేయూత, దీవెన లాంటి ఉచిత డబ్బు పంపిణీ ఓటు బ్యాంకు పథకాలు ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో రూపుదిద్దుకొన్నవే. ఈ పథకాలు ప్రజలకు ఉపాధి కల్పించి శాశ్వతంగా జీవన ప్రమాణాలు పెంచేవి కావు. ఇవి కేవలం అనుత్పాదక ఓటు బ్యాంకు పథకాలే. ప్రపంచ బ్యాంకు అప్పు ప్రధాన రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు లాంటి రంగాల అభివృద్ధికి, ఉత్పత్తిని పెంచడానికి ఇవ్వదు. పైపెచ్చు తెచ్చిన అప్పులకు వడ్డీ వసూలు చేస్తుంది. ప్రపంచ బ్యాంకు కబంధ హస్తాలలో చిక్కుకున్న ఏ దేశమైనా దివాళ తీయక తప్పదు. వెనుకబడిన దేశాల చరిత్ర దీనిని రుజువు చేసింది.

కరోనా మూలంగా ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగం గందరగోళంలో పడిపోయింది. గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు విద్యా విషయకంగా బాగా వెనుకబడిపోయారని సర్వేలు చెబుతున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే ఇంగ్లిషే సర్వరోగ నివారిణి అంటూ మెకాలే ఆంగ్ల విద్యా విధానంను ఒకటవ తరగతి నుండే ప్రవేశపెట్టింది జగన్ ప్రభుత్వం. ప్రాచీన చరిత్ర సుసంపన్న సాహిత్యం కలిగి దేశంలో 9 కోట్ల మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాషను సమాధి చేస్తానంటోంది. ఈ విషయంలో కోర్టుల్లో చుక్కెదురైనా 'నవ్వి పోదురుగాక నాకేంటి సిగ్గు' అంటూ దొడ్డి దారిలో సిబిఎస్ఇ సిలబస్ అంటూ ఇంగ్లీష్‌ను నెత్తిన పెట్టుకొని ఊరేగుతూ ఉంది.

ఒక భాష చనిపోతే ఆ జాతి చనిపోయినట్లే. మాతృ భాషే లేకుంటే ఇంకా ఆ జాతికి మిగిలేది ఏముంటుంది? తెలుగును పాలనా భాషగా చేసి, ప్రపంచంలోని జ్ఞానాన్ని తెలుగు భాషలోనికి అనువాదం చేసుకొంటే సరిపోతుంది. పాలకులకు ఈ విషయం బాగా తెలుసు. కానీ అర్థం కాని చదువులతో ప్రజలు అజ్ఞానులుగా బతకాలి. ఈ గందరగోళం ఇలా ఉంటే అతి ప్రమాదకరమైన విద్యావేత్తల, మేధావుల విమర్శలు ఎదుర్కొంటున్న బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం – 2020ను జగన్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైంది.

బిజెపి పాలిత రాష్ట్రాలే ఈ నూతన విద్యా విధానంను అమలు చేయడానికి ఇంతవరకూ పూనుకోలేదు. అలాంటిది బిజెపి, ప్రపంచ బ్యాంకు మెప్పు కోసం జగన్ ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయడానికి పూనుకుంది. ఇలా రాష్ట్రాన్ని ఒక ప్రయోగశాలగా మార్చి వేసింది. ఇందులో భాగమే ఎన్నో ఏళ్లుగా సవ్యంగా సాగిపోతున్న 10+2 విధానాన్ని రద్దు చేసి అర్థం పర్థం లేని 5+3+3+4 విధానంను ప్రవేశ పెట్టింది. ప్రాథమిక పాఠశాల స్థాయి తగ్గించి 1, 2 తరగతులను అంగన్‌వాడీలలో విలీనం చేయడమే.3, 4, 5 తరగతుల పిల్లలు తమ ఆవాసంలోని ప్రాథమిక పాఠశాలలను విడిచిపెట్టి 3 కిలోమీటర్ల దూరంలోని హైస్కూళ్లకు వెళ్లాలి. ఈ చిన్న పిల్లలు అంత దూరం నడిచి వెళ్లగలరా? ఈ ప్రతిపాదన చాలా ప్రమాదకరమైనది, ఒకటవ తరగతి నుండే సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టి పాఠ్య పుస్తకాలను ముద్రించింది.

ఈ నూతన పాఠ్య పుస్తకాల మీద ఉపాధ్యాయులకు ఒక రోజు మాత్రమే శిక్షణ ఇప్పించి 'మమ' అనిపించింది. చిన్న తరగతులకు సెమిస్టర్ విధానంను ప్రవేశపెట్టడం విడ్డూరం. ఉదయం పాఠశాలలు ప్రారంభం మొదలు మధ్యాహ్న భోజన సమయం వరకు బాత్రూం ఫోటోలు, విద్యార్థుల హాజరు నమోదు (ఐఎంఎంఎస్ యాప్), నాడు నేడు విద్యార్థుల మార్కుల నమోదు, జివికె కిట్స్ నమోదు అంటూ యాప్‌లతో ఉపాధ్యాయుల బోధనా సమయం వృథా అయిపోతున్నది. ఈ యాప్‌ల వలన విద్యార్థులు విలువైన బోధనా సమయాన్ని కోల్పోతున్నారు. ఈ విధానాల వలన సుమారు 34,000 పాఠశాలలు మూసివేయబడతాయి. 10,000 ఉపాధ్యాయ పోస్టులు మిగిలిపోనున్నాయి. ముందు ఉపాధ్యాయ పోస్టుల నియామకాలు ఉండవు. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే వెనుకబడిన బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమవుతారు.

ఈ విధానాలను ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమించి తిప్పికొట్టాలి. శాస్త్రీయతే పునాదిగా ప్రజల అవసరాలు, భారతీయ సామాజిక భౌగోళిక అంశాల ఆధారంగా విలువలతో కూడిన ప్రజాతంత్ర విద్యా వ్యవస్థను స్థాపించాలి. అంతరాలు లేని కొఠారి కమిషన్ సూచించిన 'కామన్ స్కూల్' విధానాన్ని అమలు చేయాలి. కెజి టు పిజి వరకు విద్య ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలి. అప్పుడు మాత్రమే ఈ దేశం అభివృద్ధి చెందుతుంది. నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

(రచయిత సామాజిక కార్యకర్త) వీ

మత వేదన వాస్తవ వేదనకు వ్యక్తీకరణే. అదే సమయంలో అది వాస్తవ వేదన పట్ల నిరసన కూడా. మతం అణచబడ్డ జీవి నిట్టూర్పు. హృదయంలేని ప్రపంచపు హృదయం. ఉత్సాహంలేని పరిస్థితుల ఉత్సాహం. అది ప్రజలకు మత్తు మందు. ప్రజల భ్రమాజనిత ఆనందంగా ఉన్న మతాన్ని రద్దుచేయడమంటే ప్రజల వాస్తవమైన ఆనందాన్ని ఆకాంక్షించడమే. ప్రస్తుత స్థితిపట్ల భ్రమల్ని వదిలేయమని కోరడమంటే, భ్రమలు అవసరమయ్యే పరిస్థితుల్ని వదిలేయమని కోరడమే. అందుకే మతం మీద విమర్శ ఏ కన్నీటి ప్రవాహాల వెలుగు మతమో, ఆ కన్నీటి ప్రవాహాల మీద విమర్శకు బీజరూపమే.

– కార్ల్ మార్క్స్

ట్రిబ్యునల్‌లలో నియామకాలపై సుప్రీంకోర్టు ఆదేశాలు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ట్రిబ్యునల్ కోర్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడం వెనక గల కుటిల నీతి ఎలాంటిదో వివరిస్తున్నారు **చిమ్మె. జాన్ బర్నబాస్**

గత రెండు సంవత్సరాల నుండీ వివిధ ట్రిబ్యునల్‌లలో ఖాళీలను భర్తీ చేయనందుకు కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల సెప్టెంబర్ 13 లోగా అన్ని నియామకాలు చేపట్టాలి. లేకపోతే సుప్రీంకోర్టే చొరవ తీసుకొని నియామకాలు చేపట్టవలసి వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు హెచ్చరించింది.

సెంట్రల్ గూడ్స్ సర్వీసెస్ ట్యాక్స్ ట్రిబ్యునల్ (సిజిఎస్‌టిటి), సాయుధ దళాల ట్రిబ్యునల్ (

ఎఎఫ్‌టి), జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి), జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఎటి), తదితర కీలక ట్రిబ్యునల్‌లలో నియామకాల కోసం దాఖలైన పలు పిటిషన్‌లపై చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ లావు నాగేశ్వరరావులతో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపింది. ఛైర్ పర్సన్‌లను, సభ్యులను నియమించకపోవడం వలన కేంద్రం క్షీణింప జేస్తుందని, మొత్తం 250 పదవులు ఖాళీగా ఉన్నాయని పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు చేసిన ఆదేశాలను పక్కన పెడుతూ, తానొక ప్రత్యామ్నాయం చేస్తున్నామనే వివరణలు ఇస్తూ నమ్మించడానికి ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం 2021ను కేంద్ర ప్రభుత్వం తయారు చేసింది. దీనిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేష్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తీసుకొస్తున్న చట్టం, చట్టబద్ధత, న్యాయ పరమైన అంశాలను ప్రశ్నిస్తూ ఈ పిటిషన్ దాఖలైంది.

గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం గౌరవించడం లేదని, మా ఆదేశాలను మీరు తృణీకరిస్తున్నట్లు అభిప్రాయ పడుతున్నామంటూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాబట్టి తమ ఎదుట మూడు ప్రత్యామ్నాయాలున్నాయని (1) కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంపై స్టే ఇచ్చి నియామకాలను కొనసాగించాలని ఆదేశాలివ్వడం, (2) ఈ ట్రిబ్యునళ్లనన్నింటిని మూసివేసి వాటి అధికారాలను హైకోర్టులకు ఇవ్వడం, (3) సుప్రీంకోర్టు స్వయంగా నియామకాలు చేపట్టి కోర్టు ధిక్కార చర్యలు ప్రారంభించడం అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ అభిప్రాయ పడ్డారు. వీటిపై ఏదో ఒకదానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కొన్ని ట్రిబ్యునళ్లు ఒకే సభ్యుడితో నడుస్తున్నాయి. 18 నెలల క్రితమే న్యాయమూర్తులు సభ్యులుగా ఉన్న ఎంపిక ప్యానెళ్లు కొన్ని పేర్లు సిఫారసులు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. వాటిని ఆమోదిస్తున్నట్లు గాని, తృణీకరిస్తున్నట్లు గాని రెండూ చేయకుండా పెండింగ్ పెట్టడంతో సుప్రీంకోర్టు దీనిపై తీవ్రంగా విరుచుకపడింది. కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ రెండు వారాలలోగా నియామకాలు చేపట్టాలని ఆదేశించింది.

ట్రిబ్యునళ్లలో జరగవలసిన నియామకాల నిబంధనలను మార్చుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను గతంలోనే సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నదని సుప్రీంకోర్టు ఆర్డినెన్స్‌ను కొట్టివేసినప్పటికీ మళ్లీ ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం – 2021 పేరు మీద మరో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఎందుకు తెచ్చారు? దీనిపై సంప్రదింపులు కాని, చర్చలు కాని జరిపారా? సుప్రీంకోర్టు సూచించిన నియామకాలను చెల్లకుండా చేయడానికి మీకున్న కారణాలేమిటి? అభ్యంతరాలేమిటి? అంటూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు కొట్టివేసిన అభ్యంతరాలతోనే కేంద్ర ప్రభుత్వం తనకున్న మెజారిటీ సభ్యుల చేత ఆమోదింపచేసుకొని (లోక్‌సభ, రాజ్య సభలలో ప్రవేశపెట్టబడి) రాష్ట్రపతి ఆమోదం కూడా పొందింది. కనీసం రాష్ట్రపతి అయినా గతంలో సుప్రీంకోర్టు సూచించిన నియమ నిబంధనలను పరిశీలించకుండానే సంతకం చేశాడు. దీనికి అధికార పార్టీ న్యాయ నిపుణుల సూచనలు, సలహాలు తీసుకొని ఉండవచ్చు.

ట్రిబ్యునల్ అధ్యక్ష సభ్యుల నియామకాల నియమాలు మార్చి పదవీ కాలం తగ్గించినపుడు ప్రభుత్వానికి ఎక్కువ విచక్షణాధికారం ఇచ్చినపుడు అది ఆ న్యాయమూర్తుల న్యాయ స్వతంత్రతను దెబ్బతీస్తుందని 'రోజర్ మాథ్యూ వర్సెస్ సౌత్ ఇండియా బ్యాంక్ లిమిటెడ్' కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 2019లో ఇచ్చిన తీర్పులో ఆ నియామక నిబంధనలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయినప్పటికీ 2020లో కొత్త నియమ నిబంధనలు రూపొందించి, లోపాలనన్నింటినీ సవరించినట్లుగా పదాలను మార్చి కొత్త నియమ నిబంధనావళి రూపొందించి సుప్రీంకోర్టుకు సమర్పించారు. 2020 నిబంధనలను ఏ విధంగా మార్పులు చేయాలో సూచించినప్పటికీ అధికారులు వాటినేటినీ పట్టించుకోకుండా ఆర్డినెన్స్‌ను రూపొందించారు. 2021 ఏప్రిల్ 5న సంతకం చేసిన ఆర్డినెన్స్ 'ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ (రేషనలైజేషన్ అండ్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్) ఆర్డినెన్స్ 2021'గా చట్టబద్ధమైంది. దీనినే ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం 2021గా నామకరణం చేశారు. దీనివలన ఫైనాన్స్ చట్టం 2017లో నియమాలను మౌలికంగా మార్చివేశారు. దీనివలన ట్రిబ్యునళ్ల సభ్యుల, అధ్యక్షుల నియామకాలపై అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాగేసుకున్నది. ఇది పూర్తిగా అప్రజాస్వామికం.

గతంలో ఏదేని ట్రిబ్యునల్‌లో సభ్యులుగా ఉండేవారు ఐదేళ్ల పాటు స్వతంత్రంగా పనిచేసుకునే వెసులుబాటు ఉండేది. మళ్లీ అదే సభ్యులను వయస్సు ఉన్నట్లయితే కొనసాగించడానికి వీలుండేది. పాలనా కాలాన్ని మూడేళ్లకు కుదించారు. మళ్లీ ఒక సంవత్సరం పెంచారు. మధ్యలో వారిని ఏదేని కారణం చేతనైనా తొలగించే అధికారాన్ని ప్రభుత్వం కలిగి ఉండే సౌకర్యం చట్టంలో పొందుపరిచారు. సభ్యుల వయస్సు 70 సంవత్సరాలు వచ్చే వరకూ పదవిలో కొనసాగే సౌలభ్యం ఉండేది. కాని ఇప్పుడు దానిని 67 ఏళ్లకు కుదించారు. చాలా మంది తక్కువ కాలానికైతే దరఖాస్తు చేసుకోవడానికి ఇష్టపడరు. ఇది ట్రిబ్యునళ్ల న్యాయ సమర్థతను ప్రశ్నార్థకంగా మార్చుతుంది. కాబట్టే సుప్రీంకోర్టు ఈ ప్రతిపాదనను కొట్టివేసింది.

సుప్రీంకోర్టు కేవలం ఒక్క పేరునే ట్రిబ్యునల్‌లో సభ్యుని నియామకానికి సిఫారసు చేయాలని ప్రతిపాదిస్తే, కేంద్ర ప్రభుత్వం ఇద్దరు లేదా ముగ్గురిని సిఫారసు చేయాలని, అందులో ఒక్కరిని ఎంపిక చేస్తారనే (బిల్లు) ప్రతిపాదనను సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఏ సిఫారసునైనా మూడు నెలల్లో పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సూచిస్తే, మూడు నెలల్లో పంపడానికి ప్రయత్నిస్తామని కేంద్ర ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదిస్తుంది. ఇంత దివాళాకోరు తనంతో సుప్రీంకోర్టును కేంద్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నది. అంతేకాకుండా ఫైనాన్స్ చట్టంలోని సెక్షన్ 184 వివాదాస్పదమైందని, ఆ అధికారాన్ని వాడుకుంటూ మరో సవరణను ఆర్డినెన్స్ ద్వారా చేయడం విచిత్రంగా ఉందని సుప్రీంకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది.

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది అయిన సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతాను ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ మాట్లాడుతూ 'మీకు సుప్రీంకోర్టు తీర్పుల మీద విశ్వాసం లేదా? మా సహనాన్ని పరీక్షిస్తున్నారు, మాకు మీతో సంఘర్షణ పడాలని లేదు కాని, సహనం కోల్పోయే పరిస్థితులు ఉన్నాయి ఏం చేయమంటారు?' అంటూ ఆయన కోర్టు హాలులోనే ప్రశ్నించారు.

'ఇటీవల సుప్రీంకోర్టు జడ్జీల ఖాళీలను నింపినట్టే ట్రిబ్యునల్స్ ఖాళీలలో ఎందుకు సత్వర నియామకాలు చేయడం లేదు? ట్రిబ్యునల్స్ దాదాపు కుప్పకూలిపోయాయి కదా?' అంటూ మరోసారి ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. ట్రిబ్యునల్స్‌లో ఛైర్మన్, సభ్యుల నియామకాలు జరుపకపోవడం చేత ఒక్కో కేసును మరుసటి సంవత్సరానికి వాయిదా వేస్తున్నారు. ఏళ్ల నుంచి ఎవరినీ నియమించకపోవడం చేత ట్రిబ్యునళ్లలో ఖాళీ బెంచీలు, కుర్చీలు దర్శనమిస్తున్నాయి.

సుప్రీంకోర్టు ట్రిబ్యునల్ సభ్యుల పేర్లను సిఫారసు చేసినా కూడా ఒక్కరిని కూడా నియమించలేదు. డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (డిఆర్‌టి) లలో దేశవ్యాప్తంగా 15 మంది జడ్జీల పదవులను నింపలేదు. కోల్‌కత్తాలో ఛైర్మన్ కూడా లేదు. ఈ పరిస్థితులలో బ్యాంక్ రుణాలు ఎగరకొట్టిన వారు ఏ విధంగా తమ రుణాలను బ్యాంక్‌లకు జమ చేస్తారు? బ్యాంక్‌లు మళ్లీ ఏ విధంగా నిలదొక్కుకుంటాయి? మిగతా వారికి ఏ విధంగా రుణాలు మళ్లీ ఇస్తారు? లాంటి అనేక ప్రశ్నలను చీఫ్ జస్టిస్ కేంద్ర ప్రభుత్వాన్ని బహిరంగంగానే తూర్పారబట్టారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదు. మొక్కుబడిగా ఇటీవలి కాలంలో కొంతమందిని సభ్యులుగా నియమించారు. అయినా వారు బాధ్యతలు తీసుకునే వరకూ గ్యారంటీ లేదు.

రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో 27 మంది న్యాయ సభ్యులు, 27 మంది టెక్నికల్ సభ్యుల పదవుల ఖాళీలను భర్తీ చేయలేదు. కేంద్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (సిఎటి) లో 32 ఖాళీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు? ఏమైనా అన్యాయం జరిగితే వారికి దిక్కెవరు? నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) లో 19 మంది న్యాయ సభ్యుల పదవులు, 14 మంది టెక్నికల్ సభ్యుల పదవులు భర్తీ చేయలేదు. కంపెనీ తగాదాల ఫైళ్లు చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్ (ఎఎఫ్‌టి) లో 23 మంది న్యాయాధికారుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా అన్ని ట్రిబ్యునళ్లలోని ఛైర్మన్, సభ్యులు అన్నీ కలిపి ఖాళీలు దాదాపు 250 ఉన్నాయి.

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ వైఖరి ఏ విధంగా ఉన్నదంటే దాదాపుగా తమ భావజాలాన్ని అంగీకరించే వారినో లేదా తమ చెప్పు చేతల్లో ఉండే వారినో నియమించాలనే పట్టుదలతో ఉన్నది. ఆ విధంగా కూడా నియామకాలు చేపట్టడం లేదు. దేశంలోని ప్రధాన కంపెనీలు, వ్యవస్థలు అన్నీ తన చెప్పు చేతల్లో ఉండే విధంగా చూసుకున్నది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎలాగూ తమవారే కాబట్టి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనగా న్యాయవాదుల నమోదు చేసే అత్యున్నత సంస్థను కూడా తమ చెప్పు చేతల్లో పెట్టుకోవాలనే ప్రధాన దుర్బుద్ధితో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

దేశంలోని ట్రిబ్యునళ్లలో ఛైర్మన్‌లను, సభ్యులను తమకు అనుకూలమైన వారిని నియమించుకుంటే భవిష్యత్తులో తమకు మద్దతునిచ్చే కంపెనీలే మనుగడలో ఉంటాయనే దృక్పథం కూడా బిజెపి పాలకులలో కనబడుతున్నది. అన్నీ కూడా రాజ్యాంగ బద్ధంగానే జరుగుతున్నట్లు కనబడుతున్నప్పటికీ, అందులో మనకు తెలియకుండానే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని జొప్పిస్తున్నారు. ఇప్పుడు న్యాయ వ్యవస్థలో జొరబడుతున్నారు. భవిష్యత్తులో రాజ్యాంగాన్ని మార్చే ప్రక్రియను కూడా చేపట్టవచ్చు. కాబట్టి భారత రాజ్యాంగ విలువలను, హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైనా ఉంది. అందుకు మనమంతా మరింత దీక్షతో పోరాటం చేయవలసి ఉంటుంది. అందుకు మనం త్యాగాలకు సిద్ధపడాలి.

(రచయిత న్యాయవాది, ఒపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు) వీ

మానవ ఆలోచన భౌతిక సత్యాన్ని గ్రహించగలదా అనేది సైద్ధాంతిక ప్రశ్న కాదు. అది ఆచరణలో తేలే ప్రశ్న. సత్యాన్ని, అంటే, తన ఆలోచనకు సంబంధించిన వాస్తవికతనూ, శక్తినీ, తాను చూసే పార్శ్వాన్నీ మనిషి ఆచరణలోనే రుజువు చేయవలసి ఉంటుంది. ఆలోచన వాస్తవికమైనదా, అవాస్తవికమైనదా అనే వివాదాన్ని ఆచరణ నుంచి వేరు చేస్తే అది కేవలం పండిత చర్చే అవుతుంది.

– కార్ల్ మార్క్స్

హర్ష్ మందర్‌కి బహిరంగ లేఖ

మానవ హక్కుల కార్యకర్త హర్ష్ మందర్ పై బిజెపి ప్రభుత్వ దాడి నేపథ్యంలో ఆయనకు లేఖ రూపంలో వాస్తవాలు వివరిస్తున్నారు **షా ఆలం ఖాన్**

సర్,

మీరు బెర్లిన్ క్షేమంగా చేరి ఉంటారని అనుకుంటున్నాను. క్షేమంగా ఉండటం సంతోషంగా ఉండటం కాదని నాకు తెలుసు. ఆ మాటకి వస్తే సంతోషంగా ఉండటం తప్పనిసరి కాదనుకోండి. దానిని వదిలేద్దాం.

ఇది క్షమాపణ పత్రం. నన్ను క్షమించండి. మమ్మల్నందరినీ క్షమించండి. ఇటీవల మీ ఇంటి మీద, కార్యాలయాల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయ పన్ను శాఖల దాడుల వల్ల మీకు కలిగిన బాధని, ఆశాభంగాన్ని మా ఉమ్మడి క్షమాపణలు తగ్గించలేవని మాకు తెలుసు. అయితే, మేం ఇంతకు మించి ఏమీ ఇవ్వలేనందుకు చింతిస్తున్నాను. అన్నింటిని రెండుగా విభజించే దేశంగా మనం మారిపోయాం-ప్రేమా-ద్వేషం, హిందువులు-ముస్లింలు, మనమూ-వాళ్లూ, భయపెట్టేవాళ్లు-భయపడేవాళ్లు, న్యాయం కోరేవాళ్లు-న్యాయాన్ని తిరస్కరించేవాళ్లు. ఈ విభజనలో క్షమాపణలు చెప్పే మాలాంటి వాళ్లు ఎక్కడ ఉంటారో నాకు తెలియదు. ఎటూ విడదీయకుండా ఉండటం నాకు సమ్మతమే.

జుడాస్ ముద్దుకి సంబంధించిన కథ మీరు వినే ఉంటారు. చివరి భోజనం తరవాత సమూహంలో జీసస్‌ని ముద్దు పెట్టుకోవటం ద్వారా సాన్‌హెడ్రిన్ పోలీసులు అతడిని గుర్తుపట్టేలా జుడాస్ చేశాడు. అప్పుడు జీసస్‌ని అరెస్టు చేశారు, ఆ తరవాత శిలువ వేశారు. నూతన భారతంలోని కథ ఇందుకు భిన్నంగా లేదు.

ద్వేషపూరిత అధికారులు మిమ్మల్ని 'గుర్తించేలా' ఎవరు చేశారో మీకు తెలుసా? రోడ్డు మీద కాపాడి చికిత్స కోసం మా దగ్గరకు పంపించిన ముసలి వికలాంగుడు మీకు గుర్తున్నాడా? మీ కూతురు పెళ్లిలో విందు ఆరగించటానికి వచ్చిన వీధి బాలలు గుర్తున్నారా? ఇల్లు లేక, జబ్బుతో ఉన్న మీరు కాపాడిన వీధి మహిళ గుర్తుందా?ఏడేళ్ల బాబీ డియోల్ సంగతి ఏమిటి? అతడిని మీరు అసోంలో దూమగిరి రెండవ చరణంలో కలిశారు. ఎన్ఆర్‌సి జాబితాలో పేరు లేనందున తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని మిమ్మల్ని పట్టుకుని అతడు ఏడ్చాడు.

అవును, వీళ్లే మీ'జుడాస్'లు, రాజ్యం వాళ్లని ఆ రకంగా తీర్చిదిద్దింది.

ఇల్లు లేని వాళ్లతో, అంగ వైకల్యం ఉన్న వాళ్లతో, పేదలతో, జబ్బులు ఉన్న వాళ్లతో, ఏమీ లేని వాళ్లతో సంబంధాలు ఉన్న వాళ్లంటే ఈ కొత్త భారత దేశానికి ఇష్టం ఉండదు. ఈ పాలకులు కుట్రదారులు అని పేర్కొన్న, జైలుపాలు చేసిన వాళ్లందరినీ చూడండి-నా స్నేహితులు ఉమర్ ఖాలిద్, ఆనంద్ తెల్‌తుంబ్డే, గౌతమ్ నవ్‌లఖ లాంటి వాళ్లు. వాళ్లందరి హృదయాలని కలిపే ఒక దారం ఉంది-ఏ గొంతూ లేని ప్రజల గొంతులు వాళ్లు, ఏ హక్కులూ లేని వాళ్ల హక్కుల కోసం ధైర్యంగా నిలబడతారు. పేద వాళ్లు వాళ్లని ముద్దు పెట్టుకోవటంతో వాళ్లని రాజ్యమూ, దాని కబంధ హస్తాలూ గుర్తించగలుగుతాయి.

మీ గురించి, పేదల పట్ల మీ నిబద్ధత గురించి తెలిసిన వాళ్లకి మీ ఇంటి మీద జరిగిన ఆదాయ శాఖ, ఇడి దాడులు ఆశ్చర్యం కలిగించవు. తమకున్న ప్రత్యేక హక్కులు, నెమళ్లతో శక్తిమంతులు ఆడుకుంటూ ఉంటే ఇల్లు లేని వాళ్లకు అన్నం పెట్టి, ఆశ్రయమిచ్చి, వైద్యం అందించటానికి మీకు ఎంత ధైర్యం! 'లాకింగ్ డౌన్ ది పూర్: ది పాండెమిక్ ఎండ్ ఇండియాస్ మోరల్ సెంటర్' అన్న మీ పుస్తకమే దీనికి సాక్ష్యం. ఈ పుస్తకం మన నైతిక చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. తన ప్రజలనే పట్టించుకోని ప్రజాస్వామ్య దేశపు నాగరిక భ్రష్టత్వాన్ని రాబోయే తరాలకు ఈ పుస్తకం తెలియచేస్తుంది.

అకస్మాత్తుగా ప్రకటించిన మొదటి లాక్‌డౌన్‌లో వేలాది శ్రామికులకు మీ సంస్థ ఆహారాన్ని అందించటం అంటే ప్రపంచంలోనే అత్యంత కఠినమైన కోవిడ్ లాక్‌డౌన్‌ని అమలు చేశామని గొప్పలు చెప్పుకునేవాళ్లని ధిక్కరించటమే. ఎన్నో ప్రాణాలను హరించిన ఈ సంవత్సరం ఏప్రిల్-మే కోవిడ్-19 రెండవ తాకిడిలో మీ బృందసమర్థ పనితీరు నన్ను కూడా ఆశ్చర్య పరిచింది. చావులోనూ గౌరవాన్ని మిగలని ఇద్దరు నిస్సహాయులకు అంతిమ సంస్కారాలు పూర్తి చేయటంలో నాకు మీ బృంద సభ్యులు ఎంతో సహాయ పడ్డారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఓప్-ఎడ్ పేజీలో మీ సున్నితమైన వ్యాసం నాకు స్పష్టంగా గుర్తుంది. ఆ వ్యాసం పేరు 'జునైద్, మై సన్'. ఈద్ పండగకి కావలసినవి కొనుక్కుని ఇంటికి తిరిగి వెళుతున్న జునైద్‌ని రైలులో చంపేశారు. అప్పుడు అతని వయస్సు 15 సంవత్సరాలే. మీరు ఇలా రాశారు:

"జునైద్ ఖాన్ నా కొడుకు. బతికి ఉన్నప్పుడు అతను నాకు తెలియదు. కాని అతని చావుకి, చనిపోయిన తీరుకి కొడుకు చనిపోయినట్టే నేను విలపిస్తున్నాను."

అది చదివి నేను ఎంతో ఏడ్చాను. హంతక మూకను ఎదుర్కొంటున్న సమయంలో జునైద్‌లో కలిగిన భయాందోళనల గురించే ఆ రోజంతా ఆలోచిస్తూ ఉన్నాను. కానీ, అతడి హంతకులకు హర్యానా హై కోర్టు బెయిల్ ఇచ్చింది. ఇది నన్ను ఆందోళనకు గురి చేసిందా? అవును. నేను ఆశను కోల్పోయేలా ఇది చేసిందా? లేదు.

జునైద్‌ని, అతని లాంటి అనేక మందిని కొడుకులు లాగా భావించే హర్ష్ మందర్ లాంటి వాళ్లు ఉన్నంతవరకు ఆశను కోల్పోను.

'లుకింగ్ అవే: ఇనీక్వాలిటీ, ప్రిజుడిస్ ఎండ్ ఇన్‌డిఫెరెన్స్ ఇన్ న్యూ ఇండియా' అన్న పుస్తకంలో హింసకి, నిర్హేతుక విద్వేషానికి ఆమోదం లభించటం గురించి మీరు రాశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అది నాలోని ఆందోళనలను తగ్గించింది. నాకు ఆ పుస్తకం ప్రశాంతతను ఇచ్చింది. 2014 తీవ్ర వేసవి నాటికి

భీమా కోరేగాం కేసును తప్పు పట్టిన పోలీసు అధికారులు

***పెగాసస్ స్పైవేర్ వినియోగం, ఆర్సెనాల్ కంప్యూటింగ్ నిర్ధారణల నేపథ్యంలో దేశంలోని అత్యున్నత స్థాయి మాజీ పోలీసు అధికారులు ముగ్గురు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం గురించి వివరిస్తున్నారు* రాజవరం పార్థసారధి**

దేశంలో పెగాసస్ గూఢచర్య స్పైవేర్ వినియోగం జరిగిందా లేదా, జరిగి ఉంటే ఏ అధికారిక అనుమతితో జరిగింది అని ఆగస్ట్ 5న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందర వాదనలు జరుగుతున్న సమయంలోనే, అదే విషయం మీద దేశ చరిత్రలోనే అరుదైన, ప్రత్యేకమైన పత్రికా సమావేశం జరిగింది. ముగ్గురు ప్రఖ్యాతులైన, మాజీ పోలీసు ఉన్నతాధికారులు భీమా కోరేగాం కేసు విషయంలో ప్రభుత్వ విధానాన్ని, పోలీసుల అనుచిత, చట్టాతీత ప్రవర్తనను తప్పుపడుతూ పత్రికలవారితో మాట్లాడారు. భీమా కోరేగాం నిందితుల కుటుంబ సభ్యులు, మిత్రులు ఏర్పాటు చేసిన ఆ పత్రికా సమావేశాన్ని ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అపూర్వానంద్ నిర్వహించారు.

అక్కడ మాట్లాడిన ముగ్గురు ఐపిఎస్ అధికారులు మూడు దశాబ్దాలకు పైగా కీలక ఉన్నతాధికార స్థానాల్లో పనిచేసినవారు. ముగ్గురికీ దేశ రాజకీయ, పాలనా చరిత్రలో ప్రత్యేకమైన స్థానం ఉంది. ఒకరు జూలియో ఫ్రాన్సిస్ రెబీరో, ముంబాయి నగర పోలీస్ కమిషనర్‌గా, సి ఆర్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసినవారు. పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉద్యమాన్ని రూపుమాపిన కీలక అధికారుల్లో ఒకరుగా పేరు పొందినవారు. పదవీ విరమణ అనంతరం అనేక సామాజిక, రాజకీయ అంశాల మీద, ప్రత్యేకించి మత సామరస్యం మీద పత్రికల్లో వ్యాసాలు రాస్తున్నారు. రెండవ వారు వికాస్ నారాయణ్ రాయ్. హర్యానా రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా పని చేసినవారు. పదవీ విరమణ తర్వాత సామాజిక సమస్యల మీద పని చేస్తూ, కొంతకాలం ఆమ్ ఆద్మీ పార్టీలో కూడ పనిచేశారు. ఆయన సోదరుడు, ఐపిఎస్ అధికారి కూడ అయిన విభూతి నారాయణ్ రాయ్ రెండు నవలల అనువాదం (నగరంలో కర్ఫ్యూ, 22 మే హాషింపురా) ద్వారా తెలుగు పాఠకులకు పరిచితులే. మూడవవారు సర్వన్ రామ్ దారాపురి. ఉత్తరప్రదేశ్‌లో ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసినవారు. పదవీ విరమణానంతరం సామాజిక జీవితంలో క్రియాశీలంగా పాల్గొంటూ, పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడి, రాసి, ప్రదర్శనలు నిర్వహించి, యోగి ప్రభుత్వం చేత కుట్రకేసులో నిందితుడిగా చూపబడినవారు.

ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ, సూచనలు ఇస్తూ మాజీ ఐఎఎస్ అధికారులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు ప్రకటనలు ఇవ్వడం, పత్రికా సమావేశాలు ఏర్పాటు చేయడం, పత్రికల్లో వ్యాసాలు రాయడం గతంలో జరిగిందే. ప్రభుత్వోద్యోగులెవరైనా ఉద్యోగ నిర్వహణలో భాగంగా తెలిసిన విషయాలను వెల్లడించగూడదనే సర్వీసు నిబంధనల వల్ల ఉద్యోగంలో ఉన్నప్పుడు ఇష్టం ఉన్నా లేకపోయినా ప్రభుత్వ విధానాల మీద బహిరంగంగా మాట్లాడడం కుదరదు. పదవీ విరమణ తర్వాత కూడా సూటిగా, ప్రత్యక్షంగా కాకుండా శాఖా చంక్రమణంతో ప్రభుత్వ విధానాలను విమర్శించిన మాజీ ఉన్నతోద్యోగులు ఎంతో మంది ఉన్నారు. పోలీసు అధికారులు మాత్రం తమ అనుభవం ద్వారా సాధించిన విషయాలను అటువంటి పద్ధతిలో ప్రకటించడం చాలా అరుదు. ఆత్మకథలు, అనుభవాలు, జ్ఞాపకాలు రాసిన పోలీసు అధికారులు కూడా వివాదాస్పద అంశాల జోలికి వెళ్లిన, తమకు తెలిసిన రహస్యాల వెల్లడికి, తమ అధికార పరిధిలో జరిగిన చట్టాతీత, అక్రమ, అణచివేత చర్యల గురించి, కనీసం తాము వ్యతిరేకించే అధికారుల అక్రమ చర్యల గురించి తెలియజేసిన సందర్భాలు చాల తక్కువ.

అటువంటి నేపథ్యంలో ఆగస్ట్ 5 పత్రికాసమావేశానికి చాల

సూచనలు మీరు వివరించినట్టు ముందు నుంచే ఉన్నాయి. నైతికత మలినమై, కటిక చీకటితో నిండిన పాతాళంలోకి మనం చివరికి పడిపోయాం. సంతోషించాల్సిన విషయం ఏమిటంటే మనం అంతకంటే పతనం కాలేం. పైకి లేవటం ఒక్కటే మనకి మిగిలిన దారి.

ఏదో ఒక రోజు న్యాయం, చట్టం తప్పకుండా అమలు అవుతాయన్న నమ్మకం నాకు ఉంది. మీ లాంటి వ్యక్తిని ఏ చర్యలూ భయ పెట్టలేవని నాకు తెలుసు. మీ అద్భుతమైన సామాజిక సేవా కార్యక్రమాన్ని అడ్డుకోటానికి వాళ్ల ప్రయత్నంలో ఇది ఒక్కటే ఉందా అన్న అనుమానం నాకు ఉంది. కానీ ఎవరికి పట్టింది? ఫైజ్ ఏమంటున్నాడో చూడండి:

అణచివేతను మానవాళి అనాదిగా ఇలాగే ఎదుర్కొంది, వాళ్ల పద్ధతులూ కొత్తవి కావు, మన విధానాలూ కొత్తవి కావు. నిప్పులలో మనం ఎప్పుడూ పూలను ఇలాగే పూయించాం, వాళ్ల ఓటమీ కొత్తది కాదు, మన విజయమూ కొత్తది కాదు.

మీ,

ఆచార్య షా ఆలం ఖాన్

(కొత్త ఢిల్లీలోని ఏఐఐఎంఎస్‌లో షా ఆలం ఖాన్ ఆర్థోపెడిక్స్ ఆచార్యులు)

అనువాదం: కె. సురేష్)

వీ

ప్రాధాన్యత ఉంది. ఆ సమావేశంలో ముగ్గురు అధికారులూ పెగాసస్ సమాచార వెల్లడి నేపథ్యంలో, భీమా కోరేగాం కేసులో తప్పుడు సాక్ష్యాధారాలు సృష్టించడం జరిగిందని ఆర్సెనాల్ కన్సల్టింగ్ కంప్యూటింగ్ విశ్లేషించిన నేపథ్యంలో మాట్లాడారు. ఎవరినైనా నిందితులుగా చూపడానికి తప్పుడు సాక్ష్యాధారాలను తయారు చేయడం నేరం అన్నారు. పోలీసు దర్యాప్తు సత్యాన్వేషణకు, న్యాయ పరిరక్షణ కొరకు మాత్రమే జరగాలన్నారు. ఆర్సెనాల్ కన్సల్టింగ్ బైటపెట్టిన వివరాలు, పెగాసస్ స్పైవేర్ గురించి బైటపడుతున్న వివరాలు భీమా కోరేగాం కేసును అనుమానాస్పదం చేస్తున్నాయన్నారు. మూడేళ్లకు పైగా జైల్లో మగ్గుతున్న భీమా కోరేగాం కేసు నిందితులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్సెనాల్, పెగాసస్ లపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో అత్యున్నత, నిష్పాక్షిక విచారణ జరగాలన్నారు.

రెబీరో ప్రత్యేకంగా ఫాదర్ స్టాన్ స్వామి గురించి ప్రస్తావించారు. ఆయన లిబరేషన్ థియాలజీలో విశ్వాసం ఉన్న జెసూయిట్ ఫాదర్ అని, ఆయనను మావోయిస్టుగా ఆరోపించి, నిర్బంధించడం, ఆ నిర్బంధం మరణానికి దారితీయడం జరిగి ఉండగూడదని అన్నారు. తన పోలీసు జీవితంలో ఇలా తప్పుడు ఆధారాల మీద అక్రమ కేసులు పెట్టిన ఉదాహరణలు అరుదుగా చూశానని అన్నారు.

న్యాయపరిరక్షణే పోలీసుల బాధ్యత, నేరం రుజువయ్యేవరకూ నిందితుడు నిరపరాధే అనే విలువల్లో తన జీవితం సాగిందన్నారు. నిరపరాధులను జైలు పాలు చేయడం తప్పు అన్నారు. యుఎపిఎ చట్టం ఆ విలువలను తలకిందులు చేసిందన్నారు. తనకు అంతగా సాంకేతిక పరిజ్ఞానం తెలియదని, కాని ఆర్సెనాల్ అధిపతి ఇచ్చిన వివరణతో, పెగాసస్ వినియోగంపై వస్తున్న వార్తలతో తాను భీమా కోరేగాం కేసును అనుమానిస్తున్నానని, వాటి మీద విచారణ జరపడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నదో తనకు అర్థం కావడం లేదని అన్నారు.

తప్పుడు సాక్ష్యాధారాలు తయారు చేయడం తీవ్రమైన శిక్షార్హమైన నేరం అంటూ రాయ్, ఆ నేరం ఎవరు చేశారో పరిశోధించి కఠినమైన శిక్షలు విధించాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రజల మీద నిఘా వేసే, గూఢచర్యం చేసే చట్టబద్ధమైన హక్కు ఉన్నదని, కాని అది కొన్ని నిర్దిష్ట నియంత్రణలకులోబడి జరగాలని, ప్రస్తుత సందర్భంలో అటువంటి నియంత్రణలు పాటించినట్టు కనబడడం లేదని అన్నారు. బహుశా దర్యాప్తు సంస్థలు సాగించిన ఈ అక్రమాలను అరికట్టవలసిన న్యాయవ్యవస్థ కూడ మాటలకే పరిమితమవుతున్నట్టున్నదని, తన మాటలను తానే ఆచరణలోకి తేవడం లేదని రాయ్, 'మిలార్డ్, వాక్ ది టాక్' అని సూచించారు. న్యాయవితరణ వేగంగా జరగవలసి ఉందని అన్నారు. ఫాదర్ స్టాన్ స్వామి ఆరోగ్యం క్షీణించి, మరణం సంభవించడానికి మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిం8 చాలన్నారు.

పెగాసస్ స్పైవేర్ వినియోగం గురించి బైటపడుతున్న నిజాలు ఆందోళనకరమైన స్థాయిలో ఉన్నాయని, భారత రాజ్యం గూఢచార రాజ్యంగా మారుతున్నదనిపిస్తున్నదని దారాపురి అన్నారు. నిఘా చట్టాలను వివరిస్తూ, స్పష్టమైన అధికారిక అనుమతి, నిర్ణీతకాలపు నిఘా అనే కచ్చితమైన సూత్రాలను ప్రస్తుతం ఉల్లంఘించారని అన్నారు. అటువంటి స్థితిలో వ్యక్తిగత గోప్యతా హక్కుకు, భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ దుష్పరిణామానికి వ్యతిరేకంగా న్యాయవ్యవస్థలో పోరాడడంతో పాటు పెద్ద ఎత్తున ప్రజాగళం పెల్లుబకవలసి ఉందని కూడ ఆయన అన్నారు. పౌరసత్వ సవరణ చట్టం మీద నిరసన ప్రకటిస్తే తన మీద గృహ నిర్బంధం విధించారని, ఇంట్లోనే ఉండి తాను 'పౌరసత్వాన్ని కాపాడండి' అని ఫేస్ బుక్ పోస్టు పెడితే, బైట జరిగిన హింసాకాండకు కారణమని కేసు పెట్టారని, పోలీసుల చట్టవ్యతిరేక ప్రవర్తన గురించి వివరించారు.

ఆ తర్వాత, ఇటువంటి పరిణామాల వల్ల పోలీసుల మీద, నిర్ణయాధికారం ఉన్న పోలీసు ఉన్నతాధికారుల మీద ఎటువంటి ప్రభావం ఉంటుందనే ప్రశ్నకు జవాబు ఇస్తూ రెబీరో, "ఈ పరిణామాలు పోలీసులపట్ల, పోలీసు ఉన్నతాధికారుల పట్ల చాల తప్పుడు సందేశాన్ని పంపుతాయి. పోలీసు వ్యవస్థలో అత్యున్నత అధికారం ఉన్నవారు తమ అవకాశాల కోసం, పదోన్నతుల కోసం రాజకీయ నాయకత్వం చెప్పిన తప్పుడు పనులు చేస్తున్నారనే అపకీర్తి వస్తుంది. పోలీసు అధికారులు ఏ చట్టబద్ధ పాలన కోసం, ఏ న్యాయ పరిరక్షణ కోసం, ఏ సత్యాన్వేషణ కోసం నియామకమయ్యారో ఆ పనులు చేయడం లేదని సమాజం అనుకునే స్థితి వస్తుంది. వ్యవస్థ మీద నమ్మకం పోతుంది' అన్నారు.

సమావేశాన్ని నిర్వహించిన ప్రొ. అపూర్వానంద్ 2020 ఢిల్లీ హింసాకాండలో పోలీసులు బాధితుల మీదనే కేసులు బనాయించారని, ప్రత్యక్షంగా హింసను రెచ్చగొట్టిన, హింసాకాండకు బాధ్యులైనవారిని రక్షించారని ఉదాహరణలు చెప్పారు. కుట్ర సిద్ధాంతంతో పోలీసులు నేరస్తులను వదిలేసి, బాధితుల మీద, బాధితుల పక్షాన మాట్లాడే మేధావుల మీద కేసులు పెట్టడం భీమా కోరేగాం నుంచి ఢిల్లీ హింసాకాండ దాకా ఒక విధానంగా అమలు చేస్తున్నారని అన్నారు. పోలీసులు, గూండాలు మిలాఖత్తయ్యారనే అభిప్రాయం సమాజంలో బలపడితే అది పోలీసు వ్యవస్థకూ, అధికార వ్యవస్థకూ, ప్రజాస్వామ్యానికీ కూడ మంచిది కాదని అన్నారు.

దశాబ్దాల పాటు పోలీసు వ్యవస్థకు నాయకత్వం వహించిన, వయోవృద్ధులైన పోలీసు అధికారులు ఇలా న్యాయాన్యాయల గురించి మాట్లాడడం, ఒక అక్రమ కేసు నిందితులను విడుదల చేయమని అడగడం ఒక అరుదైన, ఎన్ని పరిమితులతోనైనా ఆహ్వానించవలసిన పరిణామం. నిజంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఏడు సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ జరిగిన వందలాది బూటకపు ఎన్‌కౌంటర్ల, వేలాది తప్పుడు కేసుల, చిత్రహింసల పూర్తి వాస్తవాలు తెలిసిన పోలీసు అధికారులు వందలాది మంది ఉంటారు. వారిలో ఏ ఒక్కరైనా ఎప్పుడైనా, 'ఒక దళారీ పశ్చాత్తాపం' లాగ తమ చేతులకు అంటిన నెత్తురు గురించి మాట్లాడతారా? కనీసం తమ దృష్టికి వచ్చిన ఇతర పోలీసు అధికారుల నేరం గురించి అయినా మాట్లాడుతారా? బీరువాల్లో దాచిన వాస్తవాల కంకాళాలు ఎప్పటికైనా బయటపడతాయా?

(రచయిత పాత్రికేయులు) వీ

మీ జేబులో పొంచి కూచున్న గూఢచారి

***పెగాసస్ స్పైవేర్ గురించి వార్తల నేపథ్యంలో ప్రభుత్వాలు చేస్తున్న ఈ అక్రమ గూఢచర్యపు ప్రమాదాలు ఎంత తీవ్రంగా ఉండబోతున్నాయో వివరిస్తున్నారు* అమీ గుడ్ మన్, డెనిస్ మొయినిహాన్**

మీ జేబులో ఫోనే మీ మీద నిఘా పెట్టిందా? సెల్ ఫోన్ అనేది ప్రతి ఒక్కరూ వాడుతూ ఎక్కడ బడితే అక్కడ కనబడుతున్నప్పుడు, జాతీయ భద్రత పేరుతో ఆ ఫోన్లను హాక్ చేయడానికీ, సుదూరం నుంచే ప్రజల వ్యక్తిగత గోప్యతను కొల్లగొట్టడానికీ ప్రభుత్వ నిఘా సంస్థలు అపారమైన వనరులు ఖర్చుపెడుతున్నాయి.

మీరు వాడే డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాలలో స్పైవేర్ ను (గూఢచార సాఫ్ట్ వేర్ ను) రహస్యంగా ప్రవేశపెట్టే కొత్త కొత్త సాధనాలను, సాంకేతిక పరిజ్ఞానాలను కనిపెట్టడంలో ప్రత్యేక నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తూ, ఇబ్బడి ముబ్బడి లాభాలు సంపాదిస్తున్న అనుమానాస్పద కార్పొరేషన్ల కొత్త పరిశ్రమ ఒకటి విపరీతంగా పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా కార్యకర్తలు, జర్నలిస్టులు, మానవహక్కుల కార్యకర్తలు, అసమ్మతివాదులు ఇవాళ ఈ విధంగా నిఘాకు గురవుతున్నారు. చాల సందర్భాలలో వారిని అరెస్టు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, చంపివేయడం కూడ జరుగుతున్నది. టొరంటొ విశ్వవిద్యాలయం నుంచి పనిచేసే సైబర్ సెక్యూరిటీ పరిశోధనా సంస్థ సిటిజెన్ లాబ్ ఈ వారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఎన్ ఎస్ ఒ గ్రూప్ అనే ఇజ్రాయిలీ ప్రైవేట్ కంపెనీ తయారు చేసిన పెగాసస్ అనే స్పైవేర్ ఎవరికీ తెలియకుండా, ఎవరూ గుర్తించకుండా 165 లక్షల ఆపిల్ ఐ ఫోన్లను, ఇతర ఆపిల్ పరికరాలను తన అధీనంలోకి తీసుకున్నదని తెలుస్తున్నది. అందుకు అది ఒక్క మీట కూడ నొక్కనక్కరలేని సాంకేతిక పరిజ్ఞానం తయారు చేసిందని తెలుస్తున్నది.

అలా చొరబడిన పరికరాల్లో ఉన్న సంభాషణల నుంచి, సందేశాల నుంచి, ఇమెయిల్స్ నుంచి ఫోన్ సంభాషణలవరకూ మొత్తం సమాచారం మీద ఈ స్పైవేర్ కు అపరిమిత ఆధిపత్యం వస్తుంది. ఆ ఫోన్ కు ఉండే మైక్రోఫోన్ మీద, కెమెరా మీద ఆ స్పైవేర్ కు అదుపు వస్తుంది. ఆ ఫోన్ వాస్తవంగా ఆ క్షణాన ఎక్కడ ఉన్నదో గుర్తించగలిగే స్పైవేర్ ఆ సమాచారాన్ని చేరవేయవలసినవారికి చేరవేస్తుంది.

డెమొక్రసీ నౌ న్యూస్ అవర్ లో మాట్లాడుతూ, "ఎన్ ఎస్ ఒ గ్రూప్ అనేది ఇజ్రాయిల్ నుంచి పనిచేసే ఒక కిరాయి నిఘా సంస్థ" అన్నారు సిటిజెన్ లాబ్ డైరెక్టర్ రోనాల్డ్ డీబర్ట్. "ఈ ఎన్ ఎస్ ఒ గ్రూప్ గురించి మేం మొదటిసారి 2016లో విన్నాం. అప్పుడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని మానవ హక్కుల కార్యకర్త అహ్మద్ మన్సూర్ ను లక్ష్యంగా పెట్టుకుని ఆ దేశపు ప్రభుత్వం నిఘా కార్యకలాపాలు నిర్వహించినప్పుడు అది మా దృష్టికి వచ్చింది. అప్పటినుంచీ, మేమూ, ఇతరులూ కూడ ఈ సంస్థ సాంకేతిక పరిజ్ఞానం సాగిస్తున్న విపరీతమైన దుర్వినియోగాలను నమోదు చేస్తూ వచ్చాం" అన్నారాయన.

ఎన్ ఎస్ ఒ గ్రూపు స్థాపకులు చెప్పేది మీరు నమ్మేట్టయితే, ఆ సాఫ్ట్ వేర్ ను కేవలం నేరస్తుల మీద, ఉగ్రవాదుల మీద, చిన్నపిల్లలపై లైంగిక అత్యాచారాలు జరిపే వాళ్ల మీద, అటువంటి ఇతరుల మీద మాత్రమే చట్టబద్ధంగా వినియోగిస్తున్నారని అది నమ్మబలుకుతుంది. కాని ఆ మాటపై నమ్మకం లేని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తో పాటు 155 పౌరసమాజ సంస్థలు, సాంకేతిక పరిజ్ఞాన నిపుణులు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆ నిఘా సాంకేతిక పరిజ్ఞాన అమ్మకాలను, బదిలీని, వినియోగాన్ని తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. "ఎన్ ఎస్ ఒ గ్రూప్ తయారు చేసిన స్పైవేర్ను ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనను సులభతరం చేయడానికి వాడుకుంటున్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం వ్యవస్థను దుర్వినియోగం చేయడానికి వీలు కల్పిస్తుంది... పెగాసస్ వాడకం గురించి ఇటీవల వచ్చిన ఆరోపణలు సాక్షికంగా నిజం అయినప్పటికీ, ఎంతమాత్రం శిక్షాభయం లేకుండా ప్రమాదకర రేఖను మళ్లీ మళ్లీ దాటడం జరిగిందని స్పష్టమవుతుంది" అని ఆ ప్రకటనలో రాశారు.

ఆమ్నెస్టీ ప్రస్తావించిన ఉదంతాలలో మెక్సికన్ జర్నలిస్టు సెసిలియో పినెడా బిర్తో ఉదంతం ఒకటి. ఆయనను 2017 మార్చ్ 2న కాల్చి చంపారు. ఆయనకు అంతకు ముందునుంచే హత్యా బెదిరింపులు వస్తున్నాయి. నేర ముఠాలకూ అవినీతిపరులైన స్థానిక అధికారులకూ ఉన్న మిలాఖత్తు గురించి త్వరలోనే తానొక నివేదికను బైటపెట్టనున్నట్టు ఆయన హత్య జరగబోయిన రోజు ఉదయమే ప్రకటించారు. కాగా, పెగాసస్ సాఫ్ట్ వేర్ ఉపయోగించి నిఘాకు గురిచేసిన 50,000 సెల్ ఫోన్ నంబర్ల జాబితా 2021లో విడుదల అయినప్పుడు, ఆ జాబితాలో పినెడా నంబర్ కూడ ఉంది. బైటపడిన జాబితా గురించి ఫర్బిడెన్ స్టోరీస్ కు చెందిన ఎందరో జర్నలిస్టులు, సిటిజెన్ లాబ్ కలిసి వార్తలు వెలువరించారు. ఆ జాబితాలో వందలాది మంది జర్నలిస్టుల, కార్యకర్తల పేర్లు, ఎందరో ప్రపంచ నాయకుల పేర్లు కూడ ఉన్నాయి.

"ఈ సాంకేతిక పరిజ్ఞానం అమ్మకాలను ఆపడానికి ఇప్పటికిప్పుడు మీరు ఏ చర్యలూ తీసుకోకపోతే ఇప్పుడు బైటపడిన 50,000 మందితో ఇది ఆగిపోదు, రేపు ఐదు కోట్ల మంది దీనికి లక్ష్యం అవుతారు. అది మనం ఊహించిన దాని కన్న త్వరగా, వేగంగా

ప్రజల చేతులకు బేడీలు చట్టబద్ధమేనా?

***మన దేశంలో కాని, రాష్ట్రాలలో కాని పోలీసులు చేసే నేరాలకు శిక్షలు లేవు కాని తమ హక్కుల కోసం నిరసన తెలిపే ప్రజలకు నిత్యం శిక్షలున్నాయంటున్నారు* పి. బిచ్చారెడ్డి**

పోలీసులు ప్రజల చేతులకు బేడీలు వేయడం చట్టబద్ధమేనా? చట్టబద్ధం కాకుంటే ప్రభుత్వం పోలీసులను ఎందుకు శిక్షించకూడదు. భారతదేశ ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బ్రిటిష్ వారితో పోరాడి జైళ్లకు వెళ్లి ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు. భగత్‌సింగ్, అష్ఫాఖుల్లా ఖాన్ లాంటి దేశ భక్తులు ఉరి కంభాలు ఎక్కి దేశ ప్రజలకు ప్రాణాలిచ్చారు. స్వాతంత్ర్యం సంపాదించి 74 సంవత్సరాలు దాటి 75వ సంవత్సరంలోకి అడుగు పెట్టినా ధనవంతులు, బలవంతులకు దక్కినంత స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు పేదలకు దక్కలేదు. దేశంలోని నిరుపేదలకు నేటికి బూటకపు స్వాతంత్ర్యాంగానే మిగిలింది. పేదలు తిలిసో, తెలియకో నేరాలు చేస్తే అట్టి వారిపై పోలీసులు గోరంతలు కొండంతలు చేసి కేసులపై కేసులు పెట్టి, చేతులకు బేడీలు వేసుకొని జంతువుల్లాగా కోర్టుకు తీసుకు వెళ్లి కోర్టు హాలు బయట జడ్జి కంట పడకుండా చేతులకు వేసిన బేడీలు మర్యాదగా విప్పుకొని జడ్జి ముందు హాజరు పరుస్తారు. ఇదంతా జగమెరిగిన సత్యమే. ఇటువంటి చట్ట విరుద్ధ చర్యలపై అధికార పక్షం వారు గాని, ప్రతిపక్షం వారు గాని నోరు విప్పరు.

ఎన్నికల సమయంలో ప్రజలకు డబ్బులిచ్చి ఓట్లు వేయించుకున్న ఏ రాజకీయ నాయకులు నేరస్థులు కారు. అధికారంలో ఉండి అక్రమంగా కోట్లకు కోట్లు సంపాదించడం నేరం కాదు. ప్రజలందరు త్యాగాలు చేసి సాధించిన ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? అందుకే మన చట్టాలు డబ్బున్నవారి చుట్టాలుగా మారిపోయాయనడానికి ఇలాంటి సంఘటనలు నిరంతరం మనముందు ఎన్నో కనబడుతున్నాయి. ఇలాంటి ఘటనలు చూస్తుంటే జీవించడమే నేరంగా మారుతున్నది. వాస్తవంగా చెప్పాలంటే డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారంగా సక్రమంగా న్యాయ వ్యవస్థ పనిచేస్తే దేశంలోని ఇప్పుడున్న జైలు గోడలు సరిపోవు. ధనవంతులు చేసినన్ని నేరాలు పేదవారు చేయరు. ధనిక వర్గాలకు చెందిన భూస్వాములు, పెట్టుబడిదారులంతా బాల కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడేవారే. ఈ దోపిడీ దారులంతా దోపిడీ ప్రభుత్వాలలో నేరస్థులు కారు. ఈ దోపిడీ దారులపై ఇప్పుడున్న చట్టాల ప్రకారంగా చర్య

కూడ జరగవచ్చు. దాన్ని ఆపడానికి ఉన్న ఏకైక మార్గం ఈ సాంకేతిక పరిజ్ఞాన వ్యాపారానికి అడ్డుకట్ట వేయడమే" అని అమెరికా జాతీయ భద్రతా వ్యవహారాల గుట్టు విప్పి చెప్పి సుప్రసిద్ధుడైన ఎడ్వర్డ్ స్నోడెన్ గత నెల గార్డియన్ తో అన్నారు.

సౌదీ అరేబియాలో అసమ్మతివాది, వాషింగ్టన్ పోస్ట్ విలేఖరి జమాల్ కాషోగ్గి ని ఇస్తాంబుల్ లోని సౌదీ రాయబార కార్యాలయంలో సౌదీ కిరాయి హంతకులు హత్య చేయడానికి ముందూ, ఆ తర్వాతా కూడ ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లను లక్ష్యంగా చేసుకుని పెగాసస్ వినియోగం జరిగింది.

ఎన్ ఎస్ ఒ స్పైవేర్ కు బలి అయిపోయిన మరొకరు మొరాకోకు చెందిన స్వతంత్ర జర్నలిస్టు ఒమర్ రాడి. ఆయన మొరాకన్ ప్రభుత్వం సాగించిన అవినీతి, భూఆక్రమణ, మానవహక్కుల ఉల్లంఘనల గురించి ఎంతో కాలంగా వార్తలు రాస్తున్నారు. రాడి వాడుతున్న ఐఫోన్ లో పెగాసస్ స్పైవేర్ జొరబడిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2020లో సాక్ష్యాధారాలతో సహా ప్రకటించింది.

మొరాకన్ పోలీసులు ఆయనను అరెస్టు చేయడానికి సరిగ్గా రెండు వారాల ముందు, జూలై 2020లో ఒమర్ రాడి డెమొక్రసీ నౌ తో మాట్లాడారు. "పెగాసస్ ఒక నిశ్శబ్ద కార్యక్రమం. అది ఉందని కూడ మీకు తెలియదు. అది మీ మైక్రోఫోన్ ను వాడుతుంది. అది మీ కీబోర్డ్ ను కూడ వాడగలుగుతుంది. అది మీ స్క్రీన్ ను వాడుతుంది. మీ ఫోన్ లో మీరు దాచుకున్న సమాచారాన్నంతటినీ సంగ్రహించగలుగుతుంది. నా ఫోన్ నుంచి వాళ్లు ఏమేమి, ఎంత దొంగిలించారో నాకు తెలియదు" అన్నాడాయన. ఒమర్ రాడికి ఇటీవలనే ఆరు సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

"ప్రపంచవ్యాప్తంగా ఉనికిలో ఉన్న ఎన్నో కిరాయి స్పైవేర్ కంపెనీలలో ఎన్ ఎస్ ఒ గ్రూప్ ఒకానొకటి మాత్రమే. విపరీతమైన నిధులు ఉన్న ప్రభుత్వాలు ఎక్కడికైనా వెళ్లి దుకాణంలో సరుకు కొనుక్కున్నట్టుగా ఇటువంటి సేవ పేరు మీద చలామణీ అవుతున్న నిరంకుశ సాధనాన్ని కొనుక్కోవచ్చు. ఇటువంటి డిజిటల్ గూఢచర్యపు ప్రైవేటీకరణను చరిత్రలో మనం ఎన్నడూ చూడలేదు" అన్నారు సిటిజెన్ లాబ్ అధిపతి రాన్ డీబర్ట్.

ఈ సమస్యను పరిష్కరించే సాఫ్ట్ వేర్ విడుదల చేశానని ఆపిల్ ఒక ప్రకటనలో చెప్పింది. కాని అదే పనిగా ఉండే హాకర్లు తప్పనిసరిగా ఆ డిజిటల్ డివైస్ ఆపరేటింగ్ సిస్టంలో కూడ రంధ్రాలు వెతకగలరు. పెగాసస్ మీద, అటువంటి స్పైవేర్ లన్నిటి మీద నిషేధం విధించేవరకూ, మానవహక్కుల కార్యకర్తలనూ, జర్నలిస్టులనూ, ఇతరులనూ లక్ష్యంగా పెట్టుకుని దాడులు చేస్తూనే ఉంటారు, వారి మీద నిఘా పెడుతూనే ఉంటారు, చిత్రహింసలు పెడుతూనే ఉంటారు. అరెస్టు చేస్తూనే ఉంటారు, చంపుతూనే ఉంటారు.

(డెమొక్రసీ నౌ – ఇండిపెండెంట్ గ్లోబల్ న్యూస్ అనే ప్రత్యామ్నాయ వార్తా, విశ్లేషణా సైట్ మీద ఆ సైట్ నిర్వాహకులు అమీ గుడ్ మన్, డెనిస్ మొయినిహాన్ సెప్టెంబర్ 16 న రాసిన కాలమ్) వీ

కాజ సూర్యనారాయణ స్మృతిలో...



సామాజిక కార్యకర్త కాజ సూర్యనారాయణ(80) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలో సెప్టెంబర్ 21న మృతి చెందారు. పశ్చిమగోదావరి జిల్లా శివదేవుని చిక్కాల గ్రామంలో 1936 జూలై 9న జన్మించారు. విద్యాభ్యాసం పాలకొల్లులో సాగింది. తల్లి వెంకాయమ్మ గారు సమాజంలో మార్పు కోరుతూ కమ్యూనిస్టు కార్యక్రమాలలో పాల్గొనేవారు. తల్లి ప్రోత్సాహం, ప్రభావంతో అభ్యుదయ భావాలను పెంపొందించుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఆదర్శ వివాహం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో గెజిటెడ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన జి. సూరి పేరుతో 'అగ్గిపుల్ల', 'రేపేంది' లాంటి ఎన్నో నాటక ప్రదర్శనలు ఇచ్చారు. సమాజంలోని బడుగు వర్గాలకు జరిగే అన్యాయాన్ని అరికట్టే ప్రదర్శనలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. మూఢ నమ్మకాలను, వెట్టి చాకిరిని నిర్మూలించే దిశగా ఆయన కథలు, కథానికలు రచించారు. వీక్షణం, సైన్స్ హేతువాదం, అరుణతార, భూమిక, జనశక్తి, ప్రజాసాహితి లాంటి పత్రికల్లో ఆయన రచనలు అచ్చయ్యాయి. ఈ వయసులో కూడా ఇలాంటి పత్రికలు రావాలనే ఆకాంక్షతో చందాదారులను చేర్పించి ప్రోత్సహించారు. ఆయన కలం ఆగిపోయింది గాని, కలం బలాన్ని ముందు తరాలకు అందిస్తున్న వారికి మా కృతజ్ఞతలు.

– కుటుంబ సభ్యులు

తీసుకుంటే ఇప్పుడున్న జైలు గోడలు సరిపోవు. పోలీసులు పేదలకు బేడీలు వేసుకొని కోర్టుకు తీసుకువస్తే ఎంతో మంది న్యాయవాదులు కళ్లారా చూస్తారు. కాని ఏ న్యాయవాది ప్రశ్నించడు. పోలీసులంటే న్యాయవాదులకు కూడా భయమే.

పోలీసులు పేదలకు బేడీలు వేసుకొని, తుపాకులు పట్టుకొని కోర్టులోకి రావడం లాంటి అధికారం వారికి లేదు. పోలీసులు ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడుతుంటే పోలీసులను ప్రభుత్వం చట్టం ప్రకారం ఎందుకు శిక్షించకూడదు. ప్రజాస్వామ్యం రోజు రోజుకు నామమాత్రంగా మారి పోలీసు రాజ్యంగా మారుతున్నది. ఇలాంటి దోపిడీ ప్రజాస్వామ్యంలో దోపిడీ పాలకవర్గాలకు చెందినవారు ప్రజలను ఎంత దోచుకున్నా, ఎంత మోసగించినా నేరస్థులు కారు. పేదరికానికి వ్యతిరేకంగా వివిధ ప్రజా సమస్యల సాధన కోసం పోరాడే వారిని మాత్రం దోపిడీ ప్రభుత్వాలు నేరస్థులుగా చూస్తున్నది.

ఎన్నికల సందర్భంలో చేసిన వాగ్దానాలను అమలు చేయాలని గెలిచిన నాయకులను నిలదీస్తే వీరిని మాత్రం నేరస్థులుగా చూస్తున్నది. ఆదివాసులపై హత్యాకాండకు, ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన పోలీసులపై, అగ్ర కులాలకు చెందిన వారు ఎన్ని నేరాలకు పాల్పడినా వీరిపై ఎలాంటి కేసులు నమోదు చేయరు. వీరిపట్ల ఏ ప్రభుత్వం జవాబుదారీగా ఉండదు. ప్రజలకు జవాబుదారీ తనం లేని పాలన కొనసాగుతుంటే పాలకులను రాజ్యాంగం ఎందుకు నేరస్థులుగా చూడకూడదు? జవాబుదారీ పాలన లేనంత కాలం ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం దక్కదు.

దళితులపై, వెనుకబడిన కులాల వారిపై, మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్న అగ్ర కులాల వారిపై చట్టం ప్రకారం ఏ చర్యలు తీసుకోరు. చివరికి భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ విగ్రహం మెడలో చెప్పుల దండలు వేసిన వారిపై విచారణ జరపరు, జరిపినా చర్యలు తీసుకోరు. దీనికి కారణం పేదలపై ప్రభుత్వం జవాబుదారీ తనం ఉండకపోవడమే. ప్రజాస్వామ్యం పేరిట అడుగడుగునా పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓట్లను నోట్లకు, మద్యానికి అమ్ముకున్నంత కాలం ప్రజలకు నిజమైన చట్టబద్ధ పాలన దక్కదు. ప్రజలందరికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం దక్కనంత కాలం ఏ పాలకులనైనా అడుగడుగునా నేరస్థులుగా గుర్తించి శిక్షించే రోజులు రావాలి. ఇలాంటి మార్పు కోసమే ప్రజలు చైతన్యవంతులుగా మారి భవిష్యత్ తరాల వారి కోసం పోరాడవలసిన అవసరం ఉన్నదని పేదలందరూ గుర్తించాలి. అప్పుడే ప్రజల ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

ప్రతి ఎన్నికల సందర్భంలో రాజకీయ నాయకులు ఎన్నో రకాల వాగ్దానాలపై వాగ్దానాలు చేసి, ప్రజల ఓట్లను దండుకొని గెలిచి దోపిడీ పీడకులుగా, అవినీతిపరులుగా మారి అంబేద్కర్‌నే అవమానించే విధంగా వ్యవహరిస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ముందు వీరిని శిక్షించాలి. అప్పుడే సక్రమ పాలన కొనసాగుతుంది.

దేశంలో ఇప్పటికి పది శాతం మంది ఆదివాసులు వంద రూపాయల నోటు చూడని వారు ఉన్నారు. వీరి ఆర్థిక వెనుకబాటు తనంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్లు. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకు కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అమలు పరుస్తానని ఎన్నో వేదికల మీద వాగ్దానాలు చేశాడు.

దళితుల ఓట్ల కోసం దళితులందరు ఆయన పార్టీకి ఓట్లు వేస్తే మా పార్టీ గెలిస్తే దళితున్నే మొదటి ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మపలికి ఓట్లు దండుకొని రాజ్యాధికారం చేపట్టినాడు. దళితున్ని ముఖ్యమంత్రిని చేయలేదు. దోపిడీ వర్గాలకు కీలు బొమ్మగా మారి దేశంలో దళితుల మొదటి మోసపు ముఖ్యమంత్రిగా పేరు గాంచినాడు. దళితులకు ఆచరణలో మాట తప్పిన ఈ మోసపు ముఖ్యమంత్రిని చట్టం ప్రకారంగా ఊరేగించి ప్రజా కోర్టులో శిక్షించవలసిన అవసరం ఉండేది. ఆయన బిడ్డ కవితమ్మ బతుకమ్మ ఆటలు ఆడించింది. తెలంగాణలో బతుకమ్మ ఆట అంటే భూస్వామ్య వ్యవస్థ భద్రంగా ఉండాలని భూస్వామ్య వ్యవస్థకు జేజేలు పలికింది. కాని వీటితో తెలంగాణ ప్రజలకు ఒనగూరింది ఏమీ లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుజరాత్‌లో అధికారంలో ఉన్నప్పుడు వేలాది మంది ముస్లింలను పొట్టన పెట్టుకున్నాడు. అలా అధికారంలోకి వచ్చిన మోడీ పేదవారు తినే పశు మాంసాన్ని నిషేధించాడు. పశు మాంసంపై చూపినంత శ్రద్ధ మద్యపానంపై చూపలేదు.

మద్యాన్ని ఎందుకు నిషేధం విధించలేదు? పోరాడే వారిని మాత్రం నేరస్థులుగా చూసి శిక్షిస్తుంది. పేద వర్గాల వారికంటే పాలక వర్గాల వారిని మొదటి నేరస్థులుగా గుర్తించనంతకాలం, స్వంత ఆస్తులు రద్దు అయ్యేంతవరకు ప్రజలకు నిజమైన జవాబుదారీ పాలన దక్కదు. గతంలో పాలకులు ప్రజల న్యాయమైన సమస్యల సాధన కోసం పోటీపడి ప్రజలలో పేరు ప్రతిష్ఠలు సంపాదించేవారు. నేటి పాలకులు అవినీతికి అంకితమై ప్రజలను దోచుకోవడానికి పోటీపడి ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించడానికి పోటీ పడుతున్నారు. కుల మతాలు లేని దోపిడీ రహిత సమసమాజం కోసం చైతన్యంగా అందరం ఐక్యమై పోరాడుదాం.

(రచయిత టిపిఎఫ్ సభ్యులు) వీ

అఫ్ఘనిస్తాన్: ఆగస్టు 15 తరువాతి పరిణామాలు

అఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లు అధికారంలోకి వచ్చాక వారు అమలు చేస్తామన్నదానికి, అమలు చేస్తున్నదానికి తీవ్ర వ్యత్యాసం ఉండడంతో ప్రజలు అభద్రతకు గురవుతున్నారని అంటున్నారు సంతోష్

వర్తమాన రాజకీయ భౌగోళిక చరిత్ర అనేక మలుపులు తిరుగుతున్నది. అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు సహితం ముందస్తు అంచనా వేయలేని పరిణామాలెన్నో నేడు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి దిగ్భ్రాంతికర పరిణామాల్లో అఫ్ఘనిస్తాన్ నుండి అమెరికా సైనిక నిష్క్రమణ, తాలిబాన్ల పునరాగమనం ఒకటి. 2021 ఆగస్టు 15న అఫ్ఘనిస్తాన్‌లో చరిత్ర పునరావృతమైంది. రెండు దశాబ్దాల యుద్ధం తరువాత అమెరికా సైన్యాలు అవమానకరమైన ఓటమితో అఫ్ఘనిస్తాన్ నుంచి నిష్క్రమించడంతో తాలిబాన్లు అఫ్ఘనిస్తాన్‌లో ఇస్లామిక్ ఎమిరేట్స్ ప్రభుత్వాన్ని ప్రకటించారు. 20 ఏళ్ల యుద్ధం తరువాత అధికారంలోకి వచ్చిన తాలిబాన్లు ప్రభుత్వాన్ని ఏవిధంగా నిర్వహిస్తారో అని మొత్తం ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. నాలుగు దశాబ్దాలుగా అఫ్ఘనిస్తాన్ అనేక పరిణామాలకు లోనైంది. దీనికి అంతర్గత, బాహ్య కారణాలున్నాయి. అఫ్ఘనిస్తాన్ ప్రజలు పలు రకాల దోపిడీ పీడనలకు గురయ్యారు. పేదరికం, ఆకలి, నిరుద్యోగం ప్రజల్ని వేధిస్తున్నవి. మారుతున్న ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా తాలిబాన్లు పరిపాలన శైలిని మార్చుకుంటారన్న నమ్మకం ఎవరికి లేదు. ప్రపంచంలో గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయార్థిక సామాజిక మార్పులెన్నో జరిగాయి. ప్రజల జీవనశైలిలో, ఆలోచనల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. అయినా వారి ప్రకటనలు, చర్యలు గమనిస్తే గతం పునరావృతం అవుతుందని విధితమవుతుంది.

అఫ్ఘనిస్తాన్‌లో ఆగస్టు 15న జరిగిన మార్పు అమెరికా సైన్యం వెళ్లిపోవడం, తాలిబాన్లు అధికారంలోకి రావడం పట్ల అనేక అభిప్రాయాలు వినబడుతున్నాయి. సామ్రాజ్యవాద అమెరికాను తాలిబాన్లు ఓడించారని, తాలిబాన్లు చేపట్టిన జాతీయ విముక్తి యుద్ధం విజయవంతమైందని అంటున్నారు. కొందరు తాలిబాన్లకు మద్దతు ప్రకటించాలని అంటున్నారు. నిజానికి సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ ఉద్యమంలో ప్రజాస్వామిక విప్లవం భాగంగా ఉంటుంది. తాలిబాన్లు అమెరికాతో చేసిన యుద్ధంలో ఈ అంశం ఉందా? లేదా? అన్నది గుర్తించాల్సి ఉంటుంది. అఫ్ఘనిస్తాన్ ప్రజలు అమెరికా దురాక్రమణ యుద్ధం, కీలుబొమ్మ ప్రభుత్వం అవినీతి పట్ల నిరసనలు తెలిపారు. అది పరోక్షంగా తాలిబాన్లకు ఊతం ఇచ్చింది. అంతమాత్రాన ఇది అమెరికా వ్యతిరేక అఫ్ఘనిస్తాన్ జాతీయ విముక్తి పోరాటం కాజాలదు. జాతీయ విముక్తి పోరాటం విధిగా భూస్వామ్యాన్ని, మత ఛాందసాన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేకతను ప్రదర్శిస్తుంది. ఆ ఉద్యమం జాతుల విముక్తి దిశగా, ప్రజల స్వేచ్ఛా దిశగా సాగుతుంది. మతఛాందస తాలిబాన్లు అమెరికా సామ్రాజ్యవాదులతో చేసిన పోరాటం 2001లో కోల్పోయిన అధికారాన్ని తిరిగి సాధించుకోవడానికేనని గమనించాలి.

'సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం' అన్నాడు లెనిన్. 'పీడిత దేశాలు సామ్రాజ్యవాద యుద్ధాన్ని ఓడిస్తేనే శాంతి నెలకొంటుందని' కూడ విశ్లేషించాడు. వందేళ్ల కింద బ్రిటిష్ సామ్రాజ్యవాదం బలహీన పడింది. అటువంటి స్థితి ఇప్పుడు అమెరికాకు ఏర్పడింది. బ్రిటిష్ సామ్రాజ్యం 1947లో భారత దళారీ బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గాలకు అధికారం బదిలీ చేసినట్లు, ఇప్పుడు అమెరికా అఫ్ఘనిస్తాన్‌లో అధికారాన్ని తాలిబాన్లకు బదిలీ చేసింది. బ్రిటిష్ స్థానంలో పలు సామ్రాజ్యవాద దేశాలు భారత్‌లోకి చొరబడ్డట్లు, ఇప్పుడు అఫ్ఘనిస్తాన్‌లో అమెరికా పెట్టుబడులకు తోడు చైనా, రష్యా దేశాల పెట్టుబడులు చొరబడుతాయి. మావో 'దేశాలు స్వాతంత్ర్యాన్ని, జాతులు విముక్తిని, ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటారని' అన్నారు.

ఈ సిద్ధాంత వెలుగులో తాలిబాన్లను, ఆగస్టు 15 సంఘటనను పరిశీలించవల్సి ఉంటుంది. నిజానికి దోహాలో 2020 ఫిబ్రవరి 29న అమెరికా-తాలిబాన్ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారమే తాలిబాన్లకు అధికార మార్పిడి జరిగింది. దీనికి ఖతార్, పాకిస్తాన్ దేశాలు మధ్యవర్తిత్వం వహించాయి. ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్ తాలిబన్ వ్యవస్థాపక సభ్యుడు. అమెరికా అనుకూల వ్యక్తి. శాంతి చర్చల్లో కీలక పాత్ర పోషించారు. అయితే అమెరికా, తన మిత్ర దేశాలపైన ఎలాంటి తీవ్రవాద చర్యలు అఫ్ఘనిస్తాన్ నుంచి జరుగకుండా చూడాలి. అలాగే తాలిబాన్లు ఏర్పరచబోయే ప్రభుత్వం అన్ని వర్గాలకు, అన్ని జాతులకు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చి సమ్మిళిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఒప్పందంలో పేర్కొన్నారు.

అఫ్ఘనిస్తాన్ సామాజికార్థిక స్థితి:

అఫ్ఘనిస్తాన్ అత్యధికం పర్వత ప్రాంతం. అఫ్ఘనిస్తాన్ భౌగోళిక విస్తీర్ణం ఆరున్నర కోట్ల హెక్టార్లు కాగ వ్యవసాయ యోగ్యమైన భూమి 78 లక్షల హెక్టార్లు మాత్రమే. అఫ్ఘనిస్తాన్ బహుళజాతి సమాజం. దేశం అనేక ఆదివాసి గిరిజన తెగలకు నిలయం. దేశ జనాభాలో అనేక జాతి, భాషా సమూహాలున్నాయి. దేశంలో దాదాపు పదహారు ప్రధాన తెగలున్నాయి. అవి పష్తూన్, తాజిక్, హజారా, ఉజ్బెక్, ఐమాక్, తుర్క్మెన్, బలూచ్, పాషై, నూరిస్తానీ, గుజ్జర్, అరబ్, బ్రాహులు, కిజిల్‌బాష్, పమిరి, క్లిరిజ్, సదాత్ తెగలు. జనాభాలో పష్తూనులు 42 శాతం ఉంటారు. రెండవ అతిపెద్ద జాతి తాజిక్, వీరు జనాభాలో 27 శాతం వరకు ఉంటారు. మూడవది హజారా, వీరు జనాభాలో 10 శాతం వరకు ఉంటారు. నాల్గవది ఉజ్బెక్, వీరు జనాభాలో 9 శాతం వరకు ఉంటారు. అఫ్ఘనిస్తాన్ జనాభా దాదాపు నాలుగు కోట్లు. వీరిలో 99 శాతం ముస్లింలు. వీరిలో 90 శాతం సున్నీ మతాచారాన్ని పాటిస్తారు. మిగిలిన 10 శాతం షియా ముస్లింలు. షియా, సున్నీలు శతాబ్దాలుగా సహజీవనం చేస్తున్నారు. అయితే వీరి మధ్యన

సిద్ధాంతం, ఆచారాలు, చట్టం విభేదిస్తాయి.

అఫ్ఘనిస్తాన్ జనాభా 2020 చివరి నాటికి 3 కోట్ల 73 లక్షలు ఉంది. వర్గపరంగా అఫ్ఘనిస్తాన్ సమాజాన్ని గమనిస్తే అక్కడ యుద్ధ ప్రభువులు, భూస్వాములు, బూర్జువాలు, పెటి బూర్జువాలు ఉన్నారు. ఆధిపత్యం, అధికారం గత నాలుగు దశాబ్దాలుగా ఆ వర్గాలే చలాయిస్తున్నాయి. రష్యాతో ముజాహిదీన్లు చేసిన యుద్ధం వల్ల గానీ, దేశంలో అధికారం కోసం వివిధ వర్గాల మధ్య జరిగిన అంతర్యుద్ధం వల్లగానీ, తాలిబాన్లు అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా చేసిన యుద్ధం వల్లగానీ అఫ్ఘనిస్తాన్ సామాజిక, ఆర్థిక స్థితిలో చెప్పుకోదగ్గ మౌలిక మార్పులు ఏమి రాలేదు. ఇప్పటికి భూస్వామ్యం, దళారీ బూర్జువా వర్గం, ముస్లిం ఛాందసవాద, తీవ్రవాద గ్రూపులు అనేకం ఉనికిలో ఉన్నాయి. సోషల్ సామ్రాజ్యవాద రష్యా, సామ్రాజ్యవాద అమెరికా, ఇప్పుడు సోషల్ సామ్రాజ్యవాద చైనాల ప్రభావం పరోక్షంగా అఫ్ఘనిస్తాన్ సమాజంపై ఉంది. అందువల్ల అఫ్ఘనిస్తాన్ అర్ధ భూస్వామ్య, అర్ధవలస దేశంగానే ఉంది. ఇప్పుడు అఫ్ఘనిస్తాన్ ఆకలితో అలమటిస్తోంది.

హజారా ముస్లింలు షియాలు, అఫ్ఘనిస్తాన్‌లో వీరు చారిత్రకంగా అణచివేతకు గురవుతున్నారు. హిందువులు, సిక్కులు జనాభాలో ఒక శాతం లోపే. దేశంలో వీరి జనాభా 40 లక్షల వరకు ఉంటుంది. అత్యధికులు నిరక్షరాస్యులు, పేదలు, అధికారానికి వెలుపల ఉన్నారు. మానవాభివృద్ధి సూచీలో 189 దేశాల్లో అఫ్ఘనిస్తాన్ 169 స్థానంలో నిలిచింది. తాలిబాన్ల హింసకు భయపడి దేశం విడిచి హజారా షియాలు పాకిస్తాన్ క్వెట్టాలో ఆశ్రయం పొందుతున్నారు. పష్తూన్ జాతివాళ్లు వ్యాపారాల్లో, ఉద్యోగాల్లో, నాయకత్వంలో అగ్రస్థానంలో ఉండి ఆధిపత్యం చేస్తున్నారు. అఫ్ఘనిస్తాన్ సహజ ఖనిజ సంపదకు నిలయమే కాదు, భౌగోళికంగా మధ్య ఆసియాలో కీలకమైన ప్రాంతం. ప్రపంచంలో అరుదైన విలువైన ఖనిజం లిథియం నిల్వలు అపారంగా ఉన్నాయి. అయినా నాలుగు దశాబ్దాలుగా సామ్రాజ్యవాద యుద్ధాలు, అంతర్యుద్ధాలతో అఫ్ఘనిస్తాన్ ఆర్థికంగా చితికిపోయింది. నిరుద్యోగం, పేదరికం, ఆకలి అధికంగా ఉంది. విదేశీ నిధులొస్తేనే రోజు గడవని దుస్థితి నేడు అఫ్ఘనిస్తాన్‌లో ఉంది.

అపార ఖనిజ వనరులున్న అఫ్ఘనిస్తాన్:

అఫ్ఘనిస్తాన్ ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో వ్యూహాత్మకంగా ఎంతో కీలక స్థానంలో ఉంది. అఫ్ఘనిస్తాన్‌కు ఉత్తరాన తుర్కుమెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, ఈశాన్య భాగాన చైనా, తూర్పున ఇండియా, పడమట సరిహద్దున ఇరాన్ ఉన్నాయి. రష్యాకు ప్రత్యక్షంగా సరిహద్దు లేకపోయినా తుర్కుమెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్ ద్వారా సంబంధాల్ని కలిగి ఉంది. ప్రపంచంలోని అత్యధిక ఇంధన వనరులున్న పశ్చిమాసియా, మధ్య ఆసియా, దక్షిణాసియాల మధ్యలో అఫ్ఘనిస్తాన్ ఉంది. మధ్య ఆసియా దేశాలైన కజికిస్తాన్, తజికిస్తాన్ దేశాలలో లక్షల కోట్లు విలువచేసే సహజవాయువు చమురు నిక్షేపాలను తరలించుకోవడానికి అఫ్ఘనిస్తాన్ రహదారిగా ఉపయోగ పడుతుంది. పైగా అఫ్ఘనిస్తాన్‌లో ఇనుము, రాగి, కోబాల్ట్‌లతోపాటు ఆధునిక పరిశ్రమలకు ఉపయోగపడే కీలకమైన లిథియం లాంటి వనరులు కూడా ఉన్నాయి. లాప్‌టాప్‌లు, బ్లాక్‌బెరీల బ్యాటరీల తయారీకి అత్యవసరమైన లిథియం వనరులు అఫ్ఘనిస్తాన్‌లో ఉండటంతో 'లిథియం సౌదీ అరేబియా' అంటూ అఫ్ఘనిస్తాన్‌కు పేరు కూడా వచ్చింది.

ఇరాన్ గుండా ఇరాక్, సిరియా, జోర్డాన్, లెబనాన్, ఇజ్రాయిల్ దేశాలకు చేరుకోవడం తేలిక. పర్షియన్ గల్ఫ్ దాటితే చేరువలోనే అరేబియా ద్వీపకల్పం ఉంది. ఇరాన్‌కు ఉత్తరాన చమురు, గ్యాస్ నిల్వలున్న కాస్పియన్ సముద్రం ఉంది. తూర్పు నుంచి దక్షిణ సరిహద్దు వరకు విస్తరించిన పాకిస్తాన్ భూభాగం ద్వారా ఇండియా సహా దక్షిణాసియా, హిందూ మహాసముద్ర ప్రాంతాలు దగ్గరవుతాయి. చరిత్ర ప్రసిద్ధమైన చైనా సిల్క్‌రోడ్డు ఈ కనుమల నుంచే ఐరోపాను కలుపుతోంది. ప్రపంచాధిపత్యం కోసం అఫ్ఘనిస్తాన్‌లో తిష్టవేసి ఇండియా, పాకిస్తాన్‌లను తన అదుపులో ఉంచుకొని అటు రష్యా, ఇటు చైనాలకు చెక్ పెట్టడానికి తోడ్పడుతుందనేది ఆనాటి అమెరికా అంచనా. అలాగే పశ్చిమాసియాలో చమురు, సహజవాయువు వనరులపై ఆధిపత్యం చెలాయించడం కూడా అమెరికా వ్యూహం. ఈ లక్ష్య సాధనలో అఫ్ఘనిస్తాన్ కీలకపాత్ర పోషిస్తుంది. అమెరికా తన దిగుమతులలో 64 శాతం మొత్తాన్ని అంటే రోజుకి 25.8 మిలియన్ బ్యారెల్ ముడి సరుకును అఫ్ఘనిస్తాన్ మీదుగా పొందుతుంది. చమురు సహజవాయువుల ఎగుమతిని మధ్య ఆసియా నుండి అరేబియా సముద్రానికి రవాణాచేసే సౌలభ్యం భౌగోళికరీత్యా అఫ్ఘనిస్తాన్ కలిగి ఉంది.

షరియా చట్టం ప్రకారమే పాలన:

తాలిబాన్లు కాబూల్‌ను స్వాధీనం చేసుకున్న వెంటనే 'ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ అఫ్ఘనిస్తాన్'గా మార్చారు. ఇక మీదట అఫ్ఘనిస్తాన్‌లో ఇస్లామిక్ వ్యవస్థే కొనసాగుతుందని, షరియా చట్టం ప్రకారమే పాలన కొనసాగుతుందని తాలిబాన్లు స్పష్టం చేశారు. తాము నెలకొల్పే వ్యవస్థకు అనుగుణంగానే తమ జీవితాలను అఫ్ఘనిస్తాన్ ప్రజలు క్రమబద్ధీకరించుకోవాలని పేర్కొన్నారు. ఇస్లామిక్ ఎమిరేట్ పేరుతో సెప్టెంబర్ 7న తాత్కాలిక ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం... తాలిబాన్లు తమ పరిపాలన ఎలా ఉంటుందో స్పష్టం చేశారు. 1996-2001 మధ్య కూడా తాలిబాన్లు షరియా చట్టం ప్రకారమే పాలన చేశారు. మహిళల హక్కులను కాలరాచారు. బహిరంగంగా ఉరి వేయడం... కాళ్లు చేతులు నరికేయడం లాంటి శిక్షలు అమలు చేశారు. ఇప్పుడు కూడా అదే షరియా చట్టం అమల్లో ఉంటుందని తాలిబన్ సర్వోన్నత నేత మౌల్వీ హిబ్కెతుల్లా అఖుంద్‌జాదా పేరుతో విడుదలైన ప్రకటన పేర్కొంది. 'ఎవరూ భవిష్యత్తు గురించి ఆందోళన చెందవద్దు. అన్ని సమస్యలను సరైన మార్గంలో పరిష్కరిస్తాం. గత 20 ఏళ్లుగా రెండు లక్ష్యాలతోనే పనిచేశాం. అఫ్ఘనిస్తాన్ గడ్డపై నుంచి విదేశీ సేనలను పంపించి వేయడం ఒకటి కాగా... దేశంలో పూర్తి స్థాయి సుస్థిర ఇస్లామిక్ వ్యవస్థను ఏర్పాటు చేయడం రెండోది. దీని ఆధారంగా భవిష్యత్తులో దేశ పాలన, ఆఫ్ఘాన్ల జీవితాలను ఇస్లామిక్ చట్టమైన షరియాను అనుసరించి క్రమబద్ధీకరిస్తాం' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆపద్ధర్మ ప్రభుత్వం:

అఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకున్న మూడు వారాల తర్వాత సెప్టెంబర్ 7న తాలిబాన్లు ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని ప్రకటించారు. మొదట్లో అన్ని జాతులకు, మహిళలకు తమ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉంటుందని తాలిబాన్లు చెప్పినా అంతిమంగా తమ ముఠాలో శక్తివంతమైన 'రహబరీశూరా' విభాగానికి అధినేతగా ఉన్న ముల్లా మొహమ్మద్ హసన్ అఖుండ్‌ను ప్రధానమంత్రిగా

నియమించారు. రాజకీయ విభాగపు అగ్రనేత ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌కు ఉపప్రధాని పదవి దక్కింది. ఘని బరాదర్ దేశ అధ్యక్షుడు కావడాన్ని హక్కాని నెట్‌వర్క్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో తాలిబాన్ల హక్కాని నెట్‌వర్క్ మధ్యన ఆదిలోనే అధికార పంపిణీలో తీవ్ర విభేదాలు ఏర్పడ్డాయి. ఆపద్ధర్మ ప్రభుత్వం మొత్తం 33 మందితో తాత్కాలిక కేబినెట్ రూపుదిద్దుకుంది. వీరిలో 29 మంది పష్తూన్ జాతికి చెందిన వారే, తాలిబనేతరులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించాలంటూ అమెరికా తదితర పశ్చిమ దేశాల సూచనలను తాలిబాన్లు ఏమాత్రం ఖాతరు చేయలేదు. హక్కానీ నెట్‌వర్క్ తీవ్రవాద సంస్థ అధినేత సిరాజుద్దీన్ హక్కాని ఆపద్ధర్మ ప్రభుత్వంలో కీలక స్థానం దక్కించుకున్నారు. కేబినెట్‌లో మహిళలకు, మైనారిటీ జాతులకు స్థానం దక్కలేదు. అఫ్ఘనిస్తాన్‌లో నూతన ఇస్లామిక్ ప్రభుత్వం ఏర్పడిందని తాలిబాన్లు ప్రకటించారు. ఏది ఏమైనా ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాదు. ఆయుధ బలంతో స్వయం ప్రకటిత ప్రభుత్వం తప్ప ప్రజాప్రభుత్వం కాలేదు. అఫ్ఘనిస్తాన్‌లో ప్రభుత్వ మార్పుతో తాలిబాన్లకే స్వేచ్ఛ, ప్రజలకు మాత్రం కాదని గుర్తించాలి.

ప్రభుత్వాధికార పంపిణీలో విభేధాలు:

ముల్లా మహమ్మద్ హసన్ అఖుంద్‌ను ప్రధానమంత్రిగా నియమించడం ఉప ప్రధానిగా నియామకం పొందిన తాలిబన్ సహ వ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌కు ఈ తరహా ప్రభుత్వ కూర్పు ఏ మాత్రం ఇష్టం లేనట్లు తెలుస్తోంది. ఈ విషయమై హక్కానీలతో బరాదర్‌కు మాటల యుద్ధం జరిగిందని, మనస్థాపానికి గురైన ఆయన కాబూల్‌ను విడిచి వెళ్లిపోయి అజ్ఞాతంలో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అఫ్ఘనిస్తాన్ ఉపప్రధాని అబ్దుల్ ఘనీ బరాదర్ కొద్దిరోజులుగా ఎక్కడా కనిపించడం లేదు. తాలిబాన్ల మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా జరిగిన ఘర్షణలో బరాదర్ గాయపడి, అనంతరం మరణించినట్లు స్థానిక మీడియాలో పలు వార్తలు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలోనే ఆయన స్పందించారు. తనకేమీ కాలేదని, క్షేమంగానే ఉన్నట్లు ఓ ఆడియో మెసేజ్ ద్వారా వెల్లడించారు. అయితే ప్రభుత్వంలో హక్కానీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం నచ్చని బరాదర్ అసంతృప్తితో కాందహార్‌కు వెళ్లి అక్కడ అజ్ఞాతంలో ఉంటున్నట్లు సమాచారం.

హమీద్ కర్జాయ్, అబ్దుల్లా అబ్దుల్లా వంటి తాలిబానేతర నేతలకు ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇస్తామని దోహా ఒప్పందం ఇదివరకే ప్రకటించింది. తమ ప్రభుత్వ ఏర్పాటులో ఇతర దేశాలు జోక్యం చేసుకోబోవని పేర్కొంది. అయితే ఇది సాధ్యం కాలేదు. ఇస్లామిక్ ఎమిరేట్స్ ఆఫ్ అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వ ఏర్పాటులో పాకిస్తాన్ కలుగజేసుకొంది. పాక్ ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ అహ్మద్ అఫ్ఘనిస్తాన్‌కు వెళ్లి అక్కడి ప్రభుత్వ ఏర్పాటులో పావులు కదిపారు. ప్రధాన శాఖలు హక్కానీలకు కేటాయించేలా మంతనాలు చేశారు. దీంతో హమీద్ కర్జాయ్, అబ్దుల్లా అబ్దుల్లా నేతలకు చోటు దక్కలేదు. ఈ విషయంలో పాక్ జోక్యంపై దోహా బృందం సైతం అసంతృప్తిగానే ఉంది. జనాభాలో నాల్గవ వంతు ఉన్న తజకీ జాతికి, పదిశాతంగా ఉన్న హజారా జాతికి ప్రభుత్వంలో చోటు దక్కలేదు. అదే సమయంలో శాంతియుత అధికార బదిలీ కొరకు ఏర్పాటు చేసిన కమిటీ నాయకుడు ఘనీ బరాదర్‌ను అమెరికా సిఐఎ డైరెక్టర్ విలియం బర్న్స్ ఆగస్టు 31న రహస్యంగా కలిశారు.

మహిళలు పిల్లల్ని కనడానికే మంత్రి పదవులకు కాదు:

అఫ్ఘనిస్తాన్‌ను కైవసం చేసుకున్న తరువాత తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలోనే తాలిబన్ అధికార ప్రతినిధి జబీవుల్లా ముజాహిద్ తమ వైఖరిని సుస్పష్టంగా వెల్లడించారు. 'ఇస్లామిక్ చట్ట పరిమితులకు లోబడి' తాము మహిళల హక్కులను రక్షిస్తామన్నారు. 1990ల నాటికి ఇప్పటికి తమ మత విశ్వాసాలలో మార్పేమీ లేకున్నా, అప్పటితో పోలిస్తే ఇప్పుడు కొంత అనుభవం వచ్చిందని మాత్రం చెప్పారు. దీన్నిబట్టే వాళ్లు మహిళలకు ఇవ్వబోయే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఏపాటివో వెల్లడవుతోంది. షరియా అనేది ఇస్లాంలోని చట్టబద్ధమైన విధానం. ఇది కొన్ని నైతిక నిబంధనలతో కూడి ఉంటుంది. రోజువారీ జీవనంతో పాటు మతపరంగా తప్పనిసరిగా చేయాల్సిన పనులు, వ్యక్తిగత నమ్మకాలకు సంబంధించి కూడా ఇందులో కఠినమైన నిబంధనలు ఉంటాయి. మహిళలను షరియా చట్టం పురుషులతో సమానంగా గుర్తించదు.

అఫ్ఘనిస్తాన్ మహిళలు కేవలం పిల్లల్ని కంటే చాలని... వారికి మంత్రి పదవులు అనవసరమని తాలిబాన్ల అధికార ప్రతినిధి సయ్యద్ జెక్రుల్లా హాషిమి అన్నారు. మహిళలు మంత్రులు కాలేరు. ఇలాంటి బాధ్యత వారికి అప్పగిస్తే... తలపై మోయలేనంత బరువు మోపినట్లే అవుతుంది. వారు పిల్లలకు జన్మనిస్తే చాలు. తాలిబాన్ సర్కారులో తమకు స్థానం కల్పించాలని కోరుతూ అక్కడి మహిళలు నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సెప్టెంబర్ 7న అఫ్ఘనిస్తాన్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తాలిబాన్లు మంత్రివర్గంలో మహిళలకు చోటు కల్పించనందుకు సామాజిక మాధ్యమాల్లో జోరుగా చర్చ సాగుతోంది. మహిళా నిరసనకారులు దేశంలోని మహిళందరికీ ప్రాతినిధ్యం వహించలేరు అని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు సగభాగం కదా... అనే ప్రశ్నలకు తాము అలా భావించడం లేదన్నారు. 'మహిళలకు చోటిచ్చి గత 20 ఏళ్లుగా మా కార్యాలయాల్లో జరిగింది వ్యభిచారమేగా' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

తాలిబాన్లు సంగీతాన్ని పూర్తిగా నిషేధించారు. గతంలో వాళ్ల పాలన ఉన్నప్పుడు పార్టీలలో సంగీతం వినిపించినా, నృత్యాలు చేసినా సంబంధిత వ్యక్తులకు శిక్షలు విధించారు. మహిళలు బహిరంగ ప్రదేశాల్లో మాట్లాడాలన్నా కొత్తవారికి వినిపించనంత నెమ్మదిగా మాట్లాడాలి. మహిళలు ఎత్తుమడమల చెప్పులు (హై-హీల్స్) వేసుకోకూడదు. నడిచేటప్పుడు చెప్పుల నుంచి శబ్దం రాకూడదు. ఇళ్ల వద్ద బాల్కనీల్లోనూ కూర్చోకూడదు. వార్తాపత్రికలు, పుస్తకాలు, పోస్టర్లలో మహిళల చిత్రాలు ప్రచురించడం నిషిద్ధం. అఫ్ఘనిస్తాన్‌లో సంగీత కళాకారుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. "తాలిబాన్లతో మాకు శత్రుత్వమేమీ లేదు. వారిని సోదరులుగానే భావిస్తున్నాం. కానీ మా వృత్తి వారికి నచ్చదు కాబట్టి వారి పాలనలో మాకు రక్షణ ఉండదు" అని ఆజ్మల్ అనే ఓ గాయకుడు చెప్పుకొచ్చారు. అఫ్ఘనిస్తాన్‌లోని బగ్లాన్ ప్రావిన్సులో ఫవాద్ అందరాబీ అనే జానపద కళాకారుడిని తాలిబాన్లు ఇటీవల దారుణంగా కాల్చి చంపారు. అప్పటి నుంచి కళాకారుల్లో భయాందోళనలు మరింత పెరిగాయి.

పాక్ వ్యతిరేక నిరసనలు:

అఫ్ఘనిస్తాన్ వ్యవహారాల్లో పాక్ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ, తమ దేశ అంతర్గత వ్యవహారాల్లో పాకిస్తాన్ జోక్యంపై అఫ్ఘన్లు నిప్పులు చెరుగుతున్నారు. కాబూల్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం వద్ద సెప్టెంబర్ 7న పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పాకిస్తాన్ సర్కార్,

ఆ దేశ నిఘా విభాగం ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)కి వ్యతిరేకంగా నినదించారు. పంజ్‌షీర్ ప్రావిన్స్‌పై పాక్ యుద్ధ విమానాలు దాడులకు పాల్పడ్డాయని ఆరోపించారు. 'పాకిస్థాన్ నశించాలి', 'నిర్బంధం మాకొద్దు', 'వెనుకుండి ఒకరు ఆడించే కీలుబొమ్మలాంటి ప్రభుత్వం మేము కోరుకోవట్లేదు', 'మాకు స్వేచ్ఛ కావాలి, అల్లా అక్బర్' అంటూ గళమెత్తారు. పాక్ ఎంబసీలోని సిబ్బంది వెంటనే అఫ్ఘనిస్తాన్ వదిలి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనల్లో మహిళలు కూడా పెద్దయెత్తున పాల్గొన్నారు. దీంతో ఆగ్రహించిన తాలిబాన్లు... నిరసనకారులను చెదరగొట్టేందుకు గాల్లోకి కాల్పులు జరిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాబూల్‌తో పాటు, బల్?, డ్కెకుండీ ప్రావిన్సులలో కూడా పాక్ వ్యతిరేక నిరసనలు హోరెత్తాయి.

తాలిబాన్ల హింసాత్మక ఘటనలు:

ఎవరిపైనా ప్రతీకార దాడులు చేయబోము అందరికి క్షమాభిక్ష పెట్టాం అని తాలిబాన్లు ప్రకటించారు. మానవహక్కులను గౌరవిస్తాం, మహిళలు చదువుకోవచ్చు, ఉద్యోగాలు చేయొచ్చు అంటూ ఆగస్టు 15న ప్రకటన చేసిన తాలిబాన్లు మరుసటి రోజున కర్జాయ్ విమానాశ్రయం వద్ద జరిపిన కాల్పుల్లో 12 మంది మరణించారు. ఆగస్టు 19 అఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రదర్శనల్లో జాతీయ జెండా ఎగురవేసిన వారిపై జరిపిన కాల్పుల్లో ఏడుగురు మరణించారు. పంజ్‌షీర్ లోయలో తాలిబాన్లు పట్టు సాధించారన్న వార్త రాగానే జరుపుకున్న ఉత్సవాల్లో జరిపిన కాల్పుల్లో 17 మంది మరణించారు. ఘనీ ప్రభుత్వంలో పనిచేసిన మిలటరీ, పోలీస్, ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు... అమెరికా, నాటో సైన్యానికి సహకరించిన వ్యక్తులు, జర్నలిస్టులు టార్గెట్‌గా దాడులు చేశారు. ఇంటింటికి వెళ్లి సోదాలు చేస్తున్నారని యుఎన్ ఇంటెలిజెన్స్ పేర్కొంది. జర్మనీ ప్రభుత్వ మీడియా సంస్థ డీ డబ్ల్యూ (డ్యూ చేవిల్లే) తరఫున అఫ్ఘనిస్తాన్‌లో పనిచేసిన ఓ జర్నలిస్టు కోసం వెతికిన తాలిబాన్లు ఆయన దొరకక పోవడంతో ఆయన బంధువుల్ని కాల్చి చంపారు. తుర్కుమెనిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న బాగ్దిద్ ప్రావిన్స్ చీఫ్ హాజీ మల్లాను తాలిబాన్లు కాల్చి చంపారు.

ఘజ్నీ ప్రావిన్స్‌లో 9 మంది హజారా మైనారిటీ ప్రజలను కాల్చి చంపారు. ఆగస్టు 29న జానపద గాయకుడు ఫవాద్ అంద్రాబిని ఈశాన్య బగ్లాన్ ప్రావిన్స్‌లో కాల్చి చంపారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యక్షుడు అమ్రూల్లా సలేహు తమ్ముడు రోహుల్లా అజీజ్‌ని సెప్టెంబర్ 11న కాల్చి చంపారు. అఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్, హెరాత్‌లలో భారత రాయభార కార్యాలయాన్ని లూటీ చేశారు. ప్రభుత్వ మీడియా విభాగాధిపతి దవా ఖాన్ మెనపాల్‌ను తాలిబాన్లు చంపారు. విలేకర్లను కొట్టడం, చంపడం జరుగుతుంది. మరోవైపు ఐఎస్-కె తీవ్రవాదులు ఆగస్టు 26న విమానాశ్రయంలో పేలిన మానవ బాంబులు, సెప్టెంబర్ 18న జలాలబాద్‌లో వరుసగా జరుగుతున్న మందుపాతరల పేలుళ్ల వల్ల పదుల సంఖ్యలో మరణించారు, వందల్లో గాయపడ్డారు. పై ఘటనలు చూస్తే తాలిబాన్ల మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమవుతున్నది.

తాలిబాన్ల మాటల్లో నిజం లేదు:

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తాలిబాన్లకు వివిధ జాతులు సహకరించాయి. ఇప్పుడు అధికారంలోకి రాగానే విబేధాలు స్పష్టమవుతున్నాయి. ప్రధానంగా తాలిబాన్లకు-హక్కానీ నెట్‌వర్క్ మధ్య అధికార కుమ్ములాట ప్రారంభమయింది. ఒకవైపు బరాదర్ తాలిబనేతర్లతో చర్చలు జరుపుతుండగా మరోవైపు పాకిస్తాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) చీఫ్ ఫైయిజ్ హమీద్ అఫ్ఘనిస్తాన్ మాజీ ప్రధాని గుల్బుద్దీన్ హెక్మత్యార్‌తో సెప్టెంబర్ 6న కాబూల్‌లో సమావేశం కావడం విశేషం. దేశవ్యాప్తంగా మహిళలు, మైనారిటీలు ప్రభుత్వంలో తమకు భాగస్వామ్యం కల్పించాలని ఆందోళనలు చేశారు. తాలిబాన్ల నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ పంజ్‌షీర్ ప్రావిన్స్‌లో ఏకంగా సాయుధ పోరాటమే చేస్తున్నారు. అఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్ని తాలిబాన్లు స్వాధీనం చేసుకున్న మరుసటి రోజు నుంచి ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్(ఐఎస్-కె) మద్దతుదారులు తాలిబన్ వ్యతిరేక ప్రచారాన్ని క్రమంగా పెంచుతూ వస్తున్నారు. ఆగస్టు 19న తాలిబాన్లను అమెరికా తొత్తులుగా, తోదుదొంగలుగా అభివర్ణిస్తూ అఫ్ఘనిస్తాన్ పరిణామాలపై ఐఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అనంతరం తాలిబన్ వ్యతిరేక ప్రచారం జోరందుకుంది. ఏదో ఒకచోట దాడులు చేస్తూనే ఉంది. రాకెట్ దాడులు, మందుపాత్రలు పేల్చడం జరుగుతోంది.

ముగింపు :

అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ నుంచి అఫ్ఘనిస్తాన్ ప్రస్తుతానికి బయట పడింది. అయితే తాలిబాన్ల పాలన అఫ్ఘనిస్తాన్ సమాజాన్ని ఎక్కడికి తీసుకు వెళ్తుంది? అంటే మధ్య యుగాల నాటి అనాగరిక ఛాందసవాదానికి తీసుకెళ్తుందని 45 రోజుల పాలనలో జారీచేసిన వారి ఫత్వాలు, హింసాత్మక చర్యలు తెలియజేస్తున్నాయి. ఏ మతధర్మం మహిళలను పురుషులతో సమానంగా చూడదు. మరీ తాలిబాన్లు అయితే మహిళల పట్ల చాల అనాగరికంగా వ్యవహరిస్తున్నారు. అడుగడుగునా వారిపైన ఆంక్షలు, శిక్షలు, హత్యలు సాధారణ ప్రక్రియ. ఏ మత రాజ్యమైన ఆధునికతకు, ప్రగతికి, సమానత్వానికి విరుద్ధం. మానవ స్వేచ్ఛకు, మానవ హక్కులకు, ప్రగతిశీల సృజనాత్మక ఆలోచనలకు విఘాతం కలిగిస్తుంది. తాలిబాన్ల ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ఉంటుందని అనుకోవడానికి వీలులేదు. గత 45 రోజుల పాలన వారి వికృతత్వాన్ని, ప్రజాస్వామ్య వ్యతిరేకతను స్పష్టం చేస్తోంది. సెప్టెంబర్ 7న 33 మందితో ప్రభుత్వాన్ని ప్రకటిస్తే ఈనాటికి ప్రమాణ స్వీకారం చేయలేదంటే వారిలో అంతర్గత ఘర్షణ ఎంత తీవ్రంగా ఉందో విధితమవుతుంది.

తాలిబాన్ల పాలనలో మహిళలకు, జాతులకు, మైనార్టీలకు హక్కులు మృగ్యం కానున్నాయి. ఫలితంగా వ్యక్తి స్వేచ్ఛ, ఆధునిక జీవన విలువలు సంక్షోభంలో పడుతాయి. మరోవైపు అఫ్ఘనిస్తాన్‌లో అమెరికా సామ్రాజ్యవాద స్థానాన్ని సోషల్ సామ్రాజ్యవాద చైనా భర్తీ చేయనుంది. పరోక్షంగా అమెరికా, రష్యాలు జోక్యం చేసుకుంటాయి. ఫలితంగా అఫ్ఘనిస్తాన్‌లోని వివిధ ప్రతిఘాత శక్తుల మధ్య వైరుధ్యాలను అవి తీవ్రతరం చేసి అఫ్ఘనిస్తాన్‌లో అంతర్-సామ్రాజ్యవాద శత్రుత్వానికి కార్యక్షేత్రంగా మారే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాలిబాన్ల అభివృద్ధి నిరోధక స్వభావం వారిని ప్రజల నుండి మరింత దూరం చేస్తుంది. మరోవైపు ఇస్లామిక్ స్టేట్ ఖొరాసస్ (ఐఎస్-కె) తాలిబాన్లను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోంది. దీంతో రాజ్యహింస, ఐఎస్-కె తీవ్రవాదుల హింస మధ్య సాధారణ ప్రజలు సమిధలయ్యే ప్రమాదం ఉంది. ఇస్లాం మత ఛాందసవాద రాజ్యవ్యవస్థకు, సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష, పరోక్ష చొరబాటుకు వ్యతిరేకంగా పోరాడవల్సిన అనివార్యత అఫ్ఘనిస్తాన్ ప్రజలకు ఏర్పడుతుంది. వీ

(రచయిత ఉపాధ్యాయులు)

ఆయుధాలు అమ్ముకోడానికే అమెరికా యుద్ధాలు

***ఇతర దేశాల్లో సైనిక జోక్యాలు చేసుకోవలసిన, దశాబ్దాల తరబడి సైన్యాలను వినియోగించవలసిన అవసరం అమెరికాకు ఎందుకు వచ్చిందో వివరిస్తున్నారు* దేవరకొండ సుబ్రహ్మణ్యం**

ఇరవై సంవత్సరాల సైనిక జోక్యం తర్వాత అఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా వైదొలగడం ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో అమెరికా సైనిక జోక్యం గురించిన చర్చను మరొకసారి ముందుకు తెచ్చింది. ఆయుధాల ఉత్పత్తిలో, ఉత్పత్తి చేసిన ఆయుధాలను మిగతా దేశాలకు అమ్మడంలో అమెరికా సుమారు 60 సంవత్సరాలుగా అగ్రభాగాన ఉంది. ఆ దేశపు మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో ఆయుధాల ఉత్పత్తే ముఖ్య భాగం. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎస్ఐపిఆర్ఐ) పరిశోధన ప్రకారం, అమెరికాలోని ఆయుధ కంపెనీలు, రక్షణరంగ సేవల సంస్థలు అంతర్జాతీయ ఆయుధ అమ్మకాలలో 37 శాతం ప్రాతినిధ్యంతో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. అమెరికా మొత్తంగా ఆయుధాల మీద, రక్షణ మీద 2020లో చేసిన ఖర్చు 778 బిలియన్ డాలర్లు. అంటే 77,800 కోట్ల డాలర్లు. రూపాయల్లో చెప్పాలంటే దాదాపు 58 లక్షల కోట్ల రూపాయలు. ఆ తర్వాత 10 స్థానాల్లో ఉన్న దేశాలు – చైనా, ఇండియా, రష్యా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్. ఈ పది దేశాల మొత్తం ఖర్చు కలిసి కూడ అమెరికా ఖర్చు కన్న తక్కువే. అంటే ఆర్థికంగానే కాకుండా, రాజకీయంగా కూడా అమెరికాకి ఆయుధాల ఉత్పత్తి, అమ్మకాలు, వినియోగం చాలా అవసరం.

అమెరికా మొత్తం ఖర్చులో 15 శాతం ఆయుధ పరిశ్రమ మీదనే ఖర్చు పెడుతుంది. 2019లో మొత్తం దేశ రక్షణ కోసం కేటాయించిన 716 బిలియన్ డాలర్లలో 686 బిలియన్ డాలర్లు, అంటే 96 శాతం రక్షణ శాఖకే కేటాయించింది. మొత్తం అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో సుమారు 10 శాతం కాంట్రాక్ట్ ఆయుధ నిర్మాణం, అంటే ఇతర దేశాల ప్రభుత్వాల కోసమో, బహుళ జాతి సంస్థల కోసమో ఆయుధాలు ఉత్పత్తి చేసి ఇవ్వడం. ఇప్పుడు ఆ ఆయుధ నిర్మాణ పరిశ్రమలో ఉద్యోగాలు నిలపడం కోసం, అమెరికాకు సొంతంగా అవసరం లేకపోయినా నిరంతరం ఆయుధ ఉత్పత్తి జరగవలసిందే. అంటే అమెరికా ఆర్థిక పరిస్థితి బావుండాలంటే తప్పనిసరిగా ఆయుధ ఉత్పత్తి జరుగుతూనే ఉండాలి.

అమెరికా పాలనా, సైన్యమూ 1960ల తర్వాత నుంచి "సైనిక పారిశ్రామిక కూటమి" చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఈ "సైనిక పారిశ్రామిక కూటమి" ఏర్పడకముందే అమెరికా సైన్యం ఆ దేశపు రక్షణ అవసరాల కోసం ప్రైవేట్ పరిశ్రమ మీదే ఆధారపడుతూ ఉండేది. ఈ కూటమి ఏర్పడ్డాక ప్రభుత్వ అవసరాలన్నీ చూసే పని ఈ కూటమికే అప్పగించడం అలవాటయిపోయింది. ఆయుధ పరిశ్రమ ముఖ్య ఉద్యోగులు, సంధానకర్తలు (లాబీయిస్టులు) చాలా సులభంగా ప్రభుత్వోద్యోగాలు, నిర్ణయాధికారస్థానాలు సంపాదించడం ఈ అరవై ఏళ్లుగా అమెరికాలో మామూలయిపోయింది. అలా అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే నిరంతరం యుద్ధాలు చేస్తూ ఉండడం, ఇతర దేశాల పాలకులు పరస్పరం యుద్ధాలు చేసుకునేలా ఒత్తిడి తేవడం, తాను స్వయంగానో, తన తైనాతీలతోనో ఇతరదేశాల్లో ఆయుధ జోక్యం అమెరికా ఆర్థిక వ్యవస్థ అవసరాలుగా మారిపోయాయి.

కొన్ని ఉదాహరణలు

ఇతర దేశాలలో అమెరికా జోక్యం చేసుకోవడం చాలా సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ జోక్యం సైన్య (యుద్ధ), రాజకీయ, దౌత్య, ఆర్థిక స్థాయిల్లో వేరువేరుగా ఉంటుంది. ఈ జోక్యం ప్రపంచంలో ప్రజాస్వామ్యం కాపాడడానికి, ఆ దేశాలలో ఆయుధ నిర్మాణం ఆపడానికి అనివార్యం అవుతున్నదని అమెరికా ప్రభుత్వం చెప్పే ముఖ్యకారణం. 19వ శతాబ్ది మొదలు ఇప్పటిదాకా వివిధ దేశాలలో ఈ అమెరికా దౌర్జన్యం సాగుతూనే ఉంది. ఈ దుర్మార్గం ఒక్కొక్కప్పుడు తన ముఖ్య నిఘా, రక్షణ సంస్థ సిఐఎ ద్వారా ఆ దేశాల అంతర్గత వ్యవహారాల్లో కలగచేసుకోవడం ద్వారా మొదలు పెట్టి, సైన్యం పంపడంతో పూర్తవుతుంది.

1961లో కెన్నెడీ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అప్పుడే చేగువెరా, ఫైడెల్ కాస్ట్రో విజయవంతంగా విప్లవం సాధించిన క్యూబా దేశంలో, బే ఆఫ్ పిగ్స్ మీద సైనిక దండయాత్ర ద్వారా కాస్ట్రో ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నంచేశారు. తర్వాత ప్రభుత్వ వ్యతిరేక ఉగ్రవాదులకు సహాయం చేయడం ద్వారా కూడా క్యూబాలో స్థిరత్వం లేకుండా చేశారు. అలాగే డొమినికన్ రిపబ్లిక్ లో సిఐఎ సహాయంతో అక్కడి నియంతను హత్య చేయించి, అంతర్యుద్ధం జరిగేలా చేసి తమ సైన్యం పంపించి అక్కడ కలగచేసుకున్నారు.

వియత్నాం అంతర్యుద్ధంలో దక్షిణ వియత్నాంలోకి సైన్యాన్ని పంపి, ఉత్తర వియత్నాంతో యుద్ధం చేయడం మనందరికీ తెలుసు. ఉత్తర వియత్నాం గెరిల్లా వియత్కాంగ్ యోధులు హోచిమిన్ నాయకత్వంలో అమెరికాని ఓడించి దక్షిణ వియత్నాంను స్వాధీనపరచుకొని మొత్తం వియత్నాంను ఒకటి చేశారు. అదే సమయంలో అమెరికా కాంబోడియా, లావోస్ లలో తిరుగుబాట్లను అణచివేసే పేరుతో అమెరికా సైనిక జోక్యం చేసుకుంది.

ఇరాక్ జన విధ్వంసక మారణాయుధాలు తయారు చేస్తోందని, సద్దాం హుస్సేన్ ప్రభుత్వం మీద దాడి చేసి, గెలిచి, కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నియమించి, సద్దాంను ఉరి తీసింది. అలాగే అఫ్ఘనిస్తాన్

డా. రామనాధం ఒక హక్కుల నినాదం

డా. రామనాధం స్మృతిలో పౌర హక్కులను గుర్తుచేస్తూ, సమాజం ప్రశ్నించే తత్వం కోల్పోతే ప్రజలూ నష్టపోతారని అంటున్నారు **ఎన్. నారాయణ రావు**

డా. రామనాధం కార్యాచరణ బలమైన హక్కులోద్యమానికి బలపైన పునాది వేసింది. చివరికి డా. రామనాధమే హక్కుల ఉద్యమానికి ఒక నినాదంగా మారిపోయాడు. ఆ నినాదం హక్కుల కోసం కొనసాగిన బలమైన విద్యార్థి ఉద్యమాలు, రైతాంగ ఉద్యమాలు అన్ని కలిసి ఒక బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంలో డా. రామనాధం గారి పాత్ర, ఆచరణ చరిత్రలో నిక్షిప్తమైన పుస్తకం లాంటిది. చరిత్రలో నిక్షిప్తమైన ఆచరణను గుర్తు చేసుకుంటూ, మనందరం 36వ వర్ధంతి సందర్భంగా మరొకసారి స్మరించు కుంటూ సెప్టెంబర్ 3 రామనాధం గారి వర్ధంతి గుర్తు చేసుకుందాం.

డా. రామనాధం అక్టోబర్ 16, 1933న ఖమ్మం జిల్లా మధిర తాలూకాలోని ముసిలికుంట్ల అనే చిన్న గ్రామంలో జన్మించాడు. చాలా బాధల కోర్చి వైద్య వృత్తిని పూర్తి చేశాడు. వరంగల్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా ఏండ్లు డాక్టర్ పనిచేశాడు. ఆ తర్వాత ఖమ్మం, వరంగల్‌లోని హెల్త్ సెంటర్లలో డాక్టర్‌గా పనిచేసాడు. కాని వృత్తి నేపథ్యంలో వస్తున్న అవినీతి, అనైతిక విదానాలను తట్టుకోలేక ఉద్యోగానికి రాజీనామా చేసి 1968లో వరంగల్‌లోనే పిల్లల వైద్యశాలను ప్రారంభించాక క్లినిక్ ఆధారంగా ప్రజల అనేక సామాజిక సమస్యలను పరిష్కరించేవాడు. అతని వైద్యశాల అనేక సమస్యలతో వచ్చే ప్రజలకు కేంద్రంగా మారిపోయింది.

1985 సెప్టెంబర్ 3 ఉదయం 53 ఏండ్ల వైద్యుడు, హక్కుల కార్యకర్తల డా. ఎ. రామనాధం సరిగ్గా వరంగల్ పట్టణంలో కాల్చి చంపబడ్డాడు. ఆ హత్య నేపథ్యంలో దేశంలోని పౌర, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు అన్నీ కలిసి దేశంలో సెప్టెంబర్ 3ను పౌరహక్కుల దినంగా పాటిస్తున్నాయి. ఢిల్లీకి చెందిన పౌరహక్కుల సంస్థ పియుడిఆర్ సెప్టెంబర్ 3 ప్రతి సంవత్సరం డా. రామనాధం మెమోరియల్ లెక్చర్ నిర్వహిస్తోంది. 2007లో 'డా. రామనాధం మెమోరియల్ మీటింగ్, నార్కొటిక్ పరీక్షలు, ప్రజాస్వామిక హక్కులపై హింస' అనే అంశంపై సభను నిర్వహించారు. దీనికి హైదరాబాదులో జరిగిన బాంబ్ బ్లాస్ట్ విషయంలో ఈ అంశాన్ని ఎజెండాగా తీసుకున్నారు. 2008లో జరిగిన 'డా. రామనాధం మెమోరియల్ సదస్సు - కార్మిక హక్కులు - జ్యాడీషియల్ దాడి' అనే అంశంపై నిర్వహించారు. 2009లో జరిగిన 'డా. రామనాధం మెమోరియల్

లో 2001 లో ఎక్కువభాగం పాలిస్తున్న తాలిబాన్ మీద దాడి చేసి, అక్కడి ప్రభుత్వాన్నీ ప్రజలనూ కాపాడే మిష మీద సైన్యాన్ని దించింది. అక్కడ తమ సైన్యాన్ని 2021 వరకూ వుంచి 20 ఏళ్లలో సుమారు ఒక ట్రిలియన్ డాలర్లు వెచ్చించిందని సమాచారం.

ఇంతే కాక, మిగతా దేశాలకి ఆయుధాలు అమ్మే దేశంగా, మొత్తం ప్రపంచ ఆయుధ అమ్మకాలలో మొదటి స్థానంలో ఉంది అమెరికా. ఆయుధాల అమ్మకంలో, మొత్తంగా రక్షణ పరికరాల వ్యాపారంలో, అమెరికా విదేశాంగ విధానంలో రాజకీయ, సైనిక, ఆర్ధిక, ఆయుధ నియంత్రణ, పౌరహక్కుల పరిస్థితి వంటి ఎన్నో కోణాలు చోటు చేసుకుంటాయి. 2020 లో అమెరికా సుమారు 175 బిలియన్ డాలర్ల రక్షణ సామగ్రి ఇతర దేశాలను అమ్మింది. ఇందులో ఎక్కువ భాగం సౌదీ అరేబియా, తదితర ఆయిల్ ఉత్పత్తి దేశాలు కొన్నాయి. మొత్తం 96 దేశాలకు అమెరికా ఆయుధాలు అమ్ముతోంది. ఈ ఆయుధాల అమ్మకం ద్వారా ఆయా ప్రభుత్వాలను అధీనంలో పెట్టుకుని తమ పరిశ్రమల కోసం అవసరమైన, ఆయా దేశాలలో ఉన్న ఖనిజ సంపద (లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలు) మీద, ఆయిల్ సంపద (ఇరాక్) మీద అజమాయిషీ సంపాదించడం ఇంకో ముఖ్య కారణం.

ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రజాస్వామ్యం నిలబెట్టడం, మరే దేశమూ ఆయుధాల ఉత్పత్తి చేయకుండా చూడడం, మిగతా దేశాల్లో పౌరహక్కులు కాపాడడం లాంటి సాకులూ కారణాలూ చూపి ప్రపంచంలో శాంతి లేకుండా చేయడానికి తనకు హక్కు ఉందని అమెరికా నమ్ముతోంది.

ఈ వ్యాసం కోసం పరిశీలించిన లింకులు

1. https://www.bbc.com/news/business-56397601
2. https://www.usatoday.com/story/money/2020/01/02/20-companies-profiting-the-most-from-war/40902917/
3. https://stacker.com/stories/5549/50-insights-us-military-industrial-complex
4. https://www.sipri.org/databases/armsindustry
5. https://www.nytimes.com/2017/09/22/business/economy/military-industrial-complex.html
6. https://en.wikipedia.org/wiki United_States_involvement_in_regime_change

(రచయిత అర్థశాస్త్రవేత్త, నాటకరంగ కార్యకర్త) వీ

మీటింగ్ ఎన్‌కౌంటర్ హత్యలు - ప్రభుత్వ హత్యలే' అనే అంశంపై నిర్వహించారు. దీనికి ప్రధానంగా కాశ్మీర్, మణిపూర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ హత్యలను ప్రధాన భూమికగా చేసుకొని నిర్వహించడం జరిగింది. 2014లో డా. రామనాథం మెమోరియల్ మీటింగ్ ఉరిశిక్షలకు వ్యతిరేకంగా నిర్వహించారు. 2018లో పెట్టుబడి కార్మికులు అనే అంశంపై మెమోరియల్ మీటింగ్ జరిగింది. ముఖ్యంగా రామనాథం మెమోరియల్ మీటింగు అంశాలన్నీ ప్రజాస్వామిక హక్కుల ఉల్లంఘనలపైనే ప్రధానంగా జరిగాయి. 1985లో రామనాథం హత్య, ప్రభుత్వ అప్రజాస్వామిక, నిర్బంధ పాలకులకు పరాకాష్టగా గుర్తింపయితే, ఆనాటి నుండి ఈనాటి వరకు పౌర ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలపై దేశవ్యాప్తంగా నిర్బంధం విచ్చలవిడిగా కొనసాగుతున్నది.

రామనాథం మెమోరియల్ లెక్చర్ ప్రతి ఏడాది నిర్వహించే పియుడిఆర్ సంస్థకు చెందిన జర్నలిస్టు, హక్కుల కార్యకర్త గౌతం నవ్లాఖా శిరస్సుపై ప్రభుత్వ నిర్బంధ కత్తి వేలాడుతూనే ఉంది. దీర్ఘకాలంగా బెయిల్ రాకుండా భీమాకోరేగాం కుట్ర కేసులో ఆరోపితుడిగా వరవరరావుతో పాటు జైల్లో నిర్బంధంలో ఉన్నాడు. అది హక్కుల కార్యకర్తలను, ప్రజాస్వామిక వాదులను నిశ్శబ్దం చేయడానికి తోడ్పడుతున్నది. కాని డా. రామనాథం కాలం ఊహకందని పోలీసు నిర్బంధం, ఎన్‌కౌంటర్ హత్యలు కొనసాగి పౌరహక్కులకు తీవ్ర నిర్బంధాలను గురిచేసింది.

డా. రామనాథం హత్య ఎస్ఐ యాదగిరి రెడ్డి హక్యకు, ప్రతీకారంగానే జరిగిందని అధికార ప్రచారం జరుగుతూ ఉంది. ప్రతీకార హత్యలు ప్రజాస్వామ్యంలో ప్రధానంగా ప్రభుత్వంలో ఉండకూడనివి; నిజానికి పౌరహక్కుల సంఘాన్ని నక్సలైట్ల సానుభూతి సంస్థగా పేర్కొనడానికి వీలు లేదు. నేటికి పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం ప్రజాస్వామికంగా పనిచేస్తున్న సంస్థ, ఎమర్జెన్సీకి ముందు, ఎమర్జెన్సీలో, ఎమర్జెన్సీ తరువాత కొనసాగిన ప్రజల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనలోంచే సుమారుగా, దేశంలోని అన్ని హక్కుల సంఘాలు పుట్టాయి. వాటి కార్యాచరణ ప్రజాస్వామిక హక్కుల ఉల్లంఘన కొనసాగుతున్నది.

చట్ట ఉల్లంఘనలో భాగంగా హత్యలు చేస్తున్న ప్రభుత్వం పోలీసులకు, వారి చట్ట ముసుగును తొలగించి డా. రామనాథం సమాజం ముందు దోషులుగా నిలబెట్టేవాడు. తట్టుకోలేని ప్రభుత్వాలు మొదట నక్సల్స్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్‌గా ప్రచారం చేస్తూనే, హక్కుల సంఘం కార్యాచరణలపై నిర్బంధం అమలుచేస్తోంది. నక్సల్స్ హత్యలకు పాల్పడ్డప్పుడు ప్రభుత్వం ప్రతీకార హత్యలకు సిద్ధపడుతున్నది.

ఇది ప్రభుత్వాలు అంటున్న ప్రజాస్వామ్యానికి కూడా పూర్తిగా వ్యతిరేకం. సమాజంలో నక్సలైట్లు, ప్రజా ఉద్యమకారుల, పౌరహక్కులే ఎక్కువగా అణచివేతకు గురయ్యాయి. కాబట్టి పౌరహక్కుల సంఘం వారి గురించే ఎక్కువగా మాట్లాడింది. నేటికి మాట్లాడుతూ ఉంది. పౌరహక్కుల సంఘంలో, ప్రజలపై, ప్రజా ఉద్యమాలపై అమలవుతున్న రాజ్యహింసను, నక్సల్స్ పేరుతో జరుగుతున్న హత్యాకాండను ప్రశ్నించేవాళ్లు ఎక్కువమందే పౌరహక్కుల సంఘంలో సభ్యులుగా ఉంటారు. కాని పౌరహక్కుల సంఘం ప్రధాన లక్ష్యం ప్రభుత్వం చట్టబద్ధ పాలనను ప్రజలకు అందజేసే విధంగా చూడడం నక్సల్స్ పట్లనైనా, ఎవరి పట్లనైనా ప్రభుత్వం చట్ట ప్రకారం నడుచుకోవాలని రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక హక్కులను కొల్లగొట్టకూడదని పౌరహక్కుల సంఘం వాదిస్తున్నది. ఇంత బలంగా మా వాదనలు ఉంటున్నప్పటికీ ఎన్‌కౌంటర్ నిజనిర్ధారణపై కూడా నిర్బంధం అమలు చేస్తూ సత్యాన్ని బంధీఖానాలో బంధీ చేస్తున్నది ప్రభుత్వం. కాని సంస్థగా ఇంత సుదీర్ఘ కాలం న్యాయపోరాటంలో కూడా ఒక్క బూటకపు ఎన్‌కౌంటర్ నిందిత పోలీసులకు శిక్ష వేయించలేకపోయాం, న్యాయవ్యవస్థ విఫలమైంది. నక్సల్స్ ఆయుధాలు కలిగి ఉన్నారనే దాడే కాదు.

నేడు 70 ఏళ్ల ప్రజాస్వామికవాదులను సైతం చంపే స్థితికి ప్రభుత్వం దిగజారి పోయింది. ప్రశ్నించిన వారిపై పోలీసులను ఎగదోయడం ప్రభుత్వాలు నేర్చుకున్న అప్రజాస్వామిక విద్యలో - న్యాయం కాలగర్భంలో కలిసిపోతున్నది. కాని రామనాథం ఆచరణ తర్వాత 1990లో వరంగల్‌లో జరిగిన రైతుకూలీ సంఘం మహాసభలు వరంగల్ ప్రజలకు ఎంతటి విశ్వాసం ఇచ్చాయో అంత బలంగా వరంగల్‌లో ప్రజా ఉద్యమాలు కొనసాగాయి.

ప్రభుత్వం మనిషిని ఎన్‌కౌంటర్‌లో హత్య చేస్తున్నది. మనిషినీ మాయం కూడా చేస్తున్నది. కాని ఎక్కడ ప్రజా పోరాటాలు ఆగలేదు. మాయం కాబడిన వ్యక్తుల కోసం కూడా దేశవ్యాప్తంగా అనేక సంఘాలు ఏర్పడ్డాయి. ఆ సంఘటనలు కూడా పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. న్యాయం దక్కేంత వరకు ప్రజల పోరాటం ఆగదనేది డా. రామనాథం స్ఫూర్తిగా కొనసాగుతున్న హక్కులోద్యమ ఆచరణ నిరూపిస్తోంది.

1985 ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు నిర్బంధ కాలం అది, 1985, సెప్టెంబర్ 2 సాయంత్రం ఖాజీపేట రైల్వేస్టేషన్‌లో యాదగిరి రెడ్డి అనే ఎస్ఐని కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. సెప్టెంబర్ 3న జరిగిన యాదగిరి రెడ్డి శవయాత్ర రామనాథం క్లినిక్ ముందు నుండే వెళుతున్నది. ఆ ఊరేగింపులో ఎస్.పి., డిఐజి పోలీసు ఉన్నతాధికారులతో పాటు చాలామంది పోలీసులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపు జయప్రకాశ్ నారాయణ రోడ్డులోని రామనాథం క్లినిక్ వద్దకు చేరుకోగానే క్లినిక్‌లోకి కొంతమంది పోలీసులు చొరబడి తుపాకీతో పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో డా. రామనాథంను కాల్చేశారు. రెండు గంటలలోపు శవాన్ని పోలీసులు ఆధీనంలోకి తీసుకోవడం హైదరాబాద్ స్థాయిలో కథ అల్లి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రామనాథంను హత్య చేశారనే ప్రచారం చేశారు. ప్రభుత్వంపై ప్రజల ఆరోపణకు ముందే ప్రభత్వమే తప్పుడు ప్రచారానికి సిద్ధమయ్యింది.

1977 మార్చి 21న ఎమర్జెన్సీ ఎత్తివేసి సాధారణ పరిస్థితులు ఏర్పడ్డ స్థితిలో డా. రామనాథం ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘానికి క్రియాశీలక కార్యకర్తగా మారిపోయాడు, అప్పుడు ఇతడు

ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘానికి ఉపాధ్యక్షుడుగా కూడా కొనసాగుతున్నాడు. పౌరహక్కుల ఉద్యమ కార్యక్రమాల్లో భాగస్తుడవుతూనే వృత్తి రీత్యా వైద్యుడు కావడం వలన సామాజిక బాధ్యతను కూడా మరొకవైపు కొనసాగించేవాడు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, ఆందోళనలు చేయడం సహజం, మరొక ప్రత్యామ్నాయం కూడా ప్రజలకు లేదు. ఉద్యమాలపై రాజ్యహింసను ప్రశ్నించడానికి 1975 ఎమర్జెన్సీ కన్నా ముందే సంస్థను ఏర్పాటు చేసుకుని రాజ్యహింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నాం. ప్రజల పక్షాన నిలిచి వాళ్ల హక్కుల గురించి ప్రశ్నించే వాళ్లు, పోరాడేవాళ్లు అంటే పోలీసులకు ఎప్పుడు కోపమే. ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉండొద్దని, ప్రజలకు ఆ హక్కు రాజ్యాంగం ద్వారా వచ్చిందని దాన్ని అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేయడం ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రభుత్వాలకు సరిపడదనేది వాస్తవం.

చట్టబద్ధతను పాటించని ప్రభుత్వాలు హక్కుల ఉద్యమాన్నైన ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తించాలి. నేరాన్ని ఒప్పుకోవాల్సి వస్తుందని దబాయిస్తుంది, దాడి చేస్తుంది. ఆ దాడే హత్యల వరకు దారి తీస్తున్నది. పోలీసులైతే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ హత్య చేస్తున్నారు. హత్య చేస్తూనే చట్టబద్ధత గురించి మాట్లాడుతూ ప్రజలు చట్టపరంగా నడుచుకోవాలని బెదిరిస్తున్నారు. చట్ట ఉల్లంఘనను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా జైలుకు కూడా పంపిస్తున్నారు. చట్టబద్ధత కల్గి ఉండాల్సిన ప్రభుత్వాలకు దానిలోని చట్టబద్ధతను ప్రశ్నించినందుకు పసిపిల్లల ప్రాణాలు కాపాడే వైద్యుడని కూడా చూడకుండా సెప్టెంబర్ 3, 1985న డా. రామనాథంను తన క్లినిక్‌లోనే హత్య చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. నాదెండ్ల భాస్కర్ రావు తిరుగుబాటు, 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' దరిమిలా 1984 డిసెంబర్ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి 1985 ప్రాంతంలో జరిగిన శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని కొనసాగించాడు. 1982 నాటి నుండే శాసనసభలో ఎక్కువ స్థానాలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన రామారావు పాలన మరింత క్రూరంగా మారింది.

1983-85 సంవత్సరాల మధ్య కాలంలో నక్సలైట్ పోరాటాల పట్ల ముఖ్యమంత్రి ఉదాసీన భావం ఇక ముందు కనిపించవద్దని, వచ్చిన ఒత్తిడితో పోలీసుల అరాచక హింసలకు ప్రభుత్వం కూడా తోడ్పడి 1985 కాలం అది ఆట, పాట, మాట బంద్‌లతో తెలంగాణను 'నిశ్శబ్దం' చేయడానికి ప్రయత్నం తీవ్రతరం చేశారు. ఆ ప్రయత్నం నేడు మోడీ, చంద్రశేఖర్ రావు ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. ఆ నిర్బంధ కాలంలో కొందరు నక్సలైట్ ముఖ్య కార్యకర్తలను నిర్బంధించడం ద్వారా నక్సలైట్ ఉద్యమాన్ని బలహీన పరచలేమని భావించిన ప్రభుత్వం నక్సల్స్ ఉద్యమాన్ని బలపరిచే అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలన్నింటిని నిషేధించారు. సంస్థలను నిషేధించడంతో పాటు వ్యక్తులను అదృశ్యం చేసే స్థితికి చేరుకున్నది. ఒకవైపు లాకప్ హత్యలు, మరొకవైపు ఎన్‌కౌంటర్ హత్యలు మనుషుల్ని మాయం చేయడం లాంటి కొత్త నిర్బంధ రూపం ప్రారంభయింది. నేడయితే, ఊపా కేసు నమోదు చేసి దీర్ఘకాలం జైల్లో నిర్బంధించడం అనే 'నిర్బంధరూపం'తో ఫాదర్ స్టాన్‌స్వామి లాంటి వారి జీవించే హక్కులను కూడా హరించింది.

ప్రజలు వర్గాలుగా విడిపోతారని, వర్గపోరాటం నిర్వహిస్తారని ప్రజలే విజయం సాధిస్తారని 'మార్పు' కోసం జరిగే దేశ, ప్రపంచ విప్లవాలు ప్రజలకు దిశా నిర్దేశం చేస్తుంటాయి. వివిధ దశల్లో మార్పులతో ఒక సమ సమాజం ఏర్పడాలనే అందరి ఆకాంక్ష 'ఆకలిని' శ్రమ తీరుస్తుందనేది ఒక వాస్తవం. ఆకలిని దాచేసి మతం, కులం, పునాదుల మీద ప్రజలు బతకాలని అధికార పార్టీ మనుధర్మ శాస్త్రం చెబుతున్నది. ప్రజాస్వామ్యంలో ప్రజలు హక్కులతో జీవించాలని 36 ఏళ్ల క్రితం హత్యకుగురైన డా. రామనాథం చెప్పడమే కాదు. ఆచరించాడు కూడా. అదే ఆచరణగా 'అంకురం' సినిమాగా నిర్మించబడి డా. రామనాథం కార్యచరణను ప్రజలకు అందించింది. నిత్య నిర్బంధంలో హక్కుల ఉద్యమాన్ని అక్కున చేర్చుకోవడమే కాదు, ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఖచ్చితంగా హక్కులను అనుభవించాలి అనే ఉద్యమ స్పిరిట్‌ను చూసిన ప్రభుత్వం ఒక పోలీసాఫీసర్ హత్యను అవకాశంగా తీసుకుని డా. రామనాధంను హత్య చేసింది.

దేశవ్యాప్తంగా ప్రభుత్వాలే హత్య చేసిన అనేక మంది మేధావుల, హక్కుల కార్యకర్తల, జర్నలిస్టుల హంతకులు దొరకరు. చివరికి చుండూరు దోషులెవరు వెతకండహో అనే స్థితి ఏర్పడింది. అయితే హక్కుల సంఘానికి చెందిన జాపాలక్ష్మారెడ్డి, నర్రా ప్రభాకర్ రెడ్డి, గోపి రాజన్న, పురుషోత్తం, అజం అలీల హంతకులు దొరకరని మనకు తెలుసు. ఎందుకంటే ప్రభుత్వం ప్రజలకు ప్రజాస్వామ్యం రాజ్యాంగం ఉంటుందని అంటుంది, కాని చట్ట ఉల్లంఘనలో ముందుండి ప్రశ్నించిన వాళ్లను, నిలదీసిన వాళ్లను, ప్రభుత్వాలలోను అశాస్త్రీయత, అప్రజాస్వామ్యాన్ని తేటతెల్లం చేసిన ఎవరినైనా అవకాశాలు చూసుకొని దాడి చేస్తున్నాయి.

ప్రజాస్వామిక హక్కులకై పోరాటాలు చేస్తూ ప్రజల వైపు నిలబడే ఎవరినైనా ప్రభుత్వాలు సహించడం లేదని డా. రామనాథం హత్య రుజువు చేసింది. గత కాలం నుండి ప్రభుత్వం కొనసాగించిన హత్యాకాండ వివిధ రూపాల్లో పెరుగుతూ ఉంది. ఇలా ప్రభుత్వాలే హత్యలకు సిద్ధపడడం రాజ్యాంగ స్ఫూర్తిని కోల్పోయి ప్రభుత్వ ప్రవర్తన ఉంటుందని ప్రజలకు అర్థమవుతున్నది. కనకాచారి, మన్నెం ప్రసాద్, బెల్లి లలిత హత్యలు జరిగాయి. ప్రజలకు 'చైతన్యం' అందకూడదనే ఈ గొంతుల్ని నిశ్శబ్దం చేసింది.

డా. దబోల్కర్, గౌరిలంకేష్‌లను న్యాయస్థానాల్లో నిలదీసే అవకాశం ఉన్నా వారిని హత్యచేసిన ఘనత ప్రభుత్వాలదే. ప్రభుత్వ హింసను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ప్రైవేటైజేషన్‌ను సిద్ధం చేసి ప్రభుత్వం ప్రజలను వేటాడుతున్నది. ఆర్‌టిఐ కార్యకర్తలను మాఫియా వేటలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. డా. రామనాథం హక్కుల కార్యకర్తగా ఉన్నప్పుడు హైదరాబాద్ నవరంగ్ థియేటర్ దగ్గర నుండి ముగ్గురు మావోయిస్టు సభ్యులు అపహరణ

అదృశ్యంగా మారి మనుషుల 'మాయం'కు కూడా ప్రభుత్వం నిర్బంధ రూపంగా మారింది. సుమారు 56 మంది మాయంకాబడ్డారు. మహబూబ్‌నగర్ మల్లేష్, మనోహర్ చివరి ఇద్దరి మాయంగా మనం మాట్లాడుకోవచ్చు.

ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 'ఎమర్జెన్సీ'లో జరిగిన హక్కుల ఉల్లంఘనపై దారుణ ఘటనలపై నివేదిక కోసం షా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కాని తయారు చేసిన నివేదికలపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎన్‌కౌంటర్ హత్యలపై ఏర్పాటైన భార్గవ కమిషన్‌కు కీలకమైన సాక్ష్యాల కోసం ప్రజలను తరలించడంలో డా. రామనాథం చాలా సహకరించారు.

1977 నవంబర్ 19న కృష్ణా జిల్లాకు వచ్చిన దివిసీమ తుఫాన్ ప్రభుత్వం అధికారిక లెక్కల ప్రకారం 14,200 అనధికారికంగా 50 వేలకు పైగా ప్రజలు చనిపోయారు. 33 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. ఈ ప్రకృతి వైపరీత్యం చూసి చలించిన డా. రామనాథం, తన మిత్రులతో కలిసి దివిసీమలో పర్యటించి, వైద్య సహాయం అందించారు. ప్రభుత్వం బాధ్యతను ప్రజలకు తెలియచేయాలనే డా. రామనాథం చొరవచేసి సమ్మెలో ఉన్న వైద్యులతోనే ప్రభుత్వం వైద్యశాలకు ఎదురుగా క్లినిక్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సహాయం అందించాడు. వరంగల్ పోలీసులు కొనసాగించిన చట్ట ఉల్లంఘన దమనకాండను ప్రజల్లో బహిర్గత పరచటంలో పౌరహక్కుల సంఘం సఫలం అయ్యింది. ఈ కాలంలో వందల సంఖ్యలో అక్రమ అరెస్టులు, చిత్రహింసలు పోలీసు క్యాంపులల్లో సాయుధ పాలకులు కొనసాగించేవారు. 1983లో వరంగల్ జిల్లాలో పోలీసులు లాకప్ ఎన్‌కౌంటర్ పేరుతో 12 మందిని హత్య చేసింది ప్రభుత్వం. ప్రజల హక్కుల చైతన్యాన్ని చూసి తట్టుకోలేని ప్రభుత్వం మావోయిస్టుల అనుబంధసంఘంగా ప్రచారం చేస్తూ స్పష్టమైన పథకాలతో ముందుకు సాగింది. అదే ఒరవడి నేటికి కొనసాగుతున్నది.

1985 జనవరిలో డా. రామనాథంతో పాటు కె. బాలగోపాల్, కె. సీతారామరావులపై నక్సలైట్లకు తుపాకులు, మందుగుండ్లు సప్లై చేస్తున్నారని కేసు నమోదు చేశారు. డా. రామనాథం వారం తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. వరంగల్ పట్టణంలో సుమారు అన్ని ప్రభుత్వ కళాశాలలు, ఎల్.బి.కాలేజీ, సికెఎం కాలేజీలు విద్యార్థి పోరాటాలకు వేదికలుగా నిలిచాయి. సికెఎం కాలేజీలో వరవరరావు తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న కాలంలో కాజీపేట, హన్మకొండ, హన్మకొండలోని కుమారపల్లి, రెడ్డికాలనీలతో పాటు, పోచమ్మ మైదానం, దేశాయిపేట గ్రామాలన్నీ ఆనాటి ఆర్ఎస్‌యు, ఆర్‌వైఎల్ నాయకత్వంలో ఉండి ప్రజా పోరాటాలకు కేంద్రాలుగా ఉండేవి. కొద్ది సంవత్సరాల తర్వాత 1974 మొదట్లో కొంత మంది స్నేహితులతో కలిసి వరంగల్‌లో పౌరహక్కుల సంఘంను ఏర్పాటు చేశాడు. అదే సమయంలో ప్రజా వైద్యశాలను కొనసాగించాడు. కాని 1975లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఆ వైద్యశాలను మూసేశారు. డా. రామనాథం, అతని మిత్రులను ఎమర్జెన్సీ కాలంలో అరెస్టు చేశారు. ఇతన్ని మూడు వారాలు పాటు పాఖాల రిజర్వ్ ఫారెస్టు క్యాంప్‌లో నిర్బంధించారు.

ఎమర్జెన్సీ కాలంలో అరెస్టు కాబడ్డ చాలామంది యువకులను చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటనలకు సాక్షిగా ఉన్నాడు. ఎన్‌కౌంటర్ హత్యలకు, చిత్రహింసల పరిశీలనకు ఏర్పాటైన తార్కుండె కమిటీకి, భార్గవ కమిషన్‌కు విషయ సేకరణలో తోడ్పడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో తెలంగాణలో ఉత్తర, పశ్చిమ జిల్లాలకు ప్రధాన జైలుగా ఉండే వరంగల్ కేంద్ర కారాగారానికి తరలించి మూడువారాల పాటు ఆ జైల్లో నిర్బంధించారు. రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ (నేటి ఎన్ఐటి) కాకతీయ మెడికల్ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు విద్యార్థుల పోరాట కేంద్రాలుగా ఉండేవి. విద్యార్థి ఉద్యమాలు పెల్లుబుకుతున్న, రైతాంగ ఉద్యమాలు బలపడుతున్న కాలంలో అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు లెక్కలేకుండా పోతున్న కాలంలో నెలల కొద్ది అక్రమ నిర్బంధాలు కొనసాగాయి. ఈ స్థితి డా. రామనాథం కళ్లముందర సాగింది. నిర్బంధాలకు కేంద్ర పోలీసు బలగాలపై ఆధారపడడం కూడా ఎక్కువ ఉండేది. నిర్బంధాలకు వ్యతిరేకంగా హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో తన వంతు బాధ్యత నిర్వహించాడు.

పాలకులు ప్రశ్నించే వాళ్లను సహించరు. చిత్రహింసలకు గురిచేసి అరెస్టు చేస్తారు, చంపుతారు. అది వాళ్ల నైజం. కానీ ప్రశ్నించే హక్కునూ విమర్శించే హక్కునూ కాపాడుకోకపోతే నష్టపోయేది కొద్దిమంది పౌరహక్కుల ఉద్యమకారులు మట్టుకేకాదు, ప్రజలంతా నష్టపోతారు. మన ప్రజాస్వామ్యం నష్టపోతుంది. దానిని ఇవాళ్ల కాపాడుకోకపోతే రేపు రాబోయే కాలంలో మన జీవితాలను బాగుచేసుకోవడం అసాధ్యమైపోతుంది. ధరలు పెరుతుగాయి, నిరుద్యోగం పెరుగుతుంది, సంపన్నులకూ, పేదలకూ మధ్య అంతరాలు పెరుగుతాయి. బలహీనుల మీద బలవంతులు దౌర్జన్యాలు పెరుగుతాయి. వీటిని ప్రతిఘటించాలంటే మనకు కనీస హక్కులు కావాలి. కనీస ప్రజాస్వామ్యం కావాలి. వాటి స్థానంలో గుండా రాజ్యాన్ని పోలీసు రాజ్యాన్ని ప్రవేశపెడుతుంటే మనం ఇవాళ చూస్తూ ఊరుకోవడం మనకు మాత్రమే ద్రోహం చేసుకోవడం అవుతుంది.

పౌర హక్కుల సంఘం రాజ్యం చట్టబద్ధతలను కాంక్షిస్తుంది. డిమాండ్ చేస్తుంది. డా. రామనాథం హత్యాకావించబడి 36 ఏళ్లు అవుతున్నా ఎన్‌కౌంటర్ హత్యలు పెరగాయే కాని తగ్గలేదు. ప్రజలపై హత్య, అత్యాచారం పోలీసులకు ప్రభుత్వానికి ఆయుధంగా మారి, ఆదివాసి ఉద్యమాలనే కాదు ఎటువంటి ప్రజా ఉద్యమాలనైనా అణచివేస్తున్నారు. పట్టణాలలో కంపెనీల కార్మికుల ఉద్యమాలు కనబడకుండా చేసారు. ఎంతో బలమైన సింగరేణి ఉద్యమం కూడా ఓపెన్‌కాస్ట్ నిర్బంధంలో చిక్కుబడిపోయింది. హక్కుల పోరాటాల ద్వారానే హక్కులను అమలు చేయించుకోగలం. హక్కులను అమలు చేసుకోగలిగినపుడే డా. రామనాథం గారికి మనం ఇచ్చే నివాళిగా మనం భావించాల్సి ఉంటుంది.

(రచయిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం, తెలంగాణ)

వీ

శాస్త్ర విజ్ఞానం - బొమ్మా బొరుసూ

***ప్రజల సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి శాస్త్ర విజ్ఞానం ఉపయోగపడాలి గాని ప్రజల స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా ఉండొద్దని అంటున్నారు* ఆర్. లక్ష్మి**

మానవుడి జీవితాన్ని శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఏనాడూ ఊహించని స్థాయిలో సునాయాసమూ, సుఖప్రదమూ చేస్తూ మానవుడి పురోగతికి చోదక శక్తిగానూ ఉంటూ వస్తున్నది. ఈనాడు పిచ్చివాని చేతిలో రాయిలా, తీవ్రవాది చేతిలో ఆయుధంలా మారింది. స్వార్థపరుడి చేతిలో అధికారంలా తన విశ్వరూపాన్ని చూపిస్తోంది. ఒకప్పుడు శాస్త్ర పరిశోధనలు మానవాళి శ్రేయస్సే ధ్యేయంగా జరిగేవి.

1942లో హాలీవుడ్ నటి హెడీ లామర్, జార్జి ఆంథియల్‌లు తాము రూపొందించిన 'ఫ్రీక్వెన్సీ హాపింగ్ టెక్నాలజీ'కి పేటెంట్ తీసుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఈ టెక్నాలజీని సీక్రెట్ కమ్యూనికేషన్ సిస్టమ్‌లో వినియోగించారు కూడా. ఇప్పటి వైఫై, వైర్‌లెస్ ఫిడిలిటీ, జిపిఎస్, బ్లూటూత్ సాంకేతికతలన్నీ హెడీ లామర్ రూపొందించిన టెక్నాలజీ పునాదిపై అభివృద్ధి చేయబడినవే. బెర్నెర్స్‌లో మొట్ట మొదటగా వరల్డ్ వైడ్ వెబ్‌ను రూపొందించాడు. దాని విస్తృత ప్రయోజనాలనూ ఈనాడు మనం చూస్తున్నాం.

ఎల్లలు చెరిగిపోయి - ప్రపంచం మొత్తం ఒకే ఒక సమాజంగా రూపుదిద్దుకుంటున్నదని సంబరపడుతుండగానే అదే అదనుగా అద్భుతమైన పరిజ్ఞానమంతా తీవ్ర స్థాయిలో దుర్వినియోగం అవడమూ చూస్తున్నాం.

వివిధ స్థాయిలలో ఇక్కట్లు కల్పిస్తున్న సైబర్ దాడులు

సైబర్ దాడులను అరికట్టే చర్యలలో భాగంగా అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ 'ఆపరేషన్ ట్రోజన్ షీల్డ్' అన్న సాంకేతిక నామంతో ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఆస్ట్రేలియా, మరికొన్ని దేశాలలోని భద్రతా వ్యవస్థల సహకారంతో వివిధ దేశాలలో - 800 మంది నేరస్థుల ముఠాను అరెస్టు చేసింది. వీరి నుండి వారి నేరాలకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టడమే కాక, కోట్ల సంఖ్యలో సంక్షిప్త సందేశాలు, చాలా ఫోటోలు స్వాధీనం చేసుకున్నది. కొన్ని అయుధాలు కూడా దొరికాయి.

వివిధ స్థాయిల్లోని సైబర్ నేరస్థులకు 'రాన్సమ్‌వేర్' అందించే 'డార్క్‌సైడ్' అనే ముఠా అమెరికాకు చెందిన చమురు - సహజ వాయువు సంస్థ కొలనియల్ పైప్ లైన్ నుండి ఆ కంపెనీ కార్యకలాపాలను స్తంభింపచేసి 44 లక్షల డాలర్లు డిమాండ్ చేసింది. కంపెనీ ఆ సొమ్మును చెల్లించిన తరువాత గాని హాకర్లు కంపెనీ కార్యకలాపాలను పునరుద్ధరించలేదు. అయితే బెదిరింపులు - డిమాండ్ల సమయంలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ఎఫ్‌బిఐ వీరి/హాకర్ల వివరాలు సంపాదించగలగడం ద్వారా నేరం జరిగిన నెల రోజులలోపే 23 లక్షల డాలర్ల బిట్ కాయిన్స్ రూపంలో (637 బిట్ కాయిన్స్) రికవరీ చేయగలిగింది.

సైబర్ నేరస్థులు డిమాండ్ చేసిన సొమ్మును నేరుగా తీసుకోరు. అనేక అడ్రస్‌లకు మారిన తరువాత ఆఖరున క్రిప్టోకరెన్సీ హాకర్లకు చేరుతుంది. వారు తమ ఆచూకీ దొరకకుండా తీసుకునే జాగ్రత్తలలో ఆ ప్రక్రియా ఒక భాగం.

ఇటీవల కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా అనేక కంపెనీలు కొంచెం అటు ఇటుగా 30 సైబర్ దాడులకు గురై హాకర్లకు డబ్బులు చెల్లించి తమ డేటాను తిరిగి సంపాదించుకున్నాయి. అందులోనూ మన దేశానిదే రికార్డు. హాకర్ల బారిన పడిన కంపెనీలలో 20కి పైగా మన భారతదేశంలోనివే. హాకర్ల దాడికి ప్రభుత్వ/ప్రైవేట్ సంస్థలు అనే తేడా లేదు.

అయితే జపాన్ ప్రత్యేకతే ప్రత్యేకత! ఆ దేశానికి చెందిన 'ఫ్యూజి' కంపెనీ కూడా హాకర్ల దాడికి గురయ్యింది. కాని కంపెనీ బ్యాకప్ వ్యవస్థ నిర్వహణ పటిష్టంగా ఉండడంతో 'ఫ్యూజి' హాకర్ల బెదిరింపులకు లొంగలేదు.

సుమారు పది దేశాలలో దేశ పౌరుల ప్రైవసీని కాపాడే చట్టాలు, శాసనాలు పటిష్టంగా అమలు పరచబడుతున్నాయి. అయితే యూరపియన్ యూనియన్ జిడిపిఆర్ చాలా ప్రామాణికమైనది.

1971లో అమెరికా రాజ్యాంగానికి తేబడిన సవరణ వ్యక్తిగత ప్రైవసీకి పెద్దపీట వేస్తోంది. మనదేశంలో 2008లో చేసిన సవరణ ద్వారా అమలులోకి వచ్చిన '664' దుర్వినియోగం అయిందన్న కారణంగానే భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతకరమంటూ 2015లో సుప్రీంకోర్టు దానిని కొట్టి వేసింది. శ్రేయా సింఘాల్ కేసు సందర్భంగా ఇచ్చిన ఆ తీర్పుకు నేటికీ మన్నన దక్కలేదు. 'వ్యక్తిగత గౌరవం రాజ్యాంగ మౌలిక సూత్రం. వ్యక్తి ప్రైవసీ దాని పరిధిలోనికే వస్తుంది' అని 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 2018లో తీర్పు చెప్పింది. వ్యక్తిగత గోప్యత సైతం ప్రాథమిక హక్కుల పరిధిలోనికే వస్తుందని, ఆ హక్కును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పింది.

2019 నాటి వ్యక్తిగత సమాచార భద్రత బిల్లు సైతం లోపభూయిష్టంగా ఉందని విమర్శలు చెలరేగాయి. సమాచార భద్రత నిర్దేశిత ప్రమాణాల మేరకు లేదని, మరింత రక్షణ అవసరమని విమర్శ వచ్చింది. సాంకేతికత వినియోగం లేకుండా ఏ పనీ, లావాదేవీ పూర్తికాని నేటి ప్రపంచంలో దేశ పౌరుల ప్రయోజనాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాలదే.

అనతికాలంలోనే విస్తృతంగా వినియోగంలోకి వచ్చి పౌరుల దైనందిన జీవితంలో భాగమైపోయిన వాట్సప్, ఫేస్‌బుక్‌లతో తన వినియోగదారుల డేటాను పంచుకుంటున్నట్లు ప్రకటించినప్పుడు తీవ్రమైన వ్యతిరేకత ఎదురైంది. ఇష్టం లేనివాళ్లు వాట్సప్ నుండి వైదొలగవచ్చుని ఖరా ఖండీగా చెప్పింది ఆ సంస్థ. ఆ చర్య భారత

శాస్త్రీయ పంథాలో తత్వశాస్త్రం

యు.ఎ. ఖారిన్ *రాసిన 'ఫండమెంటల్స్ ఆఫ్ డయలెక్టిక్స్' పుస్తకంలోని రెండవ అధ్యాయంలో మొదటి ఉపశీర్షిక : అనువాదం - రాజేంద్రబాబు అర్విణి*

నూతన రీతిలో ప్రాపంచిక తత్వశాస్త్ర దృక్పథం – సామాజిక అవసరం.

గతితార్కిక, చారిత్రిక భౌతిక వాదాన్ని మొట్టమొదట కార్ల్‌మార్క్స్ (1818–1883), ఫ్రెడరిక్ ఎంగెల్స్ (1820–1895)లు ప్రతిపాదించారు. తదుపరి నూతన చారిత్రిక పరిస్థితుల కనుగుణంగా వ్లాదిమిర్ ఇల్విచ్ ఉల్యోనోవ్ లెనిన్ (1870–1924) ఆ సిద్ధాంతాన్ని వృద్ధిపరచారు.

19వ శతాబ్దపు అర్ధ భాగంలో అంటే 1840వ దశకంలో నికార్సయిన శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథం ఒక సామాజిక అవసరంగా ముందుకు వచ్చింది. తత్ఫలితంగా గతితార్కిక చారిత్రిక భౌతికవాదం ఆవిర్భవించింది. అందుకు తగిన వస్తుగత పరిస్థితులు ఆ కాలంలో నెలకొనడం అందుకు కారణం. అన్నింటికీ మించి, మార్క్సిజం లాగా గతితార్కిక భౌతికవాదం కూడా సామాజిక ఆర్థిక కారణాల వల్ల ఉనికిలోకి వచ్చింది: పెట్టుబడిదారీ విధానం బలపడింది, దానితోపాటు అందులోని వైరుధ్యాలు కూడా తీవ్రతరమయ్యాయి, పెరిగిన పెట్టుబడితో పాటు శ్రమశక్తి కూడా బలోపేతమయింది, ఈ రెండింటి మధ్య, అదే మాదిరి శ్రామికవర్గం, బూర్జువా వర్గం మధ్య ఘర్షణ వాతావరణం తీవ్రతరం అయింది. పెట్టుబడిదారీ పద్ధతులలో ఉత్పత్తి ప్రారంభమయిన కారణంగా శ్రామిక వర్గం రూపు దిద్దుకుంది. ఈ పరిణామంతో రాజకీయ అవగాహన, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా వర్గ పోరాటంలో సంస్థాగత నిర్మాణ సామర్థ్యం వృద్ధి చెందింది. సామాజిక అణిచివేతను నిరసిస్తూ పెద్దఎత్తున ఉద్యమాలు, సమ్మెలు, విప్లవాత్మక చర్యలు పురుడు పోసుకున్నాయి. చరిత్రలో ప్రథమంగా కార్మికవర్గం స్వతంత్ర రాజకీయ శక్తిగా ఆవిర్భవించి, దాని ప్రాపంచిక దృక్పథం ఆ వర్గపు సామాజిక ఉనికిలో ప్రతిబింబించింది. ప్రారంభ దశలో ఉన్న ఆ కార్మిక వర్గానికి పెట్టుబడిదారీ అణిచివేతకు వ్యతిరేకంగా సామాజిక రుగ్మతల నుండి విముక్తి కోసం జరిగే పోరాటంలో లక్ష్యాల పట్ల శాస్త్రీయమయిన ధ్రువీకరణ, సమాజంలో జరిగే పరిణామాల పట్ల స్పష్టమయిన అవగాహన అవసరమయింది. సూటిగా చెప్పాలంటే, మార్క్సిస్టు సిద్ధాంతం విప్లవ శక్తులయిన శ్రామిక వర్గ శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథం. చారిత్రిక క్రమంలో గతితార్కిక భౌతికవాదం అంతకు ముందు సంవత్సరాలలో ఉద్భవించే అవకాశం లేదు. ఎందుచేతనంటే, గతితార్కిక భౌతికవాద భావాలు మొత్తంగా కార్మికవర్గం భావజాలం, కార్మిక వర్గం కాక మరే ఇతర వర్గానికి సంబంధించిన భావజాలం కాదు. గతితార్కిక భౌతికవాదం పురాతన కాలంలో భారత, చైనా దేశాలలో ఉనికిలో ఉండేదని కొంతమంది అభిప్రాయం. కానీ అది తప్పు. కార్మిక వర్గమే ఉనికిలో లేనప్పుడు, దాని భావజాలం ఉండే ప్రశ్నయే లేదు.

అదీకాక, గతితార్కిక భౌతిక వాదం కేవలం సాంఘిక కారణాల వల్ల మాత్రమే పుట్టుకు రాలేదు. 19వ శతాబ్దపు మొదటి అర్ధ భాగంలో ప్రకృతి శాస్త్రాల అధ్యయనంలో సాధించిన పురోగమనం వల్ల కూడా ఈ నూతన భౌతికవాద తత్వ భావజాలం పుట్టుక సాధ్యమయింది. పలు నూతన ఆవిష్కరణల కారణంగా ప్రకృతి శాస్త్రాలలో జీవం తొణికిసలాడింది. ద్రవ్య నిత్యత్వ నియమం, ద్రవ్య మార్పు నియమం, జంతువుల, మొక్కల శరీర నిర్మాణంలో కణాల పాత్ర గురించిన సిద్ధాంతం, ప్రఖ్యాత ఇంగ్లిష్ శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం – ఇవీ ముఖ్యమయిన ఆవిష్కరణలు. ఇవీ, మరికొన్ని నూతన ఆవిష్కరణలు ప్రకృతికి సంబంధించిన ప్రాచీన కాలపు ఆధిభౌతిక భావనాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రపంచం అంటే మార్పులేని, పరివర్తనలేని ఒకే ఒక్క ఏక మొత్తం అన్న భావన తప్పు

రాజ్యాంగం కల్పించే వ్యక్తిగత భద్రతకు భంగం కలిగించగల అవకాశాలు ఉన్నాయని సిసిఐ ఆ సంస్థకు నోటీస్ ఇచ్చింది. కేంద్రానికి వాట్సప్‌కు నడుమ జరుగుతున్న న్యాయ పోరాటంలో తీర్పు జూలై 30కి వాయిదా పడిన నేపథ్యంలో వాట్సాప్ తన ప్రైవసీ పాలసీ అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన 'డేటా ప్రొటెక్షన్' బిల్లు చట్టం రూపం దాల్చేవరకు ప్రస్తుతమున్న పరిస్థితే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

మన కొత్త ఐటి మార్గదర్శకాల ప్రకారం సోషల్ మీడియా, మిగిలిన స్ట్రీమింగ్ సంస్థలు ఒక రెసిడెంట్ ఆఫీసర్‌ను నియమించుకోవాలి. తమ సంస్థలలో పోస్టు చేయబడిన వివిధ రకాల కంటెంట్స్‌కు గతంలో వలె మధ్యవర్తిగా కాక, సంస్థలే నేరుగా జవాబుదారీ వహించవలసి ఉంటుంది. రెసిడెంట్ ఆఫీసర్‌కు ఫిర్యాదు అందిన వెంటనే వివాదాస్పద కంటెంట్‌ను తొలగించే చర్యలు చేపట్టాలి. స్త్రీలకు సంబంధించిన అభ్యంతరకరమైన పోస్టులనైతే 24 గంటల లోపుగానే తొలగించాలి. ఈ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించ వలసిన అవసరం తమకు లేదని, సంస్థ నియమావళి ప్రకారమే తాము కొనసాగుతామని మొదట్లో మొండికేసిన వాట్సాప్, ఆ దిశగా కొంత దిగివచ్చి ఇటీవలే స్థానికంగా అధికారిని నియమించింది. వినియోగించుకోగలిగిన స్థాయి పరిజ్ఞానం ఉన్నవారికి ఇది ఒక చిన్న ఊరట.


(రచయిత ఫ్రీలాన్స్ జర్నలిస్ట్) వీ

అని నిశ్చయంగా తెలియపరిచాయి. 19వ శతాబ్దపు అర్థ భాగంలో విజయం సాధించిన ప్రకృతి శాస్త్రాల అధ్యయనాలు ప్రకృతిలో సహజంగా సంభవించే పరిణామాల గురించి చెలామణిలో ఉన్న యాంత్రికమయిన భావనలు విడనాడాల్సిన అవసరాన్ని కల్పించాయి. ప్రకృతిలో, ప్రపంచంలో జరిగే ప్రతి మార్పులో ఉండే గుణాత్మక విలువను, వాటి మధ్య ఉండే సంబంధం గురించి, ఒక మార్పు మరొక మార్పుకు ఎలా దారి తీస్తుందో, ప్రకృతిలోని వివిధ అంశాలు ఎలా మార్పుకులోనయి అభివృద్ధి చెందుతాయో ఆ అధ్యయనాలు ఆమోదయోగ్యమయిన వివరణ ఇచ్చాయి. ఇవన్నీ గతితార్కిక ప్రాపంచిక దృక్పథానికి అనుకూలంగా తిరస్కరించలేని తర్కాన్ని సమకూర్చాయి. మార్క్స్, ఏంగిల్స్‌లు ఆ కాలంలోని శాస్త్రీయ నూతన ఆవిష్కరణలకు, పురోగతికి సైద్ధాంతిక సూత్రీకరణలను సమకూర్చి గతితార్కిక భౌతికవాదాన్ని ప్రతిపాదించారు.

చివరగా, మార్క్సిస్టు తత్వ భావజాలం ఏర్పడడంలో సైద్ధాంతిక వనరులు కూడా ప్రముఖ పాత్ర వహించాయి. గతితార్కిక భౌతిక వాదానికి, అంతకు ముందు ఉండిన తత్వశాస్త్ర భావనల మధ్య ఉన్న సంబంధం గురించి సరయిన రీతిలో చర్చ కొనసాగలేదు కాబట్టి, ఈ విషయంలో సమగ్రమయిన ఆలోచన అవసరం. గతితార్కిక భౌతిక వాదము, మార్క్సిస్టు తత్వశాస్త్రం నూతన సిద్ధాంతాలు కాదు, మౌలిక సిద్ధాంతాలు అసలే కాదు, అవి జర్మన్ తత్వవేత్తలు హెగెల్, ఫ్యూయర్ బాచ్‌లు వెల్లడించిన భావాలనే కలిపి అన్వయించినవే అన్న ధోరణి, పోకడలు కూడా ఉన్నాయి. మానవ సుదీర్ఘ చరిత్రలో పొందుపరచబడ్డ విలువైన భావాల పట్ల మార్క్సిజం నిర్లక్ష్యం వహించిందని కూడా తప్పుడు అభియోగం మోపిన వాళ్లూ ఉన్నారు. ఉదాహరణకు, గతితార్కిక భౌతికవాదం 'సమర్థనీయం' కాదని, మార్క్సిస్టు ఆలోచనా ధోరణి ఆధ్యాత్మిక విలువలను, ఉన్నతమయిన నైతిక ఆదర్శాలను తిరస్కరిస్తుంది కాబట్టి భారతీయ స్థితిగతులకు, ఇక్కడి పరిస్థితులకు అసలు ఆచరణ యోగ్యం కాదని కొంత మంది భారతీయ తత్వవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇలాంటి వాదనల గురించి అవన్నీ అసత్యాలని మాత్రమే మనం చెప్పగలం. మానవ నాగరికత క్రమంలో సాధించబడ్డ గొప్ప విజయాలకు మార్క్సిజం వ్యతిరేకం కాదు, ఆ గొప్ప విజయాలతో సంబంధం లేనిది కూడా కాదు. ఆ విజయాల కొనసాగింపే మార్క్సిజం అని కూడా చెప్పవచ్చు. గతంలో ఆధునిక రీతులలో ఆలోచించి పరిశోధనలు కొనసాగించిన ఆలోచనాపరులు వేసిన ప్రశ్నలకు గతితార్కిక భౌతికవాదాన్ని ప్రతిపాదించిన తత్వవేత్తలు సమాధానాలు కూడా సమకూర్చారు.

'కలెక్టెడ్ వర్క్స్' వాల్యూమ్ 31లో పేర్కొన్న లెనిన్ వ్యాఖ్యలు ఇవి: కార్ల్ మార్క్స్ "కాపిటలిజం పూర్తిగా ప్రవేశించిన కాలంలో వికసించిన మానవ విజ్ఞానం గట్టి పునాదిగా తన అధ్యయనాన్ని కొనసాగించాడు... ఆయన పునః సమీక్షించుకున్నాడు, విమర్శకు గురయ్యాడు, మనిషి ఆలోచన సృష్టించిన ప్రతి అంశాన్ని శ్రామిక వర్గ ఉద్యమానికి అన్వయించి చూసాడు, బూర్జువాలు పరిమితులతో తమ అంచులకు చుట్టుకొన్న లేదా బూర్జువాల పిచ్చి తలంపులతో తమ శక్తినంతా ఉపయోగించినా చేరుకోలేక పోయిన సిద్ధాంతాలను ప్రతిపాదించాడు." మార్క్సిజానికి ప్రత్యక్ష సిద్ధాంత వనరులు జర్మన్ ప్రాచీన శాస్త్రీయ తత్వశాస్త్రం, ఇంగ్లిష్ రాజకీయ అర్థశాస్త్రం, ఆచరణ వీలుకాని ఫ్రెంచ్ ఆదర్శవాద సోషలిజం (యుటోపియన్ సోషలిజం). ఇంతవరకు మనం మార్క్సిస్టు సిద్ధాంతానికి ముందు ఉన్న పూర్వ సిద్ధాంతాలకు మార్క్సిజానికి ఉన్న సంబంధం గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు సంక్షిప్తంగా ప్రాచీన జర్మన్ తత్వశాస్త్రం మూల సిద్ధాంతాల గురించి తెలుసుకుందాం.

మార్క్సిస్టు తత్వశాస్త్రం ఆవిర్భవించడానికి తోడ్పడిన పరిస్థితులు



భావ ప్రచారం ఎలా జరగాలి?

***ఉపాధ్యాయుడికి తన ప్రసంగ అంశంపై పట్టు, స్పష్టత ఉండాలనీ, విద్యార్థుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాన్ని బోధించాలనీ, మౌలిక అంశాలపై చర్చను ప్రోత్సహించాలనీ అంటున్నారు* లియో హ్యూబర్‌మన్**

1930ల చివరిలో ఒకసారి నేను కార్మికోద్యమంలో పనిచేస్తున్న వారికోసం జరిగిన అధ్యయన తరగతిలో కూర్చున్నాను. ఆ కార్మికులకు కొత్త విషయాలు నేర్చుకోవాలనే కోరిక ఉన్నదనేది సుస్పష్టం. రోజంతా రెక్కలు ముక్కలైయ్యే పనిచేసి వచ్చి కూడా సాయంత్రాలు, రాత్రులు జరిగే ఆ అధ్యయన తరగతులకు వాళ్లు హాజరయ్యారంటేనే వాళ్ళకు ఆ కోరిక ఉందన్నమాట. అక్కడ పాఠం చెప్పిన ఉపాధ్యాయుడికి తాను చెపుతున్న విషయం చాలా బాగా తెలుసు. ఆయన ఉపన్యాసం అద్భుతంగా సాగడమే దానికి నిదర్శనం. కాని, విచిత్రంగా విద్యార్థుల కోరిక, ఉపాధ్యాయుడి అవగాహన కలిసి కూడా కావలసిన ఫలితాన్ని సాధించలేకపోయాయి. ఎందుకంటే ఆ పాఠం ఒక గంట కూడా గడవకముందే విద్యార్థులలో చాలామంది నిద్రపద్దారు. అంతేకాదు, తరగతులకు వచ్చేవాళ్లు తగ్గిపోవడం మొదలైంది. మరునాటి తరగతికి సగం మంది విద్యార్థులే వచ్చారు. మూడో నాటికి నాలుగోవంతు మంది కూడా రాలేదు.

అమెరికాలో కార్మిక ఉద్యమంలో కార్మికులకు అవగాహన పెంపొందించే తరగతులన్నిటి అనుభవం దాదాపుగా ఇదే. కార్మిక ఉద్యమంలో కార్మికుల అవగాహన పెంచడం కోసం కేటాయించే నిధులను వాడుకోవలసి ఉందని కార్మిక సంఘ విద్యాశాఖ ప్రతినిధులు కోరగా పోరగా ఈ తరగతులు అయిష్టంగానే ఏర్పాటు అవుతాయి. కొన్నాళ్లు నడుస్తాయి. క్రమక్రమంగా వెనుకపట్టు పడతాయి. అప్పుడిక కార్మిక సంఘ నాయకుడు విజయం సాధించినట్టు 'చూడండి, కార్మికులకు నేర్చుకోవాలనే లేదు' అని ఫిర్యాదు చేస్తాడు. తన అనుభవంతో అప్పటికే నిరాశ పడిన ఉపాధ్యాయుడు కూడా ఆ మాట ఒప్పుకోక తప్పదు. కాని, ఈ నిర్ధారణ పూర్తిగా తప్పు. కార్మికులకు నేర్చుకోవాలని లేదనే మాట నిజం కాదు. అది ఎప్పుడూ వాస్తవం కాదు. ఈ వైఫల్యానికి కారణం ఏమంటే ఉపాధ్యాయుడికి ఎట్లా బోధించాలో తెలియదు.

ఈ అనుభవం కార్మిక సంఘ తరగతులకు మాత్రమే పరిమిత మైనది కూడా కాదు. దాదాపు అన్ని విప్లవ బృందాలలోనూ ఇలాగే జరుగుతుంటుంది. వెనుకబడిన దేశాలలో ఇది మరీ ఎక్కువగా జరగుతుంటుంది. అక్కడ చుట్టూ ఉన్న విప్లవ వాతావరణం వల్ల తరగతి గదులలోకి ఎంతో ఉత్సాహపరులైన కార్మికులు, రైతులు అంతకంతకూ ఎక్కువగా ప్రవేశిస్తుంటారు. కాని నిష్ఫలమైన బోధన వల్ల ఆ తరగతి గదులు అంత తొందరగానే ఖాళీ అయిపోతాయి.

అయితే ఇలా జరగడం తప్పనిసరి ఏమీ కాదు. కార్మికులు గానీ, రైతులు గానీ వాళ్లు అంతకుముందు ఎంత మాత్రమూ చదువు లేని వాళ్లైనప్పటికీ ఆ తరగతి గదులలో కొనసాగవచ్చు. కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. వాళ్లకు అందే బోధన మంచి బోధన కావల్సి ఉంటుంది.

మంచి బోధన అంటే ఏమిటి? ఇంతకుముందు మనం మాట్లాడుకున్న కార్మికులు తరగతిలో ఉపాధ్యాయుడు చేసిన పొరపాటు ఏమిటి? ఆయన ఉపన్యాసం మొదలుపెట్టాక పది నిమిషాలకు ఒక విద్యార్థి ప్రశ్న అడుగుతానని చెయ్యి లేపాడు. అది చాలా మంచి ఆలోచనాత్మకమైన ప్రశ్న. ఆ ఉపాధ్యాయుడు పొంగిపోయి తన భుజం తాను తట్టుకోవలసింది. తాను మాట్లాడడం మొదలుపెట్టి పది నిమిషాలు కాకముందే వింటున్నవారిలో ఆలోచనను ప్రేరేపించగలిగానని సంతోషపడవలసింది. వెళ్లి ఆ ప్రశ్న అడిగిన విద్యార్థిని కావాలించుకోవలసింది. కాని ఆ ఉపాధ్యాయుడు తత్తరపద్దాడు. ఆయన ఎంతో జాగ్రత్తగా ప్రణాళిక ప్రకారం తయారు చేసుకున్న పాఠం సాఫీగా సాగిపోతుంటే అడ్డంకి వచ్చిందని బాధ పద్దాడు. 'అ విషయానికి తరువాత వస్తాను' అని ఆ విద్యార్థి ఉత్సాహం మీద నీళ్లు చల్లాడు.

ఆ ఉపాధ్యాయుడు పొరపాటు ఎక్కడ ఉందంటే తాను చెపుతున్న పాఠ్యాంశం మీద మాత్రమే ఆయనకు దృష్టి ఉంది. కాని ఆయన దృష్టి విద్యార్థుల మీద ఉండవలసింది. ఆయన ఓ ఉపన్యాసకుడే కాని బోధకుడు కాదు. ఉపన్యాసకుడు పాఠ్యాంశాన్ని ఉపన్యసిస్తాడు. బోధకుడు ప్రజలకు బోధిస్తాడు. ఈ రెంటి మధ్య తేడా కీలకమైనది.

అయితే ఒక విషయం గుర్తించాలి. తరగతి గదులు చాలా పెద్దగా ఉన్నప్పుడు విద్యార్థులను విడివిడి మనుషులుగా చూడడం ఉపాధ్యాయుడికి సాధ్యం కానప్పుడు నా నిర్వచనం ప్రకారం మంచి బోధన సాధ్యం కాదు. అటువంటి సమయంలో ఆ ఉపాధ్యాయుడు తన పాఠ్యాంశాన్ని ఎంత అద్భుతంగా, ఎంత సజీవంగా వివరించగలిగాడు అనేదే గీటురాయి అవుతుంది. కాని ఇంతకుముందు నేను చెప్పిన కార్మికుల తరగతిలో పదిహేడు మంది మాత్రమే ఉన్నారు. ఇరవై ఐదు మందిదాకా ఉండే ఏ తరగతి లో నైనా ఉపాధ్యాయుడికి తన విద్యార్థుల గురించి విడివిడిగా తెలుసుకోవడం వీలవుతుంది. వారి విభిన్న నేపథ్యాలు ఏమిటి అని తెలుసుకున్నప్పుడు మంచి బోధన సాధ్యమవుతుంది.

అది ఎందుకు సాధ్యమవుతుందంటే ఉపాధ్యాయుడు తన విద్యార్థుల నేపథ్యాన్ని, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని దాని మీద ఆధారపడి తన పాఠాన్ని తయారు చేస్తాడు. తెలివైన, నైపుణ్యభరితమైన ప్రశ్నల ద్వారా ఆ విద్యార్థులందరినీ నేర్చుకొనే ప్రక్రియలో భాగం చేస్తాడు. పాఠ్యాంశం అనేది కేవలం ఒక లక్ష్యం మాత్రమే కాదు. అది విద్యార్థులను ఆలోచించేలా చేసే సాధనం. ప్రపంచాన్ని అందులో తమ స్థానాన్ని అర్థం చేసుకోవడానికి వారికి కొన్ని పనిముట్లు అందించే

సాధనం. అటువంటి ఒక తరగతి అయిపోయిన తరువాత ఆ గది నుంచి విద్యార్థులు ఒక కొత్త సమాచారాన్ని ఆకళించుకొని బైటపడతారు. తరగతి గదిలో ఒక మంచి చర్చ జరిగిందని, అందులో తాము క్రియాశీలంగా పాల్గొన్నామని అనుకుంటారు. పాఠ్యాంశం తమ అనుభవంతో ముడివడి ఉందని గుర్తిస్తారు. సమస్యలను విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే పద్ధతి తెలుసుకుంటారు. అంతర్గర్భిత శక్తుల గురించి అవగాహన పెంచుకుంటారు.

నేను ఇంతకు ముందు చెప్పిన కార్మికుల తరగతిలో మొదటి పాఠపు అంశం 'పెట్టుబడిదారీ విధానం' గురించి పరిచయం. నేను ఇంతకు ముందే చెప్పినట్టు ఆ ఉపాధ్యాయుడు భూస్వామ్య విధానం గురించీ, పెట్టుబడిదారీ విధానం మార్పు గురించీ, కార్ల్‌మార్క్స్ బోధనల గురించీ, కార్మికవర్గం ఎదుర్కొంటున్న దోపిడీ గురించీ వగైరా వగైరా అద్భుతమైన పాఠం చెప్పాడు. కాని, ఆయన బోధించలేదు. వివరిస్తూ పోయాడు. కార్మికవర్గం తన నిత్య జీవితంలో అనుభవించిన విషయాల గురించి ఆయన మాటల్లో వివరిస్తూ పోయాడు. నిజానికి ఆయన వారి అనుభవం నుంచే గ్రహించి విద్యార్థులు తమంతట తామే ఆ విశ్లేషణ చేసేలా చేయగలిగి ఉండేవాడు.

ఇదే విషయాన్ని కార్మికుల వేసవి పాఠశాలలో కార్మికోద్యమ నాయకులకు చెప్పిన పద్ధతి ఎలా ఉండిందో కింద వివరిస్తాను. ముందుగా చెప్పవలసిందేమంటే ఈ తరగతిలోనూ దాని తరవాత జరిగిన తరగతులలోనూ ఒక్కరు కూడా నిద్రపడలేదు. అక్కడ జరిగిన ఆసక్తికరమైన చర్చ ఇటు ఉపాధ్యాయుడిని, అటు విద్యార్థులను ఉత్సాహపరిచింది. విద్యార్థులు ఆ వేసవి పాఠశాల గురించి చాలా కుతూహలం కనబరిచారు. చివరిలో పెట్టిన పరీక్షలను బట్టి విద్యార్థులు బోధించిన విషయాలను నేర్చుకున్నారని కూడా బయటపడింది.

ఆ తరగతులు ఎట్లా జరిగాయో టెప్‌రికార్డింగ్ జరగలేదు. అందువల్ల నేను ఇక్కడ రాస్తున్నది జరిగిన దానిలో ఒక భాగం మాత్రమేనని గుర్తించాలి. నేను చేయదలచిందల్లా అక్కడ జరిగిన బోధనా పద్ధతి గురించి, చర్చ సరళి గురించి చూపించి ఆ సంవిధానాన్ని వివరించడం మత్రమే.

ప్ర. మీరు ఎక్కడ పనిచేస్తారు?

జ. విద్యార్థులు తాము ఏయే ఏయే పరిశ్రమలలో, కంపెనీలలో పనిచేస్తారో చెప్పారు. (ఈ ప్రశ్న వల్ల విద్యార్థుల నేపథ్యం తెలియడమే కాక ఉపాధ్యాయుడికి విద్యార్థుల గురించీ, విద్యార్థులకు తోటి విద్యార్థుల గురించీ తెలిసే అవకాశం ఉంది.)

ప్ర. మీరు ఎందుకు పనిచేస్తారు?

జ. బతకడానికి పని చేయాలి గద.

ప్ర. పనిచేయకపోతే తిండి ఎవరు పెడతారు.

జ. ప్రతివారం కిరాయి కట్టాలంటే సంపాయించొద్దా.

ప్ర. మీ కార్ఖానా యజమాని కూడా మీతో కలిసి పని చేస్తాడా?

జ. నవ్వులు.

జ. అబ్బా. ఆ రోజు రావాలి.

జ. నాకు ఆయన ఎవరో తెలిస్తే గా.

జ. మా కార్ఖానా యజమాని పెద్ద కార్పొరేషన్.

ప్ర. పోనీ ఆ కార్పొరేషన్ వాటాదారులలో ఎవరైనా, ఎప్పుడైనా మీ కార్ఖానాల్లో పనిచేశారా?

జ. ఉహూం. మా దగ్గర పనిచెయ్యరు.

జ. ఎందుకు చేస్తారండీ.

ప్ర. మరి, బతకాలంటే పని చేయాలి అని మీరందరు ఒప్పుకున్నారు కదా. కాని, కొంతమంది మాత్రం పని చెయ్యకుండానే బతుకుతున్నారు అని మీరే చెప్పుతున్నారే. అది ఎట్లా జరుగుతుంది?

జ. కార్ఖానా వాళ్లదే గనుక వాళ్లు పనిచెయ్యనక్కర్లేదు.

జ. వ్యాపారం నుంచి వాళ్లకు లాభాలు వస్తాయి గదా.

ప్ర. అంటే మన సమాజంలో రెండు రకాల మనుషులు ఉన్నారన్నమాట. ఒక బృందం మీది. మీరేమో బతకాలంటే ... పని చెయ్యాలి ఇక మరొక బృందం మీ యజమానులది. వాళ్లు బతకాలంటే ...

జ. ఆస్తి ఉండాలి

అప్పుడు ఆ ఉపాధ్యాయుడు నల్లబల్ల మీద రాశాడు.

ప్ర. మీకు ఎప్పుడూ పని ఉంటుందా?

రెండు బృందాలు

కార్మికులు — యజమానులు

బతకడం కోసం పనిచేస్తారు — ఆస్తి ఉన్నందువల్ల బతుకుతారు

జ. ఉంటుంది. ఒకసారి అయిదు నెలలు నన్ను పనిలోంచి తీసేసారు ఆర్థిక మాంద్యం అని చెప్పి ఓ ఏడాదిపాటు మా కార్ఖానా మూసేసారు

ప్ర. తాను పనిచేసే కార్ఖానా ఒక ఏడాది పాటు మూసేసారని మేరీ చెపుతోంది. కాని ఆమె పనిచేసేది బట్టల మిల్లులో. మరి ఆ మిల్లులో తయారయ్యే చొక్కాలు ప్రజలకు అవసరం లేదా? హెన్రీ పనిచేసే రిఫ్రిజిరేటర్‌ల కార్ఖానా అయిదు నెలలు మూసేసారట. మరి జనానికి రిఫ్రిజిరేటర్లు అక్కర్లేదా?

జ. జనానికి చొక్కాలు అయితే కావాలి. కాని కొనుక్కోవటానికి వాళ్లదగ్గర డబ్బులు లేవుగా. అందుకని మా యజమాని మిల్లు మూసేశాడు. హెన్రీ వాళ్ల యజమాని మార్కెట్‌లో రిఫ్రిజిరేటర్ అమ్మబోతే అమ్ముడు పోలేదు. అందుకని కార్ఖానా మూసేశాడు. నేనైనా అదే చేసే వాడిని. వ్యాపారం చేసేది లాభం కోసమే గదా. లాభం రాకపోతే వ్యాపారం మూసేయడమే.

ప్ర. అంటే మీరు చెప్పేదాని ప్రకారం జనానికి చొక్కాలు అవసరమైనా, రిఫ్రిజిరేటర్లు అవసరమే అయినా యజమానికి లాభం రాకపోతే అవి తయారు కావన్నమాట.

జ. అంతే మరి. ఆయన వ్యాపారంలో ఉన్నదే డబ్బులు చేసుకోవడానికి కదా. డబ్బులు రాకపోతే, కార్ఖానా మూసేస్తాడు. యజమాని మంచివాడా చెడ్డవాడా అనేది సమస్య కాదు. లాభం రాకపోతే మూసుకొని పోవలసిందే.

ప్ర. అంటే మీరు అనేదాని ప్రకారం మన ఉత్పత్తి పద్ధతిలో లాభం వస్తేనే వస్తువులు తయారుఅవుతాయన్నమాట. అంతేనా?

జ. కచ్చితంగా అంతే. లాభం అంటూ లేకపోతే సరుకుల తయారీయే ఉండదు.

ప్ర. ఇది ఎల్లప్పుడూ ఇలాగే ఉందా?

జ. ఏమో ఉండొచ్చు. ఉహూం. ఒకప్పుడు ఎలా ఉండేదంటే. జనం వాళ్లకు కావల సింది ఏదైనా వాళ్లకు కావలసినప్పుడు వాళ్లే చేసుకునేవాళ్లు.

ప్ర. మరి ఇప్పుడు కూడా మనుషులు చొక్కాల్లో, రిఫ్రిజిరేటర్లో, వాషింగ్ మెషిన్లో, వాహనాలో తమంత తామే ఎందుకు చేసుకోలేరు?

జ. వాళ్లదగ్గర డబ్బులు లేవు కదా. ఈ రోజుల్లో జనం కోరుకునేవన్నీ చేయాలంటే కార్ఖానాలు ఉండాలి, ముడిసరుకులు ఉండాలి, బోలేడు ఖరీదైన యంత్రాలు ఉండాలి.

ఇప్పుడిక మనం ఇప్పటిదాకా చర్చించిన దాన్ని ఒక్కచోటికి తెద్దాం. మన ఉత్పత్తి విధానంలో రెండు రకాల మనుషులు ఉన్నారు అని ముందు చూసాం.

దాని కింద యజమానులు ఆస్తిని సొంతం చేసుకోవడం ద్వారా

(ఉపాధ్యాయుడు నల్లబల్లవైపు చూపెడుతాడు)

'రెండు బృందాలు

కార్మికులు — యజమానులు

బతకడం కోసం పనిచేస్తారు — ఆస్తి ఉన్నందువల్ల బతుకుతారు

బతుకుతుంటారు అనుకున్నాం గదా. యజమానుల దగ్గర యజమానుల సొంత ఆస్తిగా ఉండేదేమిటి?

కార్ఖానాలు, పనిముట్లు, యంత్రాలు, ముడిసరుకులు వీటినే ఉత్పత్తి సాధనాలు అంటారు

మన సమాజంలో వస్తువులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన వాటన్నిటినీ యజమానులు సొంతం చేసుకున్నారు. ఇటువంటి ఉత్పత్తి విధానాన్ని ఏమంటారంటే

(ఉపాధ్యాయుడు నల్లబల్ల మీద రాస్తాడు)

'పెట్టుబడిదారీ విధానం'

దీని లక్ష్యం ఏమంటే, అవసరమైన వస్తువులు ఉత్పత్తి చేయటం కాదు. మరి లాభం కోసం ఉత్పత్తి చేయటం.

ప్ర. సరే, ఇప్పుడు మళ్లీ కొనసాగిద్దాం. యజమానులను, లేదా ఉత్పత్తి సాధనాల సొంతదారులను పెట్టుబడిదారులు అని అంటారు. ఈ రెండు బృందాలలో అంటే కార్మికులలో, పెట్టుబడిదారులలో ఎవరికి ఎక్కువ శక్తి ఉంది? ఎందుకు?

జ. యజమానులకే ఎక్కువ శక్తి ఉంది. ఎందుకంటే వాళ్లదగ్గర డబ్బు ఉందిగా. పెట్టుబడిదారులకే ఎక్కువ శక్తి ఉంది. ఎందుకంటే వాళ్లు నీకు ఉద్యోగం ఇవ్వకపోతే నీ బతుకే గడవదు. పెట్టుబడిదారులకే ఎక్కువ శక్తి ఉంది. ఎందుకంటే నువ్వు పనిచేయడం మానేసావు అనుకో ఆకలికి మాడి చస్తావు. వాళ్లు పనిచేయకపోయినా బతకడానికి సరిపోయే డబ్బు ఉంది.

ప్ర. మరి అంత శక్తి వాళ్లకి ఎక్కడి నుంచి వచ్చింది?

జ. ఉత్పత్తి సాధనాలు వాళ్ల సొంతం గనుక.

ఏ బృందానికి ప్రభుత్వాన్ని శాసించే శక్తి ఉంది? ఈ ప్రశ్నకు జవాబు నన్నే చెప్పనివ్వండి. చాలా రోజుల కింద రాసిన ఒక పుస్తకం నుంచి నేను ఆ జవాబు చదివి వినిపిస్తాను. 'ఈ పరిస్థితి వాస్తవాలు ఎలా ఉంటాయంటే ఈ దేశపు ముడిసరుకలన్నిటినీ ఒక అత్యల్ప సంఖ్యాక బృందం తన అదుపులో పెట్టుకుంటుంది. ఒక అత్యల్ప సంఖ్యాక బృందానికి మొత్తం నీటి మీద అధికారం ఉంటుంది. వారికే రైలు మార్గాలమీద అధికారం ఉంటుంది. వాళ్ల మధ్య వాళ్లు కుదుర్చుకునే ఒప్పందాలతో వాళ్లే ధరలను అదుపు చేస్తారు. దేశంలో సాగే రుణ లావాదేవీలన్నీ కూడా వాళ్లే నియంత్రిస్తారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వపు యజమానులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని పెట్టుబడిదారులకూ, పారిశ్రామివేత్తలకూ ఉమ్మడి యజమానులే'.

ఈ మాటలు రాసినాయనకు ఈ విషయాలు చాలా బాగా తెలిసి ఉండాలి. ఎందుకంటే ఆయన ఈ మాటలు రాసినప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు అధ్యక్షుడిగా ఉన్నాడు. ఆయన పేరు ఉడ్రోవిల్సన్.

మన వచ్చే పాఠంలో పెట్టుబడిదారీవర్గపు శక్తినుంచి కార్మిక వర్గం తనను తాను ఎట్లా పరిరక్షించుకోగలదో చర్చించుకుందాం.

ఇది ఆ పాఠం. ఈ పాఠం నుంచి అర్థమయ్యేదేమంటే చర్చ అనేది ఎప్పుడైనా ఇక్కడా, అక్కడా అన్నిచోట్లా తిరుగుతూ గమ్యం లేకుండా సాగేది కాదు. మంచి ఉపాధ్యాయుడు తాను చెప్పదలచుకున్న విషయాన్ని ఉపన్యాసకుడిలాగా సమర్థంగా తెలుసుకోవాలి. ఉపన్యాసకుడికి తన ప్రసంగ అంశం మీద ఎంత పట్టు ఉంటుందో అంత పట్టు తెచ్చుకోవాలి. దానితో పాటు తన విద్యార్థుల అనుభవాల ఆధారంగా తన పాఠ్యాంశాన్ని ఎంత బాగా వివరించవచ్చునో ఆలోచించాలి. తన పాఠపు ప్రణాళిక స్పష్టంగా ఉండాలి. అంటే ఒక కచ్చితమైన ప్రణాళిక ఉండి అటూ ఇటూ జరగకూడదని కాదు. విద్యార్థుల ప్రతిస్పందనలో ఒక ఆసక్తికరమైన అంశం వస్తే దాన్ని గ్రహించి ముందుకు తీసుకుపోకూడదని కాదు. ప్రణాళిక ఉండాలి అంటే దాని అర్థం ఏమంటే అగమ్య గోచరంగా పక్కదారి పట్టకూడదని మాత్రమే. ఆ ఉపాధ్యాయుడి పాఠానికి ఒక మొదలు, ఒక మధ్య, ఒక ముగింపు ఉండాలి. చర్చ జరగడానికన్నా ముందే చర్చలో తాను ఏ మౌలిక అంశాలను లేవనెత్తదల్చుకున్నాడో స్పష్టత ఉండాలి. వాటినే లేవనెత్తాలి.

గుర్తుంచుకోవలసిన మరొక కీలక అంశం ఏమంటే చర్చ ఎప్పుడూ ఉపాధ్యాయుడికి ఒక విద్యార్థికి మధ్య సంభాషణగా జరగకూడదు. అది మొదలైందంటే ఇతర విద్యార్థులు ఈ పాఠాన్ని తాము వినక్కర్లేదని అనుకుంటారు. ఉపాధ్యాయుడు తమను నేరుగా ప్రశ్నించే వరకూ తమకు జోక్యం లేదనుకుంటారు. కాని, విద్యార్థులందరూ మరొక విద్యార్థి ప్రతిస్పందనలను, ఉపాధ్యాయుడి ప్రశ్నలను విని అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఇటువంటి సాధారణ భాగస్వామ్యాన్ని సాధించడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. 'ఫిలిప్ ఇప్పుడు జాన్ అన్నదానితో నీకు ఏకీభావం ఉందా? లేదా. మరి నా ప్రశ్నకు నీ జవాబు ఏమిటి' అని ప్రశ్నించడం ద్వారా ఒక విద్యార్థికి మరొక విద్యార్థికి సంబంధం కల్పించవచ్చు.

ఇక్కడ మరొక విషయం చెప్పాలి. మంచి ఉపాధ్యాయుడు ఒక పొరపాటు ఎప్పుడూ చెయ్యకూడదు. విద్యార్థులను ప్రశ్నలను అడిగేటప్పుడు ఎప్పుడు వరుస పాటించగూడదు. మొదటి ప్రశ్న మొదటి విద్యార్థికి, రెండో ప్రశ్న అతని పక్క విద్యార్థికి, మూడో ప్రశ్న అతని పక్క విద్యార్థికి వేస్తూ పోతే చివరి వరుసలో కూర్చున్న విద్యార్థి ప్రశ్నలు పట్టించుకోవడం మానేస్తాడు. ఎందుకంటే ఉపాధ్యాయుడు తనను ఎప్పుడు ప్రశ్న అడుగుతాడో, తాను ఎప్పుడు పాల్గొనవలసి ఉంటుందో అతనికి తెలిసిపోతుంది. అప్పటిదాకా జరిగే చర్చ తనకు అనవసరం అనుకుంటాడు.

బెంగాల్ ఎన్నికల ఫలితాలను ఎలా అర్థం చేసుకోవాలి?

బెంగాల్‌లో వామపక్షాల ఓటమికి కారణాలను అన్వేషించే క్రమంలో 1977 కు ముందరి స్థితిని, అనంతర పరిణామాలను వివరిస్తున్నారు **కొండూరి వీరయ్య**

(జూలై సంచిక తరువాయి)

బెంగాల్ ఎన్నికల సమీక్ష గురించి జూలై సంచికలో రాసిన వ్యాసం విషయ ప్రాధాన్యత రీత్యా సహజంగానే భిన్నమైన స్పందనలు వచ్చాయి. దాదాపు అర్ధ శతాబ్ది చరిత్రను రెండు మూడు పేజీలకు కుదించి రాయడం సాధ్యం కాదు. అందులోనూ వర్తమాన చరిత్రను పరామర్శించేటప్పుడు అనివార్యంగా స్వీయ మానసిక ధోరణులకు గురికావడం సహజం. అందులోనూ ఇటువంటి సంక్లిష్ట వర్తమాన చరిత్రను అర్థం చేసుకునే ప్రయత్నంలో వచ్చే విశ్లేషణలను తామెంచుకున్న ప్రాతిపదికల ఆధారంగా మదింపు, అంచనా వేసే ప్రయత్నం కూడా అంతే సహజం. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి వ్యాసానికి వచ్చిన స్పందనల్లో కూడా అటువంటి అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బెంగాల్ పరిణామాల పట్ల నేను రాస్తున్న వరుసక్రమం పూర్తయ్యాక మరింత లోతైన పరిశీలనలతో స్పందనలు వస్తాయని ఆశిస్తున్నాను. ఇటువంటి భిన్నాభిప్రాయాల సంఘర్షణకు వీక్షణం మాస పత్రికలో అవకాశం ఇచ్చినందుకు సంపాదక మండలికి ధన్యవాదాలు.

బెంగాల్‌లో వామపక్ష సంఘటన అధికారానికి రావడానికి దారితీసిన పరిస్థితుల గురించి జూలై సంచికలో వివరించాను. పూర్తిగా రాజకీయ అస్థిరతకు, ఆర్థిక స్తబ్ధతకు గురైన రాష్ట్రాన్ని రాజకీయ సుస్థిరత, ఆర్థికాభివృద్ధి దిశగా నడిపించే ఎజెండాను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకత్వంలో వామపక్ష సంఘటన ప్రజల ముందుంచడంతో ప్రజలు వామపక్ష సంఘటనకు అధికారం కట్టబెట్టారు. ఈ ఎజెండా రూపుదిద్దడానికి తీసుకున్న చర్యలు, సాగించిన ఉద్యమాలు, ఇందిరా గాంధీ అధికారానికి వచ్చే నాటికి పాలకవర్గ కూటమి ప్రజాస్వామ్యం సాగిస్తున్న దాడి, దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎగసిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాలు, అందులో వామపక్షాల సూత్రబద్ధ వైఖరి వంటి అంశాలు ప్రజల్లో వామ పక్షాలు, ప్రత్యేకించి సిపిఎం పట్ల ఆదరణ పెరగడానికి దారి తీసింది. ఈ పరిస్థితుల్లో అధికారానికి వచ్చిన వామపక్ష సంఘటన తన ముందున్న లక్ష్యాలను సరిగ్గానే అంచానా వేసుకుంది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, రాష్ట్రాన్ని ఆర్థికాభివృద్ధి పట్టాలెక్కించడం ఈ రెండు లక్ష్యాలు.

అంతేకాదు, విద్యార్థులను ఒక వరుసలో పిలిచి ప్రశ్నలు వేయగూడదనడానికి మరొక ముఖ్యమైన కారణం ఉంది. మంచి ఉపాధ్యాయుడికి తన పాఠ్యాంశం మీదకన్నా విద్యార్థుల మీద ఎక్కువ కేంద్రీకరణ ఉండాలి. ఆ విద్యార్థులందరూ ఆలోచించడం నేర్చుకోవాలని ఆ ఉపాధ్యాయుడు అనుకోవాలి. ఉపాధ్యాయుడు కనుక శ్రద్ధగా ఉంటే తన పని సక్రమంగా నిర్వహిస్తే విద్యార్థులందరూ చర్చలో పాల్గొంటారు. వాళ్ల నేపథ్యాలు ఏమిటి, శక్తియుక్తులు ఏమిటి ఉపాధ్యాయుడికి అర్థమైతుంది. ఉపాధ్యాయుడికి తన విద్యార్థుల గురుంచి అవగాహన కలుగుతుంది. అప్పుడు వేరు వేరు విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఉపాధ్యాయుడు వాళ్లను ప్రశ్నిస్తాడు. తక్కువ సామర్థ్యం ఉన్న విద్యార్థులకు సులభమైన ప్రశ్నలు వేస్తాడు. వాళ్లు వాటికి జవాబు చెప్పి తాము సాధించగలిగామని ఆత్మవిశ్వాసం పొందుతారు. కష్టమైన ప్రశ్నలను, చిక్కు ప్రశ్నలను తెలివైన విద్యార్థులకు వేస్తాడు. వాళ్లు తమ ఆలోచనలను విస్తరించుకోవడానికి, ఉన్న చోట ఆగిపోయి ఆసక్తి పోగొట్టుకోకుండా ఉండడానికి అది వీలు కల్పిస్తుంది.

మంచి ఉపాధ్యాయుడు తన పాఠం చెప్పేటప్పుడు ఎప్పుడైనా నల్లబల్ల లేకుండా చెప్పకూడదు. అంతేకాదు, నల్లబల్ల మీద తాను రాసే మౌలిక అంశాలను విద్యార్థులు తమ నోట్ పుస్తకాలలో ఇతర నోట్స్‌తో పాటు రాసుకోవాలని ఉపాధ్యాయుడు నొక్కి చెప్పాలి. నల్లబల్ల, నోట్ పుస్తకం అనేవి నొక్కి చెప్పడానికి ఒక గట్టి కారణం ఉంది. కొందరు మనుషులు వినడం ద్వారా నేర్చుకుంటారు. కొందరు మనుషులు చూడడం ద్వారా నేర్చుకుంటారు. మరికొందరు మనుషులు తమ కండరాలను వినియోగించడం ద్వారా మాత్రమే నేర్చుకుంటారు. దాదాపు మనుషులు ఈ మూడు పద్ధతుల సమ్మేళనం ద్వారా నేర్చుకుంటారు. అందువల్ల కేవలం చర్చ సాగితే వినడం ద్వారా నేర్చుకునే వాళ్లకి అందుతుంది. మౌలిక అంశాలను నల్లబల్ల మీద రాస్తే చూడడం ద్వారా నేర్చుకునేవాళ్లు తెలుసుకుంటారు. ఆ విషయాలను తమ నోట్ పుస్తకాలలో రాసుకొమ్మని చెప్తే తమ కండరాలను వినియోగించడం ద్వారా నేర్చుకునే వాళ్లకు తెలుస్తుంది. అంతేకాదు, ప్రతి పాఠానికి ప్రాథమిక అంశాలను నోట్ చేసుకున్న నోట్ పుస్తకం విద్యార్థికి ఆ తరువాత సమీక్షించుకోవడానికి ఉపయోగపడుతుంది. ఆ విద్యార్థులలో తెలివైన వాళ్ళకు అవసరమైనప్పుడు ఇతరులకు బోధించడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. నిజానికి ఆ అవసరం ఎంతగానో ఉంది. ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో కార్మికులకు, విప్లవోద్యమంలోకి కొత్తగా వస్తున్నవారికి, రైతులకు ఎన్నెన్నో తరగతులు నిర్వహించవలసి ఉంది.

(మంత్లీ రివ్యూ ప్రెస్ ప్రచురించిన స్టడీస్ ఇన్ సోషలిస్ట్ పెడగాగీ పుస్తకం నుంచి)
(వీక్షణం ఆగస్టు 2008 సంచిక నుంచి)

వీ

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జ్యోతిబసు జూన్ 22, 1977న మాట్లాడుతూ "గత కొన్నేళ్లుగా ప్రజాస్వామిక హక్కులు, పౌర స్వేచ్ఛపై దాడి పెరిగింది. ఈ హక్కులు, అవకాశాలు పూర్తిగా రద్దు చేయడానికి కూడా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వామపక్ష సంఘటన ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పరిరక్షించడానికి కంకణం కట్టుకుంటుందని హామీ ఇస్తున్నాను. ఆర్థిక వ్యవస్థ కకావికలైంది. ప్రజల కష్టాలు చెప్పనలవిగాకుండా ఉన్నాయి. ఆర్థిక సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తాము" అని ప్రకటించాడు.

ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెచ్చేందుకు, ప్రజల జీవనోపాధికి కనీస గ్యారంటీ కల్పించేందుకు భూసంస్కరణలు, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం పంచాయితీ రాజ్ సంస్కరణలకు వామపక్ష సంఘటన ప్రభుత్వం శిఖరాగ్ర ప్రాధాన్యతనిచ్చింది. అప్పటికి ఉనికిలో ఉన్న ఆర్థిక చట్రంలో రాజ్యాంగం అనుమతించిన మేరకు సర్దుబాట్లు, మార్పులు చేసుకుంటూ వాపమక్ష ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రధానంగా గ్రామీణ పేదలు, చిన్న సన్నకారు రైతాంగం, కౌలు రైతాంగం, మధ్యతరగతి రైతాంగం లబ్ది పొందారు. ఆచరణాత్మక రాజకీయాలకు దూరంగా ఉన్న వాళ్లు, రాజకీయాలతో పనిలేని పడక్కుర్చీ మేధావులు ఈ చర్యలకు స్పందిస్తూ సిపిఎం నాయకత్వంలోని వామపక్ష సంఘటన సాయుధపోరాటం ద్వారా విప్లవం సాధించాలన్న లక్ష్యాన్ని పక్కన పెట్టిందనీ, పార్లమెంటరీ రాజకీయాల్లో కూరుకుపోయిందనీ విమర్శించారు.

వామపక్ష సంఘటన ప్రభుత్వం ఈ మేధావులు, విప్లవ వాగాడంబరులకు సమాధానాలిస్తూ కూర్చోవడం కంటే ప్రజల్లో పునాదిని విస్తరింపచేసుకోవడం, సాధించిన రాజకీయ విజయాలకు వ్యవస్థాగత రూపాన్నివ్వడం ప్రాధాన్యతగా భావించింది. గ్రామీణ ప్రాంతంలో భూసంబంధాల్లో వామపక్ష సంఘటన తెచ్చిన మార్పులు, అమలు చేసిన సంస్కరణలు విస్తృత ప్రజానీకానికి కనీస జీవన భద్రతను గ్యారంటీ చేశాయి. ప్రణాళిక సంఘం నివేదికల ప్రకారం దేశంలోని ప్రధానమైన 19 పెద్ద రాష్ట్రాల్లో స్థూల రాష్ట్రోత్పత్తిలో బెంగాల్ 13వ స్థానంలో ఉంటే 1990 దశకం నాటికి ఆరో స్థానానికి ఎదిగింది. రాష్ట్రంలో 1973–1974 నాటికి 73.16 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉంటే 1999–2000 నాటికి వీరి సంఖ్యను 31.85 శాతానికి తగ్గించడంలో వామపక్ష సంఘటన అనుసరించిన ఆర్థిక విధానాలు కీలకపాత్ర పోషించాయన్నది తిరస్కరించలేని వాస్తవం. రాష్ట్రంలో వ్యవసాయ రంగ వృద్ధి రేటు 1970–80 మధ్య కాలంలో 0.57 శాతంగా ఉంటే 1980–1995 మధ్య కాలానికి 4.39 శాతానికి పెరిగింది. 1980 దశకంలో బెంగాల్ ప్రజల ఆర్థిక పరిస్థితుల్లో చెప్పుకోదగ్గ మెరుగదల వచ్చిందని అర్థం చేసుకోవటానికి ఈ వివరాలు ఉపయోగపడతాయి.

రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవడానికి 1960 దశకం నాటి ఐక్య సంఘటన ప్రభుత్వాల్లో వామపక్షాల భాగస్వామ్యం ఉపయోగపడింది. గత అనుభవాలతో రూపొందించిన ఆపరేషన్ బర్గా కేవలం కౌలుదార్ల నమోదుకు పరిమితం కాలేదు. నమోదైన కౌలుదార్లకు చట్టపరమైన హక్కులు గ్యారంటీ చేయడం, సీలింగ్‌కు మించి ఉన్న భూములు స్వాధీనం చేసుకుని గ్రామీణ పేదలకు పంచటం, కౌల్దారులకు సంస్థాగత రుణాలు అందుబాటులోకి తేవటం, సాగుదార్ల కుటుంబాలపై వడ్డీ భారాన్ని తగ్గించడం, నివాస ప్రాంతాలకు పట్టాలు మంజూరు చేయటం, బేదఖళ్లను కట్టడి చేయడం, కరువుకాటకాల్లో దివాళా తీసి అప్పులు తీర్చడానికి పొలం అమ్ముకున్న రైతాంగానికి వడ్డీవ్యాపారులు, భూస్వాముల నుండి ఆ భూములు స్వాధీనం చేసుకుని తిరిగి అప్పగించడం, పనికి ఆహార పథకాన్ని రూపొందించటం వంటి అనేక అంశాలు, కోణాలు సిపిఎం నాయకత్వంలోని వామపక్ష సంఘటన రూపొందించిన గ్రామీణాభివృద్ధి ప్రణాళికలో అంతర్భాగంగా ఉన్నాయి. సంస్థాగతంగా చూస్తే ఇవన్నీ విస్తృతమైన గ్రామీణాభివృద్ధి చట్రంలో ఒకదానితో ఒకటి ముడిపడిన అంశాలు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా సీలింగ్ చట్టాలు వచ్చినా, సీలింగ్ మిగులు భూములను అంతో ఇంతో పంచినా గ్రామీణాభివృద్ధికి సంబంధించిన మిగిలిన సంస్థాగత కోణాల్లో జోక్యం చేసుకోకపోవటంతో బెంగాల్ సాధించిన విజయాలు ఆ రాష్ట్రాలు సాధించలేకపోయాయి.

నక్సల్‌బరి ఆందోళన రాష్ట్రంలో భూయాజమాన్యంలోని అసమానతల తీవ్రతను మరింత ముందుకు తెచ్చింది. ఈ తిరుగుబాటు గ్రామీణ బెంగాల్‌లో అసమానతలను రూపుమాపటానికి అవసరమైతే సాయుధ ఘర్షణకు కూడా పేదలు సిద్ధపడుతున్నారన్న వాస్తవాన్ని కూడా తెరమీదకు తెచ్చింది. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భూసంస్కరణల మంత్రి హరేకృష్ణ కోనార్ ఆయా ప్రాంతాల్లోని వాస్తవికత స్థితిని అంచనా వేయటానికి సాధ్యమైనన్ని ఎక్కువ గ్రామాలు పర్యటించారు. ఇటువంటి కృషి ద్వారానే మొత్తం రెవెన్యూ యంత్రాంగాన్ని వాపమక్ష సంఘటన లక్ష్యానికి అనుగుణంగా పనిలో పెట్టి పర్యవేక్షించటం, దిగువ స్థాయిల్లో జరిగే పాలనా పరమైన తప్పులు సరిదిద్దడం ద్వారా ప్రభుత్వాన్ని గ్రామీణ ప్రజల దగ్గరకు చేర్చారు. ఇటువంటి క్షేత్రస్థాయి కృషి పర్యవసానంగానే 1978లో జరిగిన మూడంచెల పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికల్లో వామపక్ష సంఘటన సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

కౌలురైతుల ప్రయోజనాలు పరిరక్షించడానికి బెంగాల్‌లో సాగిన ప్రయత్నాలకు అప్పటికే దాదాపు పాతికేళ్ల చరిత్ర ఉంది. 1950లోనే పశ్చిమబెంగాల్ బర్గాదార్ చట్టం ఉనికిలోకి వచ్చింది. ఈ చట్టంలో ఉన్న లొసుగులను అధిగమించడానికి 1955లో మరో చట్టం చేశారు. అయినా ఈ చట్టాలు సాధించిన ఫలితాలు నామమాత్రం. చివరకు 1972లో సమగ్రమైన కౌలుదార్ల పరిరక్షణ చట్టం తెరమీదకు వచ్చింది. వీటన్నిటికీ పునాదిరాయిగా ఉన్న ఉద్యమం 1940 దశకం నాటిక తెభాగ ఉద్యమం. 1972 నాటి భూ సంస్కరణల చట్టానికి కొనసాగింపుగానే 1975లో వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, మత్స్యకార్మికుల నివాస ప్రాంత భూములపై హక్కు చట్టం వచ్చింది. అదేవిధంగా బెంగాల్ ఎస్టేట్స్ స్వాధీన చట్టం 1953లో తొలిసారి ఆమోదం పొందింది. నాటి నుండీ 1977 వరకూ అనేక సవరణలు కూడా వచ్చాయి. ఈ సవరణల ద్వారా ఎస్టేట్ల నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న భూమి క్రమేణా పెరుగుతూ వచ్చింది. ఫలితంగా చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వాలు అధికారానికి వస్తే పేదలకు పంచటానికి తగినంత మిగులు భూమి ప్రభుత్వం చేతుల్లోకి వచ్చింది. ఈ విధంగా 1977లో వామపక్ష సంఘటన అధికారం చేపట్టడానికి ముందు సాగించిన సమరశీల పోరాటాల ఫలితంగా ఉనికిలోకి వచ్చిన పలు చట్టాలు గ్రామీణ ప్రాంతంలో వర్గపొందికను మార్చడానికి

కావల్సిన భూమికను సిద్ధం చేశాయి.

పైన ప్రస్తావించిన అంశాలన్నీ గ్రామీణ భూసంబంధాలను గణనీయంగా ప్రభావితం చేసే అంశాలు. అయితే ఈ చట్టాలన్నీ ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవటానికి కారణం చట్టాలు అమలు చేయాల్సిన స్థానిక స్వపరిపాలన సంస్థలు, భూస్వాములు, ధనిక రైతాంగం చేతుల్లో బందీలు కావడం. భూ సంబంధాల్లో తెచ్చిన ఈ మార్పును కొనసాగించాలంటే గ్రామీణ ఆధిపత్య వ్యవస్థల్లో కూడా మార్పులు తేవడం అనివార్యం. ఈ దిశగా వామపక్ష సంఘటన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే పంచాయితీ రాజ్ సంస్కరణలు. స్వాతంత్ర్యానంతరం దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ స్థానిక సంస్థలపై భూస్వామ్య ధనిక రైతాంగానిదే పెత్తనం అన్నది వాస్తవం. అందువల్లనే సహకార రంగంతో సహా స్థానిక స్వపరిపాలన ద్వారా ప్రజలకు చేరాల్సిన వేల కోట్ల రూపాయలు ప్రజలకు చేరలేదు. ఇటువంటి పరిస్థితులు బెంగాల్‌లోనూ 1970 దశకంలో ఉన్నాయి. వాటికి చరమగీతం పాడుతూ వామపక్ష సంఘటన పంచాయితీ రాజ్ సంస్కరణల ద్వారా స్థానిక స్వపరిపాలనలో పీడిత వర్గాలకు అవకాశం కల్పించింది. దాదాపు 14 ఏళ్ల విరామం తర్వాత 1978లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించింది. వామపక్ష సంఘటన విజయ దుంధుభి మోగించింది. నాటి నుండీ 2011 వరకూ క్రమం తప్పకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచింది.

దేశవ్యాప్తంగా పలురకాలైన భూసంస్కరణల చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ఈ చట్టాలు కేవలం వామపక్ష పాలిత రాష్ట్రాల్లోనే విజయం సాధించాయి. ఆయా రాష్ట్రాల్లో ఈ చట్టాలు అమలు ప్రక్రియకు కూడా ఉద్యమ రూపం ఇవ్వడం, విశాల జనబాహుళ్యాన్ని భాగస్వాములను చేయడమే దీనికి కారణం. వామపక్ష సంఘటన సాధించిన ఇటువంటి విజయాల ఫలితంగానే 1977 ఎన్నికల్లో 29 సీట్లు సంపాదించిన జనసంఘ్ తర్వాతి ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయింది. 1991-2006 మధ్య కాలంలో హిందూ, ముస్లిం మతోన్మాద శక్తులకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు డిపాజిట్లు కోల్పోయాయి. 1977 నాటికి కాంగ్రెస్ కూటమిలో భాగస్వామిగా ఉన్న సిపిఐ తర్వాతి ఎన్నికల నాటికి అంటే 1982 నాటికి వామపక్ష సంఘటనలో భాగస్వామిగా మారింది. రాష్ట్రంలోని 70 శాతం నియోజకవర్గాలు గ్రామీణ నియోజకవర్గాలు. గ్రామీణ ప్రాంతంలో వాపమక్ష ఆధిక్యత కొనసాగడానికి వీలుగా విశాలమైన ఎజెండా ప్రాతిపదికన పీడిత వర్గాల కూటమిని నిర్మించడంలో వామపక్ష సంఘటన ప్రభుత్వం జయప్రదం అయింది. ఈ కూటమే 2011 వరకూ వామపక్ష సంఘటనకు పునాదిగా పనిచేసింది.

ఈ మధ్యకాలంలోనే మరికొన్ని కీలకమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాలు దీర్ఘకాలంలో వామపక్ష సంఘటన ప్రభుత్వానికి సవాలుగా మారాయి. అందులో ఒకటి సాగునీటి సదుపాయాల కల్పన. స్వాతంత్ర్యానంతరం 1960 -1990 మధ్య కాలంలో అనేక రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం చొరవతో భారీ నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మాణమయ్యాయి. నెహ్రూ హయాంలో మొదలైన దామోదర్ వాలీ బహుళార్థక సాధక ప్రాజెక్టు మినహా తర్వాతి కాలంలో బెంగాల్‌లో చెప్పుకోదగ్గ భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరగలేదు. దీంతో అప్పటి వరకూ పడావుగా ఉన్న భూములు సాగులోకి రావడంతో సాగునీటి వసతి అవసరం విస్తారంగా పెరిగింది. కానీ మయూరాక్షి రిజర్వాయర్, దామోదర్ లోయ ప్రాజెక్టు, తీస్తా ఆనకట్ట, కంసావతి రిజర్వాయర్లు మాత్రమే భారీ సాగునీటి ప్రాజెక్టులుగా ఉన్నాయి. ఇవి కూడా నిర్మాణానికి దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా సమయం తీసుకున్నాయి. ఫలితంగా మెజారిటీ రైతులు భూగర్భ జలాల వినియోగంపైనే ఆధారపడాల్సి వచ్చింది. రానురాను కేంద్రప్రభుత్వం, కేంద్ర జలవనరుల సంఘం, భూగర్భజల బోర్డు రూపొందించే మార్గదర్శకాలకనుగుణంగా భూగర్భజల వినియోగంపై ఆంక్షలు విధించుకుంటూ రావడంతో చిన్న సన్నకారు రైతాంగంలో ప్రభుత్వం పట్ల విముఖత మొదలైంది.

ఈ సంస్థాగత పరిణామాలతో భూమి సాగు చేసే యజమానుల సంఖ్య 1991 నుండి 2001 మధ్య కాలంలో దాదాపు పది శాతం పడిపోయింది. స్వంత సాగుదారులు 1991 నాటికి మొత్తం సాగుదారుల్లో 53.9 శాతం ఉంటే 2001 నాటికి 43.4 శాతానికి పడిపోయింది. ఆ మేరకు వ్యవసాయ కార్మికుల సంఖ్య ఈ కాలంలో 46 శాతం నుండి 56 శాతానికి పెరిగింది. అంతకంటే ప్రమాదకరమైన ధోరణి భూమిలేని పేదల సంఖ్య పెరగటం. వీరి మోతాదు 1987 నాటికి 39 శాతంగా ఉంటే 2000 నాటికి 49 శాతానికి పెరిగింది. బెంగాల్ వ్యవసాయ రంగం సాధించిన అధికోత్పత్తికి మరో కారణం ఆధునిక వంగడాలు. ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగం. వీటిని వినియోగానికి ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు కీలక పాత్ర పోషించేవి. ఈ సబ్సిడీలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలు. సంస్కరణల బాట పట్టాక ఈ రాయితీలు క్రమేణా కోతకు గురికావడంతో రైతాంగంపై భారం పెరిగిపోతూ వచ్చింది. గ్రామీణ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల విముఖత పెరగడానికి ఆర్థిక సంస్కరణలు, వాటి పర్యవసానాలు ముఖ్యమైన కారణంగా ఉన్నాయి.

సాగు స్వభావం రీత్యానే బెంగాల్ సేద్యం ప్రధానంగా వరి ఆధారితం కావడం, ప్రభుత్వాలు ప్రకటించే కనీస మద్దతు ధర సాగుకు లాయకైనదిగా లేదు. ఫలితంగా రైతాంగం పెద్ద ఎత్తున దివాళా తీసింది. దాని ఫలితమే గ్రామీణ వర్గ పొందికలో పైన ప్రస్తావించిన మార్పులు. భూ పంపకం వలన అంతకంతకూ చిన్న కమతాలు పెరిగిపోవడంతో ఈ మార్పుల భారం ఆయా కుటుంబాలపై మరింత రెట్టింపైందని చెప్పవచ్చు. వీటన్నింటి పర్యవసానంగా పాతికేళ్ల భూసంస్కరణల తర్వాత 13 శాతం మంది పట్టాదారు రైతులు, 14 శాతం మంది కౌలురైతులు భూములపై హక్కులు కోల్పోయారు. మరోవైపున ఈ అనుభవాలను సాకుగా తీసుకుని ఉదారవాద మేధావులు భూపంపిణీ, తత్ఫలితంగా సాగయ్యే చిన్న కమతాల సేద్యం ఆర్థికంగా లాభసాటి కాదన్న సూత్రీకరణకు ముందుకు తేవడానికి వాడుకుంటున్నారు. ఇటువంటి వాదనలే కొన్ని వామపక్ష శక్తుల నుండి కూడా రావటమే గమనార్హం. తాజాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయబూనుకున్న వ్యవసాయక చట్టాల సమర్థనకు కూడా ఈ వాదననే ముందుకు తేవటం గమనించాల్సిన విషయం. 1970 దశకం వరకూ ప్రధాన రూపంగా ఉన్న బేదఖళ్లను నిలువరించి వామపక్ష ప్రభుత్వం సాధించిన విజయాలు ఆర్థిక సంస్కరణలు, సంస్థాగత ఆర్థిక సంక్షోభం ధాటికి ఎక్కువకాలం నిలవలేకపోయాయి. సార్వత్రిక సంస్థాగత

మార్పులకు కూడా వామపక్ష ప్రభుత్వ వైఫల్యమే కారణమని నిర్ధారించటం వామపక్ష ప్రభుత్వం ముందుకు తెచ్చిన ప్రత్యామ్నాయ పాలన ప్రయోగాన్ని అపహాస్యం చేయటం మాత్రమే కాదు. బూర్జువా పాలన తప్ప మరో పాలనా రూపం సత్ఫలితాలు సాధించలేదన్న వాదనలకు బలం చేకూర్చేలా ఉంటున్నాయి.

పెరుగుతున్న గ్రామీణ పేదరికంతో గ్రామీణ ఉపాధి కల్పన సామర్ధ్యం ఒత్తిళ్లకు లోనైంది. వామపక్ష సంఘటన ప్రభుత్వం తొలినాళ్లలో భూయాజమాన్యంలో తీసుకొచ్చిన సంస్థాగత మార్పులు కారణంగా గ్రామీణ వేతనాలు గణనీయంగా పెరిగాయి. కానీ పాతికేళ్ల తర్వాత చిన్న కమతాల సేద్యం నష్టదాయకంగా మారే విధాన చట్రంలోకి దేశం ప్రవేశించటంతో దాదాపు పది శాతం మంది స్వంతదార్లు పైన కూలీలుగా మారారు. ఆమేరకు గ్రామీణ వేతనాలు తగ్గుముఖం పట్టాయి. మెరుగైన వేతనాలతో మెరుగైన సామాజిక సాంస్కృతిక జీవనానికి అలవాటుపడిన గ్రామీణ పేదలకు పతనమవుతున్న వ్యవసాయ, వ్యవసాయేతర వేతనాలు క్రమంగా పడిపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. క్రమంగా బ్యాంకింగ్ విధానంలో వచ్చిన మార్పులు కూడా గ్రామీణ ప్రాంతంలో నగదు లభ్యత తగ్గటానికి కారణమయ్యాయి. గణనీయమైన సంఖ్యలో గ్రామీణ బ్యాంకు బ్రాంచీలు మూత రైతాంగాన్ని, గ్రామీణ పేదలను అప్పుకోసం చిట్ ఫండ్స్, శారద గ్రూప్ వంటి స్కీముల బారిన పడేలా నెట్టేశాయి. గ్రామీణ ప్రాంతంలో వేతనాల పతనంతో రాష్ట్రంలోనూ, రాష్ట్రం బయటా వివిధ పట్టణాలకు వ్యవసాయ కార్మికులు, ప్రత్యేకించి యువకులు వలసలు వెళ్లనారంభించారు. దాంతో వీరంతా బెంగాల్ సాంప్రదాయక రాజకీయ వాతావరణం వీడి నూతన వాతావరణంలో నూతన రాజకీయ విలువలకు ఆకర్షితులు కావడం కూడా మొదలైంది. ఈ పరిణామాలన్నింటినీ అధ్యయనం చేసిన 2004 పశ్చిమబెంగాల్ మానవాభివృద్ధి నివేదిక "గ్రామీణ ప్రాంతంలోని మిగులు శ్రమశక్తిని ఉత్పాదక పెంచేలా ఉపయోగించుకోవడానికి వీలుగా వ్యవసాయేతర రంగంలో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాల"ని ప్రతిపాదించింది.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా బడాబూర్జువా భూస్వామ్య వర్గాల పలుకుబడిలోనే ఉంది. రాష్ట్రంలో కూడా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ తన మౌలిక వర్గ పునాదిని కొనసాగించుకుంటూ వచ్చింది. ఈ వర్గపునాది కాలక్రమంలో గణనీయంగా తృణమూల్, బిజెపిలకు మళ్లింది. ఈ వర్గ ప్రయోజనాలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న పార్టీలో ముడిపడి ఉంటాయి, ఉన్నాయి కాబట్టి ఇది సహజమైన పరిణామం. వాస్తవిక పరిశీలన. దాంతో ఆ పార్టీలు తమ వర్గ స్వభావాన్ని మించి ముందడుగు వేయడానికి ఏనాడూ సిద్ధం కాలేదు. కేంద్ర ప్రభుత్వాలకు భారత రాజ్యాంగం ఇచ్చిన విచక్షణాపూరితమైన అధికారాలతో ప్రత్యర్థి పార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే ఆయా పార్టీల రాజకీయ ప్రయోజనాలకు, అవసరమైతే ఆయా రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లేలా వ్యవహరించటం పరిపాటి.

1955 నాటి భూసంస్కరణల చట్టాన్ని సవరించి రాష్ట్రపతి ఆమోదానికి పంపితే 1981 వరకూ ఆమోదం తెలపని స్థితి మొదలు వామపక్ష సంఘటనను ఓడించే లక్ష్యంతో 2006, 2011 ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా వ్యవహరించిన తీరునూ, ఇప్పుడు మానవహక్కుల పేరుతో ఎన్నికల అనంతర హింసపై సిబిఐ దర్యాప్తుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న తీరునూ మనం ఉదాహరణగా పరిగణించవచ్చు. మహారాష్ట్రలో ఫడ్నవీస్ ప్రభుత్వం గద్దె దిగగానే భీమాకోరేగాం, ఎల్గార్ పరిషత్ కేసులను రాష్ట్ర పోలీసుల నుండి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) స్వాధీనం చేసుకుని దర్యాప్తుకు ఆదేశించటం కూడా దీనికి మరో ఉదాహరణ. పైన ప్రస్తావించిన ఆర్థిక సంక్షోభం, సంస్థాగత సంక్షోభం, వ్యవసాయక సంక్షోభాలకు తోడు ఇటువంటి రాజకీయ సంక్షోభాన్ని సృష్టించే పరిణామాలు జతకావడంతో బెంగాల్‌లో వామపక్ష సంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా సకల శక్తులను కూడగట్టడం సాధ్యమైంది.

రాజకీయ వర్గ వైరుధ్యంతో రాష్ట్రానికి రావల్సినన్ని నిధులు, అవకాశాలు రాకుండా కేంద్ర ప్రభుత్వాలు చేయడం, కేంద్ర ప్రభుత్వంపై ఆరోపిస్తూ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యామ్నాయ సంస్థాగత సంస్కరణలను అసంపూర్ణంగా వదిలేయడం వంటి పరిణామాలతో ప్రత్యామ్నాయ రాజకీయాల యజ్ఞానికి అంతరాయం కలిగింది. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన వివక్షాపూరిత అధికారాలకు కూడా పరిమితులు ఉన్నాయన్న విషయాన్ని వామపక్ష సంఘటన విస్మరించడం ఈ నష్టాన్ని మరింత పెద్దది చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కౌలురైతుల రిజిష్ట్రీ తయారు చేయడం మిగిలిన రాష్ట్రాలకంటే మెరుగైన ముందడుగే అనడంలో సందేహం లేదు. అయితే తరిగిపోతున్న ప్రజా పునాదిని ప్రత్యేకించి ఓటరు పునాదిని కాపాడుకోవడానికి బూర్జువా పార్టీల ఆధీనంలోని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు వ్యవహరించినంత క్రియాశీలకంగా, సృజనాత్మకంగా వ్యవహరించలేదని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఇవ్వవచ్చు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ఫీజు చెల్లింపు పథకం, ఆరోగ్య శ్రీ పథకం, పావలా వడ్డీ పథకం, రైతాంగానికి ఉచిత విద్యుత్ మోటరు కనెక్షన్ పథకం వంటివి ఎన్నైనా ప్రస్తావించుకోవచ్చు. రాష్ట్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాల విషయం కూడా ప్రస్తావించుకోవచ్చు. గ్రామీణ బ్యాకింగ్ వ్యవస్థ సంస్కరణల ధాటికి కుప్పకూలుతున్న సమయంలో ఈ సహకర పరపతి సంఘాలు చిన్న ఉత్పత్తిదారులకు పరపతి సమీకరణ సాధనాలుగా మహారాష్ట్ర, కేరళల్లో కీలకమైన రాజకీయ ప్రాబల్య కేంద్రాలుగా మారాయి. గుజరాత్‌లో సహకార బ్యాంకులు అధికార పార్టీ ఆధిపత్యాన్ని కొనసాగించే స్థావరాలుగా మారిన విషయం మనకు తెలీంది కాదు. ఈ అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో సృజనాత్మక విధానాలకు అవకాశం కల్పించే అంశాలే. ఇటువంటివన్నీ బూర్జువా పాలకవర్గాలు ఓటర్లను మోసగించేందుకు సాధనాలు మాత్రమే అన్న ఒంటెత్తుపోకడతో వ్యవహరించటం బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఎదర్కొన్న మౌలిక పరిమితి. ఈ పరిమితి తీరుతెన్నులను, పరిమితులను, హేతుబద్ధతను లోతుగా చర్చించుకోవటం బెంగాల్ ప్రజాతంత్ర శక్తుల కూటమి ఓటమి గురించి మెరుగైన అవగాహనకు ఉపయోగపడుతుంది.

(మరికొన్ని అంశాలు వచ్చే సంచికలో)

(రచయిత జర్నలిస్టు)

వీ

దళిత కుటుంబాల సాంఘిక బహిష్కరణ

డప్పులు కొట్టేందుకు రు. 500 పెంచాలని అడిగినందుకు ఏకంగా 70 దళిత కుటుంబాలను గ్రామీణాభివృద్ధి కమిటీ (విడిసి) సాంఘిక బహిష్కరణ విధించింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో జరిగింది. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం గ్రామంలో కొంతకాలంగా వివాహాలు, ఇతర కార్యక్రమాలకు డప్పులు కొట్టేందుకు ఒక కార్యక్రమానికి దళితులు రు. 6,500 తీసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తానికి మరో రు. 500 కలిపి ఇవ్వాలని వారు సర్పంచ్‌తో పాటు విడిసి సభ్యులను కోరారు. ఈ ప్రతిపాదనను తిరస్కరించిన సర్పంచ్, విడిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామంలోని 70 దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. దీంతో గ్రామ సర్పంచ్‌తో పాటు విడిసి సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితులు ఆగస్టు 26న నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు.

టాక్ ఆన్ పెగాసస్ సర్వైలెన్స్ సదస్సు

రాజ్యాంగ ప్రాథమిక హక్కులపై పెగాసస్ ద్వారా దాడి జరుగుతోంది. దేశంలో రాజకీయ పార్టీలకు ఉన్న స్వేచ్ఛ సాధారణ ప్రజలకు లేదని సీనియర్ పాత్రికేయులు పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. 'టాక్ ఆన్ పెగాసస్ సర్వైలెన్స్' అనే అంశంపై స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ సంస్థ విజయవాడ ఎంబివికెలో ఆగస్టు 29న సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో సాయినాథ్ పెగాసస్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వాలకు మాత్రమే ఇస్తామని చెప్పిందన్నారు. అనేక ప్రభుత్వ సంస్థలు బ్లాక్ ఫండ్ ద్వారా పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను చొప్పిస్తున్నాయన్నారు. దేశంలో పత్రికా స్వేచ్ఛ ఇండెక్స్‌లో భారతదేశం 142వ స్థానానికి పడిపోయిందన్నారు. డిజిటల్ కాలంలో తమ ఆలోచనల వల్లే వ్యక్తులు అరెస్టయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచీకరణ తర్వాత రాజకీయ నాయకుల ఆదాయం విపరీతంగా పెరిగిందన్నారు. 2004లో 32 శాతం మంది కోటీశ్వరులు కాగా 2019లో ఆ పెరుగుదల 88.2 శాతానికి చేరిందన్నారు.

పోడు రైతు పాలికేక సదస్సు

పోడు భూములను హరితహారం పేరిట బలవంతంగా గుంజుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 13న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'పోడు రైతు పాలికేక' సదస్సు జరిగింది. ఈ సదసు అధికార తెరాస, బిజెపి మినహా రాష్ట్రంలోని అఖిల పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులతో కూడిన 'పోడు రైతుల పోరాట కమిటీ' ఆధ్వర్యంలో నిర్వహించారు. గత నాలుగు దశాబ్దాలుగా పోడు చేసుకొని దానిమీదే జీవనం సాగిస్తున్న లక్షలాది ఆదివాసీ, గిరిజన రైతుల జీవితాలను నేడు కెసిఆర్ ప్రభుత్వం నాశనం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ వస్తే పోడు భూములకు పట్టాలొస్తాయనుకున్న రైతుల ఆశలపై హరితహారం పేరుతో ఆదివాసులను అడవి నుండి గెంటివేసే చర్యలకు ప్రభుత్వం దిగడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. పోడు భూమిని ఆదివాసులకు చెందకుండా బహుళజాతి కంపెనీలకు అప్పగించే కుట్రను, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విధానాలను సంఘటితంగా ఎదిరించాలన్నారు.

తెలంగాణలో పెరుగుతున్న నేరాల సంఖ్య

తెలంగాణలో నేరాలు 2019తో పోలిస్తే 2020లో 12 శాతం మేర పెరిగాయి. 2020లో రాష్ట్ర వ్యాప్తంగా 1,47,501 నేరాలు జరిగాయి. 2018లో 1,26,858 నేరాలు నమోదవ్వగా.. 2019లో కొంత పెరిగి 1,31,254 నేరాలు నమోదయ్యాయి. చార్జ్‌షీట్‌ల నమోదు శాతం 83.7గా ఉంది. నేషనల్ నేరాల నమోదు విభాగం సెప్టెంబర్ 14న 'క్రైమ్ ఇన్ ఇండియా–2020' నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ప్రతి లక్ష మందికి 393 కేసులు నమోదవుతున్నాయి. 802 హత్య కేసుల్లో 827 మంది హత్యకు గురయ్యారు. అంటే ప్రతి లక్ష మందిలో ఇద్దరు హత్యకు గురయ్యారు. నిర్లక్ష్యం కారణంగా 7,564 మంది మరణించారు. 6,288 రోడ్డు ప్రమాదాల్లో 7,226 మంది మరణించారు. హిట్ అండ్ రన్ కేసులు 1,332 నమోదవగా 1,365 మంది మరణించారు. బాలికలను లైంగిక వేధింపులకు గురిచేసినందుకు పోక్సో చట్టం కింద 2,074 కేసులు నమోదయ్యాయి. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కింద 117 కేసులు నమోదయ్యాయి.

న్యాయవాది గడ్డం సంజీవ్ పై కిరాయి హంతకుల దాడి

వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంజీవ్ కుమార్ న్యాయవాది, పౌర హక్కుల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యుడు. ఆయనపై అదే గ్రామానికి చెందిన ఎ. రమేష్ అనే ఒక రౌడీ సంజీవ్‌ను బొలెరో వాహనంతో గుద్ది చంపాలని చూశాడు. సెప్టెంబర్ 14న హన్మకొండలో కోర్టు పనులను ముగించుకొని సంజీవ్ మోటార్ బైక్ పై ఇంటికి వస్తుండగా బొలేరో కారుతో సంజీవ్ బైక్‌ను రమేష్ ఢీకొట్టాడు. కింద పడ్డ సంజీవ్‌ను బైకుతో పాటు కొంత దూరం తన కారుతో దొబ్బుకుంటు పోయాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన సంజీవ్ మరణించి ఉంటాడని భావించిన రమేష్ అక్కడి నుండి పారిపోయాడు. ఒక బాటసారి సహాయంతో లేచి నిలబడ్డ సంజీవ్ 100కి ఫోన్‌చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. న్యాయవాదిపై కిరాయి హంతకుల దాడి గురించి తెలుసుకున్న హుజూరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి, సంజీవ్‌కు మద్దతుగా ఆందోళనకు దిగారు.

భీమా కోరేగాం కేసు ప్రజాస్వామిక వాదుల్ని విడుదల చేయాలి

ప్రజాస్వామ్య, పౌరహక్కుల అణచివేతకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 22న దేశవ్యాప్తంగా నిరసనదినం పాటించాలనే సిడిఆర్ఓ పిలుపులో భాగంగా పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చిలకాచంద్రశేఖర్ పౌరహక్కుల సంఘం, విరసం, కుల నిర్మూలనా పోరాట సమితి, ప్రగతిశీల కార్మిక సమాఖ్య, ఐఎపిఎల్, ఒపిడిఆర్, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు, పిడిఎం, చైతన్య మహిళా సంఘంతో పాటు తదితరులు పాల్గొన్నారు. భీమాకోరేగాం కుట్ర కేసులో జైళ్లలో మగ్గుతున్న ప్రజాస్వామిక వాదులందర్నీ బేషరతుగా విడుదలచేయాలని యుఎపిఎని, ఎన్ఐఏని రద్దుచేయాలని సమావేశంలో మాట్లాడిన వక్తలు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహాధర్నా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 19 రాజకీయ పక్షాలు కలిసి హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 22న మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో సిపిఐ(ఎం), సిపిఐ, కాంగ్రెస్, న్యూడెమోక్రసీ, తెలంగాణ జన సమితి తదితర పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని ప్రధానమైన నాలుగు స్తంభాలను అధికార బిజెపి ధ్వంసం చేయడంతో భారత రాజ్యాంగ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన, వ్యతిరేకించిన ప్రతిపక్ష నేతలపై ఇడి, సిబిఐ దాడులతో బెదిరిస్తున్నారన్నారు. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా భారత రైతాంగం మహత్తర పోరాటం చేస్తున్నదనీ, వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. వీ

ఎస్మాను పొడిగించిన యుపి ప్రభుత్వం

దేశంలో రాజ్యాంగం కల్పించిన 'నిరసన' హక్కుపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఎస్మా చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటున్నది. వచ్చే ఆరు నెలలు రాష్ట్రంలో నిరసనలు జరగకుండా ఎస్మాను మరోసారి పొడిగించింది. యుపి సర్కారు ఎస్మాను పొడిగించడం ఇది మూడోసారి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్‌వాడీ, యూపి జల్ నిగమ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు చెందిన ఐదు కార్మిక సంఘాల ఉద్యోగులు ఈ నెల 29న నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వారి సమ్మెకు అడ్డుకట్ట వేసేందుకే పొడిగించింది. ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

పంజాబ్‌లో ముఖ్యమంత్రి మార్పు

గుజరాత్ నూతన ముఖ్యమంత్రిగా భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్(59)ను ఎన్నికయ్యారు. మొదటిసారి 2017లో ఘట్లోడియా అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. ఆయన ముఖ్యమంత్రిగా సెప్టెంబర్ 13న ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ తన పదవికి సెప్టెంబర్ 18న రాజీనామా చేశారు. గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. పంజాబ్ అసెంబ్లీకి మరో నాలుగు నెలల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. పంజాబ్ నూతన ముఖ్యమంత్రిగా చరణ్‌జీత్‌సింగ్ చన్ని సెప్టెంబర్ 20న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ ప్రమాణ స్వీకారం చేయించారు. దళిత సిక్కు వర్గానికి చెందిన చరణ్‌జీత్‌సింగ్ చన్ని(58) పంజాబ్‌కు తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎంపికయ్యారు.

ఉత్తరప్రదేశ్‌లో పరువు హత్య

ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో ఓ తండ్రి కోపానికి కూతురు బలైంది. సిమౌని గ్రామానికి చెందిన మహమూద్ ఖాన్ తన కూతురికి పెళ్లి సంబంధం చూశాడు. ఆ పెళ్లి ఇష్టంలేని ఆమె నాలుగేళ్ల క్రితం ఇంటి నుంచి పారిపోయింది. ఇటీవల ఆమె(22) ఆచూకీ తెలుసుకున్న పోలీసులు తీసుకొచ్చి తండ్రికి అప్పగించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 20న సాయంత్రం పొలంలో కూతురిని తండ్రి విచక్షణారహితంగా కర్రలతో కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయిందని వైద్యులు ధ్రువీకరించారు. ఆమె మరణాన్ని పరువు హత్యగా భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

జడ్జిని ఆటోతో కావాలనే ఢీకొట్టి చంపిన మాఫియా

ధన్‌బాద్ జిల్లా జడ్జి ఉత్తమ్ ఆనంద్ మృతికి ప్రమాదం కారణం కాదనీ, దుండగులు ఉద్దేశపూర్వకంగా ఆయన్ను ఆటోతో ఢీకొట్టారనీ సిబిఐ ఝార్ఖండ్ హైకోర్టుకు తెలిపింది. ఘటనా దృశ్యాన్ని రీకన్‌స్ట్రక్షన్ చేసి, సిసి టివిలను క్షుణ్ణంగా పరిశీలించి, ఫోరెన్సిక్ సాక్ష్యాధారాలను సేకరించిన తర్వాత జడ్జిని కావాలనే ఆటోతో ఢీకొట్టి చంపారని నిర్ధారణ జరిగినట్లు సిబిఐ ఒక టివి ఛానల్‌కు సెప్టెంబర్ 23న తెలిపింది.

10 శాతం మంది చేతుల్లో 50 శాతం పైగా సంపద

దేశంలో 50 శాతం పైగా ఆస్తులు 10 శాతం మంది ధనికుల చేతుల్లోనే ఉన్నాయి. కింది స్థాయిలోని 50 శాతం మంది ప్రజల వద్ద మాత్రం కేవలం 10 శాతం కంటే తక్కువ ఆస్తులే ఉన్నాయి. అట్లాగే పట్టణ ప్రాంతాల్లో 55.7 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 50.8 శాతం చొప్పున ఆస్తులు అత్యంత ధనవంతులైన 10 శాతం మంది వద్దనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ శాంపిల్ సర్వే చేసిన అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. కింది స్థాయి 50 శాతం ప్రజానీకానికి గ్రామీణ ప్రాంతాల్లో 10.2 శాతం, పట్టణ ప్రాంతాల్లో 6.2 శాతం ఆస్తులు మాత్రమే ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 2019 జనవరి–డిసెంబర్ మధ్యకాలంలో ఈ సర్వే నిర్వహించారు.

కర్నాల్‌లో జరిగిన కిసాన్ పంచాయిత్‌లో పాల్గొన్న రైతులు

ఆగస్టు నెలలో తమపై లాఠీ చార్జీ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న హర్యానా రైతులతో సెప్టెంబర్ 8న మరో విడుత జరిగిన చర్చలు విఫలమయ్యాయి. గీత దాటిన రైతుల తలలు పగులగొట్టాలని పోలీసులను ఆదేశించిన ఐఎఎస్ అధికారిని సస్పెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న జరిగిన చర్చలు విఫలమయ్యాయి. కర్నాల్ మినీ సచివాలయం వద్ద నిరవధిక నిరసన శిబిరం కొనసాగుతుందని భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ టికాయత్ ప్రకటించారు.

పోలీసు కస్టడీలో ఆదివాసి బిసాన్ మరణానికి నిరసన

ఖార్‌గోన్‌లో పోలీసు కస్టోడిలో ఉన్న ఆదివాసి బిసాన్ చిత్రహింసల కారణంగా మరణానించాడు. ఈ ఘటనకు నిరసనగా వేలాదిమంది ఆదివాసీలు నిరసనకు దిగారు. దోషులైన పోలీసు సిబ్బందిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని, బిసాన్ మరణానికి కారణమైన వైద్యులను అరెస్టు చేయాలని 3000 మందికి పైగా ఆదివాసీలు డిమాండ్ చేశారు. మధ్య ప్రదేశ్‌లోని ఖార్‌గోన్ జిల్లా, బిస్తాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, ఖేర్కుండి గ్రామానికి చెందిన బిసాన్‌తో పాటు మరో ముగ్గురిని దొంగతనం చేశారనే అనుమానంతో ఆగస్టు 31 రాత్రి పోలీసు అధికారులు పట్టుకుని – వారిని అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టులో వారి కుటుంబాలు పిటిషన్ దాఖలు చేసే వరకు వారిని అక్రమ కస్టడీలో ఉంచారు. అధికారికంగా అరెస్టును సెప్టెంబర్ 4న మాత్రమే నమోదు చేసారు. వారిని జైలుకు తీసుకెళ్లినప్పుడు, జైలు అధికారులు గాయాలకు చికిత్సలేకుండా జైల్లోకి తీసుకోడానికి నిరాకరించారు. బిసాన్ గాయాన్ని డాక్టర్ జెపి బదేరియా 'చిన్నది' అని చెప్పి, చికిత్స చేయడానికి నిరాకరించాడు, ఇది చివరికి బిసాన్ మరణానికి దారితీసింది.

పత్రికా స్వేచ్ఛపై దాడి

దేశంలో మీడియాను బెదిరించడం, వేదింపులకు గురిచేయడం అత్యంత ప్రమాదకరమైన దోరణి అని 'ది ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా' ఆందోళన వ్యక్తం చేసింది. ఆన్‌లైన్ న్యూస్ వెబ్‌పోర్టల్స్ న్యూస్ క్లిక్, న్యూస్‌ల్యాండ్రీలకు చెందిన ఢిల్లీ కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ సెప్టెంబర్ 10 నుండి 11 వరకు దాడులు నిర్వహించడాన్ని ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. కక్షపూరితంగా న్యూస్ వెబ్‌పోర్టల్స్‌పై ఇప్పటికే పలుమార్లు ఐటి దాడులు నిర్వహించారని ఇప్పుడు మళ్లీ ఐటి శాఖ సర్వే పేరుతో బెదిరింపులకు దిగుతుందని ఎడిటర్స్ గిల్డ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం చర్యల్ని పత్రికా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించింది. స్వతంత్ర మీడియా సంస్థల్ని బెదిరించడానికి, వేధించడానికి కేంద్రం చేపట్టిన చర్యగా డియుజె అభిప్రాయపడింది.

భారత్‌లో అత్యాచారాలు, హత్యలు

భారతదేశంలో గత ఏడాది రోజుకు సగటున 77 అత్యాచార కేసులు, 80 హత్య కేసులు నమోదైనట్లు జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) సెప్టెంబర్ 15న తెలిపింది. మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి 3,71,503 కేసులు నమోదయ్యాయని, 2019లో ఈ సంఖ్య 4,05,326గా ఉందని తెలిపింది. గత ఏడాది అత్యాచార కేసుల్లో 28,153 మంది బాధితులు ఉండగా 25,498 మంది 18 ఏళ్లకు పైబడినవారని, మిగిలిన వారు మైనర్లని వివరించింది. అత్యధికంగా రాజస్థాన్‌లో 5310 అత్యాచార కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 2769, మధ్యప్రదేశ్‌లో 2339, మహారాష్ట్రలో 2061, అసోంలో 1657 కేసులు నమోదయ్యాయి. మొత్తం కేసుల్లో 62,300 కేసులు అపహరణ, 85,392 కేసులు మహిళలపై హింస, 3741 కేసులు అత్యాచార యత్నం, 6966 వరకట్న హత్యలు, 105 యాసిడ్ దాడి కేసులు ఉన్నాయి.

ఇరాక్ పోలీసులపై ఐసిస్ కాల్పులు

ఇరాక్‌లోని కిర్కుక్ ప్రావిన్స్‌లో పోలీసు చెక్ పోస్టుపై సెప్టెంబర్ 5న రాత్రి జరిగిన కాల్పుల్లో 13 మంది పోలీసులు మృతిచెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సాతిహా గ్రామం సమీపంలో జరిగిన ఈ దాడి ఇస్లామిక్ స్టేట్ చర్యనేనని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులు, భద్రత బలగాల మధ్య గంటపాటు కాల్పులు జరిగాయని ఒక అధికారి తెలిపారు.

పాక్ టి-తాలిబాన్ ఆత్మాహుతి దాడి

తెహ్రీక్ – ఈ – తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాద సంస్థ దాడులు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 5న బలుచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా చెక్‌పోస్టు వద్ద భద్రత సిబ్బంది లక్ష్యంగా ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది మృతి చెందగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు పదార్థాలున్న బైక్‌పై వచ్చిన ఆత్మాహుతి సభ్యుడు సరిహద్దు భద్రత సిబ్బంది వాహనాన్ని ఢీకొట్టినట్టు గుర్తించారు. గాయపడ్డ వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య పెరుగొచ్చని క్వెట్టా పోలీస్ డిఐజి తెలిపారు.

ఇండోనేసియా జైలులో భారీ అగ్నిప్రమాదం

ఇండోనేసియా రాజధాని జకర్తా సమీపంలోని టాంగ్‌రాంగ్ జైల్లో సెప్టెంబర్ 8న భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు 41 మంది ఖైదీలు మృతి చెందగా, 80 మంది గాయపడ్డారు. వీరిలో 8 మందికి తీవ్ర గాయాలు అయినాయి. మృతుల్లో మాదకద్రావ్యాల కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న దక్షిణాఫ్రికా, పోర్చుగల్ దేశాలకు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నారు. జైళ్లు ఎక్కువ రద్దీ ఉన్న కారణంగా ప్రమాద తీవ్ర ఎక్కువగా ఉంది. స్థానిక రెడ్‌క్రాస్ సిబ్బంది క్షతగాత్రులను అంబులెన్స్‌లో హస్పిటల్‌కు తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు జకర్తా పోలీస్ చీఫ్ తెలిపారు.

కెనడాలో జస్టిన్ ట్రూడో మూడోసారి గెలుపు

కెనడాలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మరోసారి లిబరల్ పార్టీవైపే ఓటర్లు మొగ్గుచూపారు. ఫలితంగా జస్టిన్ ట్రూడో (49) మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడానికి మార్గం ఏర్పడింది. మెజారిటీ స్థానాలకు కొద్ది దూరంలో ఉన్నా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. కరోనా పై ఎక్కువగా దృష్టిపెడితే ఓటర్లను ఆకట్టుకోవచ్చనే ట్రూడో అంచనాలు తప్పాయి. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో వెల్లడయిన ఫలితాల్లో మైనారిటీ సర్కారు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థానాలను ఓటర్లు ట్రూడో పార్టీకి కట్టబెట్టారు. లిబరల్ పార్టీ 158 స్థానాలు సాధించింది. హౌస్ ఆఫ్ కామన్స్‌లో మెజారిటీకి ఇంకా 12 స్థానాలు అవసరం. విపక్ష కన్జర్వేటివ్ పార్టీ 119 స్థానాలు గెలిచింది.

ఆకలితో అలమటిస్తున్న లెబనాన్ ప్రజలు

లెబనాన్‌లో కుటుంబాలు ఇప్పుడు కనీస వేతనానికి ఐదు రెట్లు ఆహారం కోసం మాత్రమే ఖర్చు చేస్తున్నాయి. దేశంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కారణంగా ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. మధ్యధరా దేశం 1850 నుండి ప్రపంచంలోని అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలలో ఒకటిగా ప్రపంచ బ్యాంకు వర్ణించిన దానితో పోరాడుతోంది. ఇది జనాభాలో సగానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తోంది. 2019 నుండి నల్లబజారులో డాలర్‌తో పోలిస్తే లెబనీస్ పౌండ్ దాని విలువలో 90 శాతానికి పైగా కోల్పోయింది. స్థానిక కరెన్సీలో విలువ తగ్గించిన జీతాలతో లెబనీస్ వారి కొనుగోలు శక్తి క్షీణించింది. జూలైలో తాజా ధరల ప్రకారం, "ఆహారం కోసం కుటుంబ బడ్జెట్ కనీస వేతనం కంటే ఐదు రెట్లు ఎక్కువ" అని అమెరికన్ యూనివర్శిటీ ఆఫ్ బీరూట్‌లో సంక్షోభ అబ్జర్వేటరీ తెలిపింది. పిల్లల ఏజెన్సీ ఏప్రిల్‌లో 1,200 కంటే ఎక్కువ గృహాలను సర్వే చేసింది మరియు వారిలో 77 శాతం మందికి ఆహారం లేదా ఆహారం కొనడానికి తగినంత డబ్బు లేదని కనుగొన్నారు.

యుద్ధం బదులు దౌత్యాన్ని కొనసాగిద్దాం: బైడెన్

మరో కొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని... విభజిత ప్రపంచాన్ని అమెరికా కోరుకోవట్లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రకటించారు. అక్ష్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రసంగించారు. చైనా పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించకుండా ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణం గురించి పరోక్షంగా ప్రస్తావించారు. అఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ల సంఘర్షణకు మేం ముగింపు పలికాం. కఠికమైన యుద్ధాన్ని ఆపేసి... దృఢమైన దౌత్య శకాన్ని ఆరంభిస్తున్నాం అని పేర్కొన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆఖరు అస్త్రంగా మాత్రమే సైనిక శక్తిని వినియోగిస్తామని తెలిపారు. అఫ్ఘనిస్తాన్‌లోని మహిళలు, బాలికల హక్కుల కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఔకస్ కూటమి ఏర్పాటు

ప్రపంచంలో మరో సైనిక కూటమి ఏర్పాటైంది. చైనాను కట్టడిచేయడంలో భాగంగానే అమెరికాయే ఈ కూటమి ఏర్పాటుకు కారణం. ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికాలున్న ఈ కూటమిని ఆ దేశాల పేర్లతో కలిపి 'ఔకస్' గా పిలుస్తున్నారు. ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న చైనాను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇప్పటికే క్వాడ్ కూటమిని ఏర్పాటు చేసిన అగ్రరాజ్యాలు ఇప్పుడు 'ఔకస్'ను ఏర్పాటు చేశాయి. అమెరికా చర్య అణువ్యాప్తి నిరోధక ఒప్పందానికి నిలువునా తూట్లు పొడవడమే కాదు, ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో శాంతికి తీవ్ర ముప్పుతెస్తుంది. ఏడు దశాబ్దాలపాటు సోవియట్ యూనియన్ అమెరికాల మధ్య సాగిన ప్రచ్ఛన్న యుద్ధం 1990 దశకం నుంచి తొలగిందని అనుకుంటుండగా ఈ ఏడాది మార్చ్‌లో చతుర్భుజ కూటమి (క్వాడ్) దేశాల తొలి శిఖరాగ్రం జరిగింది. 'ఔకస్' ఏర్పాటు తరువాత చైనా ఆస్ట్రేలియాపై బెదిరింపులకు దిగినట్లుగా చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'గ్లోబల్ టైమ్' సంపాదకీయంలో రాసింది. వీ

4వ పేజీ తరువాయి...

వంతులను తయారు చేయండి. ఎక్కడికక్కడ దళిత పరిశోధక సెంటర్లు ఏర్పాటు చేసి పరిశోధక రంగంలో వారికి మరింత ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రయత్నం చేయండి. అప్పుడు వాళ్లు కొంతలో కొంత అయిన అభివృద్ధి బాటలో నడిచే అవకాశం ఉంది. కరోన వల్ల ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు విద్యార్థులతో కళకళ లాడుతున్నాయి. ఈ సంఖ్యను స్థిరీకరించి ఇలాగే ముందుకు సాగిపోవాలి.

– అవినాష్ భారత
వరంగల్

వీక్షణం పత్రికను క్రమం తప్పకుండా చదువుతున్నాను. దీని వల్ల బయటి ప్రపంచంలో జరుగుతున్న చాలా విషయాలను నేను తెలుసుకున్నాను. దిన పత్రికల్లో వచ్చే వార్తలు ఘటనల సమాచారానికే పరిమితమవుతున్నాయి. స్పష్టతనివ్వట్లేదు. వీక్షణంలో వచ్చే వ్యాసాలు స్పష్టతనిస్తూ ప్రభావాలను తెలియచేసేలా ఉంటున్నాయి. అలాంటి పత్రికలో ఈ మధ్య వరుసగా 'వీక్షణంను ఆదుకోండి' అనే విజ్ఞప్తిని చూస్తున్నాను. ఇలాంటి ప్రజాస్వామిక ఆలోచనలను పంచే పత్రికను నిలబెట్టడానికి నా వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తాను.

– వీరేశం
సిద్దిపేట

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 239 - October 2021 ● **ISSN 2231-6892**
● RNI Regn.No.APTEL/2003/11482 ● Published on 27/09/2021 ● Postal Regn. No. HD/1100/2020-22

Date of Posting : 29th, 30th

'Save Veekshanam' Campaign

వీక్షణంకు చేయూతనివ్వండి!

తెలుగు సమాజంలో రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణలో రెండు దశాబ్దాలుగా అసాధారణమైన కృషి చేస్తున్న మాసపత్రిక వీక్షణం ఆర్థిక పరిస్థితి ప్రమాదకరమైన స్థితికి చేరుకున్నది. కొవిడ్ లాక్ డౌన్ కు ముందు చందాల ద్వారా, పుస్తకాల అమ్మకాల ద్వారా, ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయానికి దాతల విరాళాలు జత కలిసి పత్రిక నడుస్తుండేది. ఏడాదిన్నరగా కొవిడ్‌తో జనజీవితమే సంక్షోభమయంగా ఉన్నందువల్ల చందాలు తగ్గిపోయాయి, పుస్తకాల అమ్మకాలు పూర్తిగా ఆగిపోయాయి, ప్రకటనలు రావడం లేదు. కేవలం దాతల విరాళాల మీదనే పత్రిక ఆధారపడవలసిన స్థితి వచ్చింది. ఏడాదిన్నరగా నెలకు యాభై వేల రూపాయల లోటుతో, అప్పులతో పత్రిక నడుస్తున్నది. ఇటువంటి స్థితిలో పత్రిక నడపలేమని నిర్వాహకులు భావిస్తున్నప్పటికీ, తెలుగు సమాజానికి ఇటువంటి ఆలోచనాస్ఫోరక పత్రిక చాల అవసరమని, ప్రస్తుత సంక్షోభ స్థితిలో ఆ అవసరం మరింత పెరుగుతున్నదని, పత్రికను ఎట్టి పరిస్థితిలోనూ ఆపగూడదని పాఠకులు, మిత్రులు, అభిమానులు కోరుతున్నారు. పందొమ్మిది సంవత్సరాలలో, 237 సంచికలలో, నాలుగున్నర వేల వ్యాసాలతో వీక్షణం ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ పరిణామాలెన్నిటినో విశ్లేషించి పాఠకుల అవగాహనలు పెరగడానికి తోడ్పడింది. ఆ మహత్తర కృషి ఆగిపోగూడదని మిత్రులు కోరుతున్నారు.

ఈ గడ్డు కాలాన్ని అధిగమించడానికి మరొకసారి మీదగ్గరికి రాక తప్పడం లేదు. మీరు ఇవ్వగలిగిన విరాళం ఎంతైనా సరే, వీక్షణం మనుగడకు అది ఉపయోగపడుతుంది. తెలుగు సమాజంలో ఒక అత్యవసరమైన ప్రయత్నానికి మీ వంతు చేయూత ఇవ్వండి. మీ వీలును బట్టి, మీ శక్తిని బట్టి మీ విరాళం ఎంత స్వల్పమైనా, ఎంత భూరి విరాళమైనా సరే. వీక్షణం మనుగడకు మీ చేయూతనివ్వండి. వీక్షణం చిరకాలం జీవించేందుకు తోడ్పడండి.

విరాళాలు పంపడానికి వివరాలు

వీక్షణం

చెక్/డిడి ద్వారా: వీక్షణం, జి1, మైత్రీ రెసిడెన్సీ,
3-6-394, స్ట్రీట్ నం. 3, హిమాయత్ నగర్, హైదరాబాద్ 500029,
ఫోన్ : 73307 95849, ఇమెయిల్ : veekshanam2003@gmail.com,
www.veekshanam.wordpress.com

ఎలక్ట్రానిక్ ట్రాన్స్ ఫర్ ద్వారా:

Veekshanam,
Account No. 013911011002175,
Union Bank of India, Gagan Mahal Brach, Hyderabad.
IFSC Code: UBIN0801399

ఈ అకౌంట్ నంబర్‌తో ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్‌తో పాటు
గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎంల ద్వారా కూడా చెల్లించవచ్చు.

If undelivered please return to:

VEEKSHANAM
Mytri Residency, 3-6-394, St. No. 3,
Himayatnagar, Hyderabad - 500 029.
Phone: 73307 95849

To:
Mr./Mrs.________________________
____
____
____

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at NAVYA PRINTERS, 2-3-655/C/16/B, Durga Nagar, Amberpet, Hyderabad -500013 (New Declaration filed) for Charitha Impressions (as per RNI records) and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao